ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఆగస్టు 31, 2006

12 వ శా. స. VII స. వాల్యూం -- VII నంబరు --5

శక సంవత్సరము - 1928, భాద్రపదం - 9

**THURSDAY, THE 31st AUGUST, 2006**

**12 L.A. VII S. VOL-- VII No. - 5**

**9 - Bhadra, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఏడవ సమావేశము : పదకొండవ రోజు )

**గురువారము, ఆగస్టు 30, 2006**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. ప్రకటన

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

3. సభా కార్యక్రమము

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము–1)

5. సభా కార్యక్రమము

5. జీరో అవర్

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

7. సభా సమక్షంలో పెట్టిన పత్రము

8. కమిటీల నివేదికల సమర్పణ

 1. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ నివేదికలు
 2. నిజాం షుగర్స్ లిమిటెడ్ ప్రైవేటు యాజమాన్యం అవకతవకలపై విచారణ జరుపుటకు నియమితమైన సభా సంఘం నివేదిక

9. ప్రభుత్వ బిలుÏ

2006, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉప లోకాయుక్త (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

10. జీరో అవర్(కొనసాగింపు)

11. లఘుచర్చ

జంటనగరాలు, పరిసరప్రాంతాలలో భూసేకరణ మరియు కాందిశీకుల భూముల గురించి

(Mö¯èþ-

Ýë-W…ç³#)

12. పన్నెండవ శాసనసభ ఏడవ సమావేశపు గణాంక వివరములు


-----------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

The Adjournment Motion given notice of by Dr. N. Janardhan Reddy garu and others regarding issuance of Government Orders privatizing certain routes of APSRTC is disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding the need to adopt a resolution for separate Telangana State in view of the discrimination is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding issuance of Government Orders privatizing certain services of APSRTC is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding cancellation of Government Orders privatizing certain services of APSRTC is disallowed.

The Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the illegal alienation of Wakf lands by the Government for various projects is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding establishment of Metpalli revenue division as per the promise made by the Hon'ble Chief Minister is disallowed.

(ఈ దశలో ఆయా పార్టీ ల సభ్యులు తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలను అనుమతించి వాటిపై చర్చ చేపట్టాలని గౌరవ సభాపతిని కోరారు. )

MR. SPEAKER: Today is the last day. ఈరోజు చివరి రోజు, చాలా ఎజెండా వుంది. ఎన్ని విషయాలు చర్చించాలనుకుంటే అన్ని విషయాలు ఈనాటి ఎజెండాలో వున్నాయి. ఈరోజైనా మనం నేరుగా క్వశ్చన్ అవర్‌కు వెళ్లి దాన్ని పూర్తి చేసుకుని, మీరు అడిగిన అంశాలను పూర్తి చేద్దాం . దయచేసి ఈరోజైనా సహకరించండి.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : అధ్యక్షా, చివరి రోజైనా కనికరించండి. కంటిన్యుయస్‌గా వారం రోజుల నుంచి అడుగుతున్నాం, తెలంగాణాపై తీర్మానం చేసి చర్చ చేపడుదాం .

మిస్టర్ స్పీకర్ : ఈరోజు క్వశ్చన్ అవర్ తర్వాత మీరు చెప్పదలుచుకున్న విషయాలన్నింటినీ చెప్పండి. ఈరోజు ఇచ్చినటువంటి వాయిదా తీర్మానాలన్నీ కూడా తిరస్కరించబడ్డాయి. గత ఐదు రోజుల నుంచి

వాయిదా తీర్మానాలలో ప్రస్తావించిన అంశాలను స్టేట్మెంట్ల రూపంలోగాని, చర్చా రూపంలో గాని ఈ హౌస్‌లో తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నాం . దయచేసి సహకరించండి.

డా. జి. విజయరామారావు : సార్, తెలంగాణా రాష్ట్ర విషయం తీర్మానం ద్వారా చర్చ చేపడుదాం .

మిష్టర్ స్పీకర్ : ఈ వాయిదా తీర్మానాలను క్వశ్చన్ అవర్‌కంటె ముందు ఇచ్చి ఈవిధంగా సభా సమయాన్ని కోల్పోతున్నారు. లాస్ట్ టైమ్ కూడా నేను చెప్పాను. We have to re-look at the whole House. This cannot go on like this.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): 9,000 acres of Wakf Land The occupied land also belongs to Wakf Board.

మిష్టర్ స్పీకర్ : దయచేసి అందరూ సహకరించండి, ఈరోజు చివరి రోజు . మీరు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో సూచించిన అంశాలన్నింటినీ ఈరోజు చర్చించడానికి రెడీగా వున్నాం . అన్నింటికీ తగిన సమయం కేటాయించి చర్చించుదాం . ఈవిధంగా చేస్తే ఏ అంశమూ చర్చకు రాదు. దయచేసి సహకరించండి, ఎజెండాను పూర్తి చేద్దాం .

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) : ఆర్‌టిసి ను ప్రైవేటుపరం చేస్తున్నారు. ఆర్‌టిసి ను రక్షించండి సార్.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట) : సార్, ఆర్‌టిసి ను ప్రైవేటైజ్ చేస్తున్నారు, కార్మికులంతా రోడ్డున పడే పరిస్థితి వుంది సార్.

(ఈ దశలో టిడిపి సభ్యులు ... ప్రైవేటుకు 1600 కి.మీ . ..... అని వ్రాసివున్న ప్లకార్డులను సభలో ప్రదర్శించారు. )

మిష్టర్ స్పీకర్ : ఈవిధంగా అల్లరి చేస్తుంటే ఏవిషయం చర్చకు వస్తుందండీ? కనీసం చివరి రోజైనా సహకరించండి. Kindly co-operate. Today is the last day. We will take up most probably all the items. We are all ready now. Kindly co-operate. Let us finish it up.

SRI AKBARUDDIN OWAISI: 9,000 acres of land. Gazette is there.

MR. SPEAKER: At least on the last day let us finish the agenda.

(Interruptions)

What is that? Mr. Nagesh, what is that? Please get up. There should be decency and decorum. There should be limit. All the issues are there in the agenda.

(ఆర్‌టిసి ని కాపాడండి ....... అని టిడిపి మరియు సిపిఎం పార్టీ సభ్యులు సభలో నినాదాలు చేశారు.)

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) ః సార్, అందరికీ ఐదైదు నిముషాల టైమ్ ఇవ్వండి , వారివారి విషయాలను ప్రస్తావిస్తారు.

మిస్టర్ స్పీకర్ ః మీరు గత వారం రోజుల నుంచి అడుగుతున్న అంశాలన్నీ ఈనాటి ఎజెండాలో వున్నాయి. I request the Members to kindly co-operate.

విజయరామారావుగారూ, చివరి రోజైనా చర్చల్లో పాల్గొనండి. సభా సమయాన్ని కాపాడండి. అన్ని అంశాలు చర్చకు వస్తాయి, ఈవిధంగా చేస్తే ఏదీ చర్చకు రాదు. మీమీద ఉన్న గౌరవంతో ఒక్కొక్క రోజే సస్పెండ్ చేస్తూ వచ్చాను. ప్రతిరోజూ అదే విధంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు, ఈవిధంగా రోజూ చేస్తూ సభా సమయాన్ని వృధా చేస్తే ఎలా? This is the last day. Let us finish the agenda.

**(ఈ దశలో టిఆర్ఎస్ పార్టీ సభ్యులు ..... బ్రతకడానికి వచ్చి బాగు చేశామంటారా – దత్తపుత్రుల పాలన వద్దు స్వయం పాలన ముద్దు – ఆశతో ఆత్మను అమ్ముకోవద్దు తెలంగాణా ద్రోహులు కావద్దు – నాడు ప్రతిపక్షంలో తెలంగాణా ఫోజు నేడు మంత్రి పదవిపై మోజు – అప్పుడు ఇప్పుడు ద్రోహం కాంగ్రెస్‌దే – టిఆర్‌సిసి మీనోట్లో ఆర్‌సిసి, సిగ్గుసిగ్గు – అసత్యాల అభివృద్ధి కాదు, ఆత్మగౌరవం కావాలి – తెలంగాణా వంత పాడుతారా, వంచకులవుతారా – దేహీ దేహీ అంటూ వచ్చి హైదరాబాదు మాదంటారా – అని వ్రాసివున్న బ్యానర్లను పట్టుకుని వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. )**

మిస్టర్ స్పీకర్ ః మీరందరూ కూడా చర్చల్లో పాల్గొనండి. రోజూ ఈవిధంగా అయితే బాగుండదు. ఇది మంచి పద్ధతి కాదు. I am telling everybody. All that will come up in the discussion. But not like this. రోజూ మీరు ఇక్కడికి రావడం, సస్పెండ్ కావడం వాటీజ్ దిస్? మూడు రోజులు వరుసగా హౌస్ అడ్జోర్న్ అయింది ఏ అంశాలను చర్చించకుండా . మీరు మూడు రోజులూ సస్పెండ్ అయ్యారు. చివరి రోజైనా దయచేసి చర్చలో పాల్గొనండి. I am requesting the Members. This is not good. I am appealing to you. Everyday it is not good. Kindly co-operate. What is this> What is that you are telling the House. Kindly co-operate. I request all of you.

(ఈ సందర్భంగా వెల్‌లో వున్న టిఆర్ఎస్ సభ్యులు ..... సాధిస్తాం సాధిస్తాం తెలంగాణా సాధిస్తాం .... అని గట్టిగా నినాదాలు చేశారు. )

ఉ.8.40

MR. SPEAKER: Please go back to your seats. దయచేసి మీరు మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. మీ నిరసన ఆవేదన వ్యక్తం చేశారు. మీరు రెండు రోజులు సస్పెండ్ అయ్యారు. చర్చలో పాల్గొనండి. మీరు ఏది చెప్పాలనుకున్నా చర్చ ద్వారా చెప్పండి. మాట్లాడడానికి అవకాశం వస్తుంది.

డా. జి. విజయరామారావుః పోయిన శాసనసభలో పెండింగులో ఉన్న అంశం . ఈ శాసనసభలో అయినా అవకాశం ఇవ్వండి. . .. . .. .

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః విజయ రామారావుగారు మీకు లిమిటేషన్సు తెలుసు. రూల్సు అండ్ రెగ్యులేషన్సు తెలుసు. మీ వల్ల మూడు రోజులు హౌస్ అడ్జర్న్ అయింది. లాస్ట్ రెండు రోజులూ ఒక్క రోజు వరకు సస్పెండ్ చేయడం జరిగింది. మీ పార్టిసిపేషన్ అవసరమని ఎవ్రీటైమ్ వన్ డే సస్పెండ్ చేశాము. మీ అభిప్రాయాలు చెప్పారు. మీరు కూడా అర్థం చేసుకోవాలి. వేరే మార్గాలు లేకుండా చేస్తున్నారు. ఇంకా ఇష్యూస్ చర్చించాలి.

డా.జి. విజయరామారావుః ఆరోజు నిబంధనలు అడ్డు వచ్చాయి. ఈ రోజు కూడా నిబంధనలు అడ్డేనా? మాకు మైకు ఇవ్వండి.

MR. SPEAKER: You have made your stand. Your token of protest is registered. నేను మీ రక్షణకు వచ్చి మీ సమస్య చర్చ ద్వారా చెప్పమని అంటున్నాను. You leave it there. I am sorry. డెయిలీ వన్‌డే అని చెబితే ఒక విశ్వాసంతో మళ్లీ వచ్చి సభా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని వన్‌డే మాత్రమే సస్పెండ్ చేయడం జరిగింది. చర్చలో పార్టిసిపేట్ చేయండి. I am sorry. We have to get down to the business. మీరు ప్రొసీడింగ్సు జరుగకుండా చేసే విధానంలో ఉన్నారు. I am sorry. We will not like to suspend every day. Only one day. మీరు మీ సీట్లలో కూర్చోండి. The entire House has agreed for this. Not ore more than one day. ఇక్కడ కొంతమంది, అక్కడ కొంతమంది నిలబడి మైకు ఇవ్వాలంటే ఎలా? విజయరామారావుగారు I am sorry. You are trying to obstruct the House repeatedly. I am sorry. You go back to your seats. If you want to register your protest and walk out I will allow. Nothing more than that. Vijayarama Rao Garu, I am making it very clear. Twice You have been suspended for obstructing the House. My request is if you want to register your protest I will allow you. ఈ హౌస్‌లో సాధ్యం కాని విషయాలు రెయిజ్ చేస్తే ఇట్ విల్ నాట్ బి పాజిబుల్. ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్సు మీద మాట్లాడాలంటే ఎలా? I cannot allow. You register your protest and limit your protest to the subject which can be taken up here. మీరు మాట్లాడేది ఉపన్యాసం కాదు. నిరసన తెలుపుతానని అన్నారు . కాబట్టి మైకు ఇస్తున్నాను.

( అంతరాయం)

I am sorry. It will not be possible. You limit yourself to that. If everybody wants to convert it into debate it is not possible. విజయరామారావుగారు మీకు అవకాశం ఇస్తే ఒవైసీగారు వెంకటరెడ్డిగారు అందరూ మైకు అడుగుతున్నారు. మరల సమయం లేదు, సమయం లేదు అంటారు. అర్థం చేసుకోండి.

SRI AKBARUDDIN OWAISI: 9,000 acres of Wakf Land is encroached.

§ MR. SPEAKER: If that is the case I will not allow. I am sorry. I cannot allow.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : ఇటీజ్ నాట్ గుడ్ ఫర్ ది చెయిర్.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, మాకు కూడా అవకాశం ఇవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : వారికి రెండు నిమిషాలు సమయం ఇస్తే మాకు ఒక్క నిమిషం సమయం ఇవ్వండి.

MR. SPEAKER: I will not allow. No. Viajayarama Rao garu, I am sorry. You are not getting support. I cannot allow. మీకు సపోర్టు రావడం లేదు. అయామ్ సారీ . మీకు మైకు ఇస్తే వాళ్లు అడుగుతున్నారు.

(ఈ దశలో ఎమ్ఐఎమ్ సభ్యులు వెల్ వద్దకు వచ్చారు.)

మీకు మైకు ఇస్తే నిరసన తెలుపుతున్నారు. ఐ విల్ నాట్ అలౌ. I am making it clear. Nobody will be allowed. I am sorry. Mr. Owaisi, kindly understand. What is that you want to protest?

MR. SPEAKER: Kindly allow us Sir.

(ఈ దశలో టిఆర్ఎస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

లాస్ట్ త్రీ డేస్ నుండి నిరసన తెలుపుతున్నారు. నిరసన తెలిపి వెళుతానన్నారు. Everybody wants to talk. I am telling you. There is a little bit of flexibility the Chair can adopt. Within that sphere of flexibility I am trying to accommodate him. If you want to take it as a precedent I want to talk. I want to speak. I am sorry. The House cannot go on. You have to appreciate. There is limitation on the Chair. Within the scope I am trying to accommodate. They have got suspended for two days. You wanted to register your protest and walk out. అందరూ మాట్లాడుతామంటే చాలా కష్టం .

(టిఆర్ఎస్ సభ్యులు పోడియం దగ్గర నిలబడి జై తెలంగాణా, జై జై తెలంగాణా అనే నినాదాలు చేయసాగారు.)

ఉ. 8.50

SRI AKBARUDDIN OWAISI: There is 9,000 acres of land belonging to Wakf Board which has been encroached.

(Interruptions)

MR. SPEAKER: When I said going by the spirit by them going by the events which happened in this august House for the last four days I am sorry. I am not trying to discriminate Members and Parties. Vijayarama Rao garu, I am sorry. You are not getting support. I am sorry. You are not getting support. I cannot help. I am sorry. I will not allow. I wanted to accommodate. I am putting everything in front of the House. The other Members are protesting. They are protesting. I have to take their view also. You are not getting the support.

(At this juncture, the Hon"ble Members of TRS rushed to the Podium.)

మిస్టర్ స్పీకర్: విజయరామారావు గారు! I am sorry. I wanted only you. But, if everybody wants to speak it is difficult. I am sorry. I cannot allow. Vijayarama Rao garu, I have made it very clear. Going by what happened for the last three days గత మూడు రోజుల నుండి జరిగిన విషయాలను దృష్టిలో పెట్టుకొని I thought. But, yes. But, all the

Members want to speak. ఈ రోజు ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. ఆరుగురు మాట్లాడాలంటే then again it is totally in a different position. .అందరినీ మాట్లాడించాలంటే ఎట్లా? It cannot be conditional. Allow us, allow us అంటున్నారు. It is difficult. You have to go by the spirit. If you do not want to go back I am sorry. We will have to get back to the business. Please go back to your seats. Please go backs to your seats. Please go back to your seats.

("తెంగాణా అమరవీరులకు జోహోర్లు " అంటు టి.ఆర్.ఎస్ సభ్యులు నినాదాలు చెయ్యసాగారు)

దయచేసి మీ సీట్ల దగ్గరకు వెళ్లండి. Please go back to your seats. I am sorry I am once again appealing to all the Members. దయచేసి మీ సీట్ల దగ్గరకు వెళ్లండి. If you do not go back to your seats I have to name again. మా ముందు వేరే ఆప్షన్ లేదు. I will be forced to name you again. మీ సీట్ల దగ్గరకు వెళ్లండి. The Hon'ble Members who are trying to obstruct are named. Yes. Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వరుసగా నాల్గవ రోజు కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడడం, నాల్గవ రోజు కూడా ఇలాంటి రిజల్యూషన్‌ని మూవ్ చెయ్యడం చాలా బాధాకరం. సభను నడిపించుకుందామని తమరు ఎన్ని సార్లు చెప్పినా వారు వినేటట్లు లేరు. తప్పనిసరి పరిస్థితులలో ఈ తీర్మానాన్ని తమ అనుమతితో మూవ్ చేస్తున్నాను.

## ప్రకటన

## తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

Sir, I beg to move:

"That under sub-rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for the day.

Sri Bapu Rao, S.
Sri Chandra Skhar,d A.
Sri Eshwar, K.
Sri Govind Naik, A.
Sri Laxma Reddy, Ch.
SRi Laxma Reddy, K.
Sri Laxmikantha Rao, V.
Sri Nagesh, K.
Sri Narsimha Reddy, Nayani
Smt. Padma Devender Reddy, M.
Sri Padma Rao, T.
Sri Prathap Reddy, K.
Sri Rajender, E.
Sri Ramalinga Reddy, S.
Sri Ravinder Reddy, E.
Sri Satyanarayana Reddy, M.
Sri Vijaya Rama Rao, G.
Sri Harish Rao, T.

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for the day.

Sri Bapu Rao, S.
Sri Chandra Skhar,d A.
Sri Eshwar, K.
Sri Govind Naik, A.
Sri Laxma Reddy, Ch.
SRi Laxma Reddy, K.
Sri Laxmikantha Rao, V.
Sri Nagesh, K.
Sri Narsimha Reddy, Nayani
Smt. Padma Devender Reddy, M.
Sri Padma Rao, T.
Sri Prathap Reddy, K.
Sri Rajender, E.
Sri Ramalinga Reddy, S.
Sri Ravinder Reddy, E.
Sri Satyanarayana Reddy, M.
Sri Vijaya Rama Rao, G.
Sri Harish Rao, T.

(Pause)

The motion was adopted and the Members mentioned were suspended from the service of the House for the day.

మిస్టర్ స్పీకర్: ఎవరైతే సభ్యులు సస్పెండ్ అయ్యారో వారు సభనుండి బయటకి వెళ్లాలని కోరుతున్నాను. I request the Members to kindly move. I request the Members to kindly move out. Till the suspended Members go out the House is adjourned for half-an-hour.

(The House then adjourned at 8.55 A.M)

((**The House Reassembled at 9.17 a.m. with Hon'ble Speaker in the Chair)**

## సభా కర్యక్రమము

MR. SPEAKER: Yes, the members who have been suspended please leave the House.

డా.జి.విజయరామారావుః అధ్యక్షా, మార్షల్స్ మామీద దౌర్జన్యం చేశారు.

మిస్టర్ స్పీకర్ః I am sorry. రోజూ ఈవిధంగా చేయడం, సస్పెండ్ కావడం ఇలా చేయడం బాగుండదు. మీరు కూడా కొన్ని సాంప్రదాయాలు పాటించాలి. Once you are suspended you should leave the House. ఒకసారి ఒక గౌరవసభ్యుల పేర్లు అనౌన్స్ చేసి మోషన్ మూవ్ అయి, సస్పెండ్ అయిన వారు దయచేసి బయటికి వెళ్లాలి. అంతేగానీ, అటు వెపు వెళతామని గందరగోళం చేస్తామని ఇలా చేయడం బాగుండదు. It is not good for us. This is not the right way. మీ నిరసన తెలపాలి. Now you have been suspended for the day. Please leave the House. I request all the members who have been named may please leave the House

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) ః అధ్యక్షా, మీరు లేనప్పుడు మామీద మార్షల్స్ దౌర్జన్యం చేశారు.

మిస్టర్ స్పీకర్ః గౌరవ సభ్యులు ఎవరైతే సస్పెండ్ చేయబడ్డారో, వారి దయచేసి సభనుంచి బయటికి వెళ్లాలి. The members named are requested to please leave the House. నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీ పైన కూడా బాధ్యత ఉంటుంది. రోజూ ప్రొద్దున ఇదే కార్యక్రమం అంటే బాగుండదు. It is not good. ప్రజలకు రోజూ ఏమి చెబుతాము. ఎవరైత్ ఈ రోజు సస్పెండ్ అయ్యారో వారు రోజు సభనుంచి బయటికి వెళ్లాలని మరొకసారి చెబుతున్నాను. if you are willing to participate then i will also look into the issue of revoking the suspension. I am once again making this appeal to you if you are willing to participate in the discussion we will revoke the suspension.
ఉ.9.20

అల్లరిచేస్తాము, ఇక్కడే సభలో ఉంటాము అంటే, You are already suspended. You are requested to leave the House.

Vijayarama Rao garu, I am making it very clear. మీరు సభలో చర్చలో పార్టిసిపేట్ కావాలంటే as a Speaker I will revoke the suspension. I will ask the Government to move a Resolution. కానీ మీరు హౌస్‌లో ఉండి అల్లరి చేస్తాము అంటే you are already suspended. You are requested to please leave the House. The Rules are very clear ఈ రూల్స్, రెగ్యులేషన్స్, ప్రాక్టీసు అన్నీ ఉన్నాయి . దయచేసి ఫండమెంటల్‌గా మనం కొన్ని సంప్రదాయాలు పాటించాలి . నిరసన తెలిపే విధానాలు కొన్ని ఉంటాయి . ఈ విధంగా బాగుండదు . You are already suspended, you are requested to please leave the House. There is only one option

మీరు వెళ్లి చర్చలో పార్టిసిపేట్ అవుతాను అంటే suspension will be revoked. ఈ విధంగా హౌస్‌ను స్టాల్ చేస్తామని అంటే you should understand you stand suspended.

I request the Members who have been suspended to kindly leave the House. మీరు అదే పట్టుదలతో ఉంటే మిగతా బిజినెస్‌కు వెళ్లాలి . దయచేసి మీరు బయటకు వెళ్లాలి .

డా . జి . విజయ రామారావు : మా గౌరవసభ్యులపైన మార్షల్స్ దాడి చేశారు .

MR. SPEAKER :Kindly leave the House. మీరు దయచేసి బయటకు వెళ్లండి . I request all the Hon'ble Members who stood suspended to leave the House.

All the Hon'ble Members whose names were mentioned, kindly leave the House. See this is not good. I am appealing to Vijayarama Rao Garu to please leave the House. ఎంత పెద్ద ఇస్యూ అయినా, సభా సంప్రదాయాలు అనేవి ఉంటాయి . దయచేసి వాటిని కాపాడండి . I request the Members who have been suspended to kindly leave the House. దయచేసి మీరు బయటకు వెళ్లండి . The House has certain good traditions. మీరు నిరసన తెలిపారు . అభ్యంతరం చెప్పారు. Please leave the House ఎందుకంటే the House has to continue with the Business. The Members who stand suspended are requested to leave the House. దయచేసి బయటకు వెళ్లండి . హౌస్‌లో కార్యక్రమం ఐపోయింది . You can continue outside the House.

( టిఆర్ఎస్ పార్టీ గౌరవసభ్యులు జై తెలంగాణా, జై, జై తెలంగాణా , ప్రభుత్వ మొండివైఖరి నశించాలి అని నినాదాలు చేస్తూ సభ నుండి నిష్క్రమించారు )

MR. SPEAKER : Thank you for the cooperation. As decided, ఈ రోజు, నిన్న కొనసాగుతున్న ల్యాండ్ అండ్ రింగ్‌రోడ్ ఇస్యూ will be taken up.

( టిడిపి, సిపి ఐ, సిపిఎం పార్టీలు క్వశ్చనవర్ తీసివేయవద్దని తమస్థానాల నుండి నిలబడి రిక్వెస్ట్ చేయసాగారు )

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, కనీసం ఆర్‌టిసి క్వశ్చన్‌కయినా అవకాశం ఇవ్వండి .

MR. SPEAKER : Yes, what I will do is the Question hour stands deemed. No more question hour now. దయచేసి కూర్చోండి. నేను ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడాను. I will take up Zero Hour straightaway and Members can make a mention . I have already appealed to all the Floor Leaders. అందరితో చెప్పడం జరిగింది . We have to get on to the main subject . ఈ రోజు ఎజెండా చాలా ఉంది కాబట్టి please sit down.

శ్రీ వై . రామకృష్ణుడు : క్వశ్చనవర్ కావాలని తమరిని అడిగాము .

మిస్టర్ స్పీకర్ ః రామకృష్ణుడు గారూ, క్వశ్చనవర్ కావాలని అందరూ అడిగారు . ఇప్పుడు 9 . 30 అయింది . There are also other issues. ఈ రోజు ఎజెండా పూర్తిచేయాలి . ఈ రోజు చివరి రోజు . It is already over now. We will close the question hour. After closing the question hour, we will take up the rest of the issues . I have already made an appeal to all the Floor Leaders. దయచేసి కూర్చోండి .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)

All the questions are deemed to have been answered.

Now, I have an announcement to make.

## ప్రకటన

I am to announce to the House that as per the proviso to Rule 41 and also Sub Rule 7 of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 136 Starred Questions, 17 Unstarred Questions and 12 Short Notice Questions which were not included in the lists till 31-8-2006 are placed on the Table of the House. They shall form part of the Proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Unstarred and Short Notice Questions and Notices under Rule 74 and 304 which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

We will go to Zero Hour as agreed in the Floor Leaders Meeting.

## సభాకార్యక్రమము

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు (కుప్పం) ః మాకు క్వశ్చనవర్ కావాలి .

( టిడిపి సభ్యులు తమస్థానాలలో నిలబడి క్వశ్చనవర్ కావాలని డిమాండ్ చేయసాగారు )

MR. SPEAKER : What is this, I have already spoken and conveyed.

ఉ. 9.30

క్వశ్చన్ అవర్ కావాలంటారు. మిగతా వాటి మీద డిస్కషన్ కావాలంటారు. నేను ఇప్పుడు ఏమి చెప్పానండీ? Listen to me.

(అంతరాయం )

అవునండీ చెప్పాను Today we will straight away take up Zero Hour followed by ...

(అంతరాయం )

అవునండీ, ఆల్‌రెడీ ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించి చెప్పడం జరిగింది.

(ఎవరికి చెప్పారు అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

ఈ రోజు ఎజెండా ఉంది. కాబట్టి క్వశ్చన్ అవర్ గురించి I have already conveyed. I have already told. నిన్న మిగిలిపోయిన అజెండాను ఈ రోజు తీసుకుందామని చెప్పాను. ఈ విధంగా అంతరాయం కల్గిస్తుంటే, రోజూ క్వశ్చన్ అవర్ పోతున్నది. మరో వైపు క్వశ్చన్ అవర్ టేకప్ చేయాలంటారు. క్వశ్చన్ అవర్ కాగానే మిగతా ఎజండా తీసుకోవాలంటే, We will straight away take up Zero Hour. Every question is important. Who is disciminating?

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు): మూడు రోజులు హౌజ్‌ను ఎందుకు అడ్జర్న్ చేశారు సార్? ప్రజా సమస్యల గురించి చర్చించకపోతే అసెంబ్లీ ఎందుకు?

మిస్టర్ స్పీకర్ : చర్చలో పార్టిసిపేట్ చేయాలనే ఉద్దేశ్యం మీకు లేదు.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మీ ఇష్టా రాజ్యమా? You have to give us opportunity.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR. SPEAKER: Unless you co-operate how this will happen? I am sorry. This is not proper.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గర నిలబడి అంతరాయం కల్గించసాగారు )

You want to come and create scene in the House. Beyond that you do not want to participate in discussion. రింగు రోడ్డుపైన చర్చ జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ జరుగుతుంది. కాని ఈ విధంగా డీవియేట్ కావడం మంచిది కాదు. Yes.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట): (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి ) అసెంబ్లీని మీ గాంధీ భవన్‌లో పెట్టుకోండి. సార్, స్పీకర్ గౌరవాన్ని వాళ్లు తీసేస్తున్నారు.

MR. SPEAKER: I will not react to all those remarks Mr. Janardhana Reddy. I am sorry. It is very unfortunate. I am telling. We will take up Zero Hour. This type of deviation is not good. I have already made it very clear. Please go back to your seats. Kindly co-operate.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గత కొన్ని వారాలుగా అవుటర్ రింగు రోడ్డు విషయం ప్రముఖంగా ప్రజల్లోనూ, పత్రికల్లోనూ చర్చనీయాంశం అయింది. నిన్న గౌ. దేవేందర్ గౌడ్‌గారు కొంత వరకు మాట్లాడారు.

మధ్యలో ఏదో ఒక మాట వచ్చినపుడు, దాంతో కొంత సమయం పోయింది. సభ అడ్జర్న్ కావడం జరిగింది. కనీసం ఈ రోజైనా ఆ ప్రసంగాన్ని కొనసాగించడం ........

(శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి, శ్రీ ఇ. దయాకర్‌రావుల నుండి అంతరాయం )
( ఈ దశలో డా.జి. చిన్నారెడ్డి జోక్యం చేసుకోగా )

శ్రీ ఇ. దయాకర్‌రావు : (జి. చిన్నారెడ్డినుద్దేశించి ) నిన్న ఒక డప్పు, ఈనాడు ఒక డప్పు కొడుతున్నావు.

శ్రీ కె. రోశయ్య : ప్రభుత్వ వాదనను కూడా వినిపించవలసి ఉంది. ఒకటి. రెండవది, క్వశ్చన్ అవర్ గురించి తమరు ఒక రూలింగ్ ఇచ్చారు......

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : స్పీకర్‌గారు నిన్న కూడా ఒక రూలింగ్ ఇచ్చారు. దాని గురించి చెప్పరే.

శ్రీ కె. రోశయ్య : సార్, నేను వారితో మాట్లాడటం లేదు. నేను ఛైర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఒక రూలింగ్ ఇచ్చారు. ఆ రూలింగ్ ప్రకారంగా నడుచుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అనే మాట లోపల చెప్పాము, బయట చెప్పాము, రేపూ చెపుతాము...

శ్రీ ఇ. దయాకర్ రావు : ఇక ఇక్కడ అసెంబ్లీ ఎందుకు? గాంధీభవన్‌లో పెట్టుకోండి. (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి ) మీరంతా స్పీకర్‌గారి గౌరవాన్ని తీసేస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య : సార్, ఈ విధంగా అరుపులు, రంకెలతో స్పీకర్‌గారిని, సభలో ప్రభుత్వాన్ని, ప్రతి ఒక్కరిని బెదిరిస్తే సాగే వ్యవహారం కాదు. గాంధీభవన్‌లో పెట్టాలా? గాంధీభవన్‌లో ఇటువంటి హాల్ లేదు. మీ దగ్గర ఉంది. ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో శాసనసభ సమావేశాలు జరుపుకునే హాల్ ఉంది...

(ఈ దశలో శ్రీ ఎనమల రామకృష్ణుడు పక్కన ఉన్న సీటు వద్ద నిలబడి శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి అంతరాయం కల్గించసాగారు)

MR. SPEAKER: Yes, Mr. Balaram garu, please go back to your seat. You please go back to your seat..మీ సీట్లోకి వెళ్లి కూర్చొండి. మీకు కేటాయించిన సీట్లోల్లో మీరు కూర్చోండి. You have to go bacsk to your seat.

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి (అద్దంకి) : ఎందుకు కూర్చోలి ? అందరికీ చెప్పండి.

MR. SPEAKER: Please go back to your seat. Everybody has to sit in his seat. Everybody has to go back to his seat. Please go back to your seat. Balaram garu,

please go back to your seat. I am requesting all the Members to go back to their seats ear-marked for them.

(శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి ఇంకా మొదటి వరసలోని సీటు దగ్గరే నిలబడి అంతరాయం కల్గించసాగారు )

శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి : అటు వైపు (అధికారపక్షం వైపు చూపిస్తూ) కూడా చెప్పండి. అక్కడ ఎవరూ తమ తమ సీట్లల్లో కూర్చోలేదు.

మిస్టర్ స్పీకర్ : అందరికీ చెపుతున్నాను. ఎవరెవరికి ఏయే సీట్లు ఇవ్వబడ్డాయో, ఆ సీట్లోలో కూర్చోవాలి.

(ఈ దశలో శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి తమ సీటు వద్దకు వెళ్లబోతుండగా శ్రీ ఇ. దయాకర్‌రావు, శ్రీ పి. కేశవ్‌లు వద్దని వారించసాగారు)

SRI P. KESHAV: You tell them also, Sir.

MR. SPEAKER: I am requesting all the Members to go back to their seats ear-marked to them. You have to sit in your own seats.బలరామ్‌గారూ మీ సీట్లోకి వెళ్లి కూర్చోండి. దయచేసి వెళ్లండి. You go back to your seats.

(ఇంకా శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి ముందు వరస సీటు దగ్గరే నిలబడి అంతరాయం కల్గించసాగారు)

You please go back to your seats. You do not want to go to your seat? Fine. I will leave it. I tell everybody to sit in his seat. In this way you want me to continue the House?

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి : మీరు అందరికీ చెప్పండి. అక్కడ జరుగుతున్న దానిని కూడా రెక్టిఫై చేయండి. అప్పుడు నేను వెళ్లతాను.

MR. SPEAKER: You do not want to go to your seat? సీటు దగ్గరకు వెళ్లనంటారు. నేను చెప్పితే వినరు . మీ ఇష్టం వచ్చినట్లుగా కూర్చొంటాము అంటారు. Is this the way? మీ స్థానంలోకి వెళ్లి కూర్చొండి.

శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి : అందరికీ చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : అందరికీ చెపుతున్నాను. I am telling everybody. Please go back to your seat. Is this the way? What did I say? Please go and sit in your seat. I am telling everybody to please go back and sit in his seat.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : సార్ కేవలం ఓటింగ్ అప్పుడే తమ తమ సీట్లోలో కూర్చొవాలి. మిగతాప్పుడు ఎక్కడ నుండైనా మాట్లాడవచ్చు.

శ్రీ వై. రామకృష్ణుడు : సార్, మీరు అటు వైపు చూడండి. దివాకర్‌రెడ్డిగారు ఎక్కడ కూర్చొన్నారో చూడండి. వెనక్కి కూర్చొన్నారు.

మిస్టర్ స్పీకర్ : దివాకర్‌రెడ్డిగారూ, వెనక నుండి వచ్చి మీ సీటులో కూర్చొండి. Mr. Diwakar Reddy please go and sit in your seat.

(దాంతో శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి వెనక నుండి వచ్చి తమ సీటులోకి వచ్చి కూర్చొన్నారు )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఆవేదన పడి ఒకటే మనవి చేస్తున్నాను. సభా సమయం అంతా వృధా అయిపోతున్నది. అసలు సమస్య చర్చించాలనే ఆసక్తి ఉంటే మనమందరం కూడా ఒక పద్ధతిలో మాట్లాడుకుని వ్యవహారం చేయాలి. నిన్నటి అంశం చర్చకు రాకుండా అక్కడినే ఆగిపోవాలనుకుంటే, ఆ ధోరణి వేరు. సాంప్రదాయాల ప్రకారంగా నాకు తెలిసినంత వరకు నిబంధనల ప్రకారంగా ఏ సభ్యుడైనా లేచి మాట్లాడేటప్పుడు వారి వారి స్థానం దగ్గర నిలబడి మాట్లాడటం అనేది పార్లమెంటరీ సాంప్రదాయం. మధ్యలో ఏదైనా బహుశా నేను ఒక మాట చెప్పవలసి వస్తే, రామకృష్ణుడుగారి దగ్గరకో, నర్సింహాయ్యగారి దగ్గరకో వెళ్లి మాట్లాడటం అంగీకరించబడింది. నేను సభలో లేచి తమరిని ఉద్దేశించి, సభనుద్దేశించి మాట్లాడాలంటే, తప్పనిసరిగా నిబంధనలకు, సాంప్రదాయాలకనుగుణంగా నాకు కేటాయించిన సీటు నుండే మాట్లాడాలి. అయితే ఈనాడు సభ్యులు దానికి భిన్నంగా వ్యవహరించడమే కాకుండా, తాము స్పష్టంగా ఆదేశం ఇచ్చిన తరువాత దానిని అందరూ శిరసావహించాలి. అంతేగాని, ఛైర్‌ను కూడా డెఫైన్ చేసే విధంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు. ఇప్పటికే 9.35 దాటిపోయింది. నా రిక్వెస్టు ఒకటే సమస్యను చర్చించాలనే ఆసక్తి ఉన్న వాళ్లందరూ ఆ అంశానికి ప్రాధాన్యత ఇద్దాము. చర్చ చేద్దాము. జవాబు ఇవ్వనీయండి. ఇంకా తృప్తికరంగా లేకపోతే మరల అడిగి సమాధానం రాబట్టుకోవచ్చు. అంతే గాని, సమస్యను చర్చించుకోకుండా చేసి, ఆ రకంగా సభా సమయం వృధా చేసుకోవడం మంచిది కాదు. చంద్రబాబునాయుడుగారు ఒక మాట అన్నారు-- నిన్న ముఖ్యమంత్రిగారు తమ సభ్యుల్ని లెగండి లెగండి అని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం మంచిది కాదని. రైట్ . మీరు చెప్పినటువంటి మాట నిజమే. గౌరవించదగిందే ప్రతి ఒక్కరు. అయితే ఇప్పుడు బలరామకృష్ణమూర్తిగారు స్పీకర్‌గారి ఆదేశం తరువాత వెళ్లబోతుంటే, వెళ్లొద్దు వెళ్లొద్దు అంటూ ఆపారు. అది మీరు చూశారా లేదా? రామకృష్ణుడుగారూ, మీరు చూచారా లేదా? ఏ మర్యాదండీ? మీకు ఒక సూత్రం, అధికార పార్టీకి ఇంకొక సూత్రమా? ఏం పద్ధతి ఇది?

MR. SPEAKER: Now, we will take up the Zero Hour. As assured we will take up Zero Hour.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నిన్న అసెంబ్లీలో జరిగిన దానిని రోశయ్యగారు కోట్ చేశారు కాబట్టి నేను చెప్పవలసి వస్తోంది. నిన్న అసెంబ్లీలో చాలా స్పష్టంగా ఇవన్నీ వచ్చినపుడు చెప్పాను........

(అంతరాయం )

ఉ.9.40

అసెంబ్లీలో చూస్తే ఏ ఐదారు మందో డిక్టేట్ చేస్తే ఈ అసెంబ్లీ నడుస్తుందని అనుకుంటున్నారు. అసెంబ్లీ మీ అధీనంలో ఉందని నేను అనుకుంటున్నాను. అది కాదని వాళ్లు ప్రూవ్ చేయాలని చూస్తున్నారు. నిన్న కూడా ఇదే జరిగింది.

రోశయ్య గారు ఒకటి గుర్తుంచుకోవాలి. ఈ రోజు మీరన్నారు మా వాళ్లు డిస్ఒబే చేశారని. నిన్న మేము చెప్పాము. సీనియర్ మెంబర్ రాజేశ్వర రావు గారు కూడా లేచి, ఎవరైనా సభ్యులు ఓటింగ్ టైములో మాట్లాడేటప్పుడు మాత్రమే వారి సీట్సులో గాని, మామూలు టైములో ఎక్కడైనా కూర్చోవచ్చునని చెప్పారు. ఆ క్లారిఫికేషనుతో కూర్చోమని చెప్పామే తప్ప ఇంకొక ఉద్దేశ్యం కాదు. అందుకని నేను చెప్పాను, టైము వేస్టు అవుతుందని, కాబట్టి వెళ్లవలసిందిగా నేను కూడా చెప్పాను.

నిన్న కూడా ఇదే హౌసులో చాలా స్పష్టంగా చెప్పారు స్పీకరు గారు. మొత్తం నేను విన్నాను, నేను నిర్ణయిస్తాను, ఆ విధంగా నిర్ణయిస్తాను, ఈ మేటర్ ఇక్కడ సీజ్ అయిందని అంటే, ముఖ్యమంత్రి గారు, మీరు ఎంతవరకూ ఆర్గ్యూ చేశారో చూశాము.

అధ్యక్షా, తమరు నాకు పర్మిషను ఇచ్చి మైక్ ఇచ్చారు. నేను మాట్లాడతాను అంటే, పక్కనే ఎవరో మాట్లాడతారు, ఒక్క నిముషం అన్నారు మీరు. నేను కూర్చున్నాను. నేను చెప్పదలచుకున్నది, సమయం వేస్టు అవుతోంది, అవసరం అయితే నేను విచారం వ్యక్తం చేసి, సబ్జెక్టుకు పోవాలని. అధ్యక్షా, నన్ను అపోజిషను లీడరుగా పిలిచాక హౌసును అడ్జర్న్ చేసి పోవడం ఎక్కడైనా ఈ సాంప్రదాయం ఉందా? ఎంత బాధ కలుగుతుందో చెప్పండి. మొన్న కూడా అసెంబ్లీలో నేను ప్రొటెస్టు చేస్తాను అన్నపుడు ఇదే మాదిరిగా అడ్జర్న్ చేసుకుని వెళ్లిపోతే, మమ్మల్ని అగౌరవ పరిచే విధంగా మాట్లాడితే మాకు ఎంత బాధ కలుగుతుందో అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ, ఒక్క నిముషం. You can clarify that because ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు he has made an appeal. ముఖ్యమంత్రి గారు మాట్లాడేక లీడరాఫ్ ద అపోజిషనుగా మీరు మాట్లాడేరు. మీ అభిప్రాయం మీరు, వారి అభిప్రాయం వారు చెప్పారు. after that the House was adjourned. You wanted to speak again. ఎవరైనా చెప్పుకునేది, when I made repeated appeals the version should be clear. The entire version should be very clear with clarity. ముఖ్యమంత్రి గారు మాట్లాడి అపీల్ చేశారు. ఆ తర్వాత మీరు మాట్లాడేరు. ఎవరి వెర్షన్ వారు చెప్పారు. After that finally I made it very clear that the battle is with me and that I will examine it. క్లోజ్ చేశాను. So that the question of not giving option to the Leader of the Opposition does not arise. When the opportunity was given to you I expected some magnanimity from both the sides to bring the House back to normalcy. But, unfortunately, it did not happen. So, I left it there. Forecefully we do not expect anybody to express regrets. Only in the larger interest we express. Now, we will leave it there.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీకు హెల్ప్ చేయాలనే ఉద్దేశ్యంతోనే నేను విచారం వ్యక్తం చేస్తూ, సబ్జెక్టు తీసుకుందామని చెప్పడానికి లేచాను. మీరు మైకు ఇచ్చారు. అదే ప్రెస్సుకి కూడా చెప్పాను. మా ఆవేదన అర్థం చేసుకోవాలి. ఒక్క నిముషం ఇచ్చి వుంటే సమస్య పరిష్కారం అయి ఉండేది. ఈ రోజు 3వ క్వశ్చను చాలా ఇంపార్టెంటుది వచ్చింది. మొదటిది కూడా చాలా ఇంపార్టెంటు. రెండు మూడు వచ్చాయి ఇంపార్టెంటువి.

మిస్టర్ స్పీకర్ : అన్ని క్వశ్చన్సూ ఇంపార్టెంటే.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నేను కాదనడం లేదు. కొన్ని ప్రజావసరాలకు సంబంధించినవి చాలా ఇంపార్టెంటు. మా ఆవేదన ఒక్కటే. 9.30 గంటలు కూడా కాలేదు. ఈ హౌసులో మామూలుగా చేసేది, టి.ఆర్.ఎస్. సభ్యులు ఆందోళన చేసినపుడు వారిని సస్పెండు చేసి, వెంటనే తమరు లేచి వెళ్లిపోయారు. వారు వెళ్లిపోయాక అడ్జర్న్ చేసి వుంటే సమయం ఆదా అయివుండేది. అది చేయలేదు. క్వశ్చన్సు రాలేదని బాధ పడుతున్నాము. రాలేదని అంటే, దీని పైన రోశయ్య గారు లేచి మాట్లాడేరు. మేము లోపలకు వచ్చి అడిగేము కావాలని. ఇంతకంటే మేము ఎక్కువ చెప్పలేము.

ఒకటే మా రిక్వెస్టు. నిన్న చెప్పారు, ఎవాక్యుయేటెడ్ ప్రాపర్టీ మీద డిస్కషను అవసరమని, తీసుకువస్తామని. దానికి, ఇంపార్టెంటు క్వశ్చన్సు ఉన్నాయి. మిమ్మల్ని కోరేది, జీరో అవర్ పెట్టి గంటా రెండు గంటలు లాగించకుండా స్ట్రెయిట్ ఎవే రింగురోడ్డు అంశాన్ని తీసుకోండి. కనీసం ఈ రోజైనా ఆ సబ్జెక్టుకు న్యాయం చేద్దాము.

MR. SPEAKER: Yes. We will straight away take up the discussion on Ring Road. Yes. We will take up Ring Road discussion and Devender Goud garu, please continue.

SRI AKBARUDDIN OWAISI: At least give us special mentions.

MR. SPEAKER: There is an appeal to save time. Zero Hour and Special mentions are the same.

SRI AKBARUDDIN OWAISI: You give us opportunity for special mentions.

MR. SPEAKER: No more arguments. Zero Hour.

## జీరో అవర్

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, చాలా ప్రధానమైన సమస్య. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఆర్టీసికి సంబంధించి జీవో నెం.94 విడుదల అయింది. ఆర్టీని కబళించబోయే ప్రభుత్వ వ్యూహంలో మరొక కోణం బైట పడింది. 1600 కిలోమీటర్ల రూట్లకు సంబంధించిన ఈ జీవో బైటకు రాకుండా తొక్కిపెట్టడం జరిగింది. కనీసం 105 మందికి 1600 కిలోమీటర్లను వివిధ పట్టణాలకు సంబంధించిన రూట్లను ప్రత్యేకంగా ఎవరెవరికో ఇవ్వడం అంటే, మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు ఆర్టీసీ ఆన్యాక్రాంతం అవుతోంది. అంతో ఇంతో లాభం వచ్చే రూట్లను ఇవ్వడం అంటే, ప్రభుత్వం నోటితో ఒకటి, నొసటితో ఒకటి ఆర్టీసీకి సంబంధించి చెబుతున్నారు.

నేను మనవి చేసేది, 1600 కిలోమీటర్లు. ఎక్కడ నష్టం వచ్చిందని, ఏ పర్పస్ కోసం ప్రైవేటు వ్యక్తులకు 105 మందికి కిలోమీటర్ల వైజ్ ఎందుకు కేటాయించింది ప్రభుత్వం చెప్పాలి. ఇప్పుడున్న పరిస్థితులలో ఆర్టీసీని రక్షించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో తీసుకువస్తామని అన్నారు. గతంలో ఆర్టీసికి నష్టం చేశారన్నారు. ఇప్పుడు లాభాలబాటలో ఉన్నదానిని అమ్మేస్తున్నారు. కొండ నాలుకకి మందేస్తే ఉన్న నాలుక పోయినట్లవుతోంది. ఈ జీవోకు సంబంధించి ఉపసంహరణ జరగాలి. ఆర్టీసీని రక్షించే చర్యలు తీసుకోవాలి.

MR. SPEAKER: Minister for Transport, you make a note of it.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, తేది 19-10-2005న జె.ఎ.సి.తో ఒక ఒప్పందం ఆర్టీసీ యాజమాన్యం చేసుకుంది. దీనికి సంబంధించి ఆర్టీసీలో అద్దె బస్సుల రద్దుకు అంగీకరించేక టెండర్సు పిలుస్తున్నారు. వాటిని వెంటనే ఆపాలి. అలాగే పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని తట్టుకునేలా ఆర్‌టిసి 10 శాతం బస్సులను కొత్త వాటిని పాత వాటి స్థానే ఆర్టీసీ కొనాలి. నష్టాల పేరుతో ప్రభుత్వం చేయదలచిన రూట్ సర్వేని ఉపసంహరించుకోవాలి. ఈ సాకుతో రూట్సును ప్రైవేటీకరించకూడదని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము. 1600 కిలోమీటర్లను 105 మందికి ప్రైవేటు బస్సు కాంట్రాక్టుకు అప్పగిస్తున్నారని ఆర్‌టిసి కార్మికులలో ఆందోళన పెల్లుబుకుతోంది. ఆర్టీసిని ప్రైవేటీకరిస్తారేమోనని ప్రజలలో, ఆర్టీసి కార్మికులలో నిరాశానిస్పృహలున్నాయి. ప్రయాణీకులకు అత్యంత సౌకర్యంగా ఉండే వాటిని ప్రైవేటీకరించడం వల్ల దుష్ఫలితాలు వస్తాయని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఆర్‌టిసిలో 2 ప్రధాన యూనియన్లు ఉంటే ఇద్దరు ప్రతినిధులను జీవో ఎంఎస్ 153, తేది 21-7-05 ద్వారా ఉత్తర్వులు ఇచ్చినా యూనియన్సు నామినేషన్సు ఇచ్చినా బోర్డులో ప్రాతినిధ్యం కల్పించలేదు. ఇటువంటి వాటి విషయంలో ప్రభుత్వం చర్యలకు పూనుకోవాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే, ఆర్టీసిని చంపదలచుకున్నవాళ్లు, దానిని నాశనం చేసిన వాళ్లు ఉన్నారు. ఏదో కొంత చేద్దామనుకుంటే రోజా పత్రికలలో రాయించడం, దానిని తీసుకుని రావడం. వర్కర్సులోను, మేనేజ్‌మెంటులోను అనుమానాలు లేవు. ప్రభుత్వానికి కూడా అనుమానాలు లేవు. అది ఎక్కడ బాగుపడుతుందోనని లాభాలు వస్తున్నాయని వారికి బాధ వుందేమో అర్థం కావడం లేదు. గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, it is very important question that I am raising in the House because the Minority Welfare discussion could not be taken up. More than 9,000 acres of Wakf land have been encroached.

ఉ.9.50

More than 9000 acres of wakf land has been encroached. I want to give the details. The total extent of land encroached in Baba Sharfuddin Dargah of Maheswaram Mandal is 2131 acres. In that for Apparel Park an extent of 87 acres has been given, for Meat and Poultry Corporation 51 acres has been given, for IMG project 425 acres has been given, for the proposed Urdu University 280 acres has been given and for International Airport Shamshabad 983 acres has been given. Further Shah Raja Husssaini Khathal of Maheswaram Mandal (580 acres), Muslim Maternity Hospital (Jamath-e-Islami) of Maheswaram (450 acres), Ashoor Khana Ali Sadh (490 acres),

Jamia-Nizamia of Rayadurgh village (500 acres), Dargah Hussain Sha Vali of Manikonda Jagir village (1900 acres), Dargah Hussain Sha Vali of Guntapally village in Medak district (1400 acres), Dargah Hussain Sha Vali of Rayadurg (38 acres) have also been encroached. Sir, we have discussed about Lidcap land. I have raised the issue.

All the details are given. Lidcap land is also a wakf land. 660 acres of land has been allotted to APIIC. The other land allotted to HUDA is 29 acres and 250 acres. This is Jamia Ismia land. Land given to Maulana Azad Urdu University is 200 acres and Indian School of Business 200 acres. All this is wakf land.

MR.SPEAKER: Please pass it on.

SRI AKBARUDDIN OWAISI: I request the Government through you to please call for a meeting. Electronic City, Aloor village has 1200 wakf land. We have to protect the wakf land. Always we talk about wakf land. But is it protected?

Sir, if wakf lands are saved from encroachment I would say that 90% of poverty of the muslims can be removed. It can be used for education purpose and upliftment of the muslims. But there is nobody who takes responsibility. Sir, about 10000 acres of wakf land in and around Hyderabad has been encroached. Through you I request the Hon'ble Chief Minister to please call for a meeting. If I am wrong, at least give compensation to Wakf Board. The land can be leased out.

جناب محمد علی شبیر ۔ اکبر الدین اویسی صاحب وقف جائیدادوں کے تعلق سے کہے ہیں۔ میں اسپیکر صاحب کا شکریہ ادا کرنا چاہتا ہوں جنہوں نے تمام فلور لیڈرس کے ساتھ بی۔اے۔سی۔ میں اقلیتی بہبود پر مباحث کیلئے وقت طئے کیا تھا لیکن یہاں پر اپوزیشن لیڈرس ٹی۔آر۔ایس۔ اور تلگو دیشم پارٹیوں کی گڑبڑیوں کی وجہہ سے ایوان کا وقت خراب ہوگیا ہے ۔ جس کی وجہہ سے اقلیتی بہبود پر مباحث نہیں ہوا۔ گورنمنٹ جواب دینے کیلئے تیار تھی اس تعلق سے ایک نوٹ بھی دے دیا گیا۔ اکبر صاحب نے ابھی جو کہا ہے میں اس کو نوٹ کرلیا ہوں ۔

MR. SPEAKER: All the papers are deemed to have been laid and placed on the Table. All the Reports are deemed to have been presented.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy in each of the Regulation No.1 and 2 made by the Andhra Pradesh Electricity Regulatory Commission, as required under Section 182 of the Electricity Act, 2003,

2. A copy in each of the 41st and 42nd Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the years 2001-2002 and 2002-2003, as required under Section 35(3) of the Road Transport Corporation Act, 1950 and

3. A copy in each of the Annual Accounts and Audit Report of the Acharya N.G. Ranga Agricultural University for the year 2002-2003 and 2003-2004, as required under Section 37(2) of the Andhra Pradesh Agriculture University Act, 1963.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the consolidated Audit and Review Report on the Accounts of Municipalities for the year 2003-2004.

## కమిటీల నివేదికల సమర్పణ

## ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ నివేదికలు

SRI N.UTTAM KUMAR REDDY, CHAIRMAN, COMMITTEE ON PUBLIC UNDERTAKINGS:

Sir, I beg to present the following Reports of the Committee on Public Undertakings:

1. Twelfth Report of the Committee on Public Undertakings (2006-2007) on the audit paras contained in the Reports of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2001 (Para 2C) and also 31st March, 2003 (Paras 4.4 to 4.7) (Commercial) on Transmission Corporation of Andhra Pradesh (AP TRANSCO),

2. Thirteenth Report of the Committee on Public Undertakings (2006-2007) on the audit paras contained in the Reports of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2002 (2 Paras) and 2003 (1 Para) (Commercial) on Andhra Pradesh State Trading Corporation Limited,

3. Fourteenth Report of the Committee on Public Undertakings (2006-2007) of the Committee on Public Undertakings (2006-2007) on the audit paras contained in the Reports of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 1999 (1 Para), 2000 (1 Para) and 2001 (3 Paras) (Commercial) on Andhra Pradesh State Housing Corporation Limited,

4. Fifteenth Report of the Committee on Public Undertakings (2006-2007) on the audit paras contained in the Reports of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2000 (1 Para), 2001 (1 Para) and 2002 (4 Paras) (Commercial) on Andrha Pradesh State Transport Corporation,

5. Sixteenth Report of the Committee on Public Undertakings (2006-2007) on the audit paras contained in the Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 1995 (Commercial) on Andhra Pradesh Heavy Machinery Engineering Limited, and

6. Seventeenth Report of the Committee on Public Undertakings (2006-2007) on the audit paras contained in the Reports of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2001 and 2002 (Commercial) on Andhra Pradesh Power Generation Corporation Limited (Genco)."

## నిజాం షుగర్స్ లిమిటెడ్ ప్రైవేటు యాజమాన్యం అవకతవకలపై విచారణ జరుపుటకు నియమితమైన సభా సంఘం నివేదిక

SRI J.RATNAKAR RAO, CHAIRMAN, HOUSE COMMITTEE TO ENQUIRE INTO THE IRREGULARITES BY THE PRIVATE MANAGEMENT OF NIZAM SUGARS LIMITED: Sir, I beg to present:

"The Report of the House Committee to Enquire into the Irregularities by the Private Management of Nizam Sugars Limited.

MR. SPEAKER: Reports presented.

MR.SPEAKER: We will go into short discussion. Before that there is a Bill for introduction.

## ప్రభుత్వ బిల్లు

## 2006, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉప లోకాయుక్త (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI M.SATYANARAYANA RAO, MINISTER FOR SPORTS AND CULTURAL AFFAIRS (DEPUTISING CHIEF MINISTER): Sir, on behalf of Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Amendment) Bill, 2006."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(Interruptions from Sri P.Sashidhar Reddy and Sri K.Ramulu)

MR.SPEAKER: We will go back into the debate.

## జీరో అవర్ (కొనసాగింపు)

శ్రీ పి. శశిధర రెడ్డి : స్పీకర్ సార్, ఇది రాష్ట్ర వ్యాప్తంగా టీచర్సుకి సంబంధించింది. అప్రెంటీస్ టీచర్సుగా పని చేసిన టీచర్సుకు 8 సంవత్సరాల కాలానికి నోషనల్ ఇంక్రిమెంటు వర్తింపజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా అప్రెంటీస్‌షిప్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంటు మంజూరు చేస్తూ 1995 నుంచి

నేటి వరకూ అప్రెంటీస్ విధానంలో టీచర్సు 2 సంవత్సరాల కాలంలో గ్రేడు పొందుతారు. వారికి 2 సంవత్సరాల కాలాన్ని 8 సంవత్సరాల ఆటోమేటిక్ అడ్వాన్సుమెంటు పదోన్నతిని లెక్కించి నోషనల్ ఇంక్రిమెంటును ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదేశించాలి. కేవలం ఎస్‌జిబిటి ఉపాధ్యాయులకు విధాన సభలో ఓటు హక్కు లేకుండా, వారి ప్రాతినిధ్యం లేకుండా చేయడం మంచిది కాదు. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌జిబిటిలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, మన దేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్యం వస్తే, హైదరాబాదు కేంద్రంగా ఉన్న తెలంగాణా జిల్లాలకు మహరాష్ట్ర, కర్ణాటకలలో ఉన్న హైదరాబాదు రాష్ట్రంగా ఉన్న నిజాం రాష్ట్రానికి ఒక సంవత్సరం ఆలస్యంగా స్వాతంత్ర్యం లభించింది. నేను కోరేది, ఆరోజు అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి, భారతదేశంలో విలీనం కావాలని. దీనిలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు పింఛను ఇస్తోంది. కాని ఉత్సవాలు నిర్వహించడం లేదు. నేను కోరేది, కర్ణాటకలో ప్రభుత్వం హైదరాబాదు విముక్తి ఉత్సవాలను నిర్వహిస్తోంది. మహరాష్ట్ర ప్రభుత్వం విముక్తి ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణా జిల్లాలకు హైదరాబాదు కేంద్రంగా ఉన్నది. సెప్టెంబరు 17న ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశం పైన సానుకూలంగా ఉన్నా, ప్రభుత్వం స్పందించడం లేదు. కాబట్టి ప్రభుత్వం హైదరాబాదు విముక్తి ఉత్సవాలను జరపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

## లఘుచర్చ

## జంటనగరాలు, పరిసర ప్రాంతాలలో భూసేకరణ మరియు కాందిశీకుల భూముల గురించి

(కొనసాగింపు)

MR. SPEAKER: Yesterday while the House was being adjourned, I did mention to the august House that I would look into the record and set it straight. I have gone through the record. I have noticed that during the course of the discussion, there were some exchanges between Sri Challa Ramakrishna Reddy and Sri T.Devender Goud and during the course of those exchanges, certain remarks made by Sri Challa Ramakrishna Reddy against Sri T.Devender Goud, in my opinion, without giving a proper notice are defamatory in nature. So, I expunge these remarks made against Sri T.Devender Goud from the record of the House.

Sri T.Devender Goud, while making allegations against Sri Challa Ramakrishna Reddy, has used certain words which unfortunately were indecent, undignified, defamatory and lowering the dignity of this august House. So, I also expunge those personal remarks which were made against him from the record of this august House.

I advise the Hon'ble Members to refrain from making such allegations. If at all any personal allegations are to be made, they have to be made with a proper notice and any allegations made have to be substantiated with certain evidences in the course of the discussions. The discussion in this august House should pave way for creating harmony among different castes and communities in our State as this august House reflects the will of the people of Andhra Pradesh.

ఈ సభలో జరిగిన ప్రతి ఒక్క చర్చ రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలు, మతాలను ఐక్యం చేసే విధంగా కొనసాగించడానికి మనందరం తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తూ I request Sri T.Devender Goud to continue with his speech from yesterday and conclude in ten minutes time.

ఉ. 10 . 00

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల ): అధ్యక్షా, ముందు నాకు క్షమాపణ చెప్పించాల్సిందిగా కోరుతున్నాను .

MR. SPEAKER: Please sit down. I have already expunged it. I have set the record straight. The issue is over. No nobody gets into this. Please cooperate. దీనిపైన ఎవరూ మాట్లాడడానికి వీలులేదు . దేవేందర్ గౌడ్‌గారూ, దయచేసి 10 నిముషాలలో పూర్తి చేయండి .

SRI T.DEVENDER GOUD (Medchal): Speaker Sir, I don't want to coment on your ruling even though I am greatly pained. నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను . ఇప్పుడు జరుగుతున్న సమస్య టోటల్‌గా మా జిల్లాలో ఉన్న వేలాదిమంది రైతులకు సంబంధించిన సమస్య . వేలాది పేదవర్గాలకు సంబంధించింది కనుక నాకు ప్రభుత్వంతో జవాబు వచ్చి , నేను నిన్న చెప్పినట్లుగా వారికి న్యాయం కాదు, అన్యాయం జరగకుండా చూడడానికి వారు ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను . My only request to you is please get the answer from the Government before adjouring the House. I don't want to take much of your time. I am thankful to you Sir. Yesterday you have given me sufficient time. నేను ఎలాబరేటెడ్‌గా చెప్పాల్సిన అవసరం నాకు ఏ మాత్రం లేదు . But the thing is certain facts are there. I want to bring to your notice and the notice of the Government. I want a proper answer from them. అధ్యక్షా, మనకు ఈనాడు ల్యాండ్ ఎక్విజిషన్, ల్యాండ్ ఎలాట్‌మెంట్ ఒకసారి చూస్తే డెవలపామెంట్‌కు మనకున్న, ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రధానమైన ఎసెట్ కనుక దానిని ప్రాపర్‌గా యూజ్ చేసుకోవాలి . నేను నిన్న ఎక్స్‌ప్లెయిన్ చేసినట్లుగా ల్యాండ్ ఎక్విజిషన్ కంపల్సరీ ...... కానిస్టిట్యూషనల్‌గా ఆస్థిహక్కు హరించే హక్కు ఎవరికీ లేదు . కేవలం స్టేట్‌కు మాత్రమే ఆ పవర్ ఉంది కంపల్సరీ అనుకుంటే తప్ప ఎక్వయిర్ చేయడానికి వీలులేదు అని యాక్ట్‌లో స్పష్టంగా ఉంది . దానికి గైడ్‌లైన్స్ ఫ్రేం చేశారు . నిన్న కూడా మినిస్టరుగారు ఇచ్చిన జవాబులో గైడ్‌లైన్స్ ఏమి మెన్షన్ చేశారో ఆ ప్రొసీజర్ మెన్షన్ చేశారు తప్ప సమస్య గురించి జవాబులో చెప్పలేకపోయారు . కంపల్సరీ ఎక్విజిషన్ చేసేప్పుడు ల్యాండ్ ఎలొకేషన్ చేసేప్పుడు హైదరాబాద్ సిటీ ఈ మాత్రం డెవలప్ కావడానికి ప్రధానకారణం సెంట్రల్ గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్, ఆ రోజు నుండి కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు ఈ సంస్థలు హైదరాబాద్ రావడానికి, ఐడిపిఎల్, ఎన్ఎఫ్‌సి, డిఆర్‌డిఎల్, డిఎంఆర్‌ఎల్, బిహెచ్‌ఇఎల్ రావడానికి ఆనాడు ఉన్న సరౌండింగ్ ఎలొకేషన్ ల్యాండ్ బేస్ చేసుకుని డెవలప్‌మెంట్ మా జిల్లాలో ఇంత వచ్చింది కానుక , హైదరాబాద్ ఈ మాత్రమైనా అభివృద్ధి చెందింది . We must be very careful. ఇది చూచినపుడు, కాంట్రవర్సీ జరుగుతున్నపుడు ప్రభుత్వంలో ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనేది, I have studied one Chinese model. ఎక్సలెంట్ మోడల్ ఉంది . మేము కొంత ఇన్‌స్టిట్యూషన్స్ రావాలని ఎలొకేషన్ చేసి ఉండవచ్చు, మీరు కూడా రావాలని మంచి ఉద్దేశ్యంతో చేసి ఉండవచ్చు . అది వేరే విషయం . అల్టిమేట్‌గా మన సార్వభౌమాధికారాన్ని భూములపై పూర్తిగా వదులుకోకుండా ఉండడానికి వారు అడాప్ట్ చేసుకున్న ఒక మంచి విధానాన్ని

మీరు స్టడీ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. వారు ప్రభుత్వం ల్యాండ్ ఎలోకేషన్ చేసేప్పుడు లీజ్‌కు 50, 60 సంవత్సరాలు చేసినపుడు, మన జనరేషన్‌కు కాకపోయినా వచ్చే జనరేషన్‌కు రైట్ అనేది ఉండే విధంగా వారు ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా 60 సంవత్సరాల లీజ్ మన దగ్గర చేసుకోవచ్చు, ఇప్పుడు చాలా ఎంఎన్‌సీలు వస్తున్నాయి. మనకంటే పదిరెట్లు ఎక్కువ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దేశం చైనా. ఇనీషియల్‌గా భూమిని మనం హ్యాండెడ్ ఓవర్ చేసిన, తరువాత భూమి స్కేర్సిటీని కనుక్కున్న తరువాత దానిని ప్రాపర్‌గా యుటిలైజ్ చేయడానికి లీజు సిస్టంను ఇంట్రడ్యూస్ చేశారు. అది చాలా మంచి ఫలితాలను అక్కడ ఇస్తున్నది. కాబట్టి దానిని గురించి ఆలోచించమని కోరుతున్నాను. ఎందుకంటే ఒక్కొక్కరికీ 5, వందలు, 4 వందలు, 3 వందలు ఇస్తున్నా. ఒక స్టేజి దాటిన తరువాత టెక్నాలజీలో మార్పులు, ఆర్థికంగా, సామాజికంగా వస్తున్న మార్పుల వలన ఎసెట్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమైనదిగా అవుతుంది. ఈ మాత్రం అయినా ల్యాండ్ ఎవైలబుల్ ఉంది కనుక ఎలాట్ చేస్తున్నాము, దానిని బేస్ చేసుకుని మల్టీ నేషనల్, ఇతర సంస్థలు రావడానికి కారణం హైదరాబాద్ సరౌండింగ్ ఏరియాలలో ఉన్న గవర్నమెంట్ ల్యాండ్స్, మన స్టేట్‌కు ఎక్వయిర్ చేయగలిగే కెపాసిటీ ఉంది కనుక you were able to regulate the whole thing. Kindly go through the Chinese model. You can adopt the best model in the country అని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. APIIC is an institution created by the State to regulate the industrial development. దీనిని ఒక పద్ధతిప్రకారం ఇండస్ట్రీస్ రావడానికి హౌసెస్ ఎలోకేట్ చేయడానికి దీనిని ఎస్టాబ్లిష్ చేశాము. ప్రధానంగా వాళ్లు ఏమిచేస్తారు అంటే, గవర్నమెంట్ ల్యాండ్స్ ఉంటే we will allot to them. In turn APIIC allots to the units. అదేవిధంగా ఎక్కడయితే సరిపోదో, అక్కడ ల్యాండ్ ఎక్విజిషన్ చేసుకునే పవర్ రెగ్యులేటెడ్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కోసం వీళ్లకు పవర్స్ ఉన్నాయి. ఎపి ఐ ఐసి వారు 5577 ఎకరాలు సరౌండింగ్ ఏరియాలలో తీసుకుంటున్నామని కొన్ని నోటీసులు ఇచ్చారు. కొన్ని నిన్ననే చూశాను, జవాబులు చూశాను, 22 వేల ఎకరాలు మొత్తం స్టేట్ వైడ్‌గా తీసుకుంటున్నామని ఇచ్చారు. గన్నవరం ఏరియాలో అనేక రకాలుగా చాలా చీప్‌గా తీసుకుంటున్నాము అని చెప్పారు. హైదరాబాద్‌లో 5577 ఎకరాలు తీసుకుంటున్నారు, 15 వందల ఎకరాలకు నోటీసు ఇచ్చారు. ల్యాప్స్ అయిందని జవాబులో చెబుతున్నారు. ఎందుకు ల్యాంప్స్ అయింది ? ల్యాండ్ ఎక్విజిషన్ చేసేప్పుడు యాక్ట్ చాలా క్లియర్‌గా ఉంది. చాలా ప్రమాదకరమైన ప్రొవిజన్స్ ఉన్నాయి because it will become a very big burden on the State. నేను చూశాను, నేను రెవిన్యూ మినిస్టరుగా ఉండగా, ల్యాండ్ ఎక్విజిషన్ కేసులు, ఏలేరుస్కాం ఎట్లా రెగ్యులేట్ చేయాలి అని చూచినపుడు, ప్రతి ఒక్క కేసులోను wherever we went to the Court atlmost 100 సారు, 200 సార్లు కాంపెన్సేషన్ ఇవ్వాలని లాంగ్ లిటిగేషన్ తరువాత కోర్టులు తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత విపరీతమైన బర్డెన్ స్టేట్ మీద పడుతుంది. కాబట్టి నెగోషియేషన్ రూట్ పెంచుకుందాము, ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ రూట్‌లో ఎంతవరకు వెళ్లారో నాకు తెలియదు, నాకు సమాచారం లేదు. నెగోషియేషన్ రూట్లో పోకపోతే మనం ఎలోకేషన్ చేస్తున్న ల్యాండ్స్, కోర్టు లిటిగేషన్‌కు పోయినపుడు కాంపెన్సేషన్ ఈజీగా ఉండదు. స్టేట్‌కు అబ్జల్యూట్ పవర్స్ వున్నాయి, ఇమీడియట్‌గా మీరు కోర్టుకు వెళతారు, ఎక్విజిషన్ చేస్తారు, కబ్జా తీసుకుంటారు. ఎవరికి కావాలో వారికి ఇస్తారు. కాంపెన్సేషన్ దగ్గర కోర్టుకు వెళ్లిన తరువాత కోర్టు ఇచ్చిన అవార్డులు ఎంత భయంకరంగా ఉంటుందో, ఖచ్చితంగా మనం ఇబ్బందుల పాలవుతాము, మన అనుభవం కాదు, కావాలంటే రెవిన్యూ మినిస్టరుగారిని రికార్డులు చూడమనండి. కన్సెంట్ ముందు ఏ విధంగా ఉంది, తరువాత ఏ విధంగా ఉంది చూడండి. కన్సెంట్ అవార్డు ఏ విధంగా వస్తుంది. మీరు మీ

ఇష్టానుసారంగా తీసుకుని ఎక్కడకూడా పొంతన లేకుండా ఫిక్సేషన్ చేస్తున్నారు . ఒకవైపు పక్కన రు 1 కోటి 50 లక్షలు పోతున్న ల్యాండ్‌కు రు 5 లక్షలు, రు . 3 లక్షలు ఇస్తామని అంటున్నారు . ఇచ్చి అంతవరకు వూరుకుంటున్నారా ఆక్షన్ పెడుతున్నారు అక్కడ వచ్చి రు . 14 కోట్లు, రు 15 కోట్లు ఆక్షన్‌లో పోతుంది . దీనిని కోర్టులు ఏ విధంగా తీసుకోబోతున్నాయి, న్యాయం ఏ పక్షాన నిలబడుతుంది ? You are not going to judge it. You are forced to follow what our Courts say. దీనిపై హెవీ బర్డెన్ రాబోతుంది కనుక దీనిపై ఒక పాలసీ దీనిపై క్లియర్‌కట్‌గా మీకు ఉన్నట్లు కనిపించడంలేదు . Whatever you may feel, you must have a policy on it. క్లియర్‌గా ఒక పాలసీ ఉండాలి . ఆ పాలసీ లేదు . ఇష్టానుసారంగా ఎవరికబడితే ఇస్తున్నారు, ఆ తరువాత విత్‌డ్రా చేసుకుంటున్నారు . ఐ విల్ గివ్ మేడ్చల్ దగ్గర అత్వెల్లిలో ఒక బయో టెక్నాలజీ పార్క్ ఇండస్ట్రీ ఉంది , దాని ఎక్స్‌ప్యాన్షన్‌కు ల్యాండ్ కావాలి . రైతుల దగరకు పోతే వాళ్లు రు 40, 50 లక్షలు అడిగారు . ఇక్కడి ప్రివైలింగ్ రేటు అంత ఉందని చెప్పారు . ఇమీడియట్‌గా అతను ఎపి ఐ ఐ సి దగ్గరకు వచ్చి వాళ్లు ఇవ్వడంలేదు, ఇక్కడ టెక్నాలజీ పార్కులు పెడతాము కాబట్టి అందరికీ ఇవ్వండి అని అక్కడ వున్న ఏరియాలలో ఎక్విజిషన్ నోటీసు ఇప్పించి, వాళ్లకు రు 2, 3 లక్షలు ఇస్తామని ప్రయత్నించారు . ఈ విధంగా పవర్స్ యూజ్ చేయడం మొదలు పెడితే ఎంతవరకు సమంజసమో ఆలోచించండి . తరువాత వాళ్లు గొడవ చేశారు, మొత్తం ఉద్యమం అయిన తరువాత వెనక్కు అయ్యారు . తరువాత వాళ్లు ప్రపోజల్ డ్రాప్ చేసుకున్నారు . ఏ రకంగా కార్యక్రమాలు చేస్తే ఎంతవరకు సమంజసం అవుతుంది ? మీరు ఇనీషియల్ డెవలప్‌మెంట్‌కు గానీ ఎవరు కోరితే వాళ్లకు పవర్స్ ఉన్నాయని ఇష్టానుసారంగా నోటీసులు ఇవ్వడం, అక్కడ ఏదో బేరసారాలు కుదుర్చుకుని నోటీసులు విల్‌డ్రా చేసుకోవడం , ఈ విధంగా 7 కేసులలో విత్‌డ్రా చేసుకున్నారు, ఒకటి గుండ్ల పోచంపల్లిలో చేశారు, అత్వెల్లిలో విత్‌డ్రా చేశాము, తుర్కయాంజల్‌లో చేశాము, నాదర్‌గుల్‌లో చేశాము, మంకాల లో చేశాము, బొంగులూరులో చేశారు, ఆడ్‌బట్‌లో చేశారు . మొత్తం 15 వందల ఎకరాలలో చేశారు.

ఉ.10.10

అధ్యక్షా, యాక్ట్‌లో క్లియర్‌కట్‌గా వుంది. ల్యాండ్ అక్విజిషన్‌కు ముందరే క్లియర్‌గా నోటీసులు కూడా ఇవ్వాలి. ఏ పర్పస్ కోసం ల్యాండ్ అక్వైర్ చేస్తున్నారో అది కూడా క్లియర్‌గా చెప్పాలి. After notification, if at all the government changes its mind - మీరు ఏ పర్పస్ కోసమైతే ల్యాండ్ అక్వైర్ చేసారో, ఆ పర్పస్‌ను తరువాత ఛేంజ్ చేసినా కూడా చెల్లదు. Again you have to issue fresh notification. కాని మీరేమి చేస్తున్నారు ? ఫ్యూచర్ రిక్వైర్‌మెంట్ కోసం చేస్తున్నామంటున్నారు. How can you determine the future requirement? మీరు ఒక ఇండస్ట్రీ పెట్టదలచుకుంటే, ఆ విషయం చెప్పకుండా, మీరు ఏమి చేయదలచుకున్నారో చెప్పకుండా ల్యాండ్ ఎట్లా అక్వైర్ చేస్తారు ? మీరు ల్యాండ్ ఎందుకు అక్వైర్ చేసారో తెలియదు, ఎందుకు నోటీసులు ఇచ్చారో తెలియదు. ఎందుకు విత్‌డ్రా చేసుకుంటున్నారో తెలియకుండా వ్యవహారాలు చేయడం మంచి పద్ధతి కాదు.

ఇది పూర్తిగా అవినీతి అక్రమాలకు తావు ఇస్తున్నట్లుగా వున్న కార్యక్రమం తప్ప మరొకటి కాదు. మా దగ్గర పట్టినాగుల పల్లి, గోపన్నపల్లి ప్రాంతాలలో మొదట్లో 439 ఎకరాలకు నోటీసులు ఇచ్చారు. ఆ తరువాత జి.ఒ. 111 క్రిందకు వస్తుంది, అది క్యాచ్‌మెంట్ ఏరియా క్రిందకు వస్తుందని లేటర్ స్టేజ్‌లో మా నోటీస్‌కు వచ్చిందని చెప్పి విత్‌డ్రా చేసుకున్నారు. విత్‌డ్రా చేసుకున్న తరువాత కొందమంది పెద్దలు వెళ్లి ఆ ల్యాండ్‌ను

కొనేసారు.  కొనుక్కున్న తరువాత జి.ఓ.111 నుంచి ఎగ్జెంప్షన్స్ కోసం ప్రయత్నం మొదలు పెట్టారు.  దానిని కూడా క్లారిఫై చేయాలి.

ఈ విధంగా ఎన్ని ఎగ్జెంప్షన్స్ ఇచ్చారు ?  ఇంకా ఎన్ని ఎగ్జెంప్షన్స్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు ?  ఈ హౌజ్ అయిపోయిన తరువాత మీరు ఇంకా ఎన్ని ఎగ్జెంప్షన్స్ ఇవ్వబోతున్నారు ?  ఈ విషయాలన్నీ చెప్పాలి. మీరు మొత్తం అలైన్‌మెంట్ మార్చిన తరువాత, నోటీసులు ఇచ్చిన తరువాత ల్యాండ్ ట్రాన్‌జాక్షన్స్ ఎవరికోసం మారాయి ?  మీరు ఒరిజినల్‌గా ఇచ్చిన భూముల సర్వే నంబర్స్ ఈ రోజు ఎవరి చేతుల్లో వున్నాయి ?  మరి రిజిస్ట్రేషన్స్ చేసుకున్న వారి పరిస్థితి ఏమిటి ?  ఆ తరువాత జరిగిన డవలప్‌మెంట్స్ సంగతి ఏమిటి ?  అవన్నీ కూడా ఈ ప్రభుత్వం ఎక్స్‌ప్లెయిన్ చేయాలి.  You are losing the Land Acquisition Act. కరప్షన్స్ కోసం, మీ వారికి మీరు ఫేవర్ చేసుకోడానికి, గ్యాంగ్‌స్టర్స్ కొంత మందితో  ఈ విధంగా కార్యక్రమాలను చేయడం జరుగుతోందనేది నా ఎలిగేషన్. With all proof, we can show it to you.

అసలు ల్యాండ్స్ ఎందుకు ఇస్తున్నారు, ఎందుకు మారుస్తున్నారు అనే వాటికి అన్నిటికీ సమాధానం చెప్పాలి.  ఫైనల్‌గా నేను కొన్ని డిమాండ్స్ చేయబోతున్నాను.  మీరు వున్న ల్యాండ్స్‌కు ఆక్షన్స్ పెడుతున్నారు. మేము ఆ రోజులలో అనుకున్నది, ఎక్కడైతే కాపాడజాలమో, అటువంటి భూములకు ఆక్షన్ పెట్టాలి, మిగతా భూములను ఇన్‌స్టిట్యూషన్స్‌కు, ఇంకా మిగిలిన వాటికీ ఇవ్వాలని అనుకున్నాము.  నా నియోజకవర్గంలో 3 మునిసిపాలిటిలు వున్నాయి.  ఇక్కడ మనకు కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా, ఇష్టం వచ్చినట్లుగా సెటిల్‌మెంట్స్ వచ్చాయి.  అక్కడ మినిమమ్ నీడ్స్‌కు కూడా స్థలాలు లేవు.  దానిపైన కొన్ని విధాలుగా అక్కడ వున్న కొద్ది ల్యాండ్స్‌ను ఆయా ప్రాంతాలలోని  మునిసిపాలిటీలకు  హాండోవర్ చేసాము.  ల్యాండ్ వేల్యూ విపరీతంగా పెరిగిపోతోంది.

నా నియోజక వర్గంలో 50000 మంది జనాభా వున్న గ్రామ పంచాయతీ ఒకటుంది.  కరీంనగర్, శ్రీకాకుళం, వరంగల్లు, ప్రకాశం మొదలైన జిల్లాల నుంచి బ్రతుకు తెరువు కోసం అక్కడకు వచ్చిన జనాభా వున్నారు.  వారి కోసం మేము ధర్నా చేసాము.  25000 మందికి పట్టాలు కూడా ఇచ్చారు.  మీరు అనవచ్చు, అందులో చాలా వరకూ బోగస్ వున్నాయని.  మేము ఇచ్చింది మీకు నచ్చకపోతే మీరు వెరిఫై చేయండి, అందులో బోగస్ వుంటే తొలగించండి.  ఆ తరువాత ఫిజికల్‌గా పేదవారు ఎవరైతే గుడిసెలలో  వున్నారో, వారికి ఇవ్వండి.  అదేమీ చేయకుండా వున్న ల్యాండ్స్ అన్నీ అమ్మేసి, వారిని అక్కడ నుంచి బలవంతంగా తొలగించడం ఎంత వరకూ సమంజసంగా వుందో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

ఖచ్చితంగా పేదవారికి, పబ్లిక్ పర్పస్‌కు, ఇన్‌స్టిట్యూషనల్ పర్పస్‌కు మీరు కంప్లీట్‌గా రింజర్వ్ చేసిన తరువాతనే అదర్ ఇష్యూస్‌లోకి వెళ్లాలి తప్ప మరొక విధంగా చేయకూడదని మీ దృష్టికి తీసుకువస్తూ, అంతవరకూ ల్యాండ్ అక్విజిషన్ నిలుపుదల చేయాలని  నేను డిమాండ్ చేస్తున్నాను.  ఈ రోజు రింగ్ రోడ్‌లో భూములు కోల్పోయిన వారి  పరిస్థితి ఏ విధంగా వుందో ఒక చిన్న ఉదదాహరణ చెబుతాను.  ఒక అన్నగారికి 2 ఎకరాల భూమి వుంటే, మొత్తం భూమి రింగ్ రోడ్డులో పోయింది.  ఆయనగారి తమ్ముడు ల్యాండ్ దానికి ప్రక్కనే వుంది కాని అది పోలేదు.  భూమి కోల్పోయిన అన్న గారికి ల్యాండ్ కంపెన్సేషన్ రు. 5 లక్షలో, రు.10 లక్షలో ఇస్తామని అంటున్నారు కాని ఇంకా తేలలేదు.  ఆ ప్రక్కనే వున్న తమ్ముడు ల్యాండ్ రు.50 లక్షలు, రు.60 లక్షలు మేరకు విలువ పెరిగింది.  సరౌండింగ్ ఏరియాలో వున్న వారు బాగు పడుతున్నారు, స్పెసిఫిక్‌గా రింగ్

రోడ్‌లో భూములు కోల్పోయిన వారికి 3 లక్షలు, 4 లక్షలు ఇస్తామంటే ఎట్లా ? ఎ.పి.ఐ.ఐ.సి.లో ల్యాండ్ కోల్పోయిన వారికి కూడా 3 లక్షలు, 4 లక్షలు ఇస్తామంటే ఎట్లా ?వారి పరిస్థితి ఏమిటి ?

గవర్నమెంట్ ల్యాండ్ మనకు హైదరాబాదులో అవైలబుల్‌గా వున్నాయి. కాబట్టి ల్యాండ్ టు ల్యాండ్ ప్రకారం, ఒక ఎకరం కోల్పోయిన వారికి వేరొక చోట ఒక ఎకరం ఇవ్వండి. ఆ విధంగా మీరు ల్యాండ్ టు ల్యాండ్ ఇస్తే, ఒక్క పైసా కూడా నష్ట పరిహారం ఇవ్వనక్కర లేదు. జిల్లాలో భూములు కోల్పోయిన వారిని నేను ఒప్పిస్తాను. భూములు కోల్పోయిన వారు నష్టపోకుండా చూడాలని నేను రిక్వస్ట్ చేస్తున్నాను. రింగ్ రోడ్ మొత్తానికి 300 ఫీట్లు సరిపోతుందని నేను ఖచ్చితంగా చెప్పగలను. మీరు ఎక్స్‌పర్ట్‌లతో కూర్చుని ఆలోచించిన తరువాతనే నిర్ణయం తీసుకోండి. The railway line is nothing but a foolish idea. అది ఏ మాత్రమూ ఆలోచన లేని ఐడియా. దానిని విత్‌డ్రా చేసుకుంటే మీకు 25 శాతం ల్యాండ్ అవసరం లేకుండా పోతుంది. మీరు రైతులను ఇబ్బంది పెట్టనక్కర లేదు. దానిపైన ఇమ్మీడియట్‌గా ఆలోచన చేయండి. అదే విధంగా అలైన్‌మెంట్స్ అన్నీ మార్చారు, అందుకు కారణాలు ఏమిటో చెప్పాలి. అసలు ఒరిజినల్‌గా వున్న రింగ్ రోడ్‌ను మీరు ఎందుకు ముందుకు తీసుకొచ్చారు ?

దానికి ఒపీనియన్స్ ఎట్లా వచ్చాయి ? ఆ విధంగా మార్చడానికి మీరు ఏ ఎక్స్‌పర్ట్‌లతో కమిటీని వేసారు ? వాటికి సంబంధించిన రికార్డులను మీ ముందర పెట్టమనండి. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమనండి, అందులో మొత్తం రికార్డులు చూపించమనండి. అదే విధంగా ఈ భూములు ఎవరెవరి చేతులు మారిందీ వాటికి సంబంధించిన అన్ని వివరాలనూ రిజిస్ట్రార్ ఆఫీస్ నుంచి తెప్పించండి. తెప్పించుకున్న సమాచారాన్ని అన్ని రాజకీయ పార్టీలకూ అందజేయాలని డిమాండ్ చేస్తున్నాను.

ఇక అసైన్డ్ ల్యాండ్స్. పేదవారికిచ్చిన అసైన్డ్ ల్యాండ్స్‌ను కంప్లీట్‌గా తీసుకుని పోతున్నారు. మా దగ్గర '' ఫాబ్ సిటీ '' వస్తోంది. అక్కడ చెన్నాయ్‌గూడా వద్ద ఒక టెంపుల్ వుంది. అక్కడ 800 ఎకరాలను ప్రభుత్వం వారు తీసేసుకున్నారు. లోపలకు వెళ్లడానికి కూడా భయపడేటంత అడవి. పేద వారు వ్యవసాయం చేసుకునే వారు. అక్కడకు పోలీసులు వచ్చి ఏమీ చెప్పకుండా అక్కడున్న వారిని తరిమివేసి భూమిని హాండోవర్ చేసుకోవడం మొదలు పెట్టారు. అక్కడ వున్న అసైన్డ్ ల్యాండ్స్‌లో పేదవారికి కొందరికి పట్టాలు ఇచ్చాము, పట్టాలు లేకుండా వ్యవసాయం చేసుకుంటున్న వారు కూడా చాలా మంది వున్నారు. మేము కొందరికి అపెరల్ పార్క్ దగ్గర ల్యాండ్స్‌కు సంబంధించి కంపెన్సేషన్ ఇప్పించాము, కొందరికి ఎయిర్‌పోర్ట్ దగ్గర ల్యాండ్స్‌కు సంబంధించి కంపెన్సేషన్ ఇప్పించాము. కొంతమందికి బయోటెక్నాలజీ పార్క్ దగ్గర ల్యాండ్స్‌కు ఇప్పించాము.

కాబట్టి మీరు ఆ పేద ప్రజలను ఏమి చేయదలచుకున్నారు ? వారి పరిస్థితి ఏమిటి ? పట్టాలు లేకుండా వున్న భూమిని రింగ్ రోడ్డులో కోల్పోయిన వారి పరిస్థితి ఏమిటి, ఎ.పి.ఐ.ఐ.సి.లో భూములు కోల్పోయిన వారి పరిస్థితి ఏమిటి ? వారికి నష్ట పరిహారం ఏ విధంగా ఇవ్వబోతున్నారు ? ఆ రోజున మేము 50 శాతం ఇస్తామని ఒప్పించాము, మీరు కూడా అదే విధంగా ఇవ్వాలి. అవైలబుల్ ల్యాండ్ వుంటే, ల్యాండ్ టు ల్యాండ్ ఇస్తే బాగుంటుందని కూడా గవర్నమెంట్‌కు సూచిస్తున్నాను.

అధ్యక్షా, నేను గవర్నమెంట్‌ను రిక్వస్ట్ చేసేది మీరు డవలప్ చేస్తే, ఆ డవలప్‌మెంట్ ఫలితాలు పేద వారికి అందేలా చర్యలు తీసుకోండి. ఎక్కడా వాటర్ అవైలబుల్‌గా లేక పేద రైతులు గడ్డి, పాలు

అమ్ముకుంటున్న పరిస్థితులలో వారికి ఇప్పుడు కాస్త ఆశలు చిగురిస్తు న్న దశలో గొడ్డలి పెట్టులాగా వారి భూములను బలవంతంగా తీసుకుని బయటకు పంపించివేయ కుండా వారికి నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతున్నాను. జరిగిన అవకతవకలు అన్నిటి కి సంబంధించిన సమాచారాన్ని మా ముందర పెట్టాలని, అన్ని పొరపాట్లనూ సరి చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మీ వద్ద ఏమైనా టెక్నికల్ ఒపీనియన్స్ వుంటే వాటిని సభ ముందర పెట్టాలని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు)ః స్పీకర్ సర్, ఈ సబ్జక్ట్ ఇంపార్టెన్స్ గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఏ విధంగా అపోజిషన్ పార్టీలు, కొన్ని పత్రికలు వాస్తవాలను అవాస్తవంగా చూపిస్తూ, ఒక మంచి పని చేస్తూ వుంటే, అది మంచి పని కాదు, కరప్షన్ ఇన్‌వాల్వ్ అయి వుందని చెబుతూ, ఇరిగేషన్ ప్రాజక్ట్‌ల నుంచి ప్రస్తుత వ్యవహారం వరకూ ప్రతి అంశాన్నీ ఏ విధంగా చిత్రీకరిస్తున్నారో గమనించాలని కోరుతున్నాను.

ఉ.10.20

అసలు రింగ్ రోడ్ హైదరాబాద్‌కి అవసరమా? రింగ్ రోడ్ అవసరమయితే ఎందుకు అవసరము? ఒక్కసారి ఆ విషయాన్ని ఆలోచించాలి. ఈ ప్రభుత్వానికి వచ్చిన ఆలోచన కాదు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వానికి రింగ్ రోడ్ అవసరమని ఆలోచన వచ్చి ట్రాఫిక్ కన్జమ్‌షన్ తగ్గించడానికి ఓవరాల్ ఫ్రీ పొల్యూషన్ తగ్గించడానికి 108 కి.మీలతో 75 మీటర్స్‌తో ఇది అవసరమని నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. పెద్దలు దేవేందర్‌గౌడ్‌గారు ఆ జిల్లా వారు. ఏదయితే రేల్ ట్రాక్ పెట్టారో అది ఫూలిష్‌నెస్‌అని అన్నారు. అది వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడే ఉంది. దాదాపు 60, 75 మీటర్ల రోడ్డులనీ, 15 మీటర్స్ ట్రాఫిక్ ట్రాక్ పెట్టింది వాస్తవం కాదాఅని మంత్రిగారు చెప్పాలి. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఏ విధంగా ఉంది? కమర్షియల్ వెహికల్స్ దాదాపు 2.60 లక్షలు, పాసెంజర్ వెహికల్స్ 5.37 లక్షలు, మొత్తం 8 లక్షల వాహనాలపైన రోజుకు ఈ రింగ్‌రోడ్‌మీద కానీ, నేషనల్ హైవే మీదకానీ నడుస్తున్నాయి. ఈ పద్ధతి ప్రతీ రోజూ కూడా ఉంది. ప్రతి రోజూ ట్రాఫిక్ కన్జమ్‌షన్, పోల్యూషన్, కనెక్టివిటి ఏదైనాకానీ చాలా ఇబ్బందికరంగా తయారయింది. ఆ విషయం అందరికి తెలిసినదే. వచ్చే 20 సంవత్సరాల్లో ఇది పద్ధతి దగ్గరదగ్గర 35 లక్షల వాహనాలకి చేరుతుందని సర్వేలో తేలింది. మొదట నోటిఫికేషన్ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వెలువడింది. ఫోర్ లైన్స్ 108 కి.మీలకు 250 అడుగులతో 2003లో ఇవ్వడం జరిగింది. వాటిలో 33 కి.మీలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ 33 కి.మీ.లలో 900 స్ట్రక్చర్స్‌ని మనం డెమాలిష్ చేసే పరిస్థితి ఉంది. అది వారికి తెలుసో, తెలియదో నాకు అర్థం కావడం లేదు. 900 స్ట్రక్చర్స్‌ని డెమాలిష్ చేయడానికి దగ్గరదగ్గర రు.200 కోట్లు ఏ స్ట్రక్చర్స్ అయితే పోతున్నాయో, వారికి నష్టం వచ్చే పరిస్థితి ఉండింది. ఇది కేవలం 250 అడుగుల మటుకే, దీనిని 500 అడుగుల రోడ్డు చేస్తే 3,000 స్ట్రక్చర్స్‌పైన దాదాపు రు.800 కోట్ల నష్టం వచ్చే పద్ధతి ఆ రోజు వారు చేసిన రింగ్‌రోడ్‌లో ఉంది. చాలా సైంటిఫిక్‌గా చేశామన్నారు. మేము ఒప్పుకుంటాము. అది సైంటిఫికో లేక ఈ 500 అడుగులు చేసింది సైంటిఫికో ఈ డిషకషన్ అయిన తరువాత వారిని అడగవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని ఒక కొత్త పద్ధతిలో చేయవలసిన అవసరం ఉంది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చిన తరువాతఅని ఈ మాట దేవేందర్‌గౌడ్‌గారు నిన్నటి రోజున మాట్లాడుతూ అన్నారు. రెండున్నర సంవత్సరములయిన తరువాత డెమ్రాకటిక్ ప్రభుత్వం అని చెప్పారు.మొన్నటివరకూ డిక్టేటర్‌షిప్ , అవాస్తవంగా ఎన్నుకున్న ప్రభుత్వమని చెబుతూ ఉన్నారు. ప్రజలు ఎన్నుకున్న ఈ ప్రభుత్వంలో ఒక వర్క్‌షాప్ పెట్టి నిపుణులను పిలిపించి ఏ విధంగా ఉండాలి రింగ్‌రోడ్‌అని, దీని పర్మిషన్ ఏమిటని, ఏ విధంగా చేస్తే బాగుంటుందని ఒక విజన్‌తో ఈ ప్రభుత్వం ఆలోచించింది. సూచనల మేరకు రింగ్‌రోడ్‌గా లేకుండా ఒక గ్రోత్ క్యారిడార్‌గా ఒక గ్రీన్ ఫీల్డ్ డెవలప్ చేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. Decentralization of city traffic అవసరం ఉంది. వీటిలో అయితే తక్కువ బిల్డింగ్స్ కొట్టవలసిన అవసరం ఉందని ఈబిల్డింగ్స్ కొడితే అంటే ఎంత తక్కువ చేస్తే అంత బెనిఫిట్ అవుతుందని ప్రభుత్వానికి ఒక రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. మొదటి నోటిఫికేషన్ ఏప్రెల్ 2005లో ఇవ్వడం జరిగింది. వారు చేసింది మొదటి నోటిఫికేషన్ అంటే, మేము చేసింది రెండవ నోటిఫికేషన్. దీనిలో 150 మీటర్స్ రోడ్డు, 8 లైన్ రోడ్ తీసుకొని దీనిని నోటిఫై చేయడం జరిగింది ఈ

నోటిఫికేషన్ ఇవ్వగానే దగ్గరదగ్గర ప్రభుత్వానికి 600 పిటీషన్స్ పైన రావడం జరిగింది. ఈ నోటిఫికేషన్ ఇచ్చిన దానిలో మియాపూర్ నుండి గచ్చిబౌలి, ఇందులో 6.5 కి.మీ లోనే 628 స్ట్రక్చర్స్ మనం డెమాలిష్ చేయవలసిన అవసరర ఉందని దీనిని డిలీట్ చేయడం జరిగింది. ఇదేకాకుండా, టెక్నికల్ రీజన్స్, మధ్యలో సరస్సులు మొదలైనవి ఉన్నాయి. డిఫెన్స్ ఏరియాస్ ఉన్నాయి. ఎయిర్ స్ట్రిప్స్ అన్నీ వస్తున్నాయి. ఆ పరిస్థితిలో డిఫెన్స్, ఎన్విరాన్‌మెంట్‌వారు అనుమతి ఇవ్వరు. దీనిని వైడెన్ చేసి రెండవ నోటిఫికేషన్ ఇచ్చారు. దానికి టెక్నికల్ ఇబ్బంది చాలా రావడం జరిగింది. నేషనల్ రిజర్వ్ ఫారెస్ట్, వాటర్ బాడీస్, హిమాయత్‌సాగర్ మొదలైనవి ఉన్నాయో వాటికి చాలా దగ్గరగా ఈ రోడ్డు పోతుంది. కాబట్టి 500 మీటర్స్‌పైన దీనిని జరపవలసిన అవసరం ఉందని 600 మంది పిటీషన్స్ కాంపెన్సేషన్‌కి ఆల్టర్నేటివ్ ల్యాండ్ తీసుకుంటే బాగుంటుందని ఆలోచన ప్రభుత్వానికి రావడం జరిగింది. దీనిని సమగ్రంగా చూసుకోవడానికిగాను ఆరుగురు ఐ.ఏ.ఎస్ అధికారులతో ఒక ఛైర్మన్ ఆధ్వర్యంలో కమిటిని ఫార్మ్ చేయడం జరిగింది. డీటేల్డ్‌గా స్టడీ అయిన తరువాత డిసెంబర్, 2005లో నోటిఫై చేశారు. రెండవ అలైన్‌మెంట్‌కి మూడవ అలైన్‌మెంట్‌కి తేడా అడిగారు. వారు చేసింది టెక్నికల్‌గా నాట్ ఫీజబుల్ అలైన్‌మెంట్. అది ప్రజలకు ఇబ్బంది కలిగించే అలైన్‌మెంట్. పబ్లిక్ లాస్ ఎక్కువ ఉందనే విధంగా ఒకటి నుండి రెండవ, రెండవ అలైన్‌మెంట్ నుండి మూడవ అలైన్‌మెంట్‌ని నాచురల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ టెక్నికల్ రీజన్స్‌కి మార్చడం జరిగింది.

( డా. జి. కుతూహలమ్మ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

ఆ విధంగా కోర్ట్ జడ్జిమెంట్ ఉంది. లేటెస్ట్ జడ్జిమెంట్ వినిపిస్తాను. 6 మంది ఐ.ఏ.ఎస్. అధికారుల కమిటి వచ్చిన తరువాత జంక్షన్స్ మొదటి రింగ్‌రోడ్‌లో లేదు. రెండవ దానిలో కూడా లేదు. జంక్షన్స్ లేకుండా ఎంత ఖర్చు పెట్టినా ఉపయోగం ఉండదు. జంక్షన్స్, సర్వీస్ రోడ్స్ ఉంటేనే అది సక్రమమైన మార్గంలో ఉపయోగకరంగా ఉంటుందనే నిర్ణయం తీసుకొని జంక్షన్స్ మొదట గుర్తించడం జరిగింది. అందులో మనకు గోకుల్ సాఫ్ట్‌వేర్ వచ్చింది. ఎక్కడ వాటర్‌బాడీస్, ఎక్కడ రాక్స్, ఎక్కడ స్ట్రక్చర్స్ ఉన్నాయో అని స్టడీ చేయడం జరిగింది. మొదటి రెండు సార్లకు ఈ సాఫ్ట్‌వేర్ వారికి అందుబాటులో లేదు. ఫిజికల్‌గా స్టడీ చేయాలంటే ఇబ్బంది. వారు హోమ్ మంత్రిగా ఉన్నప్పుడు కేసులు పెట్టారు, ఎఫ్.ఐ.ఆర్., రిజిష్టర్ చేశారు. ఈ కమిటి ఆరుగురితో ఉంది. ఏదైనా అలైన్‌మెంట్ తీసుకోవాలంటే మూడు మేజర్ కండీషన్స్ చూసుకోవాలని అలైన్‌మెంట్ మార్చాలని డిసైడ్ చేయడం జరిగింది. టెక్నికల్ రీజన్ అయినా ఉండాలి. ఎన్విరాన్‌మెంటల్ ప్రాబ్లమ్ అయినా ఫైనాన్షియల్ ఇంపాక్ట్ ఆఫ్‌ది ప్రాజెక్ట్ అయినా ఉంటే అలైన్‌మెంట్ మార్చాలి. లేకుంటే ఎట్టి పరిస్థితుల్లో కూడా మార్చకూడదు. ఫైనల్‌గా డిసైడ్ చేసి మార్చడం జరిగింది. ఫస్ట్ ఫేజ్ నోటిఫికేషన్‌లో 22 కి.మీ ఇవ్వడం జరిగింది. అందులో 125 మీటర్లు ఉంది. అలిగేషన్ ఏమంటే 150 మీటర్లకి ఎందుకు ఇవ్వలేదని అన్నారు. ఈ 22 కి.మీ.లో వాటర్‌బాడీస్ ఏవైతే ఉన్నాయో వాటి డెవలప్‌మెంట్‌కి ఆస్కారం లేదు.మరొక ప్రక్క హ్యాబిటేషన్స్ ఉన్నాయి. దీనికి యుటిలిటి కారిడార్ 25 మీటర్లు అవసరం లేదు కాబట్టి వచ్చే ఆస్కారం లేదు కాబట్టి దానిని అలైన్‌మెంట్ చేసి 25 కి.మీలకి 125 మీటర్లకి ఇవ్వడం జరిగింది. ఫైనల్ అలైన్‌మెంట్ వచ్చింది. ఇది వచ్చిన తరువాత ఫ్యాబ్ సిటి ప్రిస్టేజియస్‌గా మన ప్రభుత్వానికి ఆ తెప్పించిన ఘనత దక్కింది. ఇతర రాష్ట్రాల పోటీతో అది మన రాష్ట్రానికి లభించింది. మన లెక్కల ప్రకారంగా దాదాపు రు.13,000 కోట్ల ఇన్వెస్ట్‌మెంట్ మనకు వచ్చింది. చాలా మంది తమ వల్లే వచ్చిందని క్లెయిమ్ చేశారు. దాని జోలికి పోదలచుకోలేదు. అక్కడ వారు ఒక రిక్వెస్ట్ చేయడం జరిగింది. అది ఏమంటే, ఎయిర్, నాయిస్, డస్ట్ పొల్యూషన్ వల్ల ఇబ్బందికరంగా ఉంటుంది కాబట్టి మా సైట్ మార్చండి, లేకపోతే అలైన్‌మెంట్ అయినా మార్చండని అన్నారు. దాని కోసం అలైన్‌మెంట్ మార్చడం జరిగింది. (

ఉ.10.30

ఈ నాలుగు పర్యాయాలు, అలైన్‌మెంట్‌ని మార్పు చేసి, టెక్నికల్‌గా, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ ఇబ్బంది లేకుండా, ఫైనాన్షియల్ ఇంపాక్ట్ తదితరాలు తక్కువ కాస్ట్‌తో చేయడానికి, ఒక మంచి అలైన్‌మెంట్ చేయడానికి ఇవ్వడం జరిగింది. దీంటో చాలా మంది అలిగేషన్స్, పొలిటికల్ వ్యాన్‌డెటా మమ్మల్ని టార్గెట్ చేశారు. Other way political గా సహాయం చేశారు. రూలింగ్ పార్టీ దగ్గర, గవర్నమెంట్ దగ్గర ఉన్నారు కాబట్టి వారికి సహాయం చేశారని both sides allegations చేశారు. కోర్టు, జడ్జిమెంట్ ద్వారా ఏమి చెప్పిందో వినండి. వ్యాన్‌డేటా చూపించారా పొలిటికల్ ఫేవర్ చూపించారా అన్న విషయాలు ఈ జడ్జిమెంట్ ద్వారానే మీకు తెలియజేస్తాను.

162 కి.మీ లెన్త్ ఫైనల్‌గా వచ్చింది. వాటిలో పూర్తిగా స్ట్రక్చర్స్ పోయేవి కేవలం 250. 162 కి.మీ.లకి గాను స్ట్రక్చర్స్ డెమాలిష్ చేసేవి కేవలం 260 మాత్రమే అని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం హయాంలో చేసిన ఫస్ట్ అలైన్‌మెంట్ కేవలం 33 కి.మీ.లకు 900 స్ట్రక్చర్స్ పోయే పరిస్థితి ఉండేది. అదీ 250 అడుగుల వరకే రోడ్డు ఉంది. అది గమనించాలని దేవేందర్ గౌడ్ గార్ని ఇతర సభ్యులను కోరుతున్నాను. అలైన్‌మెంట్ నిమిత్తం ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత....

(అంతరాయం)

మంత్రి గారు జవాబు చెపుతారు. అవసరమైతే ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. దీని విషయంలో ప్రజలకు క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. మీరు ఏ విధంగా ట్విస్ట్ చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం లేదు. ఫైనల్ అలైన్‌మెంట్ 150 మీటర్లలో 8 లైన్ల రోడ్లు ఉన్నాయి. two service lines, అంటే నాలుగు సర్వీస్ లైన్లతో, 20 మేజర్ జంక్షన్స్‌తో, 9 మేజర్ బ్రిడ్జెస్‌తో, నాలుగు ఓవర్ బ్రిడ్జెస్‌తో 80 ఫ్లై ఓవర్ over pass and under passes తో రూ.3500 కోట్లు ఖర్చు అయ్యేట్లు ఒక రఫ్ ఎస్టిమేట్‌తో దీనిని చేయడం జరిగిందని వీరు చెప్పారు. ఈ అలైన్‌మెంట్ ఎందుకు మారింది, దీనిని మార్చాల్సిన అవసరం ఏమి ఉందని అన్నారు. కోర్టు జడ్జిమెంట్‌కి వెళ్లే ముందు చెప్పాలని అనుకొంటున్నాను. సెక్రటేరియట్ ముందున్న తెలుగుతల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ యొక్క అలైన్‌మెంట్‌ని మీరెన్ని ఎన్నిసార్లు మార్చారు. దాని కాస్ట్ ఎంతండి. 1.1కి.మీ నాలుగు లైన్స్, 14 మీటర్స్ అంటే సుమారు 15.4 కోట్ల ప్రాజెక్టు అది దాని అలైన్‌మెంట్‌ని అఫీషియల్‌గా మూడు పర్యాలు మీరు మార్చారు. తరువాత మరో మూడు మార్లు మార్చారు. మీ కేపబుల్ ప్రభుత్వంలో, కాంపిటెంట్ ప్రభుత్వంలో దీని పూర్తి చేయడానికి 8 సంవత్సరాలు పట్టింది. ఇక్కడ డిస్కషన్‌కి కూడా వచ్చింది. షూటింగ్స్ జరుగుతున్నాయని చెప్పాము. వారు దాన్ని పూర్తి చేయడానికి 8 సంవత్సరాలు తీసుకొన్నారు. ఫైనల్‌గా మా ప్రభుత్వమే దాన్ని పూర్తి చేసింది. అది మీ కాంపిటెంట్. ఇది మా కాంపిటెంట్ మీరు గమనించాలి.

ఇక కాంపెన్సేషన్ విషయానికి వస్తే, ఎంత భూమి తీసుకొంటున్నాము, ఎంత కాంపెన్సేషన్ ఇవ్వాలి, రైతులు కాంపెన్సేషన్ ఎక్కువగా ఎందుకు అడుగుతున్నారు, ఇవన్నీ చాలా ముఖ్యమైన అంశాలు. చాలా జాగ్రత్తగా ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది. టోటల్ అక్విజేషన్ అయిన తరువాత..... ఇంతకు ముందు దేవేందర్‌గౌడ్ గారు చెప్పనట్లు ఉన్నారు 25వేల ఎకరాలు కాదండి, 6750 ఎకరాలు టోటల్ అయితే, దీంట్లో 5500 ఎకరాలు ల్యాండ్ అక్విజేషన్ ద్వారా, 950 ఎకరాలు గవర్నమెంట్ భూమి, 300 ఎకరాలు ఫారెస్ట్ భూమి దీంట్లో సుమారు 81 గ్రామాలకు రావడం జరుగుతోంది. దీంట్లో వ్యవసాయానికి ఉపయోగిస్తున్న భూమి 3వేల

ఎకరాలు, హార్టీకల్చర్‌కి ఉపయోగిస్తున్న భూమి 5వందల ఎకరాలు కమర్షియల్ యూజ్‌లో ఉన్న భూమి 50 ఎకరాలు, రెసిడెన్షియల్ యూజ్ లో ఉన్న భూమి 20 ఎకరాలు, అనాథరైజ్డ్ లే అవుట్‌లో ఉన్న భూమి 450 ఎకరాలు, ఇండస్ట్రీస్ ఉన్న భూమి 50 ఎకరాలు, ఖాళీ స్థలం 1500 ఎకరాలు మొత్తం కలిపి 5500 ఎకరాలు. ఇంత స్పెసిఫిక్‌గా ఎందుకు చెపుతున్నామంటే, ఎంత భూమి తీసుకొంటోంది, ఎంత నష్టం వస్తోందన్న విషయాలు స్పష్టంగా మీ ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. దీంట్లో 3192 కుటుంబాలకు సంబంధించిన ల్యాండ్ పోతున్నాయి. వీరి విషయంలో క్లియర్‌గా ఎంక్వైరీ చేసిన తరువాత పూర్తిగా జీవనాధారం కాకుండా, కేవలం వారికి వేరే వ్యాపారాలు, వేరే ఉద్యోగాలు ఉన్న వారు 40శాతం పైన ఉన్నారు. అగ్రికల్చర్‌పైన డిపెండ్ కాని వారు,భూములు కొనిపెట్టుకొన్న వారు 40 శాతం పైన ఉన్నారన్న విషయాన్ని గమనించాలి. 80 నుండి వంద శాతం వరకు టోటల్‌గా నష్టపోతున్న రైతు కుటుంబాలు 741 మాత్రమే. ఈ విషయాలను మీరు గమనించాలని కోరుతున్నాను. హాఫ్ ల్యాండ్, 25శాతం ల్యాండ్, పది శాతం ల్యాండ్ పోయిన వారికి, ఏదైతే రేట్ ఇన్‌క్రీజ్ ఉందో, ఆ రేట్ ఇన్‌క్రీజ్‌వల్ల బెనిఫిట్ జరుగుతుందని తెలియజేస్తున్నాను. 741 కుటుంబాల వారు 80 నుండి వంద శాతం వరకు పూర్తిగా నష్టపోతున్నారు. వీరికి ఈ ప్రభుత్వం ఖచ్చితంగా కాంపెన్సేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ క్రిందో, ఇంకా ఎక్కువ ముందుకు వెళ్లి దానిని చేయాల్సిన అవసరం ఉంది. వీటితోబాటు ఆథరైజ్డ్, అనాథరైజ్డ్ సైట్స్ కుడా ఉన్నాయి. ఇవన్నీ కూడా ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వం కాంపెన్సేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అలాగే, కాంపెన్సేషనే కాకుండా, ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ డైరెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. వారికి కాంపెన్సేషన్ అమౌంట్ కాక, పూర్తిగా ల్యాండ్ పోయే వారికి, లేక ఈ ల్యాండ్‌లో ఇబ్బందికరంగా ఉన్న వారికి కొంచెం డెవలప్డ్ ల్యాండ్ కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆఫీసర్స్‌తో ముఖ్యమంత్రి గారు చెప్పాడం జరిగింది. త్వరలో ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు ఫైనల్ డెసిషన్ తీసుకొంటారు. అది త్వరలోనే వినిపిస్తుందని, ప్రెస్ ద్వారా తెలియజేయడం జరిగింది.

అధ్యక్షా, ఈ రింగ్ రోడ్డు వల్ల ఎంత మంది నష్టపోయారన్న విషయానికి వస్తే, రఫ్‌గా ఒక లక్షా55వేల ఎకరాలు ఈ 81 గ్రామాల్లో ఉన్నాయి. మనం అక్విజేషన్ చేసినది కేవలం 2.8 శాతం. 5500 ఎకరాలు మాత్రమే అక్వయిర్ చేశాము. దీంట్లో అప్పటి రేటుకి, ఇప్పటి రేటుకి రఫ్ ఎస్టిమేట్ వేస్తే, పది రెట్ల రేటు పెరగడం జరిగింది. ఒక లక్ష55వేల ఎకరాలకు అప్పటి వ్యాల్యుయేషన్ ప్రకారం అప్రాక్సిమేట్‌గా 18వేల కోట్లుగా ఉంటే, ఈ రోజు రేటు ఆ భూములకు ఒక లక్ష 80వేల కొట్లుగా ఉంది. ఈ రేటు ఎవరికి వస్తుంది. ఆ రైతులకే కదా. 97శాతం రైతులు ఎవరైతే ఉన్నారో వారికి ఈ బెనిఫిట్ రావడం లేదా. ఈ బెనిఫిట్ డైరెక్టుగా, ఇన్‌డైరెక్టుగా మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఇంకో ఒకటిన్నర లక్షల ఎకరాల్లో in the vicinity of ఒక పది, 15 కి.మీ. నాలుగైదు రెట్లు పెరగడం జరిగింది. అంటే అక్కడ రైతులు ఉన్నారు. వారికి లక్షల కోట్ల పైన బెనిఫిట్ వస్తోంది. ఎవరిదైతే భూమి పోతోందో వారు నష్టపోతున్నారు. వారికి కాంపెన్సేషన్ బాగా ఇవ్వాలని మనందరం డిసైడ్ చేయాలి. ఇంకా ఎక్కువ గా ప్రభుత్వం ఇస్తే మనందరం దాన్ని స్వాగతించాలి, దానికి సహకరించాలని కోరుతున్నాను.

ఉ. 10.40

ఇదికాక కోర్టు జడ్జిమెంటు నుంచి దీనిలో ఎలిగేషన్సులో హాఫ్ పైన నేను చెప్పనవసరం లేదు. దీని మీద కోర్టుకు పోయి 61 కేసులు వేయడం జరిగింది. ఇందులో 22 కేసులు డిస్పోజ్ చేయడం జరిగింది. ఇందులో 37 కేసులు ప్రాసెస్‌లో ఉన్నాయి.

శ్రీ కె. సుబ్బా రాయుడు (నర్సాపురం): అధ్యక్షా, (అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : కూర్చోండి. ఊరికేనే అరవడం ఎందుకు? కూర్చోండి. రెండు కేసులు ఏవైతే కోర్టుకు వచ్చాయో, అందులో కోర్టు 5 వేల 500 ఎకరాలకు గాను కేవలం 60 ఎకరాలకు గాను కోర్టు స్టే ఇచ్చింది. 22 కేసులు రిట్ పిటిషన్స్, రిట్ అప్పీల్స్ కోట్ చేస్తే అందులో 3 మాత్రమే ఎక్స్‌పార్టీ కి ఖచ్చితంగా చెప్పవలసి రావలసి ఉంది అని కోర్టు ఫీలింగ్. ఒక కేసు విషయంలో దేవేందర్ గౌడ్ గారు కూడా ఆ ల్యాండు గురించి హుడా వారు డబ్బులు ఇవ్వకుండా అక్వైర్ చేశారని చెప్పడం జరిగింది. అందువల్ల , కోర్టు అబ్జర్వేషన్సును మేము ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం ఉంది. Smt. Y. Sailaja, W/o. Sri Sudhakar Rayudu, Writ Petition No. 13987 of 2006.

వాళ్ల ఎలిగేషన్స్ ఏమిటంటే ...." The alignment has however changed the price." " As per the alignment now determined, the lands of the petitioner fall for land acquisition. Alleging that the respondents' action is mala fide and that as a consequence of the respondents' frequent change of alignment, some people purchased lands recently in February 2006 at lower than the market price on account of the rate acquisition and in the instance of such purchase, the respondent's has changed the alignment, affecting the peititioner's land.... with this the writ petition has been filed. "

కోర్టు ఏమి అబ్జర్వేషన్సు ఇచ్చిందంటే .... The three alignments culminating in current alignment has drawn up at the petitioner's instance has been seen by this court."

It is not apparent that the court with the current alignment has per se irrational or constitutes on the basis of which it could be compellingly per se that the alignment has been altered for the purpose of hampering the petitioner and without just public cause. The allegation of mala fide as asserted in the writ petition has not been established. Changing the alignment in respect and in the process of building of Outer Ring Road by the respondent is not a per se Prohibited Execution Action. It could well be a product of refined appreciation of the requirement. The action of the respondent in acquiring the petitioners' properties is under the provision of the Act.

అవసరం ఉంది కాబట్టి ఇది రివైండ్ కాబట్టి పెట్టడం జరిగింది. Sir, this is a writ appeal. This is the existing case. చట్ట ప్రకారం చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి చేశాము. మార్చడం కూడా చట్ట ప్రకారం చేయడం జరిగిందని స్పష్టంగా ఈ జడ్జిమెంట్‌లో చెప్పడం జరిగింది.

శ్రీ పి. కేశవ్ : అందులో మీ స్వార్థం ఉంది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : మీ కళ్లు స్వార్థంలోనే కూరుకు పోయి ఉంటాయి. అందుకే మీ కళ్లకు అవే కనపడతాయి. రెండవ జడ్జిమెంట్ ఇది. Sir, this is another writ appeal. Writ Appeal No.466 of 2006. The Hon'ble Sri G.S. Singhvi, Chief Justice and Justice Sri Bhavani Prasad. చీఫ్ జస్టిస్ అండ్ ఇంకో జడ్జి కలసి చేయడం జరిగింది. దీనిలో సిహెచ్. కిరణ్ సన్ ఆఫ్ రామోజీ రావు, సిహెచ్. సుమన్ సన్ ఆఫ్ రామోజీ రావు, మయూరీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, మార్గదర్శి చిట్‌ఫండ్స్ , ఈ నలుగురూ కలసి ఏదైతే రిట్ ఇవ్వలేకపోయారో దానిలో కొన్ని అబ్జర్వేషన్స్ కోట్ చేయడం జరిగింది. The learned Single Judge dismissal of Writ Appeal No.2586. అంటే ఫస్ట్ అప్పీలున డిస్మిస్ చేసిన

తర్వాత వీళ్లు రిట్ అపీల్ వేయడం జరిగింది. ఎవరిదో ఏమిటో నేను చెప్పనవసరం లేదు. మీ అందరికీ తెలుసు. The Division Bench went through the petitioners' objections including the one relating to the notification issued under Section-41 of 1894 Act clearly indicative of the fact that all is not well with the acquisition of lands belonging to appellants who are opposed to the party in power" . Sir, "Party in Power"... these are the words mentioned in the affidavit by these four people.

శ్రీ పి. కేశవ్ : ఇది రాజ రహస్యం కాదు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ అఫిడవిట్ వేశారు. అదే నేను చెబుతున్నాను. ప్రభుత్వానికి వ్యతిరేకత అని స్పష్టంగా ఈ ఎఫిడవిట్‌లో ఉంది. కోర్టులో వారు వేసిన ఎఫడివిట్ ఇది. It has been stated " that all is not well with the acquisition of lands belonging to the appellants who are opposed to the party in power in the State."

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడం స్పీకర్, పార్టీ వేసిన ఎఫిడివెట్‌లో కోర్టులో జరిగిన ఎఫిడవిట్ మీరు వినదలచుకుంటే మాకు టైం ఇవ్వండి. But this is not fair. ఎందుకంటే కొన్ని కాంట్రవర్సీ అవుతున్నాయి టైం సరిపోవడం లేదని నేను ఊరుకున్నాను. ఎన్ని విధాలుగా వీరు ఫేవర్ చేయడం, ఎక్కడెక్కడ ఎవరు మార్చారు? ఎవరెవరు దీనిలో ఉన్నారు? ఎవరు ఎంత ల్యాండు కొన్నారు? ఎవరు దీని వెనుక ఉన్నారు? వ్యక్తుల పేర్లతో సహా ఉన్న ఎఫడవిట్ నా దగ్గర ఒకటి ఉంది. The appeal has been dismissed. We will also read it out. ఏ విధంగా ఒక సంస్థను పట్టుకుని మీరు వాళ్లు వేసిన ఎఫడవిట్ కౌంటరుకు వెళ్ల వలసిన ఎఫడవిట్ అని పేరు చెప్పకుండా మీరు వాళ్లు వేసిన దానిని ఈ విధంగా చదవడం .... మాకు మీరు అవకాశం ఇవ్వండి. మేము కూడా రీడౌట్ చేస్తాము. ఎన్ని ఘోరాలు, ఎన్ని నేరాలు చేశారో, ఏ విధంగా ఫేవర్ చేశారో ఇది ఏ విధంగా తీసుకు వెళ్లారో, ఇందులో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలు అన్నీ ......

మేడం స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారూ, మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడటం చేయండి. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : మేడం స్పీకర్, ఈ అఫిడవిట్ ఎందుకు చదవవలసిన అవసరం ఉందంటే, .... అప్పీలు డిస్మిస్ చేసి ఆర్డర్ ఇవ్వడం జరిగింది.

(అంతరాయం )

మేడం స్పీకర్ : మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడండి. అవకాశం ఇస్తాం . మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు చెప్పదలచు కున్నది చెప్పండి.

( అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అప్పుడే ఇంత ఓపిక లేకపోతే ఎలా? ఇంకా చాలా ఉన్నాయి. ఎవరెవరి భూములు ఎంత ఉన్నాయి? అవన్నీ కూడా వస్తాయి.

( అంతరాయం )

మేడం స్పీకర్ : ( గౌ. సభ్యులు టి. దేవేందర్ గౌడ్‌ను ఉద్దేశించి)మీరు అవకాశం అడిగారు. ఇస్తాము. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు చెప్పండి.

SRI N.KIRAN KUMAR REDDY: Sir, the Division Bench had stated that the discretion exercised by the Single Judge does not suffer from any infirmity, wanting judicial intervention by the Division Bench, hence, the appeal has been dismissed. While dismissing the appeal the Division Bench had stated that " We deem it necessary to emphasize the imperative need of vigilance on the part of the public authorities who have been entrusted with the task of implementing what is considered as one of the most important projects of the city of Hyderabad."

ఉ.10.50

(అంతరాయం)

వాస్తవాలు తెలుసుకోండి ఎప్పుడు రన్నింగ్ కామెంటరీ అయితే ఎట్లా?

చైర్మన్: మధ్య, మధ్యలో అబ్‌స్ట్రక్షన్స్ చేస్తూ మాకు మాట్లాడేదానికి అవకాశం ఇవ్వండి, ఎట్లా ఇస్తారండి? మీ పార్టీ వాళ్లు మాట్లాడారు, మళ్లీ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడుతున్నారు. మళ్లీ క్లారిఫికేషన్స్‌లో అడగండి, అవకాశం ఇస్తాము.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, కోర్టు అబ్జర్వేషన్సు దేవేంద్రగౌడ్‌గారి 50, 75 శాతానికి ఆన్సర్సు వస్తున్నాయి. ప్రతి అబ్జర్వేషన్సులోను వారికి ఆన్సర్సు వస్తున్నాయి, మీకు చర్చ అక్కర లేదు, అల్లరి కావాలి, వాస్తవాలు బయటకు వస్తున్నాయి, రాకుడదు అంటే నేను ఏమి చేయలేను.

(అంతరాయం)

చైర్మ న్: మీరు రూలింగ్ ఇవ్వమంటే ఇవ్వాలా, మీరు చెప్పినట్టు చేయాలా చెప్పండి, మాకు రూల్సు తెలుసు, దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి:అధ్యక్షా, ఇట్లా డి స్టర్బ్ చేస్తా మళ్లీ నేను మర్చిపోతాను, మళ్లీ మొదట నుంచి రావలసివస్తుంది, ఇంకా టైమ్ ఎక్కువ అవుతుంది, మీ ఇష్టం .

చైర్మ న్: మీకు అవకాశం వచ్చినప్పుడు కోడ్ చేయండి.

SRI N. KIRANKUMAR REDDY: "........we need it necessary to emphasis the need of vigilance on the part of the public authority who have been entrusted with the task of implementing what is considered as one of the most important projects of the city of Hyderabad. The city had been inviting many thousands of crores of rupees of investment from all over the country and abroad. Needless to say, the availability of sound infrastructure is sine qua none for attracting investment. We can take notice of the chaotic conditions in relation to traffic prevailing in advanced city in the country - Bangalore which prompted the Central Cabinet to take a decision to immediately approve the project for Bangalore - Mysore Highway. These projects are of immense

public importance and any impediment by the executive authorities of the State in implementing of these projects must be cured with great audacity. Every judicial intervention in such matters has to be made with great caution and circumspection. The courts cannot lose sight of the fact that the delay in implementing the public oriented projects would enhance the cost and even a single day's delay enhances the cost by few crores of rupeees which is naturally to be borne by the public at large." ఇంత స్పష్టంగా ఈ జడ్జిమెంటులో ఇవ్వడం జరిగింది. దేవేందర్‌గౌడ్‌గారు ఏది అయితే చెప్పారో 250 అడుగులు చేయాలని చెప్పారో దీనికి ఆన్సర్. నాకు బెంగుళూరులో బాగా తెలుసు. బెంగుళూరులో 10, 15 సంవత్సరాలలో రింగ్‌రోడ్డు తీసుకొని, ఆ రింగ్‌రోడ్డు పూర్తి కాక ముందే 2,3 సంవత్సరాలలోనే అది ఓవర్‌క్రౌడ్ అవడం జరిగింది. ఈ రింగ్‌రోడ్డు ఇష్యూ కాదు. మన హైద్రాబాదుల సిటిలోచూస్తు న్నాము. హైద్రాబాదు పరిస్థితి ఏమిటి? ప్రతి 5 సంవత్సరాలలో మీరు 10,20 అడుగులు తీసుకొని ఎన్ని ఇళ్లు కొట్టివేస్తున్నారు, ఎన్నివేల కోట్ల రూపాయలు మనం నష్టం కల్గిస్తు న్నామో ఒకసారి ఆలోచన చేసుకోవాలి. దీనివల్లనే ఒక అడ్వాన్సు ప్లానింగ్ చేస్తే అది పొరపాటని చెప్పారు. మీ ఆలోచనలో పొరపాటు వున్నది. ఈ ప్లానింగ్‌లో పొరపాటు లేదు, ఇంప్లిమెంటేషన్‌లో పొరపాటు లేదు మీరు గమనించాలని కోరుతున్నాను. 3వ జడ్జిమెంటు చదవాల్సిన అవసరం వున్నది. ఎందుకు చదవాలంటే ఈ ల్యాండ్ కాంపెన్‌జేషన్ ఇష్యూ. దీనిని ఒక సెంటెన్సుతో కేసు నెంబరు చెప్పి జిస్టు చెబుతాను. రిట్‌పిటీషన్ నెం .10322 ఆఫ్ 2006, దీంట్లో కాంపెన్‌జేషన్ మాకు సక్రమంగా రాదు అనే పరిస్థితిలో వాళ్లు కోర్టుకు పోతే ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని నిబంధనలు ప్రకారంగా సరైన కాంపెన్‌జేషన్ ఇస్తుంది. వాళ్ల అవార్డు తరువాత ఏమన్నా పొరపాటు వుంటే మీరు మా దగ్గరకు రావచ్చు అని ఇవ్వడం జరిగింది. కేసులో ఏమైనా అర్థం అయినదా ఆలోచన చేయండి. 22 కేసులు అన్ని హుడా ఫేవర్‌బుల్‌గా వచ్చాయి . మీరు ఎంత స్టాప్ చేయాలని ప్రయత్నం చేసినా కేవలం 2 కేసుల్లోనే 60 ఎకరాలకే స్టే ఇవ్వడం జరిగింది. దీంట్లో 2 విషయాలు ఖచ్చితంగా చెప్పాలి. Every person is at liberty to express his opinion. ప్రతి ఒక్కరికి మీ అభిప్రాయం ఉండడానికి వుంది, కాని వాస్తవాలనే ట్విస్టు చేసిప్రజలకు అసత్యాలు చెప్పే పద్ధతిని మార్చుకోండని మిమ్ములను కోరుతున్నాను. దీంట్లో దేవేందర్‌గౌడ్‌గారు అడిగారు, మొదట 500 అడుగులు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. పర్పస్ లేకున్నా ల్యాండ్ ఎక్విజిషన్ ఇస్తున్నా నేను డిటేల్సుకు పోను రెండు సెంటెన్సు చెబుతాను. దేవందర్‌గౌడ్‌గారు 5 సంవత్సరాలు రెవెన్యూ మినిస్టర్‌గా ఉన్నారు, 5 సంవత్సరాలు హోం మినిస్టర్‌గా ఉన్నారు. ఇది రింగ్‌రోడ్డుకు సంబంధించి 3.9.2003 చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఆ రోజు 12.30 గంటలకు తీసుకున్న మీటింగ్‌లో వారు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్సు ప్రకారం దాంట్లో వి.సి.హుడా apprises that they were going ahead with acquisition of more than 2000 acres for future purposes. ఇట్లా ఏమన్నా ఇచ్చారండి, మీ ప్రభుత్వంలో ఇచ్చింది. మీ ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రిగారు ఇచ్చిన డైరక్షన్సు చాలా ఉన్నాయి. మంత్రిగారు డిటేల్సుకుపోతారు. ఉ.11.00

మీరు రూ.2,600 ఎకరాలు నోటిఫై చేయమని ఎందుకు చెప్పారు? దీంట్లో నానక్‌రామ్‌గూడలోని 147 ఎకరాల భూమిని నోటిఫికేషన్‌కు ముందే తీసేశారు. పుప్పాలగూడాలోని 400 ఎకరాల భూమిని నోటిఫికేషన్ ఇవ్వకముందే మినిట్స్‌లోపెట్టి ఎందుకు తీసేశారు? వాటికి కూడా మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. మీరు క్వోట్ చేసినవాటిపై మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఇంప్లిమెంట్ చేయటం జరుగుతోంది. ఆ వివరాలన్నీ మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. ఐ.ఎమ్.జి. భూములపై గతంలో 304 ఇవ్వటం జరిగింది. ఆ అంశం 4 సెషన్స్‌నుండి చర్చకు రావటంలేదు. ఫార్చ్యునేట్‌గానో, అన్‌ఫార్చ్యునేట్‌గానో ఇది ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించినది కాబట్టి ఇది చాలా విచిత్రంగా

జరిగింది. అప్పటి ప్రభుత్వం ఎంత స్పీడ్‌గా, ఎంత బాగా పనిచేస్తుందో అద్దంపట్టే విధంగా ఆర్డర్స్ ఇవ్వటం జరిగింది. I congratulate the then Chief Minister and his Office. వారు ఎంత బ్రహ్మాండంగా చేశారో, ఏవిధంగా చేశారో ఒక్కసారి మీద్వారా ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉన్నది. ఐ.ఎమ్.జి. భారత్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెని 05-08-03 నాడు రిజిస్టర్ చేశారు. కేవలం ఇద్దరు అన్నదమ్ములు మాత్రమే దీని డైరెక్టర్స్. ఈ అన్నదమ్ములు, డైరెక్టర్స్ ఎవరంటే బిల్లీరావు అహోబలరావు, ప్రభాకరరావు. రాష్ట్రంలో ఏ సమస్య ఉన్నా, ఇతరత్రా ఈ రాష్ట్రంలో ఏ టెక్నాలజీ ప్రాజెక్ట్ తీసుకున్నా వారే కన్‌సల్టెంట్స్. ఒకదాంట్లో 99% ఒక డైరెక్టర్‌కు షేర్ అయితే, మరొకరి షేర్ 1%. మరొకదాంట్లో 1% షేర్ ఒకరికి ఉంటే మరొకరికి 99% షేర్ ఉంటుంది. Whether it be Agriculture Technology or Agriculture Research Project - మన రాష్ట్రంలో వారే చేయాలి. స్పోర్ట్స్ ప్రమోషన్‌కూడా వారే చేయాలి. వారు ఒక కంపెనీని రిజిస్టర్ చేశారు. వారు కంపెనీని రిజిస్టర్ చేసింది రూ.5 లక్షలకు మాత్రమే. ఆఫ్రో ఏషియన్ గేమ్స్‌కు కన్సల్టెంట్‌గా ఈ కంపెనీనే పెడతారు. ఈ కంపెనీని కన్సల్టెంట్‌గాపెట్టి కోటి పదకొండు లక్షల రూపాయల కన్సల్టెన్సీ ఫీజు ఈ కంపెనీకి ఇవ్వటం జరిగింది. 09-08-2003 నాడు ఎమ్.ఓ.యు. అయినది. ఎమ్.ఓ.యు. కండిషన్స్ చాలా విచిత్రంగా ఉన్నాయి. జి.ఓ.ఎమ్.ఎస్. నంబర్.11. నేను ఎక్కువ డీటెయిల్స్‌లోకి వెళ్లను. వారికి వినకూడదనే ఉద్దేశ్యం ఉన్నది. Dated:13th , Government of Andhra Pradesh. దాంట్లోని క్లాజ్.బి లో ఉన్నదేమంటే, to allow IMG Bharat to conduct activities that would generate profits, revenue, fees etc., without limitation. అంటే ఈ ప్రభుత్వం వారికి పూర్తి లైసెన్స్ ఇచ్చిందన్నమాట. రెవెన్యూ జనరేట్ చేయటానికి, ప్రాఫిట్ జనరేట్ చేయటానికి, ఫీజ్ కలెక్ట్ చేయటానికి జి.ఓ. ఇచ్చారు. ఎమ్.ఓ.యు. అగ్రిమెంట్‌లో ఇది ఒక క్లాజు. వీటి ప్రకారం ఏమేమి చేయాలంటే ఐ.ఎమ్.జి. భారత్‌కు గచ్చిబౌలి స్టేడియం ప్రక్కన ఉన్న 400 ఎకరాలను కట్టబెడతారు. రేటు ఎకరానికి రూ.50,000. 400 ఎకరాలు రూ.50,000 చొప్పున అంటే మొత్తం దాని విలువ రూ.2 కోట్లు. దీనికి రిజిస్ట్రేషన్ ఫీజు కూడా లేదు. మీరు కట్టండి, మేము వాపసు ఇస్తామన్నారు. అదీకాక రెండవ కండిషన్ ఏమంటే 450 ఎకరాలు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌వద్ద ఎకరం రూ.25,000 చొప్పున వారికి ఇవ్వాలి. మేము అడిగితే మరొక రూ.25,000 సైట్ డెవలప్‌మెంట్‌కు ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ వచ్చిన 6 మాసాలకో, 3 మాసాలకో కడతామని ఒప్పుకోవటం జరిగింది. 450 ఎకరాలకు పన్నెండు లేక పదమూడు లక్షలు వస్తాయి. ఇదింకా రిజిస్టర్ కాలేదు. మూడవ అంశం కూడా ఉన్నది. బంజారాహిల్స్‌నుండి శిల్పారామంవరకు ఉన్న దారిలో 1 నుండి 5 ఎకరాల వరకు ఇవ్వాలి. ఇదేకాక to transfer IMG Indoor stadia property for a long term lease ie., not less than 45 years. - ఏదైతే గేమ్స్ కోసమని కట్టారో ఆ గేమ్స్ కోసం కట్టిన అన్ని స్టేడియాలకు ల్యాండ్ వేల్యూకాక రూ.123 కోట్ల బిల్డింగ్ కాస్ట్, ల్యాండ్ వేల్యూకాక వారికే 45 సంవత్సరాలకు లీజుకు ఇవ్వాలి.

డా. ఎన్. జనార్దనరెడ్డి: పెళ్లిళ్లకు కూడా ఇవ్వాలి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: పెళ్లిళ్లకు, మా పార్టీ ప్లీనరీకి కూడా ఇచ్చాము. అయితే డబ్బు కట్టాము. కాని ఇక్కడ రూ.113 కోట్ల ల్యాండ్ వేల్యూకాక వారికి ఇచ్చే రెండున్నర కోట్లు వచ్చే 5 సంవత్సరాలలో వారికి మనం ఫీజు రూపంలో ఇవ్వాలి, వారెవ్వా. ఏమి ప్రేమ. అంతేకాదు సుమా, the Government of Andhra Pradesh will contribute towards defrayal of IMG cost for city promotion upto Rs. 5.00 lakhs every year for five years. మన సిటీని వారు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ప్రాపగేట్ చేయటానికి వారికి ప్రతి సంవత్సరం రూ.5 లక్షల డాలర్లు మనం ఇవ్వాలి, వారెవ్వా. Very good. అది ఇంకొక రెండున్నర కోట్లు. The Government of Andhra Pradesh assured un-interrupted high quality power

supply with cleaned potable water and shall reimburse to IMG 100 per cent of the power, water, and sewerage costs in the first three years and for the next four years 25 per cent. అధ్యక్షా, వారేమి చేయలేదు. ఇది మన కండిషన్.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: వారెవ్వా.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: నీకేమి భాగం వచ్చిందో చెప్పు. ఈ భాగం ఎక్కడకు పోయిందో నాకు తెలుసు. రూ.2 కోట్లకు మనం వారికి రిజిస్టర్‌చేసి ఇవ్వాలి. 450 ఎకరాలు శంషాబాద్‌లో వారికి రిజిస్టర్‌చేసి ఇవ్వాలి. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు, దీనికి సంబంధం ఏమిటి? రియల్ ఎస్టేట్‌కు వాడుకోవటానికి కాకపోతే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు, దీనికి సంబంధం ఏమిటి? మీరు భూములగురించి మాట్లాడతారా? మీకు నైతిక హక్కు ఉందా? ఇది ఎప్పుడు జరిగిందనేది క్లైమాక్స్‌లో చెబుతాను. పాపం అన్‌ఫార్చ్యునేట్‌గా చంద్రబాబునాయుడుకు బాంబ్ బ్లాస్ట్‌లో ఇన్‌జ్యూరీస్ అయ్యాయి. ఇన్‌జ్యూరీస్‌తో బయటపడ్డారు. అందుకు భగవంతునికి కృతజ్ఞతలు తెలియచేయవలసిన అవసరం ఉన్నది.
ఉ.11.10

అధ్యక్షా, వారు unfortunately, ఆ ఇన్సిడెంట్‌తో ఎలక్షన్లలో గెలవాలన్న ఉద్దేశంతో గవర్నమెంటును నవంబర్ 2003లో డిసాల్వ్ చేశారు. అలా డిసాల్వ్ చేసిన రెండు, మూడు నెలల తరువాత అంటే 10.2.2004లో ఆ కంపెనీని రిజిస్టర్ చేశారు. అది ఆపద్ధర్మ ప్రభుత్వమో అధర్మ ప్రభుత్వమో ఏమి చెప్పాలో నేను దానిలోకి పోవలసిన అవసరం లేదు. ఎందుకంటే నేను తెలుగులో కొంచెం వీక్ కాబట్టి తప్పు చెబుతానేమో అని ఆ పదం వాడలేదు. ఆ డీల్‌కు సంబంధించి సేల్ డీడ్ ఎంటర్ అయ్యారు. ఐ షుడ్ కాంప్లిమెంట్ చంద్రబాబు నాయుడు ఫార్ ది ఫంక్షనింగ్ ఆఫ్ హిస్ ఆఫీస్. ఎందుకంటే 13.1.2004న రెవిన్యూ సెక్రటరీ కలెక్టర్‌కి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. 3.2.2004నట్రాన్స్‌ఫర్ చేయమన్నారు.
13.2.2004న రెవిన్యూ సెక్రటరీ కి హేండోవర్ చేశారు. 4.2.2004న ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ పేరు మీద రిజిస్టర్ చేయమని చెప్పారు. 7.2.2004న శాప్ వైస్ చైర్మన్‌కి గవర్నమెంట్ ట్రాన్స్‌ఫర్ చేస్తుంది. దీనికి రీయింబర్స్‌మెంట్ లేదు. ఇదంతా క్విక్‌గా జరిగింది. అసలు ఈ ల్యాండ్ ఎవరిది? సెంట్రల్ యూనివర్సిటీ భూమి తీసుకొని దానితో పాటు సెపరేట్‌గా వేరే రైతుల దగ్గర నుంచి 850 ఎకరాలు తీసుకొని వీళ్లకివ్వటం మంచిదా? దీనిని బట్టి మీరు రైతులకు న్యాయం చేసినట్లు అర్థం చేసుకోవలసిన అవసరం కచ్చితంగా వుంది.

శ్రీ పి.కేశవ్: మేడం స్పీకర్, పాయింటాఫ్ ఆర్డర్......

చైర్మన్: ఏ పాయింట్ మీద మాట్లాడతారండీ? ఏ విషయమ్మై అడుగుతున్నారు? తరువాత ఇస్తాను కూర్చోండి....

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఆకంపెనీకి చైర్మన్ ఎవరు? హూ ఈజ్ ది చైర్మన్ ఆఫ్ ది కంపెనీ? ఎమ్.జె.గ్రేగర్.... ఆనాటి ముఖ్యమంత్రి ఆయన ప్రక్కనే వుండి దానికి రిబ్బన్ కట్ చేయటం జరిగింది. ఎవరు ఈ గ్రేగర్? చంద్రబాబు నాయుడు గారికి తెలుసో తెలియదో కాని ఈ వ్యక్తి న్యూజెర్సీ కోర్టులో ల్యాండ్ గ్రాబింగ్ కేసు క్రింద రు. 2.75 మిలియన్ డాలర్ల ఫైన్ కట్టి, దానిని ఒప్పుకొని నేరస్తునిగా తేల్చబడిన వ్యక్తి. ఆయన ఆ కంపెనీ చైర్మన్..... వారెవా...... ! ఇది నేను చెప్పింది కాదు సుమా! వాళ్ల మినిట్స్ నుండి ఇ. మెయిల్ ద్వారా తీసుకోవటం జరిగింది.

శ్రీ పి.కేశవ్: మేడమ్ స్పీకర్, కిరణ్ గారు మాట్లాడుతుంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. కాని ఈ రోజు మీ దృష్టికి తీసుకొచ్చే అంశమేమిటంటే Short discussion on acquisition of land..... ఒక నిమిషముంటే మేము కూడా ఆ చరిత్ర అంతా చెబుతాము. మీరు ఓపిక పట్టాలి.

చైర్మన్: మీ పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి. ఆ చరిత్ర అంతా ఎందుకు?

శ్రీ పి.కేశవ్: మేడం, Short discussion on acquisition of land in and around twin cities and evaccue lands అని వుంది. ఈ రోజు దానితో బాటు ఐ ఎం జి ల్యాండ్స్ విషయానికి వెళితే మాకు అభ్యంతరం లేదు. దానిపై మేము కూడా మాట్లాడతాము.

చైర్మన్: మీ పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి. ఉపన్యాసం ఇస్తే ఎట్లా?

శ్రీ పి.కేశవ్: సబ్జెక్ట్ డీవియేట్ అయిపోయింది. మాకు అభ్యంతరం లేదు. అయితే ఆ అంశాలపైన మాట్లాడే అవకాశం మాకు కూడా కల్పించాల్సిన బాధ్యత తమరి మీద వుంది మేడమ్... ఎందుకంటే 22 ప్రాజెక్టులకు సంబంధించి ......

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, లెట్ మి ఫినిష్.... నేను పూర్తి చేసిన తరువాత మాట్లాడమనండి..... ఇంకా చెప్పవలసింది చాలా వుంది. అప్పుడే అయిపోలేదు......

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు చేసిన ఔటర్ రింగ్ రోడ్ వ్యవహారాల మీద అవకతవకలు తప్పించుకోవాలని, మీరు చేసిన భూకుంభకోణాలు తప్పించుకోవాలని మీరు ప్రయత్నం చేస్తున్నారని మాకు బాగా అర్థమవుతున్నది. మాకే కాదు. రాష్ట్ర ప్రజానీకానికి కూడా బాగానే అర్థమవుతున్నది. అందుకే ఇప్పుడు ఈ ఐ ఎమ్ జి ల్యాండ్స్ ఇస్యూ తీసుకొచ్చారు. ఐ ఎమ్ జి ల్యాండ్స్ విషయంలో వీళ్ల కాంగ్రెస్ పార్టీకే చెందిన గోవర్ధన రెడ్డి కోర్టుకి వెళ్లారు. అక్కడినుంచి హైకోర్టు బెంచ్‌కు కూడా వెళ్లారు. హైకోర్టులో చాలా క్లియర్‌గా ఈ కేసు కొట్టివేస్తూ ఐ ఎమ్ జి భారత్ సంస్థకు భూమి కేటాయింపు వ్యవహారంలో నా మీద కేసు వేసినప్పుడు ఎవరైతే గోవర్ధన్ రెడ్డి కేసు వేశారో నా పైన చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవాలు లేవని చాలా స్పష్టంగా జడ్జిమెంటు ఇచ్చారు. అలాంటి జడ్జిమెంట్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పుడు ఇట్లా మాట్లాడుతున్నారు. వీళ్లు ఈ రెండు సంవత్సరాల్లో చేసిన వ్యవహారాలకు సంబంధించి ఎన్నోసార్లు వీళ్లకు వ్యతిరేకంగా కోర్టులు జడ్జిమెంట్స్ ఇచ్చారు. సుప్రీంకోర్టు అయితే స్టిచ్చర్స్ పాస్ చేశారు. ఒక క్రిమినల్‌ని వీళ్లు వదిలిపెట్టారని, ఒక క్రిమినల్‌ని ఈ ముఖ్యమంత్రి వదిలిపెట్టారని చెప్పి ఈ రోజు సుప్రీం కోర్టు స్టిచ్చర్స్ పాస్ చేసే పరిస్థితి వచ్చి సిగ్గు పోయినా కూడా మళ్లీ ఈ విధంగా మాట్లాడుతున్నారు. ఈ రోజు సబ్జెక్ట్ ఒకటే acquisition of private lands to Outer Ring Road..... దాని గురించి మాట్లాడమంటే ఈ విధంగా మాట్లాడుతున్నారు వీళ్లు. ఇది విడిచిపెట్టి మిగతా వన్నీ గతంలో ఏవైతే జరిగాయో వాటి గురించి అభూతకల్పనలు మాట్లాడుతున్నారు. వీళ్లు కూడా పనులు చేస్తున్నారు. వీళ్లు చేసిన 21 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు సంబంధించి వీళ్లు కూడా చాలాసార్లు మాట్లాడారు. ఆ 21 ప్రాజెక్టు పనులన్నీ బ్రహ్మాండంగా వున్నాయని మాట్లాడారు. ఎన్ని వందల, వేల కోట్ల రూపాయలు తీసుకున్నారో కాని అవి బ్రహ్మాండంగా వున్నాయని చెప్పే పరిస్థితికి వచ్చారు. నేను చెప్పేది ఒకటే. ఐ ఎమ్ జి భారత్ సంస్థను పెట్టింది స్పోర్ట్స్ కోసం కాని

అమ్ముకోవడం కోసం కాదు. మీ మంత్రి గారే చెప్పారు. హైదరాబాదును స్పోర్ట్స్ క్యాపిటల్‌గా చేశామని. ఆ విధంగా ఒలింపిక్ గేమ్స్ కాండక్ట్ చేయడం కోసమని ఆ రోజు దానిని తీసుకొచ్చాము. స్పోర్ట్స్ కోసం చేసిన ప్రాజెక్టును ఈనాడు కాంట్రవర్సీ చేస్తున్నారు. మీరు ఏ ప్రాజెక్టులైతే వందల, వేల కోట్ల రూపాయల విలువతో చేసి ఆ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసిన మీరు ఇవన్నీ మాట్లాడడం చాలా అన్యాయం. చాలా బాధాకరం. నేను అడిగేది ఒకటే cash and carry కి ఏడు ఎకరాలు ఇచ్చిన మీరు రు.300 కోట్లు ఆక్షన్‌కు ఇచ్చిన మీరు మాట్లాడుతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. సబ్జెక్ట్ డీవియేట్ కాకండి. డీవియేట్ అయ్యేటట్లయితే రాత్రి 12 గంటల వరకు కూడా మాట్లాడదాము. మీరు చేసిన అవినీతి భాగోతాలు చాలావున్నాయి. మీరు ఈ రకంగా మాట్లాడి సబ్జెక్ట్ డీవియేట్ చేస్తే మీరు చేసిన అవినీతి కప్పిపుచ్చుకోలేరు. దానిపై సెపరేట్‌గా రేపు చర్చ పెట్టండి. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా సరే డిస్కస్ చేద్దాము. ఎప్పుడు డిస్కస్ చేయవలసివచ్చినా సరే మేము రెడీగా వుంటాము ........

చైర్మన్: చంద్రబాబు నాయుడు గారూ, మళ్లీ అవకాశం ఇస్తాను దయచేసి కూర్చోండి ........
ఉ.11.20

శ్రీ ఎన్ . కిరణ్ కుమార్ రెడ్డి : With due respect to Devender Goud garu, నేను మీకు వ్యతిరేకంగా ఏమీ మాట్లాడలేదు.

SRI T. DEVENDER GOUD: Do you think that I am a child?

SRI N. KIRANKUMAR REDDY: I know you are an elderly person. You are a wise man. You are also a very senior politician. దయచేసి ఆ ట్రాప్‌లోకి పోకండి. వాళ్ల బోర్డు మీటింగులో the Board was informed - ఎవరైతే ఎ.జె. గ్రెగర్ ఉన్నాడో అతను ల్యాండ్ గ్రాబింగ్ కేసు క్రింద న్యూజెర్సీ కోర్టులో 2.75 మిలియన్ డాలర్ల ఫైన్ ఒప్పుకుని , కంట్రీ నుంచి బయటకు పోయే పరిస్థితి లేక .... అటువంటి ఛైర్మన్‌ను తీసేయాలని బోర్డులో రిజల్యూషన్ పాస్ చేశారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేడమ్ స్పీకర్, గడచిన పది రోజులుగా చూశారు . ల్యాండ్ రిలేటెడ్ ఇష్యూస్ ఏమొచ్చినా సరే, ఈవెన్ స్టార్డ్ క్వశ్చన్‌లో వచ్చినా వాటన్నింటినీ షార్ట్ డిస్కషన్‌లో చర్చించుకుందామని నిర్ణయం తీసుకున్నాం . ఎపిఐఐసి భూములు వచ్చినా, కాందిశీకులు భూములు వచ్చినా, స్టార్డ్ క్వశ్చన్స్‌లో వచ్చినవైనా సరే భూములకు సంబంధించిన అన్ని విషయాలను కలిపి షార్ట్ డిస్కషన్‌లో పెట్టుకుని చర్చిద్దామని నిర్ణయం చేశాం . ఇప్పుడు మీకు అనుకూలంగా లేని అంశం చర్చకు వచ్చినపుడు అడ్డుకోవడం కరెక్ట్ కాదు. అవసరమైతే కార్లిఫికేషన్స్ అడగండి. ఈరోజు ఎజెండాలో అది లేదనే మాట కరెక్టు కాదు. ల్యాండ్ రిలేటెడ్ ఇష్యూస్ అన్నీ మాట్లాడుదామని నిర్ణయించుకున్నాం . ఇది సబ్జెక్ట్ డీవియేషన్ కాదు. మాట్లాడడానికి సభ్యులకు అవకాశం వుంది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఈ ఛైర్మన్ ఎ.జె. గ్రెగర్ ఎవరైతే వున్నారో ఆయనను బోర్డు తీసేస్తే యూనిలేటరల్‌గా డెసిషన్ తీసుకున్నారని నాంపల్లి కోర్టులో కేసు వేసుకున్నారు, కేసు జరుగుతోంది. క్రిమినల్‌గా వున్న వ్యక్తి ఛైర్మన్‌గా ఉండకూడదని ఐఎంజి భారత్ వాళ్లు బోర్డు మీటింగులో రిజల్యూషన్ పాస్ చేసి అతన్ని తీసేయడం జరిగింది. ఇంకొక డైరెక్టర్ అహోబిలరావు. What is his back-ground? ఎవరు ఈ

వ్యక్తి? What is his qualification? What is his character? చెప్పవలసిన అవసరం వుంది. మరి చంద్రబాబు నాయుడు గారికి తెలుసో తెలియదో నాకైతే తెలియదు. అహోబిలరావు మద్రాసు ఐఐటి లో చదువుకున్నాడు. ఇతను ఐఐటి స్టూడెంట్ అయి వుండి కూడా మార్క్స్ లిస్టును ఫోర్జరీ చేసి అమెరికన్ యూనివర్శిటీలో అడ్మిషన్ కోసం అప్లై చేశాడు. దీంతో ఐఐటి కాలేజీలో అతన్ని మూడు సంవత్సరాలు డీబార్ చేశారు. ఛైర్మన్ ఒక క్రిమినల్, ల్యాండ్ గ్రాబర్, డైరెక్టర్ ఒక ఛీటర్ . ఇదిగో రిజిస్ట్రార్ ఇచ్చిన లెటర్ . నేను తప్పు చెబితే చంద్రబాబుకు తెలిస్తే చెప్పాలి . అటువంటి వ్యక్తులకా మీరు భూములు ఇచ్చేది? అటువంటి వ్యక్తులనా మీరు ఎంకరేజ్ చేసేది?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

ఛైర్మన్ : మీరు క్లారిఫికేషన్స్‌లో అడగండి. ఇప్పుడు అడగాలంటే కుదరదు. పాయింట్ పాయింటుకు ఎప్పటికప్పుడు క్లారిఫికేషన్ కావాలంటే కుదరదు. మీరంతా సీనియర్ మెంబర్స్, ఇది చర్చా లేక సంవాదమా?

శ్రీ ఎన్ . కిరణ్ కుమార్ రెడ్డి : ఒకరు క్రిమినల్, మరొకరు ఛీటర్. అటువంటి వ్యక్తులకు మీరు భూములు ఇచ్చారు. సరే పోనీ పాపం చంద్రబాబు నాయుడుకు రేటు తెలియక ఏమైనా ఇచ్చారా ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు . రేటు తెలియక తక్కువ రేటుకు ఇచ్చారా? అన్నది ఒకసారి ఆలోచించాలి. 2000 సంవత్సరంలో చంద్రబాబు కుటుంబానికి చెందిన మూడు ఎకరాల ఆస్తి – రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ఎకరం రూ. 6 లక్షలుంటే ఎకరం కోటి రూపాయల చొప్పున అమ్ముకోలేదా? అని అడుగుతున్నాను. ఇదే మీ ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్. మీదైతే నేమో రూ. 6 లక్షల విలువ వున్నది ఎకరం కోటి రూపాయలకు అమ్ముకుంటారు, ప్రజల భూములైతే నాలుగువందలు, తొమ్మిది వందల ఎకరాలు రూ. 50 వేలకు ఎకరం చొప్పున ఇతరులకు ఇస్తారా? మీరు ఈ ప్రాపర్టీస్‌కు కస్టోడియనా అని అడుగుతున్నాను. ఇది మంచిదా అని అడుగుతున్నాను. ప్రజలు దీన్ని ఖచ్చితంగా గమనించవలసిన అవసరం వుంది. ఇదిగో ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్, ఇదిగో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ....

(ఈ సందర్భంగా తనదగ్గర వున్న కొన్ని పత్రాలను సభలో చూపించారు. )

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, నేను తప్పు మాట్లాడడం లేదు. ఆరు లక్షల విలువ వుండేది కోటి రూపాయలకు రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు, మంచిదే, ప్రభుత్వానికి డబ్బు వచ్చింది. ఇది అవాస్తవమా? ఇదిగో ఇ.సి. ప్రభుత్వానికి డబ్బు వచ్చింది , మంచిదే.. అయితే అదే ఫార్ములా దీనికి ఎందుకు పెట్టలేదని అడుగుతున్నాను. నేను తప్పనడంలేదు, డాక్యుమెంటు నెంబర్‌తో సహా చెబుతాను. మీకు ఆ డాక్యుమెంట్స్ పంపించమన్నా పంపిస్తాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

ఛైర్మన్ : మీరు పాయింట్ పాయింట్‌కు కౌంటర్ ఇవ్వాలంటే కుదరదు. క్లారిఫికేషన్స్‌లో మీకు అవకాశం ఇస్తాను, దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : మేడమ్ స్పీకర్, నేను రెండు నిముషాలలో ముగిస్తాను. నేను ఎటువంటి అలిగేషన్ చేయలేదు. నాదగ్గర వున్న డాక్యుమెంట్ల ఆధారంగానే మాట్లాడుతున్నాను . అవి మీకు కావాలంటే పంపిస్తాను. I have not made even a single allegation without document. నేను మాట్లాడిన ప్రతి దానికి డాక్యుమెంటరీ ఆధారం వుంది. మీకు చూపించమన్నా చూపిస్తాను. ప్రజలకు చూపించమన్నా చూపిస్తాను. ప్రభుత్వం తీసుకున్న ఇరిగేషన్ ప్రాజెక్టులు గాని, అవుటర్ రింగ్ రోడ్డు గానీ - please allow me to complete.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ఛైర్మన్‌తో వాగ్వాదానికి దిగారు. )

ఛైర్మన్ : అందరికీ క్లారిఫికేషన్స్‌లో అవకాశం ఇస్తాను, దయచేసి కూర్చోండి. మీరు బెదిరిస్తున్నారా? ఇప్పుడు మాట్లాడడానికి అవకాశాం ఇవ్వడం కుదరదు. దయచేసి కూర్చోండి. క్లారిఫికేషన్స్‌లో మీరు పేర్లు ఇవ్వండి, లేదా లేచి నిలబడండి, తప్పకుండా అప్పుడు అవకాశం ఇస్తాను. అంతేగాని అందరూ వచ్చి మాకివ్వాలి, మాకివ్వాలని డిమాండు చేస్తే కుదరదు. మీరు సభా మర్యాదలు పాటించండి. మీరు క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇస్తానని చెబుతున్నాను కదా . మీరెలా అడిగితే అలా ఇవ్వాలా? సభా మర్యాదలు పాటించకుండా అడుగుతున్నారు, మీరు అడగవలసింది క్లారిఫికేషన్‌లో అడగండి.

ఉ.11.30

సభ్యులు మాట్లాడేటప్పుడే క్లారిఫికేషన్ ఇవ్వాలంటే కుదరదు. ఏపాయింట్‌కు కౌంట ర్ ఇవ్వదలచుకుంటే ఆ పాయింట్సు అన్నీ వ్రాసుకొని కౌంటర్ ఇవ్వండి. చెబుతున్న ప్రతి మాటకు అప్పటికప్పుడే రిప్లై కోరుతున్నారు. మీరు సీనియర్ సభ్యులు . మీరు అబ్జక్షన్ ఉన్న పాయింట్సు అన్నీ నోట్ చేసుకొని అడగండి. తప్పకుండా పర్మిషన్ ఇస్తాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): కౌంటర్ ఇవ్వమంటే ఎలా?

ఛైర్మన్: కౌంటర్ ఇవ్వమన లేదు. సభలో ఎప్పటికప్పుడు రిప్లై కోరడం, కౌంటర్ ఇవ్వడం కుదరదని చెప్పాను. మీకేది అభ్యంతరకరంగా అనిపిస్తే వాటన్నిటిని మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీ అభ్యంతరాలన్నీ సభ ముందు పెట్టండి. సభ్యులు మాట్లాడగూడదనా మీ ఉద్దేశ్యము. మాట్లాడే ప్రతి మాటకు కౌంటర్ ఇవ్వాలంటే ఎలా?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: నేను ఎటువంటి ఎలిగేషన్ చేయలేదు. నా దగ్గర ఉన్న డాక్యుమెంట్సు ఆధారంగా మాట్లాడాను. If I have hurt any one, I am very sorry. నేను హర్ట్ చేసే ఉద్దేశ్యముతో మాట్లాడలేదు. డాక్యుమెంట్సు, వాస్తవాలు సభ ద్వారా , మీ ద్వారా ప్రజల ముందు పెట్టడం జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్ట్సు , రింగ్ రోడ్డు కంప్లీట్ అయితే if the irrigation projects and the ring road are completed, a few will have the greatness to bend history itself. A few will have the greatness to bend history itself. For each of us want to change small portion of events and in the total, all these acts will be written in the history of this generation. ఈ జనరేషన్‌లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వంలో తీసుకున్న ప్రాజెక్ట్సు కంప్లీటు అయితే ఈ జనరేషనే కాదు, వచ్చే జనరేషన్‌లో కూడా అతని పేరు హిస్టరీలో ఉండేది వాస్తవమని గమనించాలి. ఎన్ని ఆటంకాలు, అడ్డంకులు కలిగించినా , ఏ విధంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్సు కోర్ట్సులో జయించుకొని చేస్తున్నాము. హైదరాబాదు, రంగారెడ్డి, రంగారెడ్డి చుట్టుప్రక్కల, మహబూబ్‌నగర్ జిల్లా వీటన్నిటి ప్రొసిజర్సు ప్రాజెక్ట్సు

కంక్లూడ్ అయితే ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశంలోనే ఒక పెద్ద రింగ్‌రోడ్డు వస్తుంది. మీరు ఆటంకం కలిగించకండి. ప్రజలు గమనిస్తున్నారు.

(అంతరాయం)

అయామ్ కాన్ఫిడెంట్, ఇదే హౌస్‌లో ఇదే చంద్రబాబు నాయుడుగారు రేపు వచ్చి ఈ రింగ్‌రోడ్డు నేను మొదలు పెట్టానని చెప్పకుంటే నా పేరు మార్చు కుంటాను. ఈ హౌస్‌లో ఫ్రీ పవర్ ఎవరు ఇచ్చారు? మేము కలెక్ట్ చేయలేదు కాబట్టి మీరు రు.200 కోట్లు పేమెంట్ చేశారని చెప్పారా లేదా? ఫ్రీ పవర్ ఇస్తే ఆ తీగల మీద బట్టలు ఉతుక్కుని ఆరవేసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారా , లేదా? ఇరిగేషన్ ప్రాజెక్ట్సు యొక్క ఫౌండేషన్ స్టోన్సు అన్నీ నేను వేశానని చెప్పలేదా? ఫ్యాబ్‌సిటీ ఎలా వచ్చింది? నేను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెడితే వచ్చిందని అన్నారా, లేదా? రింగ్‌రోడ్డు కూడా నేను మొదలు పెట్టానని చెప్పే రోజు వస్తుంది. ఖచ్చితంగా ఆయన అభినందించే రోజు వస్తుంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ః మేడమ్ స్పీకర్ , కిరణ్ కుమార్ రెడ్డిగారు మాట్లాడుతూ అగ్రికల్చర్ టెక్నాలజీ వచ్చినా, ఇంకొకటి వచ్చినా, బెల్లీరావుగారు లేకపోతే ఇంకొక రావుగారు ఉంటారు. వారి గురించి మాట్లాడుతూ ఐఐటిలో ఉంది . క్రిమినల్ కేసు ఉందని చెప్పారు. ముఖ్యమంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. వారు , రఘువీరా రెడ్డిగారు ఇజ్రాయెల్ పర్యటనకు , ఈ క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వ్యక్తి ఆ రోజు కార్యక్రమాలలో పాల్గొన్నాడని తెలియలేదా? ఆ వ్యక్తిని క్రిమినల్ అని ఇంకొకటి అంటే ఎలా? ఈ ఫోటోలో వచ్చింది నిజం కాదా? (సభలో ఫోటో చూపించారు.) ముఖ్యమంత్రిగారి ఎదురుగా పాల్గొన్న సమావేశంలో ఉన్నారు. స్వయంగా ఆయన తీసుకువెళ్లాడు. మా నాయకుల మీద బురద చల్లాలని రాజకీయంగా బురద చల్లే కార్యక్రమం తప్పితే ఇంకొకటి కాదు. ముఖ్యమంత్రిగారే స్వయంగా తీసుకువెళ్లి మా మీ బురద చల్లడం కరెక్టు కాదు. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్సు మీద ముగ్గుకరు మంత్రులతో ఒక సబ్‌కమిటీ వేశారు. ఆ 21 ప్రాజెక్ట్సు మీరు క్లియర్ చేశారు. ఆ పిపిఎలు క్లియర్ చేశారు. ఒక్క ఐఎంజి తప్పితే ఎమ్ఆర్ ప్రాపర్టీస్ మేము చేశాము. వాళ్లు గోల్ఫ్ ఆడతామంటే మేము భూములు ఇస్తాము. రైతులది తీసుకోండని పేపర్‌లో వచ్చిన పరిస్థితి ఉంది. ఆ ప్రాజెక్ట్సు నివేదికలను సభ ముందు పెట్టండి. మేము చేసిన 21 ప్రాజెక్ట్సు కరెక్టుగా ఉన్నాయని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ యొక్క 21 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం ఆమోదించింది. ఈ ఒక్క ప్రాజెక్టు స్పోర్ట్సుకు సంబంధించింది. ఈ రాష్ట్రాన్ని ఒక స్పోర్ట్స్ విలేజ్ క్రింద ప్రపంచ వ్యాప్తంగా స్పోర్ట్స్‌లో ప్రథమ స్థానాన్ని తీసుకువెళ్లాలని చేసింది. దీనిలో డబ్బులు వచ్చేది లేదు. బురద చల్లే విధంగా మాట్లాడడం మంచిది కాదు. 304 ఉంది. అవసరమైతే ఇంకొక రోజు ఎక్స్‌టెండ్ చేయండి. ఇదే 304 మీద ఆయన చెప్పిన ప్రతి దాదనికి సమాధానం చెప్పే సత్తా, సామర్థ్యం మాకు ఉన్నాయి. ఈ రోజు ఉన్న సబ్జక్టు అక్విజిషన్ ఆఫ్ ల్యాండ్స్ ఇందాక మంత్రిగారు చెప్పారు నిన్న ఐఐసి మీద ఒక క్వశ్చన్ వచ్చింది. ఈ రోజు కాందిషీకుల మీద క్వశ్చన్ వచ్చింది. కాందిశీకుల మీద ఐఐసి మీద వచ్చిన వాటిని కలిపి వీటిలో తీసుకోమన్నారు. తప్పితే 304లో వచ్చిన సబ్జక్టుని తీసుకోవాలనే నిర్ణయం స్పీకరుగారు చేశాం, లేదా? అనేది చెప్పాలి. సెపరేట్‌గా 304 మీద మాట్లాడుదాము. అందులో ఎవరు ఏమిచేశారో మాట్లాడుదాము.

శ్రీఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః ఆ ఫోటోలో ఎలా ఉందో, ఏ విధంగా ఉందో సి.ఎమ్.గారు చెప్పారు. ఫోటోలో ఉన్నాడు కాబట్టి 850 ఎకరాల వేల కోట్ల భూమిని రు. 2 కోట్లకు మనం కన్‌సల్టెన్సీ క్రింద ఇచ్చి రిజిస్టర్ చేయించాము. ఫోటో ఉంటే 850 ఎకరాలు అంటే ఈ రోజు వాటి విలువ రు.8వేల కోట్లు ఉన్న ఆస్థిని మీరు దారాదత్తం చేసి కప్పిపుచ్చుకుంటే ఎలా?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః ఆ బెల్లీరావు ఉన్న ఫోటోలో నేను, రఘువీరారెడ్డి, మా ఆఫీసు నుండి ప్రభాకర్ కూడా ఉన్నాము. మేము అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఒక మీటింగుకు వెళ్లినప్పుడు అక్కడ ఈ బెల్లీరావు ప్రత్యక్షం అయ్యాడు. అల్లిబిల్లీరావు.

(అంతరాయం)

చెప్పేది వినవయ్యా. మాకు సబంధించి మీటింగు అయిన తరువాత ఈ బెల్లీరావుగురించి ...

ఉ. 11.40

అసలు ఎందుకు వచ్చాడు ఈ పెద్దమనిషి? ఎవరు రమ్మన్నారు? This is highly irregular అని we have also lodged official protest. This is on record. I am challenging you. మీరు కాదని చెప్పగలరా, చెప్పండి. We have lodged an official protest in Tel Aviv.

(INTERRUPTIONS FROM DR.N. JANARDHAN REDDY)

(డా.ఎన్. జనార్ధనరెడ్డిని ఉద్దేశిస్తూ) ఉండయ్యా పెద్ద మనిషి, మేము ఇక్కడకి వచ్చిన తరువాత అనుకుంట మళ్లీ అసెంబ్లీలో ఆ బెల్లిరావును గురించి, కుప్పం గురించి డిస్కషన్ వస్తే దానికి సంబంధించి అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసాము. వాళ్లు ఎవరో మమ్మల్ని కలిసారు. వాళ్లకు 850 ఎకరాలు నేను ఇవ్వలేదు నాయనా, నలభై కోట్ల రూపాయల ఇజ్రాయిల్ టెక్నాలజీకి సంబంధించి నేను ఇవ్వలేదు నాయనా! ఏదో ఒక ఫోటో చూపిస్తున్నారు. వారు ఎందుకు వచ్చారో, ఏమిటో తెలియదు. నిన్ను చూసి నవుతున్నారయ్యా జనం.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మేడం, మీకు ధన్యవాదాలు. ముఖ్యమంత్రి గారు ! మీరు అక్కడ ప్రొటెస్ట్ చేశారో లేదో ఇక్కడ ఇప్పుడు చెప్పుకుంటున్నారు, నన్ను చూసి జనం నవ్వుతున్నారని అంటున్నారు. మిమ్మల్ని చూసి జనం ఏడుస్తున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మేడం, ఇదే హౌస్‌లో మీరు కూడా అప్పుడు ఉన్నారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫోటోలు గురించి చెప్పినప్పుడు రాజకీయ నాయకులు అనేక మందితో కలిసి ఉంటారు, అనేక మందితో ఫోటోలు తీయించుకుంటారని .....

(INTERRUPTIONS FROM DR.N. JANARDHAN REDDY)

మనం భుజం మీద చేతులు వేసాము. కోల కృష్ణ మోహన్, రామకృష్ణ గౌడ్ గారితో చంద్రబాబు నాయుడు ఫోటోలు దిగలేదా? రాజకీయ నాయకుల్ని ఎంతో మంది ఎన్నో సందర్భాలలో కలుస్తుంటారు ....

("దొంగల్ని ఇంట్లో పెట్టుకున్నాడు"" అంటూ డా.ఎన్. జనార్ధనరెడ్డి గారు అంతరాయం కలిగించసాగారు)

తొమ్మిదిన్నర సంవత్సరాలు నువ్వు ఏమి ఏడ్చావు. నేను దొంగల్ని ఇంట్లో పెట్టుకున్నప్పుడు నువ్వు మంత్రిగా ఉండి ఏమి ఏడ్చావో చెప్పు. ఏమి మాట్లాడుతావు పిచ్చి పిచ్చిగా. నేను పెట్టుకున్నప్పుడు ఏమి ఏడ్చావో చెప్పు. పిచ్చి పిచ్చిగా మాట్లాడబాకు. కూర్చో. మేడం, చంద్రబాబు నాయుడు గారు చెప్పారో లేదో చెప్పమనండి. మీరు కూడా అప్పుడు ఈ హౌస్‌లో ఉన్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, అత్యంత బాధాకరమైన పద్ధతిలో చర్చ సాగుతుంది. నిర్వాసితులు, భూములు పోయిన వాళ్లు, ఎంతో మంది అభాగ్యులుగా తయారై ఏడుస్తున్న వారికి సంబంధించిన చర్చ ఫలప్రదంగా జరగాలని మా అభిప్రాయం. ఆ రకంగా కాకుండా పక్కదోవ పడుతుంది. రింగ్ రోడ్‌కి సంబంధించి 162 కిలోమీటర్లు, కిరణ్ కుమార్ రెడ్డి గారు కొన్ని లెక్కలు చెప్పారు. 6750 ఎకరాలు మొత్తం పోతే, సుమారు 5500 ఎకరాలు పట్టాభూములు, ప్రభుత్వానికి సంబంధించిన పట్టాభూమి ఒక వెయ్యి రెండు వందల యాభై ఎకరాలు ఉంది. ఈ భూమి పట్టిగా లేదు. చాలా మంది భూమి లేనటువంటి పేదలు వాళ్ల తాతల,తండ్రుల దగ్గర నుండి సేద్యం చేసుకుంటూ కాపాడుకున్నారు. ఆ రకంగా పేదలు, దళితుల చేతుల్లో ఉంది. దానిని కాజేసి రింగ్‌రోడ్‌లో పెట్టారు. ఈ రింగ్ రోడ్‌కు 114 సార్లు అలైన్‌మెంట్ మార్చడం జరిగింది. ఎందుకు అలైన్‌మెంట్ మార్చారో చెప్పమని చెబితే, చెరువులు, కుంటలు, ఫ్యాక్టరీలు వచ్చాయని రకరకాల కారణాలు చెబుతున్నారు. రింగ్ రోడ్ మొత్తం అయిన తరువాత, ఒక ఆలోచన ఏర్పడిన తరువాత కుంటలు జ్ఞాపకం వచ్చాయి. ఏ కుంటలు వచ్చాయో సరైన దాఖలాలు లేవు. ఈ రింగ్ రోడ్‌కి సంబంధించి ఉద్యోగ విరమణ అయినవారు కొద్దోగొప్పో డబ్బులు పొదుపు చేసుకున్నటువంటి వారి ప్లాట్స్ ఉన్నాయి. సుమారు ఎనభై నుండి వంద శాతం భూమి పోయిన వారు 550 మంది ఉన్నారు.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఎవరికీ ఇంట్రస్ట్ లేదు. ఇంటికి వెళ్లే ఇంట్రస్ట్ ఉంది వాళ్లకు.

అధ్యక్షా, ప్రభుత్వం వైపు నుండి కొంత పరిష్కారం, వెసులుబాటు వస్తుందని ఊహించాము. అదేది రాకుండా వీరిని తిడుతుంటే వారు బల్లలు కొట్టడం, వారిని తిడుతుంటే వీరు బల్లలుకొట్టడం ఏమిటి ఇది? ఈ రింగ్ రోడ్‌కు సంబంధించినంతవరకు పెద్ద మతలబుగా తయారైయిందని సర్వత్రా ఒప్పుకుంటున్నారు. పేపర్‌లో వచ్చిన కథనాలన్నింటికి హుడా వాళ్లు ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చి చెప్పుకుంటున్నారు. ఎందుకమ్మా అది? అడ్వర్టైజ్‌మెంట్ రూపాన్న ఇచ్చి దానికి జవాబు, దీనికి జవాబు ఎందుకు? నువ్వు ఏమి తప్పు చేయనివాడవైతే జవాబు ఇవ్వవలసిన అవసరం లేదు కదా! దొంగా నా ముక్కు కొరికేవు అన్నట్లు ఉంది ఆ హుడా పరిస్థితి చూస్తుంటే! వారి చేష్టలు ఆ రకంగా ఉన్నాయి. ఈ హుడాకి సంబంధించిన తీరు అత్యంత బాధాకరంగా ఉంది. అందుకే ఈ రింగ్‌రోడ్ అబాసుపాలవడానికి ఉపయోగపడుతుంది. 18.9 కి.మి వద్ద ఒక జంక్షన్ ఉంది. ఏ విధమైన కారణం లేకుండా ఈ జంక్షన్ 19.448 కి.మిల వరకూ వెళ్లింది. దీని వల్ల కొన్ని గ్రామాల ఉనికిని కోల్పోతున్నాయి. ఈ జంక్షన్‌ని ఎవరి కోసం ఎందుకోసం మార్చారో మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. కోర్టులో కూడా వాళ్లు వేసారు. దీనికి సంబంధించి జస్టిస్ రఘురాం గారు చాలా క్లియర్‌కట్‌గా నిర్వాసితులకు సంబంధించి, రింగ్ రోడ్‌లకు సంబంధించి, సాంకేతిక కారణాలకు సంబంధించి చాలా విషయాలను, స్పష్టంగా ప్రభుత్వం ఇచ్చినటువంటి జవాబు అసంతృప్తిగా ఉందని చెప్పారు. మీరు చెబుతున్నటువంటి ఈ జంక్షన్స్‌కి సంబంధించి చెరువులు అడ్డు వచ్చాయా లేక కుంటలు అడ్డు వచ్చాయా అనేది చెప్పాలి. రోడ్ వెడల్పుకి సంబంధించి 500 అడుగులని చెప్పారు. చెరువులు కాని కుంటలు

కాని ఏమి లేకుండా ఒక దగ్గర సర్వే నెం. 441, 442,448.... ఇక్కడ దీని వెడల్పు తగ్గంది, 425 అయ్యింది ఎందుకు?

.ఉ.11-50

దీనికి గల కారణమేమిటి? ఈ అలైన్‌మెంట్‌తో అక్కడ పది ఎకరాల భూమి మాత్రమే మిగిలింది ఎవరికోసం మిగిల్చాం . ఈ వాగ్వివాదాలు ప్రక్కనపెట్టి ఈ విధంగా భూములు కోల్పోయిన వారికోసం మీరేమి చేశారని అడుగుతున్నాను. రోడ్డు కోసం భూములు కోల్పోతున్న అభాగ్యుల జాబితా ఉందా? ఆ జాబితా విడుదల చేయండి. అట్లాగే రోడ్డుకు ఇరువైపులా భూములున్న పెద్దల జాబితా, కుబేరుల జాబితా కూడా పెట్టండి. ఇది చాలా ప్రధాన మైనది. ఇంకొక విషయం అసలు ఈ రింగ్ రోడ్డు విషయంలో ఎలా ఉందంటే గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకొన్నట్లుగా ఉంది. అలా చేయవలసిన అవసరంలేదు. మీరు జాబితాతోపాటు సాంఘిక, ఆర్థిక సంబంధమైన సర్వే నిర్వహించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వం ఈ సర్వే నిర్వహించి, వారిలో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర పేదలు ఎంతమంది ఉన్నారనేది ఒక జాబితా తయారుచేసి ఇవ్వవలసిన అవసరముంది. మీరు చెప్పిన ప్రకారం ఇంత భూమి రోడ్డులో పోయింది, ఇంత మిగిలిందని మీరు ఇస్తే సరిపోతుంది, మాకు తెలుస్తుంది . అలా చేయకుండా ఆ వివరాలన్నీ దాచి, వారు ఇంత మంది అని చెప్పి, మిగిలిన భూములకు కొన్ని కోట్ల రూపాయలు వస్తాయంటే ఇంతకంటే బాధ్యతారహితమైనది ఇంకొకటి ఉండదు. మీరు సాంఘుక, ఆర్థిక సర్వే నిర్వహించారా? నిర్వహిస్తే దానిలో ఏ ఏ వర్గాలవారు ఎంత మంది ఉన్నారు. ఎవరెవరి భూమి ఎంతెంత పోయిందీ, ఎంత మిగిలిందనేది సభ ముందు పెట్టమని కోరుతున్నాను. వారు చెప్పిన అంశాలు చాలా ఉన్నాయి. మన సోదరుడు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు అడ్వకేటో, కాదో నాకు తెలియదు గానీ కాన్‌స్టిట్యూషనల్ రైట్ గురించి చెప్పారు. రైట్ టు ప్రాపర్టీ అనేది కాన్‌స్టిట్యూషనర్ రైట్. ఈ రైటుకు సంబంధించినది హుడాకు ఎవరిచ్చారు? హుడావారు నోటీసులు ఇవ్వడం, తరువాత డ్రాప్ చేసుకోవడం? ఏ అవసరంకోసం వారు నోటీసులు జారీ చేస్తున్నారు. నోటీసులు జారీచేస్తే సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ నోటీసుల కాపీలు ఉంచాలి. ఆ నోటీసులు డ్రాప్ కాక ముందే భూములు ఎలా రిజిస్ట్రేషన్ అయ్యాయి? దీని వెనకాల ఉన్న తతంగం ఏమిటి? నోటీసులు జారీచేసిన భూముల వివరాలు సభకు ఇవ్వండి. నోటీసులు ఉపసంహరించుకున్న భూముల వివరాలు, వీటిని కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి వివరాలు కూడా ఇవ్వా లి. నేనేమన్నా తప్పు చెబుతున్నానా? మీరు ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి మీరే ఇవ్వాలని చెబుతున్నాను. మేము ఈ మాట పత్రికల్లో చెబితే కాంగ్రెస్ శాసనసభా పక్షం ఎగిరెగిరి పడుతోంది. దానికి కోపపడవలసిన అవసరంలేదు. నోటీసుకు సంబంధించిన అన్ని అంశాలను సభకు వివరంగా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఇంకొక విషయం, వారు చాలా విషయాలు చెప్పి అనేక తప్పులు జరిగాయని చెబుతున్నారు. మేము వారిని కోరేదేమంటే నిర్వాసితులకు సంబంధించి, వారికి పరిహారంగా మీరు ఇస్తున్నది చాలా స్వల్పం, అబ్‌నార్మల్‌గా ఉంది. వాస్తవంగా ఉన్న మార్కెట్ రేటును ఒకసారి చూడండి. మీరు భూములు వేలం వేస్తే కోట్లాది రూపాయలు వస్తున్నాయి. ఉదాహరణకు ఇబ్రహీంపట్నం దగ్గర ప్రభుత్వం ఒక ఎకరాకు లక్షా యాభై వేల రూపాయలు పేదవారికి, ప్రైవేట్‌వారికి ఇస్తుంటే, ఇదే భూమి 36 లక్షల రూపాయల విలువ చేస్తుంది. మీరిచ్చేది లక్షా యాభై వేల రూపాయలు, వారు అమ్ముకుంటే ముప్పై ఆరు లక్షలా? అలాగే ఉప్పల్ సమీపాన ఎకరం భూమి ధర మూడు కోట్ల రూపాయలుంటే ప్రభుత్వం ఇస్తున్నది మూడు లక్షల రూపాయలు మాత్రమే. ప్రభుత్వం ప్రజలు త్యాగాలు చేయాలంటుంది. ఖచ్చితంగా త్యాగాలు చేస్తున్నారు. త్యాగాలు చేసేవారు ఒకరు, భోగాలు అనుభవించేవారు ఇంకొకరు కావడానికి వీలు లేదు. అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం వేలాది ఎకరాలు అన్యాక్రాంతం చేసింది, అనవసరంగా ఇతరులకు ధారాదత్తం చేసింది,

ఇలా ధారాదత్తం చేసిన భూమి ప్రజల ఆస్తి, దానిమీద ఎంక్వైరీ చేయించమని చెప్పారు. మరిప్పుడు ఎంక్వైరీ ఎందుకు పెట్టలేదు. దీని పరిస్థితి ఏమిటని ఎందుకు చూడలేదు? ఏమి జరిగింది ఇప్పుడు? ఈ రింగ్ రోడ్డులో ఆరు వేల ఎకరాలు పోయింది. వీరికి తగిన పరిహారం ఇవ్వవలసిన అవసరముంది వారు పోగొట్టుకున్న భూమికి బదులుగా భూమి ఇవ్వవలసిన అవసరముంది. అదేగాక ఇండ్ల స్థలాలకు సంబంధించి ఉద్యోగ విరమణ తరువాత తీసుకున్నవారి ప్లాట్లకు సంబంధించి 250 గజాలు ఇస్తామన్నారు. ఇది అత్యంత బాధాకరమైనది. రిటైరైన ఉద్యోగులు వారు. ఉదాహరణకు షంషాబాదు దగ్గర 800 గజాలతో ఆరు పోర్షన్ల ఇల్లు ఉంటే, ఆ ఇంటి యజమానికి రెండు వందల యాభై గజాల స్థలం ఇస్తామంటున్నారు. ఇది న్యాయమా? మీరు నిర్వాసితులకు సంబంధించి మన దగ్గర ఆల్టర్‌నేటివ్‌గా భూమి లేకపోతే అది ఒక విషయం, మన దగ్గర ల్యాండ్ ఉందా, లేదా అనేది నేను చెబుతాను. ప్రభుత్వం వైపునుంచి ఈ రకమైన పద్ధతి మంచిది కాదు, సరైనది ఇకాదు. భూమికి, ప్లాట్లకు సంబంధించినంతవరకు తగిన పరిహారం ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇప్పుడు భూములు కోల్పోతున్నవారిలో ఎక్కువ మంది దళితులున్నారు. కోకాపేట్‌లో 37 దళిత కుటుంబాల నుంచి 80 ఎకరాలు సేకరించి, వేలంవేసి 700 కోట్ల రూపాయలు ప్రభుత్వం పొందింది. ఆ దళితులు ఎప్పటినుంచో సాగుచేసుకుంటున్న భూములే కానీ, ఖాళీగా ఉన్న పనికిరాని భూములు కావు. ఆ భూములు వేలం వేశారు, అలా వేలం వేసే హక్కు ఎవరిచ్చారు? దళితులు సాగుచేసుకుంటున్న భూములను గుంజుకుని వేలం వేస్తారా? దళితుల భూములు కాకుండా పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన భూముల దగ్గరకు వచ్చేసరికి వారు అమ్ముకోవచ్చని అనుమతిస్తున్నారు. ఇది అత్యంత బాధాకరం . దీనికొక ఉదాహరణ నగరం నడిబొడ్డున ఉన్న ఫైజర్ కంపెనీకి ఇచ్చిన భూమిని వారు తమ స్వంత భూమిలాగా అమ్ముకొని కోట్లాది రూపాయలు గడిస్తుంటే, పేదలు – కోకాపేట్ రైతుల నుంచి మాత్రం ప్రభుత్వం లాక్కొని 700 కోట్ల రూపాయలకు సొమ్ము చేసుకుంటే ఇది ఏ మేరకు న్యాయం . పారిశ్రామికవేత్తలు భూమిని అవసరం లేకుండా అమ్ముకోవచ్చు, పేదల భూములను మాత్రం గుంజుకొని అమ్ముతామంటే ఇదేమి రాజ్యాంగ స్ఫూర్తి అవుతుంది. రాజ్యాంగంలో ఉన్న హక్కులు ఇవేనా? రాజ్యాంగబద్ధమైన పరిపాలన ఇదేనా? మీరు పేదలైన దళితులనుంచి 700 కోట్ల రూపాయల విలువైన భూమిని తీసుకొని వారి పునరావాసం కోసం ఎంత మొత్తం విడుదల చేస్తున్నారు. వారికి భూములే ఇస్తున్నారా? ఉన్న భూములనే మీరు ఇస్తున్నారు. కబ్జా చేసిన భూములు వేల ఎకరాలున్నాయి. ఆంధ్ర ప్రభ పేపర్లో వచ్చింది. 'కనబడుట లేదు లక్ష ఎకరాలు". దళితలు మీకు కనిపించేట్లుగా ఉంచారు ఆ భూములను. వారు చేసిన నేరమా ఇది? ఆ భూముల్ని గుంజుకొని, వాటిని అమ్మి 700 కోట్ల రూపాయలు తీసుకొనడం సరైనది గాదని మీద్వారా మనవి చేస్తున్నాను.

అలాగే, మూసీ సుందరీకరణ ప్రాజెక్టు గురించి 800 ఎకరాలు తీసుకున్నారు. ఈ భూములన్నీ బడుగు, బలహీనవర్గాలకు సంబంధించినవి మాత్రమే ఒక వైపున తీసుకున్నారు. రెండవ వైపు రియల్ ఎస్టేట్ కంపెనీలవారి అందాలు కనిపిస్తున్నాయి. అక్కడ కూడా రైతులకు ఇస్తున్నది రెండు లేక మూడు లక్షల రూపాయలు. అక్కడ ఎకరం కోటి రూపాయలు పలుకుతుంది. హుడా ఇలా చేయడం ఎంత బాధ్యతా రాహిత్యంగా ఉంటుంది. ఇంతకంటే బాధ్యతారాహిత్యమైన విధానం, దోచిపెట్టే విధానం మరొకటి కనిపిస్తుందా? ఇది తప్పు కాదా? దీనికి సంబంధించి కూడా ప్రభుత్వం వైపునుంచి ఖచ్చితమైన జవాబు చెప్పవలసిన అవసరముంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో పరిహారానికి సంబంధించి చాలా స్వల్ప మొత్తంలో ఇస్తున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హైదరాబాదు పరిసర ప్రాంతాలలో ఉన్న భూముల కేటాయింపుల్లో విచారణ చేస్తామన్నారు. ఇదంతా రికార్డుల్లో ఉంది. రహేజా సంస్థకు కేటాయించిన 110 ఎకరాల భూమి మార్కెట్ ధరలో పది కోట్ల రూపాయలు ఉంటే, వారికి యాభై వేల రూపాయలకే ఇచ్చేశారు. రంగారెడ్డి జిల్లా

పరిసర ప్రాంతాలలోని మూడు వేల ఎకరాల భూమిని  ఎకరం విలువ పదిహేను వేల కోట్ల రూపాయల భూమిని కేటాయించారు.  మేము అధికారరలోకి వస్తే వీటన్నింటిని వెలికితీస్తామని చెప్పారు.
మ. 1200

మీ రెండున్నర సంవత్సరాల పాలనలో అన్యాక్రాంతం  అయిన భూములు ఏవి? పేదల కోసం ఏమి చేశారు?  వారికి పేరుకు మాత్రమే ఎలాట్ చేస్తూ , వారి పర్పస్ సర్వ్ కాకుండా , వారి అవసరం కోసం పెట్టుకున్న భూములకు సంబంధించి , నిరుపయోగంగా అట్టేపెట్టుకొని ఆస్థులుగా వాడుతున్న దాన్ని విచారణ చేసి ప్రజల ఆస్థులను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానిది.  ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో అటువైపు ఏమయినా ప్రయత్నం చేశారా రెవిన్యూ మంత్రిగారు, ప్రభుత్వం?  ' మీ భూములను మేము రక్షించాము.  చంద్రబాబు నాయుడు గారి కాలంలో  పరిశ్రమలకు యిచ్చిన భూమికి సంబంధించి  ఏమీ పనిచేయకుండా నామమాత్రంగా వుంటే , ఆ భూములను రాబట్టడం కోసం సిద్ధపడ్డామని చెప్పడానికి మీరు సిద్ధంగా వున్నారా?  అలా కాకుండా వారు 27 వేల ఎకరాలు యిస్తే , యిప్పుడు దాదాపు మొత్తానికి మొత్తం ఒకసారి లిస్ట్ చూస్తే  రెండున్నర సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు 61 సంస్థలకు 93 వేల ఎకరాల పైచిలుకు భూములను ధారాదత్తం చేశారు.  రెవిన్యూ మంత్రి గారి దగ్గర లిస్టు లేదు.  రిపోర్టులో కూడా యిది చూపించలేదు.  దీనిలో 47 సంస్థలు హైదరాబాదు పరిసర ప్రాంతాలలో వున్నాయి.  మిగతావి మీగర్గా వైజాగ్ మొదలైన చోట్ల వున్నాయి.  ఏ పర్పస్ కోసం కోట్ల విలువ చేసే భూములను వారి స్వంత ఆస్థిగా పక్కన పెట్టుకున్నారు?  వారికి అమ్ముకోవడానికి హక్కు యిచ్చాము.  పేదల భూములను లాక్కుంటున్నాము.  93 వేల ఎకరాలను ధారాదత్తం చేయడానికి ఎవరు హక్కులు యిచ్చారు?  రాజ్యాంగం ధారాదత్తం చేయండని అందా? వీటి ఔట్‌పుట్ ఎంత? ఇన్‌పుట్ ఎంత?  ఏ పర్పస్‌కోసం ఈ భూములను వాడుతున్నారు?  ఎవరికి మెహర్బానీ చేయాలనుకుంటే వారికి భూములను కేటాయించే కార్యక్రమం చేస్తున్నారు.  ప్రజల ఆస్థులను దోచిపెట్టడానికా ప్రజలు మనకు అధికారం యిచ్చింది?  61 సంస్థలకు 93 వేల ఎకరాల భూమి యివ్వడానికి ప్రభుత్వం సిద్ధపడింది.  ఇది అత్యంత బాధాకరమైన విషయం .  వార్త పేపర్‌లో ' పేదల భూములు కబ్జాపాలు' అని వచ్చింది.  ' ఎల్లమ్మా నీ భూమి దోచివేశారమ్మా' అని వచ్చింది.  రోజూ ఒక కథ .  ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి యాడ్వర్స్‌గా వ్రాసే పేపర్స్ కాకపోయినా , మిగతా పేపర్లలో చూడండి.  వాస్తవాలను గమనించండి. దానికి సంబంధించిన అంశాలను చూడండి. ఐయన్‌జి ల్యాండ్స్ విషయం ఏమిటి?   You are in the Government .   Government is a continuous process. మీరు యిమీడియేట్ గా వారికి సంబంధించిన అవకతవకల మీద విచారణ వేసి దోషులు ఎవరైనప్పటికీ ప్రాసెక్యూట్ చేయడానికి ఛార్జెస్ తయారు చేసి  యినిషియేట్ చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వం అంటే డబ్బు కాదు. పివి నరసింహారావు గారు జైలుకు వెళ్లిన దాఖలాలు మనకు వున్నాయి.  ప్రభుత్వం ఖచ్చితంగా ప్రజల పక్షాన నిలబడితే ఆ పని చేయడానికి యిబ్బంది ఏమిటి?  93 వేల ఎకరాల పైచిలుకు భూములు యిచ్చారు. ఐయన్‌జి భూముల కేసుకు సంబంధించి  మొత్తం బెంచ్ తప్పు అని చెప్పింది.  ఆ భూములు పోలేదని చెప్పారు.  ఖాయా నై, పీయా నై, గిలాస్ ఫోడ్ దియా అని మా దగ్గర అంటారు.  ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎవరు ఏ తప్పు చేసినా క్షమించడానికి వీలు లేదు.  ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం భూములకు సంబంధించి ఎక్కడికక్కడ ధారాదత్తం చేస్తున్నారు.  రింగ్ రోడ్డుకు సంబంధించి మాపార్టీ ఎప్పుడూ అవరోధం కాదు.  అభివృద్ధికి అసలే వ్యతిరేకం కాదు.  ఈరోజు గాని, ఆ రోజు గాని అభివృద్ధి జరగలేదు అని చెప్పాము.  అభివృద్ధి జరిగే సందర్భంగా అభాగ్యులకు అన్యాయం జరగకూడదు.  మీకు భూమికి భూమి యిచ్చే వీలుంటే భూమి యివ్వండి.  వందల, వేల ఎకరాల భూమి మనమేట ఎలాట్ చేశాము.  అందువల్ల భూమికి భూమి, ప్లాట్‌కి ప్లాట్ యిచ్చే వీలు వుంది.

కావలసిన భూమి వుంది. ఆ రకంగా యివ్వవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. ఈరోజు నామమాత్రంగా ధర యివ్వడం వల్ల చాలామంది హార్ట్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్న పరిస్థితి వుంది. మధ్య తరగతి వారు , ఉద్యోగులు పదవీ విరమణ డబ్బుతోనో, పొదుపు చేసిన డబ్బుతోనో ప్లాట్స్ కొంటే, అవి కూడా పోతే ఎలా మేడమ్? శాసనసభ నడుస్తూ వుంది. ముఖ్యమంత్రిగారు మంత్రివర్గ ఉపసంఘం వేశారు. ఏదయినా ఒక రిపోర్ట్ సభపై విశ్వాసం వుంచి సభముందు పెడితే బాగుండేది. ప్రతివారు గగ్గోలు పెడుతూ , శాసనసభ ద్వారా మీరు ప్రభుత్వం నుండి కొద్దోగొప్పో వాస్తవిక విషయాలను బయటపెట్టించి, వాస్తవంగా మాకు రావలసింది కొద్దో గొప్పో యిప్పించి న్యాయం చేయండి అని చెప్పారు. ఉప సంఘానికి సంబంధించినంతవరకు ఖచ్చితమైన డేట్ చెప్పండి. ఎవరి భూములు పోయాయి? వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఏమిటి? కొనుక్కున్న భూముల లిస్టు కూడా యివ్వండి. ఆ లిస్టును అన్ని రాజకీయ పార్టీలకు, ఫ్లోర్ లీడర్స్‌కు యివ్వండి. రోడ్డుకు అటుపక్క, యిటుపక్క భూములు మిగిలిన వారు ఎవరు? వారు కుబేరులా, కాదా? ఇప్పుడు పరిపాలన చేసినప్పుడు, అప్పుడు పరిపాలన చేసినప్పుడు కూడా కొన్నారు. నోటీసుల ఉపసంహరణ ఎందుకు జరిగింది? మీరు ఎన్ని నోటీసులు యిచ్చారు? నోటీసులకు సంబంధించిన ఉపసంహరణ జరిగిన తరువాత , నోటీసులు వుండగానే ఎవరెవరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారో ఆ వివరాలు బయటపెట్టవలసిన అవసరం వుంది. కొన్ని లే అవుట్స్ లేవని చెబుతున్నారు. వారు గ్రామ పంచాయతీలో రిజిస్ట్రేషన్ చేసుకున్న లే అవుట్స్ వున్నాయి. లే అవుట్ వుండి, గ్రామ పంచాయతీలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత కూడా ఆ భూములను పక్కకు తీసివేయడం అన్యాయం . ఇక దేవాలయ భూముల విషయంలో కొన్ని తరాలుగా, వారి తాత ముత్తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్న భూములు వున్నాయి. చాలా మంది ఆ భూముల మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారు. ఆ భుములకు సంబంధించి నష్ట పరిహారం యివ్వము. మీరు పోండి అనడం , యిదెక్కడి న్యాయం? వీరు రెండవ శ్రేణి పౌరులా? పారిశ్రామిక వేత్తలకేమో అమ్ముకోవడానికి హక్కు యిస్తున్నావు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. లావణి పట్టా భూములకు సంబంధించి ప్రభుత్వం నష్టపరిహారం యిచ్చే సమస్యే లేదని అంటోంది. అణగారిన వర్గాల వారికే లావణి పట్టా భూమి యిస్తాము. ' దున్నే వానికే భూమి' అనేది కమ్యూనిస్టుల నినాదం . మేడం ఇందిరా గాంధీ భూసంస్కరణలను అమలు చేస్తామని, పేదలకు భూములు యిస్తామని చెప్పి, ఆవిధమైన బ్యాక్‌గ్రౌండ్‌తో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత అనేక రకాల మార్పులు జరిగినప్పటికీ ఈరోజు ఎసైన్‌మెంట్ చేసిన భూమి, నిన్న మొన్న ఇందిరమ్మ పేరుతో యిచ్చిన బంజరు భూమికి సంబంధించి అన్ని హక్కులు యిస్తున్నాము అని చెప్పారు. మీరు చెప్పిన మాటకే మీరు కాంట్రవర్సీలోకి పోతే, ప్రజల ఆస్థులకు భద్రత ఎలా వుంటుంది? మీరు పేదలకు, బడుగు వర్గాలకు , దళితులకు ఆ భూములను యిచ్చారు. ఎట్లా యిచ్చారో చెప్పవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజేంద్రనగర్‌కు సంబంధించి , కోకాపేట భూముల వేలానికి సంబంధించిన ప్రత్యేకమైన యిష్యూ వుంది. వీరిని ఏవిధంగా కాంపెన్‌జేట్ చేస్తారు? వారికి భూములు యిస్తారా? పక్కనే వున్న రు. 700 కోట్ల విలువైన భూములు వారికి యిస్తారా? భూమి జీవనాధారంగా బ్రతుకుతున్న వారి పరిస్థితి ఏమిటి? ఔటర్ రింగ్ రోడ్డు కట్టే విషయానికి సంబంధించి 500 అడుగులు కాకుండా 300 అడుగులు చేయండి. బాగా డెవలప్డ్ కంట్రీస్‌లో కూడా కొంత తక్కువ వుండడానికి వీలుంది. ఒక్కొక్క దగ్గర 425 అడుగులు వుందన్నారు. ఏవరేజ్‌గా 300 అడుగులు చేస్తే వచ్చే నష్టం ఏమిటి? మన లే అవుట్‌లో 425 అడుగుల వెడల్పు రోడ్డు కూడా వుంది. 300 అడుగులు చేస్తే ఉపయోగంగా వుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. హుడా సంగతి ఏమిటి? ఇది వ్యాపార సరస్థ కాదు. ఇది నగరాన్ని అభివృద్ధి చేయడం కోసం వుంది. మంత్రిగారు బిల్ కూడా పెట్టారు. హుడా కాంట్రాక్ట్స్ చేస్తున్నదో, అభివృద్ధి చేస్తున్నదో చెప్పండి. ఏమీ అవసరం లేకుండానే, పర్పస్ లేకుండానే, ఉట్టిగానే నోటీసులు

యిస్తుంది. మా తెలంగాణాలో ' కరిణీకం చేయడం' అని చెప్పే వారు. ఇదే పద్ధతుల్లో ఒక వ్యక్తిని లొంగదీయాలంటే పాత రికార్డులు బయటికి తీసి నీసంగతి నా చేతిలో వుంది అని చెబుతారు. ఈ భూమి నీది కాదు, అవతలి వ్యక్తి పేరుతో వుంది అని చెబుతారు. హుడాకుబ ఎవరిచ్చారు అధికారం? పర్పస్ గురించి చర్చించిన తరువాత , ఫలానా అవసరం కోసం యిస్తాము అని చెప్పాలే తప్ప మీలో మీరు చేతులు మార్చుకునే పద్ధతుల్లో, వ్యాపారం చేసే పద్ధతుల్లో వుంటే, యింతకంటే ప్రజా వ్యతిరేక పట్టణాభివృద్ధి సంస్థ మరొకటి వుండదు. పట్టణాభివృద్ధికి సంబంధించి పట్టణ ప్రజల వ్యతిరేకతే మిగులుతుంది.
మ.12.10

హుడా వాళ్లను కంట్రోలు చేయకపోతే ఎట్లా? వాళ్లను ఖచ్చితంగా కంట్రోలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మొత్తం రికార్డులను ఒకసారి పరిశీలన చేసి చూస్తే, ప్రభుత్వానికి సంబంధించి భూములను అక్రమంగా వేలం వేసే కార్యక్రమంలో ఉన్న పరిస్థితిని ఒకసారి గమనించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఎక్కడెక్కడ భూములు ఇస్తున్నారంటే చెప్పడానికి వీలు లేకుండా ఉంది. అవుటర్ రింగు రోడ్డు విషయంలో హైకోర్టు ఒక మాట చెప్పింది.

" *అవుటర్ రింగు రోడ్డు మార్గాన్ని మార్చడానికి గల సాంకేతిక కారణాలను ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేదు.అధికార దుర్వినియోగం చేశారని అనిపిస్తోంది. అలైన్‌మెంట్‌ను సాంకేతిక అంశాలకనుగుణంగా మార్చినట్లుగా కనపడటం లేదు. మార్పులకు సంబంధించి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లుగా లేదు. అయిదుగురు ఐఎఎస్ అధికారులు చెప్పారని చెప్పడం సరైన కారణంగా అనిపించడం లేదు. వారు ఎంత పెద్ద వారైనా, వారు చెప్పింది సబబుగా భావించలేము.* "

ఇదీ హైకోర్టు చేసిన కామెంట్. వాళ్ల దగ్గర లిస్టు లేకపోతే, నా దగ్గర ఉంది ఇవ్వమంటే ఇస్తాను. అందుకని రెవిన్యూ మినిస్టర్‌ను కించపరచకూడదనే విజ్ఞత లేనివాడిని కాదు. వారు మూడు పేజీల నోట్ ఇచ్చారు. అందులో ల్యాండ్ అక్విజిషన్ ప్రొసీజర్ గురించే చెప్పారు తప్ప ఇంకేమి లేదు. ల్యాండ్ అక్విజిషన్ ప్రొసీజర్ గురించి మేము లా కాలేజీలోనే చదువుకున్నాము. మాకు ఎందుకు అది? ఇదిగో అధికారులు చెప్పింది ఇది అని కాని, మేము ఇంతకు ముందు చెప్పిన డిమాండ్ల గురించి కాని చెప్పి ఉంటే ఉపయోగంగా ఉండేది. దీంట్లో చాలా అంశాలు ఉన్నాయి. అవన్నీ చెప్పాలంటే ఇంకొక గంట అవుతుంది. కాబట్టి కనీసం మేము చెప్పిన డిమాండ్లు గురించి అయినా చెప్పడం వల్ల చాలా ఉపయోగం జరుగుతుంది. ఇప్పటికే హైదరాబాదులో నడిబొడ్డున ఉన్న భూముల్ని ఇంకా వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నారా? మీరు దానికి సిద్ధంగా ఉంటే అసలు ప్రభుత్వానికి ఒక్క సెంటు భూమి కూడా మిగలకుండా పోతుంది కదా ! హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూముల్ని ఇప్పటికే గుర్తించి వాటిని అమ్మే ఆలోచనతో ఉన్నారు. పోనీ ఇంత కాలం తర్వాత స్వాతంత్ర్యం వచ్చాక, రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఇదే పని అంతకు ముందు చేసి ఉంటే? ఇంత రెవిన్యూ లేదు కదా ! అప్పుడు అన్ని అవసరాలు లేవు . 66 వేల కోట్ల రూ.ల బడ్జెట్‌కు మనం అసెంబ్లీ నుండి పాస్ చేసుకున్నాము. మనకు ఎంతో కొంత వస్తుంది. ఇక ఈ భూముల్ని అమ్మిన తరువాత మిగిలేది ఏమిటి? అందుకే ఇప్పుడున్న పరిస్థితుల్లో భూముల్ని అమ్మడం అనేది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమైన అంశంగా మేము భావిస్తున్నాము. అవుటర్ రింగు రోడ్డు విషయంలో బయట వస్తున్న వాదాన్ని ఒకసారి చూస్తే, బెంగాల్‌లో చేయడం లేదా అని అంటున్నారు. బెంగాల్‌కు, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధం ఏమిటి? భారతదేశమంతటా 18 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెడితే, అందులో 12 లక్షల ఎకరాలు ఒక్క బెంగాల్‌లోనే పంచారు. ఈరోజు ఆహారధాన్యాలకు

సంబంధించి ఈ 12 లక్షలఎకరాలు డిస్ట్రిబ్యూట్ అయిన తరువాత ఈ లెఫ్ట్ పార్టీలకు వచ్చేదంతా వచ్చేసింది. కాబట్టి దానికి, దీనికి పోలిక పెట్టుకోవడం వల్ల లాభం లేదు.

(శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి నుండి అంతరాయం )

మీ శాసనసభా పక్షమే చెప్పిందయ్యా ! లేకపోతే ఏ కె.కె.నో, ఇంకా ఎవరో చెప్పితే మాట్లాడేవాడిని కాదు. పత్రికల్లో వచ్చిన దానినే నేను చెపుతున్నాను. అందుకనే మీకు శక్తి ఉందని చెపుతున్నాను. అవుటర్ రింగు రోడ్డు విషయంలో ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఇవి ఉత్తర ప్రగల్భాలు కాదు, మీవి ఉత్తుత్తి ప్రగల్భాలు. నేను కోరిన లిస్టు బయట పెట్టండి. అఖిలపక్షానికి లిస్టు ఇవ్వండి. భూములు కోల్పోయిన వారు ఎంత మంది, రోడ్డు ప్రక్కన ఎవరు ఉన్నారు, నోటీసులు ఇచ్చింది ఎక్కడ, నోటీసులు ఇచ్చి, ఉపసంహరించిన తరువాత భూముల్ని కొన్నది ఎవరు మొత్తం లిస్టు ఇవ్వండి. నేను ఒక్కటే చెపుతున్నాను--మనల్ని ఎన్నుకున్నది బెంగాల్ ప్రజలు కాదు, ఆంధ్ర దేశ ప్రజలు. మన జవాబుదారీతనం ఆంధ్ర దేశానికి. అక్కడ 93 వేల ఎకరాలు వానికి వీనికి ఏ పర్పస్ లేకుడా ఇచ్చేశారు. వాడు ఏ పని చేయకపోయినా వెంటనే అమ్ముకోవడానికి హక్కులు ఇవ్వడం లేదు. కౌలుదార్లకు ఆ హక్కులు కల్పిస్తున్నారు. అందుకే ఈ రోజు హైదరాబాద్ భూములకు సంబంధించి నిర్వాసితులవుతున్న వారికి మీరు చేసేది చాలా తప్పుగా ఉంది. ఈరోజు తిరుపతి సమీపంలో ...మీ జిల్లాలోనే అమ్మా ! సత్యవీడు దగ్గర వేయి ఎకరాలు తీసుకుంటామని చెప్పారు ...

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : వేయి ఎకరాలు కాదు, అయిదు వేల ఎకరాలు.

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారే కరెక్టు చేస్తున్నారమ్మా --అయిదు వేల ఎకరాలంటా ! నేను అనేది ఏమిటంటే, మీరు మొట్టమొదట 93 వేల ఎకరాల భూములు ఇచ్చారు. ఆయనేమో 27 వేల ఎకరాలు ఇచ్చారు. అవి ఏవీ సద్వినియోగంలోకి రాలేదు. ఆ భూముల్ని ఏమి చేస్తున్నారో చూడవలసిన బాధ్యత గవర్నమెంట్ మీద ఉంది. అత్తగారి ఆస్థినంతా దాచిపెట్టి, దోచి పెట్టడానికి మనకు సంబంధించింది కాదు కదా ! ఇల్లరికంలో వచ్చింది అనుకుంటే ఎట్లా? ఇది ప్రభుత్వ ఆస్థి, ప్రజల ఆస్థి, దాచి పెట్టుకోవలసిన అవసరం ఉంది. ప్రజల కోసం ఉంచవలసిన బాధ్యత మన మీద ఉంది. దానిని కూడా చూడండి మీరు. అది గమనించడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, కిషన్‌గూడ జంక్షన్‌కు సబంధించి ఎందుకు మార్పులు జరిగాయి? అలాగే మేడ్చల్ మండలంలోని కండ్లకోయి గ్రామంలోని ఎడ్యుకేషనల్ సొసైటీ భూములకు సంబంధించిన సంగతి ఏమిటి, దీని వెనుక ఎవరెవరు ఉన్నారు, ఇది ఎందుకు మారింది? ఈ వివరాలన్నింటిని బయటకు తీసుకుని వస్తే చాలా ఉపయోగంగా ఉంటుంది. మా వాళ్లు తెలంగాణ తెలంగాణ అని ప్రతి రోజూ సస్పెండ్ అవుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కోసమే అయితే, తెలంగాణను అభివృద్ధి చేయాలని ఉంటే, ఈ రకమైన అన్యాక్రాంతం చేసే పరిస్థితి ఉండదు. తెలంగాణ ప్రజలకు సంబంధించి ఆంధ్ర దేశ ప్రజలకు సమతుల్యతమైన అభివృద్ధి జరిగితే ఈ పద్ధతిలో ధారాదత్తం చేయకుండా ఒక నిర్దిష్టమైన పద్ధతిని ఈ ప్రభుత్వం ఎంచుకుని ఉండేది అనేది కూడా గమనించాలి. అటు వైపు నుండి కాకుండా ఎక్కడ పడితే అక్కడ రోడ్డుకు అటు, ఇటు, ఎవరు చెప్పితే వారు చెప్పడం, ఆ విధంగా 114 సార్లు మారాయి. ఆ విషయం నేను ఇంతకు ముందే చెప్పాను. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు దయచేసి అర్థం చేసుకుని ఆలోచించవలసింది ఏమిటంటే, అవుటర్ రింగు రోడ్డు వల్ల బాధపడే వారి యొక్క సాంఘిక ఆర్థిక పరమైన సర్వే చేయించి, ఒక లిస్టు తీసుకోండి. అదే విధంగా రెవిన్యూ రికార్డుల సహాయంతో ఇంకా మిగులు భూమి ఏదైనా ఉందా అని లెక్క తీయండి. అలా తీసుకోవడం వల్ల మాత్రమే న్యాయం జరుగుతుంది. ఇప్పుడు 14

మండలాలకు సంబంధించి వారి భూముల్ని మిగుల్చుకోవడానికి వారు ఏదో పద్ధతిలో దోచుకోవాలని చూస్తున్నారు. ఏది ఏమైనా ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో హుడాకు సంబంధించి మీ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాల్లో జిల్లాల వారీగా ఎంతెంత భూమి ఉంది, ఎవరెవరు భూముల్ని ఆక్రమించుకుని ఉన్నారు మొదలైన విషయాల్ని బయటకు తీయాలని వందసార్లు చెప్పాము. వ్యవసాయ కూలీల కబ్జాలో ఉన్నవి కాదు. వ్యవసాయ కూలీలు ఎంత మంది ఉన్నారు, భూమి లేని నిరుపేదలు ఎంత మంది ఉన్నారు లెక్క తీయండి. భూసంస్కరణల అంశాన్ని కూడా ఇందులో చేర్చారు కాబట్టి చెపుతున్నాను. దీనికి సంబంధించి ప్రభుత్వం ఇంతవరకు వివరాలు తీసుకుని రాలేదు. ఇప్పటికి రెండున్నర సంవత్సరాలయింది. ఏ జిల్లాకు ఆ జిల్లా, డిఆర్‌సి మీటింగులో అయినా జిల్లాల వారీగా ఎంత భూమి ఉంది, కబ్జాలో ఎంత ఉంది, ఎవరు అన్యాక్రాంతం చేశారు, పేదలకు ఇచ్చింది ఎంత --ఈ వివరాలన్నీ తీయాలి. అవుటర్ రింగు రోడ్డుకు సంబంధించి అనేక కథనాలు వస్తున్నాయి. కథనాలు కావు. వాస్తవిక విషయాలు. రెవిన్యూ మినిస్టర్‌గారు మాకు మొత్తం హాల్‌లో పిక్చర్ వేసి చూపిస్తామంటున్నారు. 114 సార్లు అలైన్‌మెంట్ మారింది. జాబితాలు తీయండి. అవి బయటకు వస్తే, అసలు కథ బయటకు వస్తుంది. ల్యాండ్ టు ల్యాండ్ ఇవ్వడానికి వీలుంది. ఎందుకంటే 93 వేల ఎకరాలు మనం ఎవరికి ఇచ్చాము? అంతా కలిపినా నాలుగైదు వేల ఎకరాల ఉండదు కదా ! దీనిని కూడా ఆలోచించండి. 80 నుండి 100 శాతం భూములు కోల్పోయిన వారు 500 మంది మాత్రమే ఉన్నారు. అటు వైపు ఆలోచించండి. ఇకపోతే కోకాపేట దళితులకు సంబంధించి, అదే విధంగా రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం మొదలన గ్రామాల్లో అతి పేద వాళ్లు ఉన్నారు. మేము ఈ మధ్య కుల వివక్షత యాత్రలకు అక్కడకు వెళ్లినప్పుడు ఇప్పటికీ అక్కడి దళితులు పెద్ద పెద్ద వారి ఇళ్ల ముందు నుండి చెప్పులు వేసుకుని తిరిగే పరిస్థితి లేదు. అటువంటి వారికి ఉన్న కొద్దోగొప్పో భూమి కూడా పోతే వాళ్లు ఏ విధంగా బతుకుతారో కనీసం ఆలోచించకపోవడం ఏ విధంగా న్యాయం అని అడుగుతున్నాను. కాబట్టి ప్రభుత్వం దయార్థ హృదయంతో ఉండవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఉంటామని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా -- ఒక industrialist హైదరాబాద్ సెంటర్‌లో కోట్లాది రూపాయల ఆస్తిని అమ్ముకుంటే ప్రివెంట్ చేయని పరిస్థితి ఉంది. ఇప్పుడు మీరు అలాట్ చేసే భూమిని కూడా ఆ రకంగా చేసే పరిస్థితి ఉంది. 300 అడుగులు చేయడానికి వీలుంది. మొత్తం 500 అడుగులు కూడా లేదు. కాబట్టి అటు వైపు నుండి కూడా చూడండి. ఆ విధంగా చర్చ చేయకుండా, సబ్జక్టును పక్క దోవ పట్టిస్తూ, మీరూ తప్పు చేశారు కదా అని అంటున్నారు. అంటే మీరు కూడా తప్పు చేసినట్లుగా పరోక్షంగా అంగీకరించనట్లు అవుతోంది కదా !

మ. 12.20

మీరు అది ఆలోచించకపోతే ఇప్పటికైనా సరే ఆలోచించవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ హుడాకు సంబంధించి కీలుబొమ్మ, తోలుబొమ్మ మాదిరిగా తయారైంది. పాలక మండలి లేదు. ఛైర్మన్ గారు ఉన్నారు. ఆయన కూడా వచ్చి 2 సంవత్సరాలు అయిపోయింది. ఈ రకంగా ప్రజాస్వామ్యయుతంగా ఆ పద్ధతిలో ప్రజలను రక్షించడానికి ఇందిరమ్మ రాజ్యం అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ భూములను ఆ పద్ధతిగా నిలబెడతామని అన్నారు. అటువైపు నుంచి వారు చెప్పిన మాటలను ఆలోచించమని చెబుతున్నాను. కొత్తగా ముఖ్యమంత్రి గారికి చెప్పడం లేదు. వారు చెప్పిన ఆ 27 వేల ఎకరాల సంగతి తేలుస్తామని ఎంక్వయిరీ చేస్తామని అన్నారు. ఎందుకు ఎంక్వయిరీ చేయించలేక పోయారు? ఏం అడ్డం వచ్చింది? ఎంక్వయిరీ కూడా చేయించి, ఎవరెవరైతే తప్పులు చేశారో ఖచ్చితంగా చూడండి. మంత్రి వర్గ ఉప సంఘాన్ని వేస్తే అది నిర్వాసితులకు ఉపశమనం కాదు. ఖచ్చితంగా టైం పెట్టండి. అందరు ఫ్లోర్

లీడర్సును పిలవండి. ఆఖరు రోజు, అందరు ఫ్లోర్ లీడర్సు ఈ రోజు ఉంటారని అనుకున్నాము. ఫ్లోర్ లీడర్సు లేకపోతే ఆల్ పార్టీలను పిలవండి. ఏ రకంగా చేస్తారో అది ప్రజల ముందైనా ఈ అంశాలను పెట్టవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ వారు తప్పు చేశారు కాబట్టి కొత్తగా తప్పు చేస్తామని అంటే అది జవాబు కాదు. ఈ రాష్ట్రానికి సంబంధించి ఈ నిర్వాకానికి కోట్ల రూపాయలు చేతులు మారాయనే అనుమానాలు ఉన్నాయి. దానిని దాట వేసుకుంటూ పోతే ప్రజలు వదలి పెట్టరు. ప్రజలు ఎవరినీ వదల లేదు. ప్రజలే పెద్ద కోర్టు. వాళ్లే పెద్ద తీర్పు ఇస్తారు. చాలా కాలం కదలకుండా ఉందామని అనుకున్న వాళ్లు కూడా మిగలలేదు. అందుకోసం అటువైపు నుంచి ఆలోచించకుండా మనకి మనం కితాబులు ఇచ్చుకోవడం మంచిది కాదు. ఆ అంశాన్ని గమనించి, నేను స్పెసిఫిక్‌గా ఇచ్చిన డిమాండ్సును , మంత్రి గారు దయచేసి రాసుకున్నట్లు లేదు, రాసుకున్న అసెంబ్లీ స్టాఫ్ నుంచైనా తెప్పించుకుని చూడమనండి. అది చేయకుండా నిర్ణయం చేస్తే అన్యాయానికి రాజమార్గం వేసినట్లవుతుందని తెలియజేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, జంటనగరాల పరిసర ప్రాంతాలలో భూమి సేకరణ, కాందిశీకులకు సంబంధించి చర్చ జరుగుతోంది. ప్రభుత్వం ఇచ్చిన నోట్ అసంపూర్తిగాను, అసమగ్రంగాను ఉందని నేనభిప్రాయపడుతున్నాను. అయితే ఈ భూసేకరణకు సంబంధించి నోట్ లో 1984 చట్టానికి సంబంధించి డీటెయిల్సు ఇచ్చారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తున్నదని, ఈ భూసేకరణకు సంబంధించి అర్థం అవుతోంది. అయితే జంటనగరాలకు సంబంధించి ఈ మధ్య కాలంలో చాలా ప్రాముఖ్యత ఏర్పడింది. జంటనగరాలకు జన సందోహం ఎక్కువగా వలస వచ్చే పరిస్థితి ఉంది. ప్రస్తుతం దానికి గల కారణాలు ఏమంటే, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం అనేది లాభసాటిగా లేదనే ఆలోచన ప్రజలలో వచ్చాక చాలా మంది పట్టణాలకు వలస వస్తున్నారు. ఈ తరుణంలో అనేక మంది ఇక్కడకు వలసలు రావడం, భూస్వాములు కూడా అక్కడ భూములు అమ్ముకుని జంట నగరాలలో భూములు కొనుక్కుని తిష్ట వేసుకునే పరిస్థితి గురించి వేరే చెప్పనక్కరలేదు. ఈ మధ్య పెరిగిన జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అలాగే పెరిగిన వాహనాల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ అవసరాల దృష్ట్యా ఈ హుడా, ఎపిఐఐసి సంస్థ, ఐటి కంపెనీ, పార్కులకు , ఫ్యాబ్ సిటీ, మూసీనది, ఔటర్ రింగ్ రోడ్ భూసేకరణను చేపట్టిన విషయం, దీనితో రైతుల గుండెలలో గుబులు, ఆర్తనాదాలు అలుముకుంటున్న పరిస్థితులు వేరే చెప్పనక్కరలేదు.

హయత్ నగర్ మండలం, పెద్దంబర్ పేటకు చెందిన పెసరకాయ సత్తెమ్మ 70 సంవత్సరాల వయసు గల స్త్రీ ఔటర్ రింగ్ రోడ్డు బాధితురాలు. ఆమె ఆత్మహత్య చేసుకున్నదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. దానివల్ల కొంత ఆవేదన, బాధ కలుగుతున్నది. దీనికి సంబంధించి ఈ భూసేకరణను మనం రెండు కోణాల నుంచి పరిశీలించవలసి ఉంది. జంట నగరాలలో పొట్ట చేత పట్టుకుని అనేక మంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారు కూలీనాలీ చేసుకునే వారు 5 వేల మంది ఇళ్ల స్థలాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. వాళ్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిషేధం పెట్టింది. అనేక సార్లు ముఖ్యమంత్రి గారికి మెమోరాండం ఇచ్చాము. ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకుంటున్నారు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెప్పాము. ఇస్తాము, ఇస్తామని చెప్పి రాజీవ గృహకల్ప కింద కొంత మందికి కట్టినప్పటికి, ఇంకా ఇవ్వవలసిన పేద ప్రజలు ఉన్నారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అయితే, ఒక రకంగా పేద వారు ఇళ్ల స్థలాలు లేక, ఉండడానికి కనీసం స్థలం కూడా లేక బజారు పాలయ్యే పరిస్థితి ఉంది. జవహర్ నగర్‌లో గుడిసెలు వేసుకుని ఉండే పరిస్థితి ఉంది. వాళ్లకు పట్టా సర్టిఫికేట్సు ఇవ్వని పరిస్థితి ఉంది. ఇంకోవైపు ప్రభుత్వ భూములను వేలం వేసే పరిస్థితి ఉంది.

రాజేంద్ర నగర్ మండలం కోకా పేటలో గోల్డుమైన్ పేరుతో 80 ఎకరాల భూమిని వేలం వేస్తే , దాదాపు రూ. 700 కోట్లు ఆదాయం వచ్చిందని పత్రికలలో చూశాము. ఇందులో 37 దళిత కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటున్న పరిస్థితి. వాళ్లు భూములు కోల్పోయారని పత్రికల ద్వారా, ఇతర సమాచార సాధనాల ద్వారా తెలుసుకున్నాము. వాస్తవం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. ఇంకో వైపు నేనడిగేది, గత 20–30 సంవత్సరాల క్రితం మన రాష్ట్రంలో భూస్వామ్య విధానం కొనసాగిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం లేదు. ఇప్పుడు పెట్టుబడిదారీ విధానం కొనసాగే పరిస్థితి ఉంది. భూస్వామ్య విధానం పడగవిప్పి మరో రూపంలో భూములపై పెట్టుబడి పెట్టి వాటిని స్వాధీన పరుచుకునే పరిస్థితి కనిపిస్తోంది. అందువల్లనే డబ్బు ఎక్కువగా భూములపై పెట్టి కొనుక్కుని మళ్లీ అమ్ముకోవడం – దీనినే మనం రియల్ ఎస్టేట్ అని నామకరణం చేసి చర్చించుకుంటున్నాం . జంట నగరాల చుట్టూ అనేక వందల ఎకరాల భూమి ఈ విధంగా కొనుక్కున్న పరిస్థితి ఉంది. భూ సేకరణ చట్టానికి సంబంధించి దానిపైన భూ గరిష్ట పరిమితి లేకుండా పోయింది. అందువల్ల పరిమితులు దాటి భూములను అడ్డగోలుగా కొనుక్కుని రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎటువంటి అజమాయిషీ లేకుండా కొనసాగుతోంది.

అలాగే హయత్ నగర్‌లో అసైన్‌మెంటు మరియు భూ దానం భూములను 3 వేల ఎకరాల పేదల భూములను స్వాధీనం చేసుకునే పరిస్థితి. ఈ భూముల వేలం వల్ల రూ. 1500 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. ఇందాక చెప్పినట్లు జనాభా పెరిగింది. వాహనాల సంఖ్య కూడా పెరిగింది. అందువల్ల రింగు రోడ్డు అవసరమని మా పార్టీ భావిస్తోంది. అయితే , ఎంత వెడల్పు ఉండాలి, ఏమిటి అనే విషయం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చేయాలి. దానిని తగ్గించాలని, మార్చాలని మా అభిప్రాయం కాదు. ఎంత వెడల్పు ఉన్నప్పటికీ దానికి సంబంధించి 500 అడుగులు వెడల్పు అనుకుంటున్నాము. అయితే, అది 500 అడుగులు లేక 300 అడుగులు లేక 250 అడుగులు అయినప్పటికీ పోయే భూమి పోతుంది. ఎవరైతే భూమి కోల్పోతారో, ఎవరు నిర్వాసితులు అవుతారో వారికి సరైన నష్ట పరిహారం ఇవ్వడానికి మా పార్టీ వైపు నుంచి ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

మేము ప్రధానంగా రింగు రోడ్డుకు సంబంధించి ఏ ప్రాంతం నుంచీ, ఏ భూముల ద్వారా ఎలైన్‌మెంటు చేస్తారనేది నిర్ధారించాలి. అది ప్రాపర్‌గా నిర్ధారించాలి. తక్కువ నష్టంతో రింగు రోడ్డు వేయడం సమంజసంగా ఉంటుంది. దీనికి ఎలాంటి సర్వే అయినా జరిగిందా? ఎందుకు ఇది వివాదాస్పదం అయింది? ఎందుకు చర్చనీయాంశం అయింది? కారణాలన్నీ లోతుగా అధ్యయనం చేయాలని అభిప్రాయ పడుతున్నాము. మాకు తెలిసిన సమాచారం మేరకు ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడానికి శ్రీ పి.ఎస్. కుమార్ , ఐఏఎస్ గారిని ప్రాజెక్టు డైరెక్టర్, స్పెషల్ కలెక్టరుగా , 7 డిప్యూటీ కలెక్టర్లను స్టాఫ్ గా నిర్ణయించిన పరిస్థితి ఉంది.
మ. 12.30

శంషాబాద్, హయత్ నగర్, ఘటకేశ్వర్, మేడ్చల్, రాజేంద్ర నగర్ – ఈ ప్రాంతాలలో భూమి సేకరించే పరిస్థితి ఉంది. దీనికి సంబంధించి నోటిఫికేషన్ చేసే ముందు హద్దులు పాతి, పబ్లిసిటీ ఇచ్చి పట్టేదారుల కన్సెంట్ తీసుకుని, అన్ని రకాల క్లియరెన్సులూ తీసుకుని నోటిఫికేషన్ ఇస్తే సబబుగా ఉండేది. శంషాబాదుకు సంబంధించి 18.9 కి.మీ. వద్ద జంక్షను నిర్మించాలనుకుని, మళ్లీ దానిని 19.4 కి.మీ వద్దకు మార్చాల్సిన పరిస్థితి వచ్చింది. ఎవరి ప్రమేయంతో దీనిని మార్చారు? ఎలా మార్చారు? దీని వెనుక ఎవరి హస్తం ఉంది. పెద్ద పెద్ద

పెట్టుబడి దారుల, రాజకీయ నాయకుల హస్తం ఉందా? స్పెసిఫిక్‌గా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ 18.9 కిమీ జంక్షను 19.4 కిమీ దూరానికి మారిస్తే దీని సరౌండిగ్సులో ఎవరెవరు ఉన్నారో వాళ్ల పేర్లు ప్రభుత్వం బయట పెడుతుందా?

శామీర్ పేట పరిస్థితి అత్యంత దారుణంగా, గందరగోళంగా, బాధాకరంగా ఉంది. మొదటి నోటిఫికేషన్ తేది. 13.4.05 న దిన పత్రికలో వెలువడింది. ఫస్ట్ నోటిఫికేషను వచ్చాక నీళ్ల కుంటలు, దర్గా ఉన్నదని కొందరు సర్పంచ్‌తో సహా అబ్జెక్టు చేస్తే దానిని మార్చేసినట్లు, సెకండ్ నోటిఫికేషన్ ఇచ్చారు. మొట్టమొదట వీటిని అధికారులు చూడలేదా? స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేయలేదా? దర్గా ఉన్నదని, నీళ్ల కుంటలు ఉన్నాయని మొదట చూడలేదా? అక్కడి నైసర్గిక స్వరూపం చూడకుండా ఏ రకంగా నోటిఫికేషన్ ఇచ్చారని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు అన్ని జాగ్రత్తలూ తీసుకుంటే ఇన్ని అనుమానాలూ, సందేహాలూ వచ్చేవి కావు, అలాగే దీన్ని రద్దు చేసి సెకండ్ నోటిఫికేషను తేది. 8-7-05 న ఇచ్చారు. దీనికి సంబంధించి ప్లానింగ్ అథారిటీ, ఇంజినీరింగ్ అథారిటీ అప్రూవల్‌తో 5-ఎ ఎంక్వయిరీలో బాధితులు అబ్జక్షన్సు తెలుపడంతో అక్కడ కూడా ఐఏఎస్ అధికారులు, పెద్దపెద్ద పెట్టుబడి దారులకు సంబంధించి వాళ్లు ఉన్నారని , వాళ్లు హైకోర్టుకు వెడితే దానితో సెకండ్ నోటిఫికేషన్ కూడా ఆగిపోయే పరిస్థితి వచ్చింది. హైకోర్టుకు సంబంధించి వాళ్లు కూడా సెకండ్ నోటిఫికేషను ఏ రకంగా ఇచ్చి, ఫస్ట్ నోటిఫికేషనును రద్దు చేశారని అడిగితే, నీళ్ల కుంటలూ, దర్గా ఉన్నాయని చెప్పారు. హైకోర్టు ఇంటర్వెన్షన్ వల్ల సెకండ్ నోటిఫికేషన్ కూడా నిలచి పోయింది.

తర్వాత తేది. 13-12-05 న మూడవ నోటిఫికేషన్ వెలువడింది. దీనికి సంబంధించి నియో మెరిడిన్ క్లబ్, సెలబ్రేటరి క్లబ్బులు, కొందరు బడా బాబుల స్వార్థం కోసం తూముకుంట వద్ద ఈ రింగు రోడ్డు ఎలైన్‌మెంటును మార్చి తీసుకు పోయే పరిస్థితి కనిపిస్తోంది. ఈ ప్లాన్ చూస్తే ఫైరింగ్ రేంజ్ మధ్య నుంచి పోతోంది. అక్కడ కనీసం ప్రతి నెలా 2,3 రోజులు ఫైరింగ్ ప్రాక్టీసు చేసే పరిస్థితి ఉంది. అప్పుడు వాహనాలను కూడా అక్కడ పోనివ్వరు. అటువంటి ఫైరింగ్ రేంజ్ మధ్య నుంచి రోడ్డు వెళ్లే పరిస్థితి ఎందుకు వస్తోంది? ఇందువల్ల ప్రజలకూ, వాహనాలకూ అపాయం కాదా?

అలాగే, రింగు రోడ్డు వంకర టింకరగా ఉండే పరిస్థితి ఉంది. ఈ అలైన్‌మెంటును ముందు మార్చడం వల్ల అనేక అనుమానాలకు తావు కలుగుతోంది. 1,2,3 నోటిఫికేషన్ల వల్ల గందరగోళ పరిస్థితి ఉంది. రాకపోకలకు ఆటంకం వచ్చే పరిస్థితి ఉంది. ఈ 3 వ నోటిఫికేషన్‌లో సన్న, చిన్నకారు రైతులకు సంబంధించి రింగురోడ్డు భూసేకరణ విషయంలో వారు నష్టపోయే పరిస్థితి ఉంది. బడుగు బలహీన వర్గాల భూములు పోయే పరిస్థితి ఉంది. దాదాపు 3 వేల మంది రైతులు ఆందోళన చేసే పరిస్థితి ఉంది. ఈ 3 వ నోటిఫికేషన్ వల్ల ఉప్పర పల్లిలో అనేక సంవత్సరాలు పోరాడి సాధించిన 340 ఇళ్ల స్థలాలు పోతున్న పరిస్థితి ఉంది. అంతేగాకుండా ఒక అనాధాశ్రమం కూడా పోతోంది. ఎంతో కష్టపడి వృద్ధుల కొరకు అది నడుస్తున్న పరిస్థితి ఉంది. అది పోతోంది.

రింగు రోడ్డు అనేది చాలా చక్కగా ఉండవలసిన అవసరం ఉంది. కాని వంకరటింకరగా వచ్చే పరిస్థితి. 3వ నోటిఫికేషన్ వల్ల సన్న, చిన్నకారు భూములు 90 శాతం పోయే పరిస్థితి ఉంది. అధికారులు ఏంచెబుతున్నారంటే ఫారెస్టు ల్యాండు నుంచి రోడ్డు తీసినందువల్ల పట్టేదారుల భూములు తక్కువ పోతున్నాయని కోర్టుకు జవాబు ఇచ్చారు. నేనడుగుతున్నాను, ఫారెస్టు డిపార్టుమెంటు అనుమతి పొందారా?

అధికారులు చెప్పేది నిజం అయితే  అతాయిపల్లి, ధర్మారం, కీసర నుంచి రోడ్డు తీస్తే 70 శాతం ఫారెస్టు ల్యాండు ఉపయోగించ వచ్చు. 2 కిమీ దూరం తగ్గును. ఈ విధంగా ఫారెస్టు ల్యాండు అనుమతి, క్లియరెన్సు ఇచ్చే అవకాశం ఉంటే మరింత ఇబ్బంది లేకుండా సునాయాసంగా సమస్య పరిష్కారం అయ్యేది.  పేదల ఇళ్ల స్థలాలు పోకుండా, అనాథాశ్రమం పోకుండా ఉండే అవకాశం ఉంది.  భూమిని చూడకుండా కేవలం స్కెచ్ మ్యాప్‌ను తయారు చేసే విధానం ఎంతవరకు  సబబు?  ఫారం 1 లో భూసేకరణ అధికారులు పంపాల్సి ఉంటుంది.  ఆ రకంగా చేయకుండా అస్తవ్యస్తంగా చేస్తున్నారని అర్థం అవుతోంది.  అలాగే ఇంత పెద్ద ప్రాజెక్టు తయారు చేసేటప్పుడు  ప్రాజెక్టు రిపోర్టు ఉండాలి.  అలాగే సమగ్రమైన, సవివరమైన  రిపోర్టు, డిజైన్సు  అన్నీ ఉండాల్సిన అవసరం ఉంది.

తమ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.  ఫస్ట్ నోటిఫికేషన్‌లో ఎన్ని పెద్ద కమతాలు, ఎన్ని చిన్న కమతాలు ఉన్నాయి?  2 వ, 3 వ నోటిఫికేషన్‌లో ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇచ్చినవి ఎన్ని? 1,2,3  నోటిఫికేషన్సులో రింగు రోడ్డులో పోతున్న పెద్ద, చిన్న కమతాలు, ఇళ్ల స్థలాలకు సంబంధించి ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేస్తారా? దీని ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకునే పరిస్థితి ఉంటుంది.  ఇప్పుడు అనేక సందేహాలు, అనుమానాలూ కలుగుతున్న పరిస్థితి ఉంది.  ఎందుకంటే ప్రభుత్వమే హుడా ద్వారా రియల్ ఎస్టేటు అవతారం ఎత్తేక మధ్య తరగతి, బిలో మిడిల్ క్లాస్ వాళ్లు చుట్టు ప్రక్కల భూములను కొనుక్కునే పరిస్థితి లేకుండా పోయింది.  గజం ఒక్కింటికి ప్రభుత్వమే  వేలం ద్వారా రూ. 50 వేల నుంచి లక్ష రూపాయల దాకా అమ్మేక కామన్ పర్పస్‌కి భూమి లేకుండా పోయే పరిస్థితి వచ్చింది.  రింగు రోడ్డులో పోయే దానికి మనం కుంటకు రూ.2 లక్షలు లేక 3 లక్షలు ఇస్తామని చెబితే గజానికి  రూ. 50 వేలు లేక 1 లక్ష  అమ్మి, మాకు ఇంత తక్కువ ధరకు ఇస్తే మేము ఎట్లా తీసుకోవాలని పేద వర్గాలు, బడుగు వర్గాల రైతులు నిరాశానిస్పృహలతో ఉంటున్నారు. ఈ రకమైన పద్ధతిని  గత ప్రభుత్వం కూడా  చేసింది కాబట్టి మేము కూడా చేస్తామని, మేము కూడా ఆ విధంగా భూములు అమ్ముతామని చెబితే దానికి చేయగలిగింది ఏమీ లేదు.

మ.12.40

.

ఏదైనా గత ప్రభుత్వంలోకానీ, ఈ ప్రభుత్వంలోకాని  ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ట్రస్ట్ పర్పస్‌కి కొన్ని భూములను  ధారాదత్తం చేస్తున్నాము.  అయితే  ఆ భూములు  ఆ పర్పస్‌కి ఉపయోగిస్తున్నారా లేదాఅనే అజమాయిషి లేదు.  అవి మళ్లీ  రియల్ ఎస్టేట్ క్రిందకు తయారయ్యే పరిస్థితి ఉంది.  హైదరాబాద్, వరంగల్, విజయవాడ చాలా చోట్ల కనబడుతున్నాయి.  ఉదాహరణకు వరంగల్ ఆజాంజాహీ మిల్లుకి సంబంధించి వారు ఇప్పుడు రియల్ ఎస్టేట్ చేసి భూములు అమ్ముతున్నారు.  నోముల నర్సింహయ్యగారు చెప్పారు.  సభ్యులూ చెప్పారు.  పెద్ద పెద్ద పర్పస్‌కి తీసుకున్న స్థలాన్ని రియల్ ఎస్టేట్‌గా అమ్ముతున్నారు.  ఏ పర్పస్‌కి తీసుకుంటే ఆ పర్పస్‌కే ఉపయోగిస్తున్నారా లేదా చూడవలసిన బాధ్యత ఉంది.  వారు ప్రభుత్వం వద్ద తక్కువ ధరకు భూములు తీసుకొని ఆ పర్పస్‌కి వినియోగించకుండా  ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మివేసే పరిస్థితి వచ్చింది.  వారంతా రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా తయారయ్యే పరిస్థితి ఉంది.  అలా ఇచ్చిన భూముల మీద ప్రభుత్వ అజమాయిషీ లేదు.  దీని వల్ల పేద వారు  పేదవారిగానే ఉంటున్నారు, ధనవంతులు ఇంకా ధనవంతులవుతున్నారు. ప్రభుత్వం అవగాహన చేసుకోవాలి.  దీనిపట్ల  ఆలోచన చేయాలని కోరుతున్నాను.  అందుకుగాను కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను.  దీనికి సంబంధించి అనేక విషయాలు నాకన్నా ముందుగా కొందరు సభ్యులు మాట్లాడారు.  కొన్ని విషయాలు ప్రభుత్వం గమనించాలి.  తప్పకుండా వాటిని ఆచరించడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను.  రైతులు భూములు కోల్పోకుండా ప్రక్కనే ఉన్న ధర్మారం,

నర్సారం, ఉప్పుకుంట, దూముకుంట, ఫారెస్ట్ భూముల నుండి ఉప్పరపల్లి, షామీర్‌పేట భూములగుండా అవుటర్ రింగ్‌రోడ్‌ని తీసుకువెళితే ఎవరికీ నష్టం ఉండదు. ఆ వంకర టింకరలు ఉండవు. అన్నింటిని నివారించవచ్చునని మేము వెళ్లి స్వయంగా చూసిన తరువాతే ఒక అవగాహనకు వచ్చాము. దీని గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తే ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఈ ప్రతిపాదనను తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి, రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. శామీర్‌పేట నుండి వచ్చే రింగ్‌రోడ్‌ను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. కొన్ని డిమాండ్స్ కూడా ఈ విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.ఈ నోటిఫికేషన్ వెలువడినంతనే సమగ్రమైన పరిశీలన జరపడానికి నిపుణుల కమిటి వేసి ఆ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటే తప్పకుండా భూమి కోల్పోయిన వారికి ఒక కి.మీ బయట పేదవారికి భూమి ఇచ్చే పరిస్థితి ఉంటే బాగుంటుంది. రింగ్‌రోడ్ మీద భూములు పోతున్నాయో వారందరికి అక్కడ ఒక కి.మీ లోపల అదే ప్రాంతంలో భూమి ఇచ్చే పరిస్థితి ఉంటే నష్టపోకుండా ఉంటారు. అన్యాయం జరగకుండా ఉంటుంది. 10 ఎకరాల పైన ఉన్న భూములన్నీ వారు భూ సేకరణ చేసి నిర్వాసితులైన వారికి భూమి ఇచ్చే విధానం ఆలోచిస్తే మంచిది. సీలింగ్ మార్చేసే పరిస్థితి లేదు. రింగ్‌రోడ్ క్రింద ఎవరివయితే భూములు పోతున్నాయో వారు 10 ఎకరాల పైన ఉన్న వారు ఉంటే భూసేకరణ చేసి నిర్వాసితులైన వారికి భూములిచ్చి న్యాయం చేసే అవకాశం ఉంది. ఉన్నవారి ప్రయోజనాలు రక్షించడానికి లేని వారిని బలి చేయవద్దని అడుగుతున్నాము. ఇళ్లు, స్థలాలు పోయిన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఎంజాయిమెంట్ రైట్ కలిగినవారికి ల్యాండ్‌కానీ నష్టపరిహారంకాని ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. ప్రధానంగా భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ విలువ కాకుండా ప్రస్తుత మార్కెట్ రేట్ ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలి. కాకాపేటలో ప్రభుత్వం వేలం పాడితే వచ్చిన రేటు ఎంత ఉందో అది మార్కెట్ రేటు. అటు భూ సేకరణకి తీసుకునే రేటుకి, మార్కెట్ రేటుకి తేడా ఉంది. భూసేకరణ 1984 చట్టాన్ని అనుసరించి చేస్తున్నాము. అప్పుడు అమ్మిన ధరలను బట్టి చేస్తున్నప్పుడు అది న్యాయబద్ధంగా ఉండదుకాబట్టి మార్కెట్ రేటుకు చేయమని చెబుతున్నాము. షామీర్ పేట మండలంలో ఉప్పరపల్లివద్దగల జియో మిలిటన్ సెలబ్రిటి క్లబ్‌ల భూములను రక్షించే ప్రయత్నం చేయడం వల్ల ఉప్పరపల్లి గ్రామంలో సర్వే నెంః837,838, 340 లో ఉన్న అనాధాశ్రమంతోసహా అన్నీ పోతున్నాయి. రైతులు భూములు, ఇళ్లు కోల్పోకుండా ధర్మారం, నర్సాపల్లి, తుమ్ముకుంట నుండి మార్చితే ఎవరికి అంతగా ఇబ్బంది ఉండదు. అవుటర్ అలైన్‌మెంట్ గురించి ఈ విధంగా చెప్పాను. దీనిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. శామీర్‌పేట మండలంలోని బొమ్మరాజుపేట, బాబాగూడ, ఉప్పరపల్లి గ్రామాల్లో కొత్త ప్రాజెక్ట్ పేరుతో దాదాపు 650 ఎకరాల భూమిని భూ సేకరణ చేయడం తక్షణం ఉపసంహరించుకోవాలి. హయ్యత్‌నగర్ మండలంలో కోహెడ, పెద్ద అంబర్‌పేటలో వందలాది ఎకరాల భూములు పోకుండా ప్రక్కనే ఉన్న ప్రభుత్వ దేవాలయాల భూముల కంచల నుండి పోయేలా అలైన్‌మెంట్ మార్చాలి. కీసర, మహేశ్వరం మండలాల్లో యాదగిరిపల్లి, ఇమామ్‌గూడ, శ్రీనగర్, దుప్పుగూడ మొదలగు మండలాల్లో పేద దళితులకు ఇళ్లు పోకుండా అలైన్‌మెంట్ మార్చాలి. పట్టణ పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వరాదన్న నిబంధన రద్దు చేయాలి. శామీర్‌పేట మండలంలోని జవహర్‌నగర్‌లో డెంటల్ కాలేజ్ వద్ద గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి. కుత్బుల్లాపూర్ మండలంలో ఎస్.ఇ.ఎల్., వద్ద గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి. భూములను వేలం వేసే పద్ధతులను మార్చాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇటువంటి అనేక అంశాల మీద ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఈ భూసేకరణలో వచ్చిన నోటిఫికేషన్‌ని మార్చినందున వచ్చిన అనుమానాలను నివృత్తి చేయవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వ కాలంలో వేలం వేయలేదు, ఈ ప్రభుత్వ హయాంలో వేశారు, గత ప్రభుత్వ కాలంలో ట్రస్ట్‌లకు ఇచ్చారు, ఈ ప్రభుత్వ హయాంలో ఇచ్చారు, మీరూ, మేము, వారు అనేది కాకుండా ఒకరు ఆరోపణ చేసే విధంగా కాకుండా, వాస్తవంగా ఎవరికి ఏది ఉందో ఈరోజున వివరాలన్నీ సేకరించాలి. అవుటర్ రింగ్‌రోడ్‌లో పేదలకు

న్యాయం చేయాలని కోరుతున్నాము. మా యం.పి., మా ఎక్స్ యం.యల్.ఏ రామకృష్ణగారు ఇంకా అనేక మంది దాదాపు 100 మందికిపైగా దీనికి సంబంధించి అరెస్ట్ అయ్యారు. పేదలకు అన్యాయం జరగరాదు. భూసేకరణ జరగాలి. ఉన్న వారికే ఊడిగం చేసే పరిస్థితి రాకూడదు. పేదవారి నోళ్లు కొట్టరాదు. వారి బతుకులు బజారుపాలు చేయరాదు. వారిని మరింత దారుణంగా, దుర్మార్గంగా అణచివేయరాదు. ఈ విషయంలో తక్షణమే ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు పదే పదే ఇందిరమ్మ రాజ్యమని అంటున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరగాలి, అన్యాయం జరగకూడదని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకుగాను ధన్యవాదాలతో సెలవుతీసుకుంటున్నాను.

మ.12.50

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల): ఏ రాష్ట్రమైనా, ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా కావలసినది నీరు, పవర్, కమ్యూనికేషన్, రహదారులు, ప్రచార సాధనాలు. తమకు తెలియనిది కాదు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈ రాష్ట్రాభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం జరిగింది. ముఖ్యంగా వృధా పోతున్న నదీ జలాలను వినియోగంలోకి తీసుకురావడంలో నిర్లక్ష్యం చేసిందో అందరికి విదితమే. దాని పర్యవసానంగా ఈ వెనకబడిన తెలంగాణా ప్రాంతంలో ఏర్పడిన అసంతృప్తి అందరికి తెలియనిది కాదు. మన రాష్ట్రంలో డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యంగా ఏ రంగాన్నయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగిందో, ఈ రాష్ట్రాభివృద్ధికి ప్రధానంగా కావలసినది సాగునీరు. సాగునీటిని లభ్యం చేయాలనే ఆలోచనతో గోదావరీ నదీ జలాలను వినియోగంలో తీసుకురావడంలో, కృష్ణా నదీ జలాలను వినియోగంలో తీసుకురావడంలోనూ దానితోబాటు, విద్యుచ్ఛక్తి, వ్యవసాయ రంగ ం, గృహ అవసరాలకు ప్రత్యేకంగా అన్ని రంగాలకు ప్రత్యేకమైన రాయితీలు కల్పిస్తూ అభివృద్ధి బాటలో వెళ్లే విధంగా ప్రోత్సాహమిచ్చిన విషయం తెలియనిది కాదు. వాటితోబాటు ముఖ్యంగా హైదరాబాద్ ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా ఉందో, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోఒక గుర్తింపు లభించే విధంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి దోహదపడే విధంగా పారిశ్రామిక రంగం, వాణి జ్య రంగం, ఇతరత్రా ఈ ప్రాంత అభివృద్ధి చెందడానికి దోహదపడే విధంగా గతంలో నిర్మాణం చేయాలని తలచిన అవుటర్ రింగ్‌రోడ్ అప్పటి పరిస్థితుల్లో వారు పరిశీలించి నిర్మాణం చేయాలనుకున్నారు. అది ఇప్పుడు త్వరగా పెరిగుతున్న ఈ ఎదుగుదల దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో అది నిరుపయోగంగా మారే పరిస్థితిలో ఇంకా పెద్ద ఎత్తున ఈ హైదరాబాద్ నగరానికి ఈ ప్రాంత వాస్తవ్యులకు ఎదుగుదలకు తోడ్పడే విధంగా దానికి కావలసిన మార్పులు చేయడానికి ఎక్స్‌పర్ట్స్ కమిటి ఆలోచనా విధానాలకు అనుగుణంగా ఈ రోజు ఏ ప్రభుత్వమయినా విధాన నిర్ణయం తీసుకుంటే ఆ విధాన నిర్ణయాన్ని అమలుచేసే బాధ్యత ఎగ్జిక్యూటివ్ అధికారుల మీద ఉంటుంది. ఈఅవుటర్ రింగ్‌రోడ్ ఏ విధంగా వస్తే బాగుంటుందనే ఆలోచన చేయడానికి ప్రత్యేకంగా ఎక్స్‌పర్ట్స్ కమిటి వేయడం జరిగిందో ఆ కమిటి సాంకేతిక పరిజ్ఞానంతో గత ప్రభుత్వకాలంలో తలపెట్టిన అవుటర్ రింగ్‌రోడ్, అది మారుతున్న పరిస్థితుల్లో ఇన్నర్ రింగ్‌రోడ్‌గా మారుతుందనే దృష్టితో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ ప్రతిపాదన మార్చడం జరిగింది. గతంలో 75 మీటర్లు, ఈ రోజు 150 మీటర్లు అన్నప్పుడు ఇందాక మాట్లాడిన మిత్రులు ఈ ప్రతిపాదన ఇంత అవసరమా అని అన్నప్పుడు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంని. గత ప్రభుత్వం 2000లో విషన్ 2020 ప్రణాళిక సిద్ధం చేసింది. భవిష్యత్తు 20 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తు పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్రానికి కావలసిన సౌకర్యాలను కల్పించడానికి ప్రణాళిక రూపొందించాలని ఆనాడు ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఈ అవుటర్ రింగ్‌రోడ్ ప్రతిపాదన కేవలం రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వమే కాకుండా ఈ దశాబ్ద కాలంలోనే కాకుండా రాబోయే 50,100 సంవత్సరాల కాలంలో ఉపయోగంలో వచ్చే విధంగా చేయడం జరిగింది.

బాంబే పూనా రోడ్ ఫోర్‌లైన్‌తో ఉంది. ఇప్పుడు 8 లైన్స్ అవసరమనడం చూస్తున్నాము. ఈనాడు అక్కడ అవసరాలకు సరిపోయే విధంగా ఉపయోగపడడం లేదని దానిని మళ్ళీ ఎక్స్‌పాండ్ చేయాలని, 8 లైన్ రోడ్‌గా చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్న విషయం వాస్తవం అవునా, కాదా? భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేవలం వాహనాల కోసమే కాకుండా సర్వీస్ రోడ్‌అనేది అత్యంత ప్రధానమైనది. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడారు. అవుటర్ రింగ్ రోడ్ వేయడం వల్ల మా ప్రాంతానికి ఏమి ఉపయోగం అన్నారు. అవుటర్ రింగ్ రోడ్ ఆ ప్రాంతానికి అవసరం లేదంటే, ఆ ప్రాంతం ల్యాండ్ పెరగడానికి కారణమేమిటని అడుగుతున్నాను. ఈ రోజు ఏ ప్రాజెక్ట్ అయినా భూ నిర్వాసితులు ఉండడం వాస్తవమే. వారి గురించి తప్పకుండా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఏ ప్రాజెక్ట్ నిర్మాణం అయినా భూ నిర్వాసితుల గురించి ఆలోచిస్తే సదరు ప్రాజెక్టులు కట్టలేము. ఆ రోజు పోచంపాడు నిర్మాణం చేస్తే అందులో భూములు కోల్పోయిన నిరుపేదలు ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారు. పోచంపాడు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల వల్ల ఈనాడు కరీంనగర్, వరంగల్ ప్రాంతాలవారు పంటలు పండించుకొని అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ఏ ప్రాజెక్ట్ అయినాసరే భూ నిర్వాసితుల గురించి ఆలోచన చేయాలి, వారిని దృష్టిలో పెట్టకుండా ఎవ్వరూ ముందుకుపోలేరు. బేసికల్‌గా అవుటర్ రింగ్‌రోడ్ ప్రతిపాదన అవసరం అవునా, కాదా ముందుగా ఆలోచన చేయాలి. అవసరం అనుకుంటే దానిని అమలుపరచడానికి ఎవరయినా భూములు కోల్పోతున్నవారుంటే తప్పకుండా వారికి ఈ ప్రభుత్వం రిహ్యాబిలిటేషన్ గురించి ఆలోచించాలి. రాజకీయ కారణాలతో చేయరాదు. ఈ ప్రభుత్వం జలయజ్ఞం పేరుతో గ్రామీణ ప్రాంతాలలో చిరస్థాయిగా నిలబడే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోంది. ఈ రింగ్‌రోడ్ ప్రతిపాదన అమలుచేస్తే వెనకబడిన తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేకంగా హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ ఈ ఐదు జిల్లాలకు డైరెక్ట్‌గా బెనిఫిట్ కలుగుతుంది. రంగారెడ్డి జిల్లాలో భూముల విలువ ఇంతగా పెరగడానికి హైదరాబద్, రంగారెడ్డి జిల్లాల్లో నెలకొల్పిన పరిశ్రమలే కారణం కాదా? సాఫ్ట్‌వేర్ రంగంలో ఈ ప్రభుత్వం గత ప్రభుత్వంకన్నా మిన్నగా రాయితీలు కల్పించి, ఇతర రాష్ట్రాలకు పోయే ప్రాజెక్టులను ఈ రాష్ట్రానికి వచ్చే విధంగా చేయడం జరిగింది. ఫ్యాబ్ సిటి ఎవరైనా ఊహించారా? తుక్కుగూడ భూముల్లో చూసినా కూడా మనకు తెలుస్తుంది. ఫ్యాబ్ సిటి వారి ప్రాంతాల్లో నెలకొల్పకపోతే వారి భూముల ధర అంత పెరిగేదా? ఫ్యాబ్‌సిటి తుక్కుగూడ ప్రాంతంలో నెలకొల్పబడడంతో, దానికి తోడుగా అవుటర్ రింగ్‌రోడ్ ఏర్పడడంవల్ల ఈ ప్రాంతంలో ఈ భూముల విలువలు ఈ విధంగా ఉన్నాయి. అసలు ఈ ప్రాజెక్ట్‌లేకుంటే ఈ భూముల విలువ ఏమిటి? రంగారెడ్డి జిల్లాలో నాలుగు సంవత్సరాల క్రిందట ఉన్న భూముల విలువ అప్పుడు, ఈ రోజు చూస్తే అప్పుడు రు.10,000 చేసే భూమి ఈనాడు రు.10 లక్షలు విలువ చేస్తోంది. 4 సంవత్సరాల క్రిందట రు.40 లక్షలు చేసే భూమి ఈనాడు అక్కడ రు.10 కోట్ల విలువ చేస్తోంది. దీనికంతా కారణం ఈ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కాదాలని అడుగుతున్నాను. ఏదైనా కూడా ప్రజలలో అపోహలు సృష్టించే విధంగా ఆరోపణలు చేయడం సమంజసం కాదు. నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలి. కానీ ప్రజలలో అపోహలు సృష్టించరాదు. గత ప్రభుత్వం ప్రతిపాదించిన అవుటర్ రింగ్‌రోడ్‌కి, ఈ ప్రభుత్వం ప్రతిపాదించిన అవుటర్ రింగ్‌రోడ్‌కి ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించాలి. గతంలో చేపట్టాలనుకున్నది కేవలం 6.5 కి.మీ. వెడల్పులో దాదాపుగా 900 ఇళ్లు కోల్పోయే విధంగా ఉండింది. ఆ కేసులు నిజంగా కంపేర్ చేసినట్లయితే, గత ప్రభుత్వం నిర్మాణం చేయాలన్న అవుటర్ రింగ్‌రోడ్‌కన్నా ఈ రోజు ప్రతిపాదించిన అవుటర్ రింగ్‌రోడ్‌లో భూమిని కోల్పోయే బాధితులకు చెల్లించవలసిన పరిహారం తక్కువగా ఉంటుంది. ఈరోజు ఫ్యాబ్ సిటి ప్రాంతంలో దక్షిణ ప్రాంతంలో రోడ్డు తేవాలంటున్నారు. కాంపెన్‌సేషన్ విషయానికి వచ్చినట్లయితే దక్షిణంవైపు నుండి రోడ్డు తీసుకువెళితే అదనంగా మూడు కి.మీ. విడిది తగ్గుతుంది. లేకుంటే మూడు కి.మీ. పెరుగుతుంది. కి.మీ.కి రు.30 కోట్లు అవుతుంది. మూడు

కి.మీ.లకు రు.30 కోట్ల చొప్పున మొత్తం రు.90 కోట్లు అదనంగా వ్యయం కేవలం రోడ్డు నిర్మాణానికి కాంపెన్‌సేషన్ అవుతుంది. ఈ రోజు ప్రజలలో అపోహలు సృష్టించడానికి దయచేసి ప్రయత్నం చేయరాదని తమ ద్వారా కోరుతున్నాను. రాష్ట్రాభివృద్ధికి ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఏ విధంగా అవసరమో ఆ విధంగా రహదారుల అభివృద్ధి, కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగుపరచడం కూడా అత్యంత అవసరం. ప్రత్యేకించి అవుటర్ రింగ్‌రోడ్ అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్ర రాష్ట్ర ప్రాముఖ్యతను పెంచడానికి ఏ విధంగా దోహదపడుతుందో అందరికి తెలిసినదే.

మ. 1.00

దానితోబాటుగా ఈ వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి మకుటం. It is అని మనవి చేస్తున్నాను. హైదరాబాద్‌తోబాటు తెలంగాణాలోని పది జిల్లాల్లో 5 జిల్లాలు ఈ ఔటర్ రింగ్ రోడ్డుతో డైరెక్టుగా బెనిఫిట్ పొందుతున్నాయి. మిగతా 5 జిల్లాలు పరిసర జిల్లాలుగా first advantage.. ఈ విధంగా అభివృద్ధి గురించి ఆలోచించాలి. ఒకవైపు, బేసిక్‌గా ఔటర్ రింగ్ రోడ్డు అవసరమా? కాదా మీరు చెప్పాలి. మీరు అవసరమని చెపుతున్నారు. అవసరమనుకొంటే, దయచేసి రోడ్డు విడ్త్ గురించి.... if you think about it గతానికి ఇప్పటికి పోల్చి చూస్తే మారిన పరిస్థితులలో బొంబాయి, పూనలలో ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ. ప్రభుత్వం 'స్వర్ణ చతుర్భుజి' నాలుగు లైన్ల రోడ్డుని నిర్మాణం చేశారు. But this is a eight line road. కేవలం 8 లైన్ రోడ్డు అంటే దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసే రోడ్డు. దయచేసి దాని విషయంలో మీరు మాట్లాడకండి. అధ్యక్షా, ల్యాండ్ కావాల్సిన రిహాబిలిటేషన్ తప్పకుండా కల్పించాలి. There are two aspects involved in it. ల్యాండ్ అక్విజేషన్ యాక్టు ద్వారా భూసేకరణ జరిగితే, భూ నిర్వాశితులు if they are not satisfied... న్యాయస్థానాలను ఆశ్రయించి భూమికి కావాల్సిన నష్టపరిహారం విలువ పొందడానికి అవకాశం ఉంది. ఆ విధంగా చేస్తే, సంవత్సరాల తరబడి కట్టాల్సి ఉంటుంది. కాబట్టి భూ నిర్వాసితులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని, జిల్లా స్థాయిలో సంప్రతింపుల కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా స్థాయి సంప్రతింపుల కమిటికి అదనంగా రాష్ట్ర స్థాయిలో సంప్రతింపుల కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా స్థాయి సంప్రతింపుల కమిటి నిర్ణయించిన విలువకి గానీ, రాష్ట్ర స్థాయిలో నిర్ణయించిన విలువకి గాని మీరు సంతృప్తి చెందకపోతే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, besides land వారికి అదనంగా ల్యాండ్ డెవలప్ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలుసుకోవడం జరిగింది. ఇంతకంటే పెద్దగా, మీరు ఈ రాష్ట్రంలో గతంలో కానీయండి, ఇతర రాష్ట్రాల్లో కానీయండి, భూ నిర్వాసితులను ఆదుకోడానికి ఎక్కడైనా, ఎప్పుడైనా ఏ ప్రభుత్వమైనా ఆలోచన చేసిందా అని అడుగుతున్నాను. ఉదాహరణకు శ్రీరాంసాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ మా ప్రాంతం నుండి వెళుతోంది. ఇక్కడ నిర్వాసితులకు కల్పించాల్సిన సౌకర్యాలు ఇంతవరకు సంతృప్తి చెందలేదు. శ్రీరాం సాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌లో భూములు కోల్పోయిన రైతాంగం ఎవరైనా సంప్రతింపుల ద్వారా కన్‌సెన్ట్ అవార్డు పొంది, ఏ విధమైన అప్పీల్‌కి పోకుండా, పూర్తి స్థాయిలో తృప్తి చెందుతున్న మాట వాస్తవం అవునా కాదా అని మీ ద్వారా అడుగుతున్నాను. Not only SRSP, ఎల్లంపల్లి ప్రాజెక్టే కానీయండి, శ్రీపాదసాగర్ ప్రాజెక్టే కానీయండి, మిడ్ మానేర్ ప్రాజెక్టు ఏ ప్రాజక్టు నిర్మాణం చేయాలన్నా నిర్వాసితుల్లో ఎంతో కొంత అసంతృప్తి ఉంటూనే ఉంటుంది. కానీ భూ నిర్వాసితుల్లో ఉన్న ఇంతో అంతో అసంతృప్తిని దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలుపుచేయడం , వాయిదా వేయడం ఇది సాధ్యమా? ఏ ప్రాజెక్టయినా దయచేసి రాజకీయాలకు అతీతంగా, రాష్ట్ర పురోగతి గురించి మీరు ఆలోచించండి. మీరు అధికారంలో ఉన్న దశాబ్ద కాలంలో ఈ రాష్ట్రాభివృద్ధిని ఏ రంగంలోనైతే నిర్లక్ష్యం చేయడం జరిగిందో, దానిని ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనులు చేస్తోంది. సాగునీటి రంగాన ప్రాజెక్టులు నిర్మాణం చేస్తుంటే

మీరు కోర్టులకు వెళ్లి టెండర్లు నిలిపివేసే ప్రయత్నం చేస్తున్నారు. రోడ్డు, కమ్యునికేషన్ వ్యవస్థ మెరుగు చేసి రాజధాని నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలంటే దీనికి అడ్డంకులు కల్పించాలని ప్రయత్నం చేయడం దురదృష్టకరం. ల్యాండ్ సమస్య మనం పరిష్కరించుకొందామని ఒక అభిప్రాయానికి రావడం జరుగుతోంది. దీనికి మీరు అలైన్‌మెంట్ మార్పు కోరుతున్నారు. అలైన్‌మెంట్ ఛేంజ్ రాజకీయ పక్షపాతంతో చేయడం జరిగిందని ఆరోపణ చేస్తున్నారు. ఈ అలైన్‌మెంట్ ఛేంజ్ చేస్తే... it is not made by anybody. అలైన్‌మెంట్ ఛేంజ్‌కి ప్రత్యేకంగా ఒక కమిటి which is headed by Principal Secretary, Municipal Administration, వారితోబాటుగా మెదక్ రంగారెడ్డి జిల్లాల కలెక్టర్స్, వారితోబాటుగా హుడా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కన్వీనర్‌గా, ఆరుగురు ఐ.ఎ.ఎస్. లతో ఒక కమిటి ఏర్పాటు చేసి, ఏ పరిస్థితుల్లో అలైన్‌మెంట్ మార్పులు అవసరము, అసలు అవసరమా, కాదాఅని నిర్ణయం చేయడానికి స్వతంత్ర ప్రతిపత్తితో కాన్‌స్టిట్యూట్ చేసి, వారు తీసుకొన్న నిర్ణయం అమలు చేస్తుంటే, మీరు సర్టిఫై చేయడం ఎంత వరకు సమంజసం. కమ్యూనిస్ట్ పార్టీలను ప్రక్కన పెట్టండి. తెలుగుదేశం పార్టీ వారు పరిపాలన చేశారు. వారు, వారి పాలనలో ఆఫీసర్స్ చేసిన ప్రతిపాదనలపై ఇదే విధంగా మోటీవ్‌స్‌ని అట్రిబ్యూట్ చేశారా అధ్యక్షా. మిత్రుడు వెంకటరెడ్డి గారు సామీర్‌పేట జంక్షన్ గురించి మట్లాడారు. అక్కడ లేక్, దర్గా, గుడి ఉంది. మీరూ గమనించండి. నిజంగా చెరువు, దర్గా ఉంటే మార్చాల్సిన పరిస్థితి వస్తే you appreciate it. అది పోయి మీరెట్లా మార్చారు. ఈ లియో మెరిడియన్ రిసార్టులు ఎవరివి అని అడిగారు. లియో మెరిడియన్ రిసార్టులను గతంలో శ్రీనివాస్‌యాదవ్ గారు, పెద్దిరెడ్డి గారు మంత్రులుగా ఉండగా ఎర్రన్నాయుడు గారు కేంద్రంలో మంత్రిగా ఉండగా మీరు కాదా ప్రారంభోత్సవం చేసింది. వీటితో మీకు సంబంధం లేదా. ఈ అలైన్‌మెంట్‌కి రిసార్టులకు సంబంధం లేదు. ఈ మూడు అలైన్‌మెంట్స్‌లో ఏ అలైన్‌మెంట్‌కి కూడా ప్రతిపాదనలేదు. దయచేసి మోటీవ్‌లను అట్రిబ్యూట్ చేయకండి. అలా చేయడం సరికాదు.

అధ్యక్షా, మీరు కండ్లకోయ ప్రతిపాదనలను చూడండి. ఈ అలైన్‌మెంట్ ప్రతిపాదనలను చూస్తే anybody objecting.

(అంతరాయం)

( కండ్లకోయకి సంబంధించిన కొన్ని కాగితాలను స్పీకర్‌కి పంపించారు.)

దయచేసి ఆరోపణలు చేసే ముందు గమనించండి. ప్రతిపక్ష నాయకులకు పంపించాలని కోరుతున్నాను. ఫ్యాబ్‌సిటీ విషయంలో మీరు నార్థన్ గేటు వైపునుండి ప్రపోజ్ చేశారు. మీరు గమనించండి. నేను సామీర్ పేట గురించి, కండ్లకోయ, మేడ్చల్, తక్కుగూఢ గురించి చెప్పాను. శంషాబాద్ జంక్షన్ గురించి చెప్పాను. We have got prestigious National Airport.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- చెరువు ఉంది, దర్గా ఉంది. ప్రార్థనా స్థలం ఉంది. అలైన్ మెంట్ పరి పరి విధాలుగా పోయింది. అంటే చెరువు, దర్గా, దేవాలయము ఇవన్నీ కొత్తగా వచ్చాయా? స్ట్రయిట్‌గా అలైన్‌మెంట్ ముందెందుకు చేయలేదు. ఇప్పుడు ఈ విధంగా చేయడం వల్లే మోసము జరుగుతోందని మేము చెపుతున్నాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :– కిషన్ రెడ్డి గారు హైదరాబాద్‌ని మీరు రిప్రజంట్ చేస్తునానరు. మీకు సామీర్ పేట గురించి బాగా తెలుసు.

మ. 1.10

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు చాలా మంచి సందేహం రెయిజ్ చేశారు. ఒకసారి మనం ఆలోచించాలి. ఇంతకు ముందు దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడక ముందు వారు తెలంగాణా కావాలన్నారు. వారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాని గురించి మాట్లాడకుండా అవసరం లేదన్నారు. మళ్లీ మొన్న ఎన్నికలైన తర్వాత ఇప్పుడు కావాలి అంటున్నారు. ఇలా ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్కలా మాట్లాడిన మీరు ఇప్పుడు పరిస్థితులకు తగినట్లుగా ఎగ్జామిన్ చేసినప్పుడు , టెక్నికల్ పీపుల్ సజెస్ట్ చేసినప్పుడు మారుస్తూ ఉంటారు. అందుచేత ఇలాంటి మాటలలో ఆరితేరిన వాళ్లు ఈ రోజు ఒకటి మాట్లాడుతున్నారు. నిన్న ఒకటి మాట్లాడారు. మొన్న ఒకటి మాట్లాడారు. ఒక్క మాటకూ పొంతన లేదు. అలాంటి మీరు ఇలాంటి ప్రశ్నలు వేస్తున్నారా? మీకు దీని విషయం ఆంతర్యంలో తెలుసు కదా బాగా.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఒక్క అంగుళం కూడా సబ్జెక్టు విడిచి కదల కుండా, జరగకుండా సబ్జెక్టు మీదే మాట్లాడతాను. వాళ్లు రింగు రోడ్ విషయంలో చాలా జరిగారు ఇటూ అటూ. కాని నేను మాత్రం తెలంగాణా విషయంలో ఒక్క అంగుళం కూడా జరిగి మాట్లాడను. తెలంగాణా విషయంలో మంత్రి గారు ఎదురు దాడి చేస్తున్నారు. తెలంగాణా గురించి ఈ రోజు ఈ ప్రభుత్వానికి చెప్పే సత్తా లేక ఈ రకంగా అనేక విషయాలలో ఈ ఎదురు దాడి చేస్తున్నది. మేము ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్నాము. మాకు ఒక ఓటు రాలేదు. ఆ రోజు ఈ తెలంగాణా పేరు మీద టిఆర్ఎస్‌తో కలిసి అధికారంలోకి వచ్చిన మీరు, ఈ రోజు రెండున్నర సంవత్సరాలు గడచిన తర్వాత ఇదిగో ఇస్తాం, అదిగో ఇస్తాం అని చెప్పి, బిజెపి మద్దతు ఇచ్చేదాకా తెలంగాణా రాదు, బిజెపి నిర్ణయం తీసుకుంటేనే తెలంగాణా వస్తుందని మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుల నుంచీ ఇక్కడ జరిగిన ప్లీనరీలో కూడా చెప్పి ఈ రోజు ఎందుకు పరిగెత్తి పోయారు తెలంగాణా విషయంలో అని నేను అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : తెలంగాణా ప్రాంతానికి ఎవరు ఏ మేరకు న్యాయం చేస్తున్నారనేది ప్రజలు గమనిస్తున్నారు. నేను ఇప్పుడే చెప్పాను. మహబూబ్ నగర్ జిల్లాను తీసుకుంటే, ఆ నాడు ముఖ్యమంత్రి గారు మహ బూబ్ నగర్ జిల్లాలను దత్తత తీసుకుంటామన్నారు. తీసుకున్నారు. తీసుకుని ఏ మేరకు సాగు నీరు ఇచ్చారు? ఈ వేళ రండి మహబూబ్ నగర్ జిల్లా ప్రాంతానికి వెళదాం . అక్కడ ఏ ప్రాంతానికి వెళ్లండి ఇరిగేషన్‌కు సంబంధించి మనం కాల్వలు తవ్వుతున్నారో లేదో అన్నది తెలుస్తుంది. తెలంగాణా గురించి ఈ రోజు మాట్లాడుతున్నారు. ఆ నాడు , ఈ నాడు కాంగ్రెసు పార్టీ తెలంగాణాకు కమిటెడ్ పార్టీ.

నేను ఈ నాడు వర్కింగ్ కమిటీ చేసే రెజల్యూషన్‌ను బేస్ చేసుకుని ఆ నాడు అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ గవర్నమెంటును చిన్న రాష్ట్రాల ద్వారా సత్వర అభివృద్ధి సాధ్యం అవుతుందని 3 కొత్త రాష్ట్రాలను ఆ నాడు ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణా ప్రాంతాన్ని అ నాటి ప్రభుత్వం వివక్షకు గురి చేసింది. మరి ఇప్పుడు ఏ విధంగా నిర్లక్ష్యం చేస్తోందని అడుగుతున్నారు. ఆ పరిస్థితుల్లో తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం మినహా ఇది సాధ్యం కాదని మేము వర్కింగ్ కమిటీ రెజల్యూష్‌ను హైదరాబాద్ కాంగ్రెస్

స్థాయిలో చేసి మీ ప్రభుత్వానికి ఆ నాడు నివేదిస్తే ఇది సాధ్యం కాదని అప్పుడు ప్రక్కన పడేసి , ఇప్పుడు తెలంగాణా పేరు చెప్పుకుంటే ఎక్కడ ఏమి దొరుకుతుందోనని చెప్పి మళ్లీ, ఈ రోజు తెలంగాణా అంటూ మీరు ప్రజలలోకి వెళితే మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పు ఏదైతే ఉందో అది మన కళ్ల ముందు కనపడుతూనే ఉంది. మొత్తం రాష్ట్రంలో మీకు 2 జెడ్‌పిటిసి సీట్లు, 2 ఎంపిటిసి సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ రోజు మీకు తెలంగాణా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా ఒకటి చెబుతాను సార్, ' ముందుంది ముసళ్ల పండగ . '

శ్రీ టి. జీవన రెడ్డి : అధ్యక్షా, షామీర్‌పేట్ లేక్ ఆ నాడు కనపడ లేదని అన్నారు. వాస్తవం . ఇది ఎ.పి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఒక్క షామీర్ పేట్ లేకే కాదు , ఉస్మాన్ సాగర్‌కు సంబంధించి 500 మీటర్స్ .... బోర్డు నివేదిక సమర్పించిన తర్వాత ఎక్కడెక్కడైతే నీటి నిల్వలు కనపడ్డాయో అక్కడ తప్పనిసరిగా విధిలేని పరిస్థితులలో మార్చడం జరిగింది. శంషాబాద్ వద్ద జంక్షన్‌ను మార్చడానికి కూడా... దయచేసి ఈ రోజు ఏ జంక్షన్ ఏ ఎలైన్‌మెంట్ గానీ మార్చడానికి గానీ, ఒక బాధ్యత, రెస్పాన్స్‌బిలిటీ గల కమిటీ స్వయంగా దానిని పర్యవేక్షించి తప్పని సరి పరిస్థితులలో జస్టిఫై చేస్తే అప్పుడు.... we should not find fault with it. కిరణ్ కుమార్ రెడ్డి గారు 3 కారణాలు చెప్పారు. అవి ఒకటి టెక్నికల్ రీజన్. రెండు ఎన్విరాన్‌మెంట్, మూడు ఫైనాన్షియల్. ఈ మూడు కారణాల మూలంగా తప్పనిసరి అయితేనే మార్చడానికి వారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రోజు వారు ఎలైన్‌మెంటు గురించి మాట్లాడుతున్నారు. ఇవన్నీ న్యాయ స్థానంలో ప్రశ్నించ బడ్డాయి. న్యాయ స్థానం అంటే మాకు గౌరవం ఉంది. మీకూ గౌరవం ఉంది. ప్రభుత్వం తీసుకునేటువంటి నిర్ణయాలు ఎలైన్‌మెంటుకు సంబంధించి గానీ, దాని ఛేంజ్ గురించి కానీ, ఫర్దర్ ల్యాండ్ అక్విజేషన్‌కు సంబంధించిగానీ, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే న్యాయస్థానంలలో కేసులు 61 ఉంటే అందులో 21 కేసులు డిస్పోజ్ అయితే, 21 కి 21 కూడా ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాలు న్యాయ బద్ధమైనవని తీర్పు చెబితే, మీకు ఇంతకంటే ఇంకా ఏమి కావాలయ్యా ! కేవలం రెండు కౌంట్స్ స్టడీ చేయడం జరిగింది. మీరు ప్రజలలో అపోహలను సృష్టించడానికి ప్రయత్నాలు చేయడం మంచిది కాదని చెబుతున్నాను.

ఇంకో విషయం , ఈ ఔటర్ రింగ్ రోడ్ విడ్త్... ఏ పరిస్థితిలో చేసినా, ఈ రోజు దాని విడ్త్ తగ్గించడం సమస్య కాదు. నిలుపుదల వల్ల రాబోయే తరం మనని క్షమించదు. రాబోయే 50 లేక 100 సంవత్సరాల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దీనిని నిర్మించాలని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలుపుదల చేయమని చెప్పే ఆలోచన మాత్రం సరైంది కాదు. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. మేము దీనిని ఎంతో పారదర్శకంగా కార్యక్రమాలు చేపడుతూ ఉంటే , మీరు చేయలేని కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేస్తూ ఉంటే తమరు ఈ విధంగా మాట్లాడతారా? ఈ మంచి కార్యక్రమం చేయడం ద్వారా, ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు చరిత్రలో నిలచిపోతారు. దయ చేసి ఈ విధంగా దీనిని నిలుపుదల చేసే కార్యక్రమాన్ని చేయడం మీరు ప్రక్కన పెట్టండి.

మిత్రులు దేవేందర్ గౌడ్ గారు ఒక సజెషన్ ఇచ్చారు. మీరు ల్యాండ్ ఎలైన్‌మెంట్స్ ఏవైతే చేస్తున్నారో దానిని చైనా మోడ్‌లో, 60 సంవత్సరాల లీజుపై చేస్తే బాగుంటుందని చెప్పారు. చాలా సంతోషం . దేవేందర్ గౌడ్ గారు అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాల కాలంలో ఈ చైనా టైప్ లీజ్ అగ్రిమెంట్ ఎలైన్‌మెంట్ ఆలోచన వారికి అప్పుడు రాలేదా? లేక లేదా? ఆ రోజు ఈ ఐఎంజి భూములు ధారాదత్తం

చేసినపుడు కానీ, వారికి భూములు ఎలాట్‌మెంట్ చేసేప్పుడు ఈ చైనా టైపు భూముల ఎలాట్‌మెంట్ గుర్తుకు రాలేదా? మరి ఇప్పుడు ఎందుకు గుర్తుకు వచ్చాయన్న విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతున్నాను.

మ.1.20

దయచేసి ఆరోపణ కాదు. ఇవాళ కోకాపేట వుంది. కోకాపేట వుంది. వాస్తవంగా పేదవాడికి భూమి ఎందుకుఇస్తాము. ఒక 100 గజాలో లేదా ఏ మేరకు ఇవ్వాలనుకుంటే అంత ఇల్లు కట్టుకోవడానికి ఇస్తాము. వ్యవసాయం కొరకు ఒక ఎకరం, రెండు ఎకరాలు ఏ మేరకు ఎవైల్‌బుల్టి వుంటే ఆ మేరకే ఇస్తాము. ఇక్కడ వ్యవసాయం కొరకు కాకుండా కమర్షియల్‌గా ప్రభుత్వానికి ఉపయోగపడే పరిస్థితులలో ఇది ప్రభుత్వం అనుమతి లేకుండా సేద్యం చేసుకుంటున్న భూమి. ఇది ఇవాల్టి ప్రభుత్వానిది కాదు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోవుండగా వాళ్లను ఎవెక్టు చేయడానికి నోటీసు ఇచ్చిన మాట వాస్తవం అవునా? కాదా?మీరు చెప్పండి. ప్రభుత్వానికి 700 కోట్ల రూపాయల బడ్జెటు చేకూరిస్తే, ఇవాళ ప్రభుత్వం పారదర్శకంగా అందులో ఏ విధంగా ఓపెన్ ఆక్షన్ చేసింది . అందులో ఏ విధమైన లావాదేవీలకు తావులేదు. ఇంత ఓపెన్‌గా ట్రాన్సుపరెంటుగా ఆక్షన్ కండక్టుచేసి బిడ్సు అప్‌గ్రేడ్ చేసి ఇవాళ 700 కోట్ల రూపాయల నిధులు జలయజ్ఞానికి, ఇందిరమ్మ కార్యక్రమానికి ఔటర్ రింగ్‌రోడ్డుకు ఏ కార్యక్రమం చేయాలన్నా ప్రభుత్వానికి నిధులు కావాలి. ప్రభుత్వం నిధులు సమకూర్చడం కొరకు పన్నులు పెంచకుండా ప్రభుత్వం ఏ విధంగా నిధులు సమకూర్చుకోవాలో మీరు చెప్పండి. హుడా ద్వారా ప్రభుత్వం భూములు వేలం వేయడం అనేది ఈ ప్రభుత్వం మొదలు పెట్టింది కాదు. గత ప్రభుత్వ కాలంలోనే వాళ్లు వేసినారు. హుడా వాళ్లకి అప్పగించిన ప్రాజెక్టు చేపట్టడానికి వాళ్లకి ఏ విధమైన ఫైనాన్సు రిసోర్సెస్ లేవు. వాళ్లకి బాధ్యత అప్పగిస్తే ఆ బాధ్యత నిర్వర్తించడానికి పారదర్శకంగా చేసి 700 కోట్ల రూపాయలు నిధులు సమకూర్చాలి. తొలగింపబడుతున్న 37 మంది పేద వర్గాలు ఉన్నారు వారికి ఆల్టర్‌నేటివ్‌గా వ్యవసాయ యోగ్యమైన భూమిని మీరు కేటాయించే ప్రయత్నం చేయండి. తప్పకుండా వారిని ఆదుకోవడం కొరకు ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాని ప్రభుత్వానికి పారదర్శకంగా రాబడి చేకూర్చే కార్యక్రమం నిలువరింపు చేయాలని చెప్పి ఆలోచన చేయడం సరైంది కాదని చెప్పి నేను మనవిచేస్తున్నాను. కాందీశీలకు భూమి వుంది, గౌరవ మంత్రిగారు మొన్న మనవిచేశారు. వాళ్లు చేస్తే ఒప్పు, మేము చేస్తే తప్పు, కమీషనర్, ల్యాండ్ రెవెన్యూ న్యాయ నిర్ణేతగా అప్పగించిన బాధ్యతలు నిర్వర్తనలోపల వాళ్లు వెలువరించిన ఉత్తర్వును స్టేట్ ఇంటరెస్టు ఎడిట్ చేస్తుందని చెప్పి అపీలుకుపోయాము. వారు తీర్పు వెలువరిస్తే దానిపై అపీలు చేస్తే ఔటర్ రింగ్ రొడ్డు మీద ఇవాళ చర్చ వస్తుందని, ఇవాళ ప్రతిపక్షంయొక్క ఆలోచన, ఔటర్ రింగ్ రోడ్డు పై చర్చ జరగకుండా చూడటం చర్చ జరిగితే ప్రజలలో వాళ్లు కల్పించబడ్డ అపోహలను తొలిగిపోయే ప్రమాదం వున్నది. ఇవాళ ఇది ప్రభుత్వం నిర్ణయం అని కాదు. మిత్రులు నరసింహయ్యగారు ల్యాండ్ సీలింగ్ గురించి మాట్లాడుతున్నారు. మొత్తం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా భూసంస్కరణలు చట్టాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రేస్ పార్టీది కదా అని చెప్పి నేను అడుగుతున్నాను. పెద్దలు పి.వి.నరసింహరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఆ నాటి భారత ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారి ఆలోచన మేరకు పేదవాడికి దున్నే వారికే భూమిపై హక్కు కల్పించాలని ఆలోచన విధానానికి అనుగుణంగా ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా భూసంస్కరణల చట్టాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రేస్ పార్టీకే దక్కుతుందని మనవిచేస్తున్నాను. ఇవాళ భూసంస్కరణ పారిశ్రామిక అవసరాల కొరకు, మిత్రులు నోముల నరసింహయ్యగారు ఏమన్నారు అంటే గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు, మేము పశ్చిమ బెంగాల్ ముచ్చట ఎక్కడ ఎత్తుతామో అని వారే ముందు ఎత్తి మాకు

చెబుతున్నారు. మీరు 47 వేల ఎకరాలు భూమిని సేకరించి పారిశ్రామిక డెవలప్‌చేయాలనే ఆలోచన చేయడం వాస్తవం కాదా అంటున్నాను. నేను నరసింహయ్యగారికి చెబుతున్నాను. వ్యవసాయం రంగంలో కన్నా పరిశ్రమలలో ఉపాధి కల్పన అనేక రెట్లు ఎక్కువ. బాగా అభివృద్ధి చెందిన అమెరికాలో 2 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు. జపాన్, ఇంగ్లాండ్ దేశాలలో ఇది 5 శాతం వున్నది. మన దేశంలో అయితే 60 శాతం వుంది పారిశ్రామీకీకరణ ఎక్కువ వేగ వంతం కావాలి. మీకు, వారికి వ్యత్యాసం ఏమి వున్నది. మేము వ్యవసాయం దండుగని చెప్పి నేను అనడంలేదు. మేము వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వృత్తి కల్పనలో వ్యవసాయం ప్రధానమైనది. సాగునీటి రంగాన్ని , విద్యుత్ రంగాన్ని ,పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పన ఆంధ్రప్రదేశ్ అగ్రగామి అని చెప్పి మనవిచేస్తున్నాను. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి నేను ఒకటి కోరుతున్నాను. ఏదన్నా మంచి పని చేస్తామన్నప్పుడు గతంలో చేయలేనటువంటి వారు ఏ విధంగా దానిని అడ్డుకోవాలని చెప్పి సదా ప్రయత్నాలు చేసినారు. అంతేకాని నేను మాట్లాడితే అన్‌పార్లమెంటరీ అవుతుంది. నేను అన్‌పార్లమెంటరీ జోలీకిపోకుండా, వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా మీరు జంకకుండా ఇవాళ ప్రజలు మీపై విశ్వాసంతోనే ఇవాళ కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారు. మీ జలయజ్ఞం పేరిట ఈ విధంగా ధైర్యంగా ముందుకుపోతున్నారో ఔటర్ రింగ్ రోడ్డు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతానికి ప్రైడ్ అయినటువంటి ఈ ప్రాజెక్టుని సత్వరంగా పూర్తి చేయాలని చెప్పి నేను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, జీవన్‌రెడ్డిగారిని విమర్శించే పనిలేదు కాని వారు చెప్పింది ఏమంటే పారిశ్రామిక అభివృద్ధి కోసం చాలా ముందుకుపోతున్నాము. మేము అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్ కాని ఇతర ప్రాంతల గురించి చెప్పారు. సరే వారు చెబితే మంచిదే. భూసంస్కరణలు మా పి.వి.నరసింహరావుగారు మొదలు పెట్టినారు అంటున్నారు. యాడవున్నావు కట్టే అంటే వేసిన కాడనే అన్నాడు. దేశంలో 18 లక్షల ఎకరాలు పంచితే ఒక్క పశ్చిమ బెంగాల్‌లోనే 12 లక్షల ఎకరాలు పంచినారు లెక్క కూడా చూసుకో నీవు. రెండవది మేముఅధికారంలోకి వచ్చిన నాడే 40 శాతం భూమి ఇరిగేట్ అయితే ఇవాళ 62 శాతం అవుతుంది. పారిశ్రామిక అభివృద్ధి సంబందించి పశ్చిమ బెంగాల్, ఆంద్రప్రదేశ్‌తో పోల్చుకుంటే పులిని చూచి నక్క వాతలు పెట్టుకున్నట్లు వుంటుంది గమనించమని అంటున్నాను. ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌పై చర్చ వద్దు, కర్నాటకపై చర్చ వద్దు. మనకు ఉన్న పరిస్థితులలో మన వాళ్లను ఏరకంగా ఇబ్బందులకు గురికాకుండా ఏవిధమైన పరిహారం ఇస్తాము, నిర్వాసితులను ఎట్లా ఆదుకుంటాము అనే వాస్తవిక విషయాలువైపు పొమ్మని చెప్పి నేను సోదరుడికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.అయితే సరే మనం ఇతరులను బట్టి నేర్చుకోవలసినవి వుంటాయి నేను కాదనడంలేదు. పశ్చిమబెంగాల్‌లో వాళ్లు 30 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు, మరొక 5 సంవత్సరాలు అధికారం తెచ్చుకున్నారు. మనం అంతా ఒత్తిడి చేసి వీళ్లు ఓట్లు అన్ని వాళ్లు వేసుకుంటున్నారు అంటే మొత్తం దేశంలోనే ఎక్కడ లేని విధంగా 5 దఫాలు ఎన్నికలు పెట్టినారు. పశ్చిమ బెంగాల్‌లో ఏమి చేయలేకపోయినారు. 30 ఎంఎల్ఏలు స్థానాలు అదనంగా వచ్చినాయి. అయినా వాళ్ల ముచ్చట మనకు ఎందుకు? రింగ్‌రోడ్డుకు సంబంధించిన నేను కొన్ని డిమాండ్స్ పెట్టినాను స్పెసిఫిక్‌గా వాటి విషయాలు చెప్పమని చెప్పి కోరుతున్నాను.
మ.1.30

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, మిత్రులు నర్సింహయ్యగారు మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్‌లో అయిదుసార్లు గెలిచామని చెబుతున్నారు. ఒక్కసారి కలకత్తా నగరాన్ని సందర్శిస్తే వారు చేసిన అభివృద్ధి కనపడుతుంది. ఈరోజు మొత్తం భారతదేశంలో నిలబడటానికి నీడలేనటువంటి రాష్ట్రం ఏదైనా ఉందంటే అది కలకత్తా నగరమే.

లక్షలాదిమంది నిరాశ్రయులు ప్రతి నిత్యం రోడ్లపై పండుకుంటున్న మాట వాస్తవం కాదా? ఆనాడు స్వర్గీయ ఇందిరాగాంధీగారి హయాంలో భూసంస్కరణలు మొదటిసారిగా ఈ రాష్ట్రంలో అమలుచేశారా లేక కలకత్తాలో అమలుచేశారా? కేంద్రస్థాయిలో ఆనాడు భారత ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీగారు తీసుకున్న నిర్ణయం మొట్టమొదటిసారిగా ఆంధ్రరాష్ట్రంలో అమలుచేశారు. ఎన్నికలప్పుడు కార్యకర్తలకు భూములుపంచుతున్న మీరు ఈరోజు ఎన్నికలు, ప్రజాస్వామ్యంగురించి మాట్లాడుతున్నారు. ఈరోజు మీ ఉద్యోగస్తులు ఎవరు? మీ పోలీసువారు ఎవరు? మీరు ప్రజాస్వామ్యంగురించి మాట్లాడవద్దు. దయచేసి నర్సింహయ్యగారూ, మీరు ప్రజాస్వామ్యంగురించి మాట్లాడాలంటే ఆంధ్రరాష్ట్రంగురించి మాట్లాడండి. దయచేసి జస్టిఫై చేసుకోవద్దు. ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇటువైపు ఉన్నవారు బెంగాల్‌గురించి మాట్లాడితే ఏమి జరిగిందో వారికి తెలుసు. యు.పి.ఎ. గవర్నమెంట్ బెంగాల్, కేరళలనుండి గెలిచిన ఎమ్.పి.లమీద ఆధారపడి ఉంది. గాజు కొంపలో ఉండి రాళ్లు వేసుకుంటే ఇంతకంటే పనికిమాలిన పని ఇంకొకటి ఉండదు. ఎమ్.పి.లు, ఎమ్.ఎల్.ఎ.లు, మంత్రుల స్థాయిలోనే కాదు, గ్రామ పంచాయితీ స్థాయిలో కూడా డబ్బు పంపిణీ జరుగుతోంది. తేడా ఏమైనా ఉంటే మా అతివాద కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీగారు గంతులేసి వెంటపడగలదు. వారు చాలకపోతే మీరు కూడా వెళ్లండి. బెంగాల్‌లో ఉద్యమాలు చేయండి. మీ శక్తి చూపించండి. బెంగాల్‌లో మొత్తం అడ్రస్‌లేకుండాపోయారు. ఆంధ్రదేశంలో బెంగాల్ ముచ్చట ఎందుకయ్యా? నీకు అవసరం అంటే చెబుతున్నాను. ఈరోజుగాని, ఆరోజుగాని బెంగాల్‌గురించి చర్చ పెట్టుకోవాలంటే బయటపెట్టండి. పోలీసులు ఎవరా? ఓట్లు వేసేది పోలీసులు. ఒక్కసారి అనంతపురంలో, రాయలసీమ జిల్లాల్లో అడగండి. పోలీసులు ఎవరు, అసలు చేసేది ఎవరు, పోలీసులను నిర్వీర్యం చేసేది ఎవరు అనేది తెలుస్తుంది. యు.పి.ఎ. సర్కారు మా మద్ధతు తీసుకుంటుంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, మిత్రులు నర్సింహయ్యగారు యు.పి.ఎ. మద్దతుతో కాంగ్రెస్ కొనసాగుతోందని చెబుతున్నారు. ఆ చర్యే కాం గ్రెస్‌పార్టీపట్ల ఈ భారత ప్రజానీకానికి ఉన్న విశ్వాసాన్ని తెలియచెబుతుంది. యావత్ భారతదేశంలో ఐక్యత నిలబడటానికి, లౌకికవాదం నిలబడటానికి, పేదవారి కన్నీళ్లు తుడవటానికి సోనియాగాంధీగారి నాయకత్వం తప్ప వేరే ఆధారం లేదని చెబుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, బీద ప్రజల కన్నీళ్లు తుడుస్తున్నారుగాని రింగురోడ్డులో మాత్రం ప్రజలుకు కన్నీరే కాదు, రక్తం కూడా కారుతోంది. వారికి రక్తం కారుతుంటే పాలకపక్ష నాయకులు ఆ రక్తాన్ని త్రాగుతున్నారు. జీవనరెడ్డిగారు మాట్లాడుతూ తెలంగాణా విషయం చెప్పారు. నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. మీరు తెలంగాణాకు సంబంధించి భారతీయ జనతా పార్టీనుండి లెటర్ కావాలంటే, ఇక్కడ జరిగిన ప్లీనరీలో మీ సబ్‌కమిటి, పనికిరాని సబ్‌కమిటి ఛైర్మన్ ప్రణవ్ ముఖర్జీ అడిగితే నిజంగా తెలంగాణా ఇస్తున్నారని విశ్వసించి మాపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశాము. ఏదైనా జాతీయపార్టీ మొట్టమొదటగా తెలంగాణాకు అనుకూలమైన తీర్మానం చేసిందంటే అది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే. మేము చిన్న రాష్ట్రాలకు అనుకూలం. మేము అధికారంలో ఉన్నప్పుడే మూడు రాష్ట్రాలు ఇచ్చాము. మీరు తెలంగాణా ఇస్తామని మోసం చేశారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాతే తెలంగాణా వస్తుంది. మేము తెలంగాణా తెస్తామని ఈ సభలో మీ అందరి సమక్షంలో హెచ్చరిస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని): మేడమ్ స్పీకర్, ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అని వారి పార్టీ రిజల్యూషన్. కాకినాడలో వారు చేసిన తీర్మానాన్ని మరచిపోయారు. మర్చిపోతే తప్పేమీ లేదు. కాని దాని తదుపరి ఎన్నికల సమయంలో కూడా మాట్లాడటం జరిగింది. పెద్దలు జీవన్‌రెడ్డిగారు మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంగురించి మాకు వేరే అభిప్రాయం లేదు. ఈనాడు మా నాయకురాలు సోనియాగాంధీపైన ఆ నిర్ణయాన్ని వదిలిపెట్టాము. మేము ఒక మాట చెప్పి వేరే పనిచేసి ప్రజలను మభ్యపెట్టే పని, తప్పుదోవ పట్టించే ప్రయత్నం మేము చేయటంలేదు. బి.జె.పి. తెలుగుదేశం పార్టీతో ఉన్నప్పుడు ఒక మాట, టి.ఆర్.ఎస్.తో పొత్తుకోసం మరొక మాట మాట్లాడటం సమంజసం కాదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, శ్రీధర్‌బాబుగారు కూడా టి.ఆర్.సి.సి.లో సభ్యులుగా ఉన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు 40, 40 మందితో ప్రెస్ కాన్ఫరెన్స్‌లుపెట్టి మాకు తెలంగాణా తీసుకురావాలన్నారు. వారు ఎందుకు కనపడటంలేదు? ఈరోజు టి.ఆర్.సి.సి. ఎక్కడకు పోయిందని అడుగుతున్నాను. టి.ఆర్.ఎస్.తో ఏ ప్రాతిపదికపై ఎన్నికల ఒప్పందం కుదుర్చుకున్నారు? వారితో సీట్లు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కూడా వారికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కేశవరావుగారు ఇస్తామని చెబుతున్నారు. మీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? గత కొన్ని సంవత్సరాలనుండి మీరు తెలంగాణాపేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఈరోజుకు కూడా మోసం చేస్తున్నారు. 400 మంది విద్యార్థుల ప్రాణాలు తీసింది కాంగ్రెస్‌పార్టీ కాదా? ఉద్యమాన్ని ప్రారంభించింది కాంగ్రెస్‌పార్టీ కాదా? ఈరోజు కూడా టి.ఆర్.ఎస్.తో ఒప్పందం కుదుర్చుకుంది మీరు కాదా? ఈరోజు కూడా యు.పి.ఎ.లో ప్రధాన భాగస్వామ్య పార్టీగా ఉన్నది కాంగ్రెస్ కాదా? తెలంగాణాగురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌పార్టీకి లేదు.

ఛైర్‌పర్సన్: సబ్జెక్ట్ మీద మాట్లాడండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈనాడు రింగ్‌రోడ్డు విషయంలో ప్రభుత్వం మరింత పారదర్శకంగా ఆలోచించాలని కోరుతున్నాను. ఈనాడు రింగ్‌రోడ్డుకు 6,750 ఎకరాల భూమి అవసరం. అయితే ప్రభుత్వానికి సంబంధించిన భూమి 1,250 ఎకరాలు మాత్రమే ఉన్నది. మిగిలినదంతా ప్రైవేటు భూమి. దళితులు, చిన్న, సన్నకారు రైతుల భూములను వీరు సేకరిస్తున్నారు. అందులో వ్యవసాయ భూమిని వీరు సేకరిస్తున్నారు. సుమారు 3,000 ఎకరాలకుపైగా రైతుల భూములు సేకరిస్తున్నారు. అందులో 400 ఎకరాల పండ్లతోటలు ఉన్న భూములు సేకరిస్తున్నారు. 50 పరిశ్రమలు ఇందులో పోతున్నాయి. 680 ఇళ్లు ఈనాడు రింగ్‌రోడ్డులో పోతున్నాయి. కిషన్‌గూడా, రాళ్లపల్లిలో 200, యాద్గారిపల్లిలో 200 దళితుల ఇళ్లు పోతున్నాయి. చిన్నచిన్న కార్మికులు, ఉద్యోగస్తులు, మధ్య తరగతివారు కొనుగోలుచేసిన ప్లాట్లు సుమారు 5,000 వరకు ఈ రింగ్‌రోడ్డులో పోతున్నాయి. అందులో హుడా చేసిన లేఅవుట్లు కొన్ని, ప్రైవేటువారు చేసిన లేఅవుట్లు కొన్ని ఉన్నాయి.
మ.1.40

ఈ రోజు చెరువులు కుంటలు ఇందులో పోతున్నాయి. కాని మీరు ఏం చెప్పారు? చెరువులు వుంటే దాని ప్రక్కనుండి రోడ్డు తీసుకుపోతున్నామని. ఈ రోజు చూస్తే ఇందులో 17 చెరువులు పోతున్న విషయం వాస్తవం కాదా? అదేవిధంగా ప్రార్థనా స్థలాలు హిందువులకు సంబంధించినవి 9 ముస్లింలవి 3 మొత్తం 12 పోతున్నాయి. స్మశాన వాటికలు హిందువులవి అయిదు, ముస్లిమ్స్‌వి రెండు మొత్తం ఏడు పోతున్నాయి.

అదే విధంగా కిలోమీటర్‌కు రు. 22 కోట్లు ఖర్చు పెడుతున్నారు. బి జె పి నాయకత్వంలో ఎన్ డి ఎ అధికారంలో వున్నప్పుడు మేం కూడా స్వర్ణచతుర్భుజి పేరుతో రోడ్ల నిర్మాణం చేయడం జరిగింది. ప్రధానంగా పుణె నుంచి ముంబై వరకు వేసిన ఒక ప్రిస్టేజియస్ హైవే ప్రాజెక్టు సందర్భంలో మేం మార్కెట్ వాల్యూ చెల్లించాము. కావాలంటే హుడా తరఫున కాని, ప్రభుత్వం తరఫున కాని లేకపోతే సి ఎల్ పి తరఫున కాని మీరు మేం మహారాష్ట్రలో మరియు కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు పేదలకు నష్టపరిహారాన్ని ఏ విధంగా చెల్లించామో తెలుసుకోండి. ల్యాండ్ టు ల్యాండ్ ఇచ్చాము. భూములు కోల్పోయిన వారికి ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చాము. డెవలప్‌మెంట్‌లోభాగస్వాములను చేశాము. పెద్దలు జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ రోడ్ల విషయంలో పేదలకు ఎక్కడా అన్యాయం చేయలేదని అన్నారు. ఈ రోజుజంక్షన్స్ మార్చారు. పుప్పాలగూడ, శంషాబాద్, కండ్లకోయ ఇలా... రోడ్ల అలైన్‌మెంట్లను ఎన్ని ప్లేసెస్‌లో మార్చారు? రావిర్యాల, ఆదిభట్ల, బొంగులూరు, కోహెడ, పెద్దంబర్‌పేట్,యాద్గార్‌పల్లి, ఉప్పర్‌పల్లి, మునీరాబాద్, వెలమలకొన్నూర్, ఒట్టినాగులపల్లి విషయంలో అనేకమంది రాజకీయనాయకులు, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు, మంత్రులు, బయటి రాష్ట్రాల ముఖ్యమంత్రులు తదితరులు ఈ రింగ్ రోడ్ ద్వారా లాభం పొందుతున్న విషయ వాస్తవం కాదా అని అడుగుతున్నాను. కోటాపేట్‌లో భవిష్యత్‌లో చేపట్టబోయే ప్రాజెక్టు పేరుతో, టౌన్‌షిప్ కోసం మొత్తం 142 ఎకరాల కోసం మీరు నోటీసులు జారీ చేయడం వలన ఈ రోజున 80 మంది రైతులు తమ భూములను తక్కువ ధరలకు అమ్ముకున్నారు. ఈ ప్రాజెక్టు రాబోతుందని మీరు రైతులకు భూముల కోసం నోటీసులు జారీ చేస్తారా? ఈ నోటీసులు హుడా నుంచి వస్తున్నాయా, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి వస్తున్నాయా ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలియదు. నోటీసులు జారీ కాగానే ఆ రైతులు బెంబేలుపడిపోయి ఆ భూములను అమ్ముకోవాలనుకునే దశలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతమంది వచ్చి లేకపోతే రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది వచ్చి లేకపోతే రాజకీయ నాయకులు కొంతమంది వచ్చి మేము హుడాను మేనేజ్ చేసుకుంటాము, లేకపోతే మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌ను మేనేజ్ చేసుకుంటాము, లేకపోతే గవర్నమెంటును మేనేజ్ చేసుకుంటాము. ఆ భూములను మాకు అమ్మేయమంటారు. నోటీసులు వచ్చిన భయానికి దిక్కు తోచని స్థితిలో ,ఎవరికి అమ్మాలో, ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో చాలా తక్కువ ధరలకే ఆ భూములను రైతులు అమ్ముకున్నారు. అలా అమ్ముకున్న తరువాత ఆ నోటీసులు ఎక్కడికి పోయాయో తెలియదు. ఆ తరువాత మేము ల్యాండ్ అక్వైర్ చేయడం లేదని, రిజెక్ట్ చేస్తున్నామని చెప్పిన పరిస్థితుల్లో దాదాపు 1500 నోటీసులు ఈ రోజు హైదరాబాదు నగర చుట్టుపక్కల మరియు రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రజల,రైతుల భూములకు సంబంధించి ఇచ్చిన నోటీసులు ఎక్కడికి పోయాయో వాటి గురించి ఈ రోజు అడ్రెస్ లేని పరిస్థితి వుంది. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అదేవిధంగా హార్డ్‌వేర్ పార్క్ విషయంలో కాని, ఎలక్ట్రానిక్ పార్క్ విషయంలో కాని ఐ టి పార్క్ విషయంలో కాని ఈ రకమైన మోసాలు జరగడం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మీరు అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలలో వివిధ ప్రాజెక్టుల పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటున్నారు.

రైతుల మెడల మీద కత్తులు పెట్టి ఈ భూములు స్వాధీనం చేసుకుంటున్నారు. బహుళ జాతి సంస్థలకు, ఐటి తదితర ప్రాజెక్టుల కోసం ప్రభుత్వ భూములను వేలం వేయడం , నష్ట పరిహారం విషయంలో రైతులకు అన్యాయం చేయడం అనేది ప్రపంచంలో ఎక్కడా లేదు. ఎక్కడైనా సంక్షేమ రాజ్యంలో ప్రజలకు సంబంధించిన లేకపోతే ప్రైవేట్ భూములను స్వాధీనం చేసుకోవడం జరిగితే వాటిని ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యక్రమాలకు మరియు పబ్లిక్ యుటిలిటీ కోసం స్వాధీనం చేసుకునే చట్టం మన పార్లమెంటులోనూ, అసెంబ్లీలోనూ చేసుకున్నాము. ఆ సాంప్రదాయం మన వ్యవస్థలోనే వుంది. కాని ఈ రోజు ప్రజల భూములను,

పేదల భూములను స్వాధీనం చేసుకొని రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఇచ్చే సాంప్రదాయం ఏదైతే వుందో అది రాజ్యాంగానికి వ్యతిరేకం కాదా, సంక్షేమ రాజ్యానికి వ్యతిరేకం కాదా అని అడుగుతున్నాను. ఈ సందర్భంగా నేను కోరేది ఏమంటే దళితుల భూములను స్వాధీనం చేసుకొని రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్ముకోవడం ఎదెక్కడి న్యాయం? కోకాపేట్‌లో దళితుల భూములు స్వాధీనం చేసుకొని ఏం చేశారు? రోడ్డు ఎరెక్షన్ చేశారా? హాస్పిటల్ కట్టారా? లేకపోతే రింగ్‌రోడ్ వేస్తున్నారా? లేకపోతే అక్కడ ఐ టి కంపెనీ వస్తోందా? ఏమి చేశారుమీరు? రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్ముకొని రు. 700 కోట్లు సంపాదించామని గొప్పలు చెప్పుకోవడం, చంకలు చరుచుకోవడం సంక్షేమ రాజ్యానికి న్యాయం కాదు. పేదప్రజల కడుపు కొట్టొద్దు. అలా చేస్తే ఆ పేదప్రజల ఉసురు మీకు తగులుతుందని మనవి చేస్తున్నాను. ఈ రోజు గోపన్‌పల్లిలో కూడా ఐ టి పార్క్ పేరుతో గిరిజనుల భూములు స్వాధీనం చేసుకున్నారు. ఎవరి భూములు అవి? గిరిజనుల భూములు. దానికి పక్కనే గవర్నమెంటుకు సంబంధించిన రెండు వేల ఎకరాలు వున్నాయి. ఆ భూములు వదిలిపెట్టి గిరిజనుల భూములు, లంబాడీల భూములు ఏ రకంగా స్వాధీనం చేసుకుంటున్నారు? ఇది ఒకసారి చదవండి. సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన ట్రైబల్ కమీషనర్‌కు లెటర్ రాస్తూ మేము స్వాధీనం చేసుకోలేదని తప్పుడు సమాచారం ఇక్కడి నుంచి పంపిస్తారా? మరొకవైపున మీరు గిరిజనుల భూములను స్వాధీనం చేసుకోవడం కోసం రంగారెడ్డి జిలా కలెక్టర్ ద్వారా నోటీసులు ఇస్తారా? స్వాధీనం చేసుకోవడం లేదంటూ మీరు ఏరకంగా నోటీసులిచ్చారు? సెంట్రల్ ట్రైబల్ కమీషనర్‌కు ఏ విధంగా తప్పుడు సమాచారం పంపించారు? ఆ విధంగా మీరు గిరిజన భూములు, దళితుల భూములు, పేద, బలహీన వర్గాలకు చెందిన సన్నకారు, చిన్నకారు రైతుల భూములను స్వాధీనం చేసుకున్నా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను మోసం చేసిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని దూలపల్లి గ్రామంలో స్టీల్ మార్కెట్‌కోసం స్టీల్ వ్యాపారస్తులు కొంత మంది 60 ఎకరాల భూమిని కొన్నారు. ఇంకా దాని పక్కనే దళితులు, బీసీలకు చెందిన పదిహేను ఎకరాల భూమి ఉంది. ఆ పదిహేను ఎకరాల భూమి కూడా ఇవ్వాలని ఆ గ్రామస్తులను అడిగితే మార్కెట్ రేటు చెల్లిస్తే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అయితే, ఆశ్చర్యమేమిటంటే, సర్వే నంబర్లు 154, 155, 157, 158, 160, 161 మరియు 162లలో ప్రభుత్వం ప్రైవేటు వ్యాపారస్తుల కోసం జీవో నంబరు. 912 జారీచేసింది. అందులో ఇలా ఉంది. "The owners of the said lands are troubling them and demanding exorbitant rates for their lands." ప్రైవేట్ వ్యాపారస్తుల కోసం రైతులను మందలిస్తూ మునిసిపల్ శాఖవారు జీవో ఇచ్చారు. మీరు ప్రైవేటు వ్యాపారస్తులకోసం భూమిని ఇవ్వమంటే మీరెక్కువ రేటు అడుగుతున్నారు, వ్యాపారస్తులను ఇబ్బంది పెడుతున్నారని ఆ జీవోలో పొందుపరచడమనేది ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదు. ఈ రకంగా ప్రైవేటు వ్యాపారస్తులకు అనుకూలంగా దళితుల, బలహీన వర్గాల భూములను స్వాధీనం చేసుకోవడంకోసం జీవోలు జారీచేయడం ఎంతవరకు న్యాయం? ఈ ప్రభుత్వానికి ఏమాత్రం ఇంగిత జ్ఞానం ఉన్నా ఈ జీవో విడుదల చేయరు. కానీ, మీది చాలా పారదర్శకత గల ప్రభుత్వమని, చాలా నీతివంతమైన ప్రభుత్వమని, చాలా కాన్ఫిడెన్స్‌తో కూడకున్న ప్రభుత్వమని చెప్పుకొనే మీరు ఈ రకంగా రైతులకు అన్యాయం చేయడమనేది చాలా దారుణమని మనవి చేస్తున్నాను.

అదే విధంగా శేరిలింగంపల్లి మునిసిపాలిటీ పరిధిలోని గోపన్నపల్లిలో, అలాగే రాజేంద్రనగర్ మునిసిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో అనేక మంది రైతుల భూములను స్వాధీనం చేసుకోవడంలో మీరు మరోసారి ఆలోచించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ మాఫియాగా మారిపోయింది. తన ఇష్టం వచ్చినట్లు జీవోలు జారీచేస్తూ, పేద, బలహీన

వర్గాలకు చెందిన భూములను లాక్కొని ఈ ప్రభుత్వం వారి నోట మట్టి కొడుతోంది. పరిశ్రమలకోసమనీ, ప్రత్యేక ఆర్థిక మండలులకోసమనీ, ఏదో ఒక పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకుంటున్నారు. ఆ తరువాత నోటిఫికేషన్ ఉపసంహరించుకుంటున్నారు. దొడ్డిదారిన స్వాధీనం చేసుకున్న భూమిని బహిరంగ వేలం ద్వారా వేలం వేసి వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. ఈ రోజు హైదరాబాదు శివార్లలో భూభాగోతంవలన అధికార పార్టీకి చెందిన నాయకులు దళారులుగా తయారవుతున్నారు.

మ.1.50

ప్రభుత్వ అధికారులు పేదల పాలిట తలారులయ్యారు. గతంలో చంద్రబాబు నాయుడి గారి తొమ్మిదేళ్ల పాలనలో 8400 ఎకరాలు కేటాయిస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 53504 ఎకరాలు పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం, ఇంటింటా సంక్షేమం అని చెబుతున్నారు. ఇందిరాగాంధీగారు గరీబీ హటావో అంటే ఈరోజు రాజశేఖర్ రెడ్డిగారు మాత్రం గరీబోంకో హటావో అంటున్నారు. ఇందిరాగాంధీగారి గరీబీ హటావో నినాదం ఇంకా పూర్తి కాలేదు,రాజశేఖర్‌రెడ్డిగారు వచ్చిన తర్వాత రింగురోడ్డు పేరు మీద గరీబోంకో హటావో అంటున్నారు. అనేక ప్రాంతాలలో పేద వర్గాలు, బలహీన వర్గాలు, దళితులను ప్రక్కన పెట్టి వారి భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిపక్షాలు చెప్పినపుడు గాని, పత్రికలు ఏమైనా వ్రాస్తే పాజిటివ్‌గా తీసుకోవాలి. కాని ఈ ప్రభుత్వం insensitive ప్రభుత్వం, చలనం లేని ప్రభుత్వం, మొండి ప్రభుత్వం, నియంతృత్వ విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం . ఏదైనా ఒక విషయం మీద పత్రికలు వ్రాసినపుడు, ప్రతిపక్షాలు చెప్పినపుడు దాని గురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మీరు నవ్వుతున్నారు గాని people are weeping. Government is sweeping అంటున్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు, ఆయన మంత్రివర్గ సహచరులు నవ్వుతున్నారు. ఈరోజు ఈ విషయాలను ఆలోచన చేయాలి. ప్రజా సంక్షేమం కోసం, ప్రజాయుతం కోసం భూములను తీసుకోండి, మేము ఎప్పుడూ వ్యతిరేకించం . గతంలో తెలుగుదేశం ప్రభుత్వం భూములు తీసుకున్నపుడు కూడా చెప్పాం . మేకలు తినేవారు పోయి బర్రెలు తినేవారు వచ్చారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ వై.యస్.ఆర్. రియల్ ఎస్టేట్ ప్రైవేటు లిమిటెడ్‌గా మార్చేసింది. భూసేకరణ గాని, కేటాయింపులు గాని వేలం వేయడం గాని వీటికి ప్రాపర్ గైడ్‌లైన్స్ ఉండవలసిన అవసరం వుంది. సరైన ప్రాతిపదిక లేదు. నేను ఈరోజు రాజకీయాలకు అతీతంగా ఒక విషయం చెబుతున్నాను. ఈరోజు హైదరాబాదు చుట్టుప్రక్కల మాఫియా పెరుగుతోంది. ఇంటర్నేషనల్ మాఫియా ఇక్కడ స్థావరాలు ఏర్పరుచుకుంటోంది. ప్రభుత్వానికి, మిగతా వ్యవస్థలను హెచ్చరిస్తున్నాను. ఈ మాఫియా రానున్న రోజుల్లో మన రాష్ట్రాని పెద్ద శాంతిభద్రతల సమస్యగా మారుతుంది. మీరు కృత్రిమంగా ఈ భూముల విలువలు పెంచడం వల్ల ఈ మాఫియా పెరిగే అవకాశం వుంది. దీన్ని ఆలోచించవలసిన అవసరం వుంది. మీరు ఈవిధంగా భూముల విలువ పెంచడం వల్ల హైదరాబాదు గాని దాని చుట్టుప్రక్కల కార్మికులు, ఉద్యోగస్తులు గాని, మధ్య తరగతి వాళ్లు గాని కలలో కూడా సొంత ఇళ్లు గురించి ఆలోచన చేసే అవకాశం లేదు. అనేక రకాలుగా భూముల విలువలు పెరిగాయి. నేను ఇప్పుడు ప్రభుత్వానికి ఈ డిమాండ్స్ పెట్టి ముగిస్తున్నాను.

అవుటర్ రింగ్‌రోడ్డు వెడల్పును 500 నుంచి 250 అడుగులకు తగ్గించాలి. హైవే కూడళ్ల దగ్గర వున్న జంక్షన్లను కుదించాలని కోరుతున్నాను. భూములు కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలని కోరుతున్నాను. ప్రభుత్వ భూమి అందుబాటులో లేని పక్షంలో అక్కడ మార్కెటు రేటు

ప్రకారం రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. శంషాబాదు మండలంలోని కిషన్‌గూడ, రాళ్ల గూడా గ్రామాలు, కీసర మండలంలోని యాద్‌గార్ గ్రామంలోని ఇళ్లతోబాటు ఇతర ప్రాంతాల ఉన్న నిర్మాణాలు, కుంటలు, చెరువులు, ప్రార్థనా స్థలాలు, స్మశాన వాటికలు నష్టపోకుండా తక్షణమే రోడ్డు అలైన్‌మెంటును మార్చాలని కోరుతున్నాను. పలుకుబడి గల వ్యక్తుల ఒత్తిళ్లకు లొంగి చేసిన మార్పును సవరించడంతోబాటు ప్రభుత్వ భూముల నుంచే ఈ రింగు రోడ్డు వేయాలని కోరుతున్నాను. స్వాధీనం చేసుకున్న అసైన్‌మెంటు సాగు భూములకు సంబంధించి ఆ రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. ఆయా జిల్లాల్లో రింగురోడ్డు వేస్తున్న ప్రాంతాల లోపల వున్న లింకు రోడ్లు తదితర వాటిని హుడా తక్షణమే అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ భూములున్న చోటే ప్రాజెక్టులు, టౌన్‌షిప్పులు టేకప్ చేయాలే తప్ప – అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు – ప్రైవేటు భూముల్లో వాటిని టేకప్ చేయకూడదని కోరుతున్నాను. గోపన్నపల్లి, వట్టినాగులపల్లి, ఎంఎం కుంట, తుర్కయంజాల్, తుక్కుగూడ, ఆలూరు తదితర గ్రామాలలో భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. జిల్లాల్లో వున్న ప్రభుత్వ భూములను వేలం వేయడం వెంటనే ఆపేయాలి. రైతుల భూములను సేకరించి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకూడదు. కోకాపేటలో వేసిన భూముల వేలాన్ని రద్దు చేసి ఆ భూములను దళిత రైతులకు ఇవ్వాలి. లేదా వేలం పాటలో వచ్చిన మొత్తంలో సగం ఆదాయాన్ని ఆ దళితులకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. హుడా లేఅవుట్ మాదిరిగా గ్రామ పంచాయితీ లేఅవుటులో ప్లాట్లు కోల్పోయిన కార్మికులు, మధ్యతరగతి వర్గాలు, ఉద్యోగస్తులకు గజాల చొప్పున లెక్కన గట్టి వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. ఇళ్లు, ఖాళీ స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. దూలపల్లిలో వ్యాపారుల కోసం రైతుల నుంచి భూసేకరణకు జారీ చేసినటువంటి జీ.ఓ. నెం . 912 ను రద్దు చేయాలని కోరుతున్నాను. కోకా పేట, పుప్పాలగూడ తదితర గ్రామాలలో భూసేకరణకు నోటిఫికేషన్లు జారీ చేసి ఉపసంహరించడం, ఆ మధ్యలో జరిగిన రిజిస్ట్రేషన్స్‌తోబాటు రింగు రోడ్డు అలైన్‌మెంటు మారిన ప్రాంతంలో రిజిస్ట్రేషన్స్ రద్దు చేయాలి. ఎందుకంటే ఈ నోటీలు ఇచ్చిన తర్వాత అనేక ప్రాంతాలలో ఈ వ్యాపారస్తులు, బిజినెస్‌మెన్ చాలా రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారు. వాటిని రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేశారు. మీరు ఆ చేతిని ప్రజల నెత్తిన భస్మాసుర హస్తం చేసి ప్రజలను భస్మం చేయకుండా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఇంటింటా సంక్షోభం కాదు సంక్షేమం కావాలి. కాంగ్రెస్ పార్టీ భూసేకరణ చేయడం లేదు, భూభక్షం చేస్తోంది. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : మాకాంగ్రెస్ పార్టీ సింబల్ హస్తం, అభయ హస్తమే . మీరు సైకిలు ఎక్కితే ఇద్దరు మిగిలారు, సైకిలు దిగినపుడు ఇద్దరు మిగిలారు. మీపార్టీకి సంబంధించి ఇద్దరు ఎంఎల్‌ఏలు, ఇద్దరు జడ్‌పిటిసిలున్నారు. మీ హోదా, మీ ప్రజాబలం చూసుకుని మాట్లాడితే బాగుంటుంది. మీరేమో ఈ రాష్ట్రమంతా మీ చేతుల్లోనే ఉన్నట్లుగా మాట్లాడితే మంచి పద్ధతి కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేము కేంద్రంలో అధికారంలో ఉన్నపుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సీట్లు ఆరు స్థానాలకు పడిపోయిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. మీ అసెంబ్లీ సీట్లు కూడా 26 కు పడిపోయాయి. మేము రెండు పార్లమెంటు స్థానాల నుంచి కేంద్రంలో అధికారం చేపట్టే స్థాయికి ఎదిగాం . తప్పకుండా రెండున్నర సంవత్సరాల తర్వాత మీ యుపిఏ ప్రభుత్వాన్ని పడగొట్టి మళ్లీ అధికారంలోకి వస్తాం, తెలంగాణా తెస్తామని చెబుతున్నాను.

మ.2.00

SRI AKBARUDDIN OWAISI: Mr. Chairman, Sir, finally I have got an opportunity to speak on the Short Discussion over Land Acquisition in and around Hyderabad and Ranga Reddy Districts and evacuee lands. . This is a very complex issue. In fact, this short discussion revolves around our inter-related issues: namely, the land acquisition by Hyderabad Urban Development Authority (HUDA), Andhra Pradesh Industrial Infrastructure Corporation (APIIC) and Andhra Pradesh Housing Board (APHB) for various projects, auction of lands by HUDA to raise funds for the Government and HUDA projects, land allotments by APIIC and the Government for various industrial, IT and infrastructure projects in and around twin cities of Hyderabad-Secunderabad and the assignment of evacuee properties to refugees from Pakistan.

Incidentally, we are leaving out the Hindu endowment (temple) lands, Muslim Wakf lands and Christian properties as well as exemptions granted under Urban Land Ceiling Act for surplus land-owners from the purview of this omnibus project.

I have gone through the five page note on the allotment of evacuee properties in the state and the four-page note on acquisition of lands in and around twin-cities, circulated by the Hon'ble Minister for Revenue, Mr. Dharmana Prasada Rao. While the note on evacuee properties deals mainly with the history of evacuee properties and their allotment to beneficiaries at various places, the note on land acquisition merely described the procedure for land acquisition and payment of compensation to land-owners whose lands are acquired.

On both these issues, the Hon'ble Minister for Revenue, I personally think, should not have wasted the time and talent by merely recalling the procedures and tracing the historical occasions. It would have been better if he had come out with the facts and figures (statistics as well as a narrative description) on the land acquisition, land auctions, land allotments and evacuee land assignment so that it could have facilitated a more informed debate on these issues. But the Revenue Minister perhaps does not subscribe to the Hon'ble Chief Minister, Dr. Y.S. Rajasekhar Reddy's commitment to greater transparency.

I may point out that the controversies over land acquisition and allotment by the successive Governments - Telugu Desam Party during 1994-2004 and the Congress (from May 2004 till date) - have been going on for quite long. I would only say that the hands of the powers that be during the TDP or Congress rule are not clean and they have many things to hide. All the same, these two parties are now engaged in a war of words, blaming each other for the irregularities in land acquisition and allotment. The fact is, it sounds like the Urdu saying ***"chor, chor, gaon batt liye"*** (gangs of thieves divide the village among themselves).

All the Opposition and "Friendly" Parties - including Telugu Desham, Telangana Rashtra Samithi, CPI-M, CPI, MIM and Bharatiya Janata Party - have been voicing their concern over the irregularities in the land acquisition, land allotments, land auctions and the alienation of evacuee properties in the last couple of months. With one voice, all these parties have demanded a judicial inquiry by a sitting High Court judge to go into all these land issues. Before, I make my demand with regard to these lands issues, I would like to make a few observations.

I have no doubt that the successive Hon'ble Chief Ministers, the previous one and the present one included, imagine themselves to be modern-day Nizam and think that it is their prerogative to allot the jagirs (lands) to their chosen ones at throw away prices or as sheer gratis. But, I may recall that only the first six Nizams gifted away the jagirs and the last Nizam did not indulge in this hobby. But, the democratic successors

of the Nizam seem to treat all Government lands as their jagirs which they can gift away to anyone they like.

At the outset, I would like to discuss the issue of allotment of evacuee properties in the State under the Administration of Evacuee Properties and the Displaced Persons Compensation and Rehabilitation Act. The evacuee properties are those properties seized by the Government of India when some people from erstwhile Hyderabad State and other parts of Composite Madras State migrated to Pakistan after the Partition in 1947 and later. The seized properties were sought to be allotted to displaced persons, that is, the refugees who came over from Pakistan after Partition and settled in the State.

According to the statement furnished by the Hon'ble Minister for Revenue, evacuee property lands were available in 11 districts - namely, Hyderabad, Ranga Reddy, Adilabad, Nalgonda, Warangal, Medak, Karimnagar, Khammam and Mahabubnagar Districts in Telangana region, Nellore in coastal Andhra and Kurnool in Rayalaseema region. The total extent of evacuee property lands was estimated at 13,556 acres and the extent allotted was 8,006 acres, leaving a balance of 5,549 acres available with the Government.

To cut the long story short, in the case of Poppalaguda lands, the then Chief Commissioner of Land Administration (CCLA) Sri C. Arjun Rao had passed orders in favour of the refugees' descendants in 2003 but the then TD Government stayed the orders the Congress, then in the Opposition, raised a hue-and-cry. The issue was referred to Anti-Corruption Bureau and Arjun Rao lost the opportunity to become Chief Secretary and opted for voluntary retirement.

Following in the footsteps of the former CCLA, the then Revenue Secretary, Sri D.C. Rosaiah, just on the eve of his retirement, passed orders on June 28, 2006, allotting prime lands at Poppalaguda to the descendants of Partition refugees without consulting the Chief Minister or higher officials. The Revenue Secretary passed these orders allotting 200 acres of lands worth Rs. 700 crore to 9 beneficiaries, soon after the Principal Secretary, Revenue transferred the subject of jagir and evacuee properties to him.

When the Hon'ble Leader of the Opposition, Sri N. Chandrababu Naidu seized the opportunity and alleged the hand of political bigwigs and top officials behind this action, the Hon'ble Chief Minister Dr. Y.S. Rajasekhar Reddy assured that he would take all steps to protect the Government lands. I am happy that subsequently, the Government moved the High Court which suspended the Orders passed by the then Revenue Secretary.

According to reports, State Vigilance Commissioner, R.C. Samal has recommended disciplinary action against the then Revenue Secretary D.C. Rosaiah before his retirement on July 31, 2006, in connection with allotment of the prime lands at Poppalaguda to descendants of Partition refugees without consulting the higher officials. I also read that the Government is probing the allotment of 1,800 acres of Government land worth Rs. 4,000 crore at Hifizpet in 2004 to some "pattadars" by Samal himself when he was the CCLA.

With the real estate prices in and around Hyderabad zooming up to an unprecedented levels, actions of certain officials in allotting the Government lands to private persons are a matter of serious concern to one and all. Ironically another officer who had allegedly parceled out lands worth Rs. 1,000 crore to real estate developers in Ranga Reddy District during his tenure as the District Collector got scot-free during the previous regime as he worked in the then Chief Minister's Office. The same officer is one of the blue-eyed boys of the present Chief Minister and occupies a prominent position.

The second and third issues I would like to discuss is the auctioning of lands by HUDA and allotment of lands by APIIC and the AP Housing Board to private parties.

Madam, in the morning our MIM Party had moved an Adjournment Motion over the said issue which was rejected by the Hon'ble Speaker. Later on, we had to speak on the same subject during Zero Hour in which I had given all the detailed information of the lands which are really belonged to muslim Wakf properties. But, in spite those lands belonged to muslim Wakf, the Government had ignored the real ownership lands and the same lands were being allotted now to the multi-national companies.
మ.2.10

When I was hearing the discussion, Chief Whip, Sri N. Kiran Kumar Reddy has stated about the irregularities in the allotment of lands to IMG . Madam, the lands which have been allotted to IMG also belong to Wakf property. Almost, an extent of Ac. 8,000 of land of wakf property has been allotted to different Multi National Companies. I have also the list with me. Some other lands are also allotted to Apparrel Parks and some other Parks, Electronic City, International Air Port, etc. An extent of Ac.900 of land has been allotted to the International Air Port. I would like to know that everybody here are questioning about the rights of Dalits, Lambada and other down trodden and other weaker sections of the people living in the State of Andhra Pradesh. Why is it not this question was raised as to why and how wakf properties were released. Latest, some of the land again was allotted to Infosys. That land also belongs to Wakf Board. And also, at both the sides of Gachibowli, right and left side of the land belongs to Wakf Board. An extent of Ac.500 of land belongs to Jamia Nizamia. That is also Wakf land. Ouf of that, Ac.220 of land is illegally encroached by HUDA and HUDA is planning to auction those lands at Gachibowli. This is really a very sad state that nobody is pressing about the Wakf properties which have been getting encroached. In Hussain Shahwali Darga, an extent of Ac. 2,000 of land belonging to Wakf Board has been encroached. At Baba Sharfuddin Darga, Maheswaram an extent of Ac.2,131 land belonging to Baba Shafruddin Darga has been encroached. At Jamate Islam Muslim Maternity Hospital at Maheswaram in Ranga Reddy District, an extent of Ac.250 of land has also been encroached and allotted to others. At Raya Durg also, same thing has happened. At Aluru village, in an extent of Ac.1400 of land, Electronic City is coming. An extent of Ac.1200 of land belongs to Wakf Board. We all see that muslims are backward. I would again want to come on record and say that if the Wakf properties are safeguarded and the money of the Wakf property is used, I think, the muslim community do not need any assistance from the Government. The income generated from the Wakf properties would be sufficient for the upliftment of muslim community. But this has always been ignored.

The previous Telugu Desam regime drew flak for land scams such as Yeleru land compensation scam and allotment of lands to MNCs and business houses for nominal rates. I am afraid, the Congress Government, too, is getting caught in similar land scams. HUDA, APIIC and AP Housing Board are virtually functioning as 'real estate agents' in selling away the allotted Government lands to private parties. An extent of Ac.600 of wakf land has been allotted to APIIC.

In February 2006, HUDA auctioned 5.5 acres at Jubilee Hills for a record Rs.335 crore (or Rs.60.1 crore per acre, an all time high in AP's history). Recently, HUDA wrapped in Rs.703 crores by auctioning 69 acres at Golden Mile site at Kokapet. The highest bid fetched Rs.14.45 crore per acre. HUDA has also auctioned residential and commercial plots at Nandagiri Hills and various locations on city outskirts for record prices.

Such auctions this year have brought in Rs.1,461 crores, of which HUDA gets Rs.725 crores for Outer Ring Road and other projects. HUDA wanted to auction two

premium plots of two acres each at Izzatnagar near Hitec City and HITEX exhibition grounds for Rs. 50 crores per acre but the auction was put off indefinitely due to High Court stay on a petition by several persons claiming to be owners of the land.

The auctions of government lands by HUDA have pushed up the real estate prices on the outskirts of the city to astronomical rates beyond the reach of middle-class and even upper class families. Only the super rich can afford such inflated prices. It is reported that the State Government has handed over 150 properties spread over 1,560 acres of prime land to HUDA for auctioning in a phased manner. HUDA hopes to mobilize Rs.10,000 crore from these auctions to finance its ongoing and new projects such as flyovers, outer ring road, elevated flyover and roads.

Rejecting the criticisms by all Opposition Parties and friendly allies, the Chief Minister has justified the auction of government lands on the ground that this practice has been followed by the previous Telugu Desam regime in 1997, 1998 and 2002 when HUDA took up auctions of lands allotted by the Government to raise funds for Necklace road, flyovers, construction of commercial complexes, NTR gardens, etc. Some of the lands and sites were auctioned to riase finances for National and Afro- Asian Games and improvements to parks.

Dr. Reddy also claimed that the Government has been auctioning its lands to prevent land grabbing by unscrupulous elements. He has cited a public interest petition in the High Court which alleged that lands worth Rs.50,000 crore were grabbed by influential persons in Rangareddy district alone. Hyderabad and Rangareddy district authorities have filed 747 cases covering 4,457 acres against land grabbers. The question that arises here is that the Hon'ble Chief Minister has given the details of lands which have been allotted. But Madam Speaker, what about the 10,000 acres of wakf land that has been grabbed by the Government ? What about the compensation ? Whether it is the Telugu Desam Government or the Congress Government, both have been neglecting the real records and the real ownership of the land. Imagine as to the worth of these lands in and around the Hyderabad city. It would come to thousands of crores of rupees.

The Chief Minister has said that HUDA is auctioning lands because a colossal amount of Rs.5,500 crore is required for construction of Outer Ring Road, Express High way, Elevated Corridor and new commercial complexes. Madam Speaker, I do not want to repeat as to what has been said. But my question to the Hon'ble Minister is that what about the second phase of Ring Road ? How the Government is planning to complete that ? I request the Hon'ble Minister to clarify the same when he stands up to reply. Even while pushing up the real estate prices to unprecedented levels, the State Government is also engaged in allotting huge chunks of its lands to industries, Information Technology Companies, Special Economic Zones, etc. at nominal rates.

The previous Telugu Desam Government had allotted hundreds and thousands of acres of Government lands to private parties at throwaway prices. The present Government has appointed a two member Committee to examine the legality of allotment of 850 acres of land worth Rs. 5,000 crore to IMG Bharata at Gachibowli and Shamshabad by the previous regime at a laughable price of Rs.50,000/- per acre. Madam Speaker, when the Congress Government took over, everyday we used to have questions about the land allotment. Ministers' Committee was constituted to find out as to what irregularities had happened with regard to land allotments in the previous TDP regime. I was listening to my Hon'ble friend, Sri N. Kiran Kumar Reddy mentioning about IMG Bharatha. Does he mean that allotment to IMG Bharatha was wrong and the rest of the allotments were right ? Madam Speaker, I want to come on record and say that the

precious lands of Telangana region have been given away at throw away prices and the people, the self proclaimed champions of Telangana who are raising a hue and cry for Telangana were never bothered about the precious lands going away from the region of Telangana. Where is this amount being spent? Almost, an amount of Rs. 4,000 crores was generated by HUDA in this 2 1/2 years. Out of that, an amount of Rs.750 crores they say would be used for this Outer Ring Road and the rest of the money I believe, if am right, I read in the newspaper which says that the money has been transferred for the implementation of the Irrigation Projects. I may be clarified and corrected in this regard, if I am wrong. The money of the Telangana region should have been spent for Telangana region. But that was not being done.

On the other hand, I would like to say that in Hyderabad city, under Rajiv Gruha Kalpa, housing activity was taken up. But not even a single house was given. The previous Government had issued thousands of pattas. But the land was not given. We also do not have lands for taking up construction of housing schemes. But the State Government has lands to allot to the Multi Nationals. We do not have lands to give pattas to the SCs., STs., BCs. and Minorities. But we have lands to give to Multi National Companies. It is like a poor is becoming more poorer and the rich is becoming more richer in the State of Andhra Pradesh. Nobody is thinking about the poor person. Not even a single house has been constructed in the Old City. They say that land is not available.

మ.2.20

The last issue I would like to touch upon is the land acquisition. The State Government is acquiring thousands of acres of land at dead-cheap rates from farmers and other land owners in Rangareddy and other adjoining districts for Outer Ring Road, Musi River Conservation Project and other infrastructure projects, Special Economic Zones, IT and Hardware Parks and other private ventures.

It is an undeniable fact that there is lot of heartburn among all farmes and other land owners whose lands have been acquired for the Outer Ring Road project, other road widening works and infrastructure projects and private industrial ventures. The farmers and other land owners who are forced to part with their lands to the Government are the real losers.

The Government agencies as well as big landholders and real estate firms are the real beneficiaries of the spurt in land prices. In many cases, the Government has been allotting the lands to private business ventures at rates much lower than the prevailing market rates and waiving the registration charges also, thereby putting the state exchequer to huge loss.

The Chief Minister has recently announced that officials have been asked to work out a better compensation package for farmers and other land owners who stand to lose their lands for these projects. The Government has also decided to set up a Cabinet Sub Committee to propose the modalities for tackling land acquisition and compensation issues in a transparent manner. I also request that not only the effected people of Rangareddy District but also the effected people at Shamshabad should also be accommodated in that compensation package because they have lost their precious lands, specially, for the appraoch road which has recently come up for the International Air Port, lot of people have lost their precious lands. I hope the Government would consider and include those people at Shamshabad who have lost their lands in that Special Package.

It is obvious that it is not only the Congress government which is guilty of allotting some prime lands to so called industrial ventures for a song. The previous Telugu

Desam regime was equally guilty of such actions during its nine year rule. In this backdrop, the Congress government must come out clean on the issue of land allotments during the last 27 months. Similarly, there is a need to go into the land allotments by the previous regime to ferret out cases like IMG Bharatha whereby the State exchequer was deprived of revenues of thousands of crores of rupees from the land transactions.

A survey should be conducted and all the findings of the survey should be placed in front of the political parties so that a real Compensation Package could be given.

I, therefore, demand that a House Committee be constituted to go into all the land allotments, land auctions, land acquisition and alienation of evacuee properties since September 1, 1995 to till date and the State Government must initiate steps to recover the market value of lands from the beneficiaries.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇప్పటివరకు చాలామంది గౌరవ సభ్యులు రింగు రోడ్డు గురించి మాట్లాడారు. ఔటర్ రింగ్ రోడ్డు ఎంత ముఖ్యమో, ఎవాక్యూస్ ప్రాపర్టీ కూడా అంతే ముఖ్యమని నా అభిప్రాయం . ఆ కాందిశీకుల భూముల గురించి ఇప్పుడు మిత్రులు అక్బరుద్దీన్ ఒవైసీగారు కూడా మాట్లాడారు. అక్బరుద్దీన్ ఒవైసీగారు ఒక విషయం గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ 1995వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఎప్పుడైతే అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తున చేశామో, అప్పుడే హైదరాబాదుకు గుర్తింపు వచ్చింది. అప్పటినుంచి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎక్కువ గుర్తించాము. ఆ విధంగా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు గానీ, హైటక్ సిటీగానీ, బయోటెక్నాలజీ పార్క్ గానీ ఇక్కడకు వచ్చాయి. ప్రధాన మంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత అమెరికా వెళ్లినపుడు ఇండియాలోని నగరాలలో Hyderabad is the best city అన్నారు. ఆ రోజు మేము చేసిన అభివృద్ధియే తప్ప మరొకటి కాదు. ఆ విషయం కూడా మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. ఈ రోజు ఈ ప్రభుత్వం భూములు కేటాయిస్తున్న విషయంలో తెలుగుదేశం పార్టీగా మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఎలా పడితే అలా ఇస్తున్నారు కాబట్టి ఆ విషయాలను మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఇకపోతే, ఔటర్ రింగ్ రోడ్డు ప్రపోజల్ మేము కూడా చేశాము కానీ, అప్పుడు ఎక్కడా ఇటువంటి కాంట్రవర్సీ రాలేదు. ఈరోజు కాంట్రవర్సీ ఎందుకు వచ్చిందని మీరు కూడా ఆలోచించాలి. ముఖ్యంగా ఈ రోజు ఎవాక్యూస్ ప్రాపర్టీ గురించి ఈ సభలో ఉన్నవారు, రాష్ట్ర ప్రజానీకం అందరూ వినాలి. ఎందుకంటే ఎవాక్యూస్ ప్రాపర్టీ కేటాయింపు ఎలా జరిగింది? దీనికి ఎవరెవరు బాధ్యులు? ఈ ఆస్తులను ఏమాత్రం మనం ప్రొటెక్ట్ చేయగలిగామో ఒకసారి ఆలోచించాలి. ఈ ప్రాపర్టీలు రెండు వున్నాయి. ఒకటి కాందిశీకుల భూమి. దీనిని రెవిన్యూ కార్యదర్శి కొందరు కాందిశీకులని చెప్పుకొనేవారికి అలాట్ చేశారు. అదొక ఎత్తైతే రెండవది దానికి ప్రక్కనున్న భూమే. ఈ ల్యాండ్‌ను కొంత మంది పెద్దఎత్తున ప్లాన్‌చేసి డీనోటిఫికేషన్ చేపించారు. ఎంత దారుణంగా చేశారో ఆ డీటైల్స్ అన్ని పెడుతున్నాను. నేను కాంగ్రెస్ పార్టీలో ఉండే పెద్దలను కోరుతున్నాను. అందరినీ అనను గానీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు అంటున్నారు ఇదంతా కావాలనే చాలా దారుణంగా చేస్తున్నారని అన్నారు. ఇకపోతే కోకాపేట భూములు వేలంవేశారు. అలా వేసిన వేలంలో ఎకరా 15 కోట్ల రూపాయలు ధర పలికింది. భూమి మొత్తం 15 కోట్ల రూపాయలు పలకలేదు. కొన్ని పదమూడు, పద్నాలుగు కోట్ల రూపాయలు పలికింది. అలా చూస్తే పుప్పాల గూడలోని మొత్తం 500 ఎకరాలకు కోకాపేట భూముల ధరలతో పోల్చితే మొత్తం ఇంచుమించు 7500 కోట్ల రూపాయలు విలువ చేస్తుంది. ఇది నేను

మాత్రమే చెప్పడంకాదు. మీ ప్రభుత్వమే వేలం వేసింది హుడా ద్వారా. అది ఎలా జరిగిందో క్రానలాజికల్‌గా చెబుతాను. ఏవిధంగా ఆ భూములను ప్రొటెక్ట్ చేసుకోవాలో ఈ సభలో ఉన్న వారందరూ ఆలోచించాలని తెలియజేస్తున్నాను. ఆ భూమి ధర పదిహేను కోట్ల రూపాయలు లేకపోయినా పన్నెండు, పదమూడు కోట్ల రూపాయలు వచ్చినా సుమారుగా 7000 కోట్ల రూపాయలు అవుతుంది. ఆ రకంగా మనం ఆలోచిస్తే దానికంటె ఇంకా ఇవతల ఉన్న పుప్పాలగూడ లో ఇంకా ఎక్కువ విలువ ఉన్న ప్రాపర్టీ అనే సంగతి ఇంకా క్లియర్‌గా అర్థమవుతుంది. అధ్యక్షా, ఈరోజు పుప్పాలగూడలోని కాందిశీకుల భూముల విషయంలో రెవిన్యూ కార్యదర్శి రోశయ్యగారు పర్మిషన్ ఇచ్చిన విషయం మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ భూములు భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి 1980లో ట్రాన్స్‌ఫర్ చేస్తూ చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చారు. ఇది నేను తెచ్చినది కాదు, మీరు కోర్టుకు వేసిన అఫిడవిట్ లోనిది. ఆ అఫిడవిట్‌లో ఈ విధంగా ఉంది. The properties would therefore be managed and disposed of by the State Government who would pay to the Government of India 15% of the reserve price/market value and assessed in 1953 or 15% of the value realized as a result of the disposal of these properties as the case may be. The balance amount would be retained by the State Government. అంటే భారత ప్రభుత్వం ఈ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించినపుడు చాలా స్పష్టంగా చెప్పారు. ఆ ఉత్తర్వు 24.5.1980వ తేదీన వచ్చింది. ఒకవేళ ఈ ఆస్తులను అమ్మినచో, ఆ మొత్తంలో పదిహేను శాతం భారత ప్రభుత్వానికి అందజేసి, మిగిలిన 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఉంచుకోవచ్చును. ఆ విధంగా రూల్ నంబరు 11 చూస్తే

మ . 2.30

అడ్మినిస్ట్రేటివ్ గైడ్‌లైన్స్ వున్నాయి. అంతే కాకుండా మరొక పక్క the properties mentioned above should be deemed to have been completely transferred to the State Government of Andhra Pradesh w.e.f. 1-6-1980. అది కూడా చాలా స్పష్టంగా ఎప్పటి నుండి మీకు ట్రాన్స్‌ఫర్ చేశారో చెప్పారు. ఇవన్నీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి మీకు సంక్రమించాయని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మీరు ఎవరైతే మలానీ అనే వ్యక్తికి యిచ్చారో , ఆ డిటెయిల్స్‌కు సంబంధించి చాలా ల్యాండ్ యిచ్చాము అని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లారిఫై చేసింది. ఈ విధంగా వున్నప్పుడు , ఆబ్జెక్టివ్స్ అండ్ రీజన్స్ చూస్తే, in view of the above, the concerned State Government therefore, recommended to repeal the above Acts. Consequently, after consulting the State Governments, the Central Government constituted a Core group on 7-2-2002, to examine the proposal to repeal the aforesaid Act. The said Core Group in March, 2003, recommended to repeal the aforesaid Act and Rules made thereunder. The Central Government decided to accept the recommendations of the concerned State Governments and the Core Group, to repeal the Act. అంటే యిది మీకు వ్రాసింది శివరాజ్ పాటిల్ వచ్చాక వ్రాశారు. చాలా స్పష్టంగా ' కోర్ కమిటీ వేశాము. కోర్ కమిటీ, యాక్ట్ రిపీల్ చేయడానికి అనుమతించారు. స్టేట్ గవర్నమెంట్‌కు వ్రాశాము. మీరు ఒప్పుకుంటే యాక్ట్ రిపీల్ చేసి ఈ ప్రాపర్టీస్ మటుకు ట్రాన్స్‌ఫర్ చేస్తాము' అన్నారు. అంటే రాష్ట్ర ప్రభుత్వానికి సర్వ హక్కులు వున్నాయని చెప్పడానికి నేను ఈ ప్రయత్నం చేస్తున్నాను. మనకు సర్వ హక్కులు వుంటే ఈ ప్రాపర్టీ విషయంలో ఎట్లా డీల్ చేశాము? ఇది 500 ఎకరాల భూమి . హైటెక్ సిటీ పక్కన , యిన్‌ఫోసిస్ పక్కన, ఐయస్‌బి పక్కన, మైక్రోసాఫ్ట్ తరువాత, కోకాపేట వస్తుంది. కొందరు వ్యక్తులు ఎలా మ్యానిపులేట్ చేశారు? ఎవరి ప్రమేయం లేకుండా ఇంత పెద్ద ఎత్తున ఎలా రికార్డులు తారుమారు చేశారు? ఇది ఆలోచించవలసిన అవసరం వుంది. పాకిస్థాన్ రెఫ్యూజీస్ యిక్కడికి వచ్చినప్పుడు ప్రాపర్టీ ఎలాట్ చేస్తున్నాము. ఇక్కడి నుండి వెళ్లిపోతే వదలి వెళ్లిన ప్రాపర్టీస్ ఎడ్జస్ట్

చేస్తున్నాము. 1952 నుండి ఈ భూములను పేదవారు కల్టివేట్ చేస్తున్నారు. అడంగల్, 10- 1 కల్టివేషన్ డిటెయిల్స్ వారి అధీనంలో వున్నాయి. అనేకసార్లు వారు కరస్పాండెన్స్ చేసినప్పుడు వారి అధీనంలో వుందని, కలెక్టర్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు స్పష్టంగా ఒప్పుకున్నారు. ఆ విధంగా రికార్డ్స్ ఎస్టాబ్లిష్ అయినాయి, సాక్ష్యాధారాలు వున్నాయి. సాక్ష్యాధారాలు వున్నప్పుడు ఏ విధంగా ప్రాపర్టీ కాపాడాలనేది ఆలోచించవలసిన అవసరం వుంది. కానీ ఈ ప్రాపర్టీని కాపాడడానికి మీరు ప్రయత్నం చేయలేదు. నా దగ్గర చాలావరకు డాక్యుమెంట్స్ వున్నాయి. రైతుల కల్టివేషన్ పర్టిక్యులర్స్, డిటెయిల్స్ వున్నాయి. ఏ రైతు ఎక్కడ కల్టివేట్ చేస్తున్నాడో, ఎప్పటి నుండి చేస్తున్నాడో ఆ డిటెయిల్స్ వున్నాయి. అదే మాదిరిగా మరొక పక్క యిదే ప్రాపర్టీని 1999లో రిజిస్ట్రేషన్ చేయవద్దని కొంత ప్రాపర్టీని బ్యాన్ చేశారు. రిజిస్ట్రేషన్ చేయకుండా ప్రొహిబిటరీ బుక్ పెట్టాము. ఇటువంటి ప్రభుత్వ ఆస్థులు రిజిస్ట్రేషన్ అవుతున్నందున ప్రాపర్టీ రిజిస్టర్ కాకుండా వుండాలని రెవిన్యూ డిపార్ట్‌మెంట్ యివన్నీ తయారు చేసి కాపీ రిజిస్ట్రార్ ఆఫీసుకు పంపడం జరిగింది. దాన్ని ఎవరు చేశారో, ఎట్లా చేశారో డిటెయిల్స్ మీ ముందు పెడతాను, ఆలోచించండని కోరుతున్నాను. ~~ఈరోజు ఈ~~ వ్యవహారం చూసినప్పుడు చాలా పకడ్బందీగా జరిగింది. నేను ఎందుకు అంటున్నానంటే ఎపిఐఐసికి మీరు నోటీసులు యిచ్చారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పెడతాము. దానికి ల్యాండ్ కావాలి అని ల్యాండ్ యాక్విజిషన్ కోసం నోటీసు యిచ్చారు. 1950 నుండి అక్కడ రైతులు వ్యవసాయం చేస్తున్నారు. అలాంటప్పుడు దాన్ని ఏవిధంగా చేయాలో ఆలోచించాలి. మలానీ అనే రెఫ్యూజీకి యివ్వాలని ప్లాన్ చేశారు. మూడు పక్కలా పెద్ద ముఠా తయారై ముగ్గురిని మేనేజ్ చేస్తున్నారు. ఆయన దగ్గర నుండి ఒక్కొక్క ఎకరం భూమి రు. 3 లక్షల 50 వేల నుండి రు. 10 లక్షలకు, రు. 15 లక్షలకు కొన్నారు. మరొక పక్క మలానీ దగ్గర ఎకరానికి రు. 25 లక్షలు యిచ్చిన కొన్నారు. ఇవన్నీ కొన్న తరువాత ఎపిఐఐసికి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కొరకు భూమి కావాలని చెప్పి ల్యాండ్ యాక్విజిషన్ నోటీస్ యిచ్చారు. తరువాత దాన్ని విత్‌డ్రా చేశారు. విత్‌డ్రా చేసిన తరువాత పకడ్బందీగా మలానీ ప్రాపర్టీస్ విషయంలో రోశయ్య ఆర్డర్స్ యిచ్చారు. చాలా పకడ్బందీగా హైదరాబాద్‌లోని ఒక కంపెనీ కొన్న రిసీట్స్ వున్నాయి. ఏదో వూరికే మీ పైన ఎదురు దాడి చేయాలని చెప్పడం లేదు. విత్ డాక్యుమెంటరీ ఎవిడెన్స్ మీ ముందు పెడుతున్నాను. దాన్ని ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాను. అధ్యక్షా ఎపిఐఐసికి 2.12.2005లో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కోసం ల్యాండ్ కావాలని నోటీసు యిచ్చారు.

శ్రీ కె. రోశయ్య: మీరు చెప్పేది రెవిన్యూ సెక్రటరీ డి.సి. రోశయ్య అంటే సవ్యంగా పోతుంది. ' ముగ్గురు కలిశారు, కుట్రపన్నారు, రోశయ్య ' అంటే నన్ను లెక్కవేస్తారు.ఒకే పేరుతో యిద్దరం వున్నందున క్లియర్‌గా పేరు చెప్పండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: రోశయ్య గారి లాగా అందరూ వుండి రియాక్ట్ అవుతే ల్యాండ్‌ను తప్పకుండా ప్రొటెక్ట్ చేసుకుంటామనే నమ్మకం నాకు వుంది. ' నన్ను ఎందుకు అసోసియేట్ చేస్తారు' అంటూ వారి మాదిరిగా ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి అదే జాగ్రత్తలో వుంటే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుంది. దీన్ని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రెవిన్యూ సెక్రటరీ పేరు, ఫైనాన్స్ మినిస్టర్ పేరు ఒకటే కావడం వల్ల , ఫైనాన్స్ మినిస్టర్ రెస్పాండ్ అయి క్లారిఫై చేశారని, యితరులు రెస్పాండ్ కాలేదని అన్నారు. అంటే మేము రెస్పాండ్ కాము అని మీరు అనుకుంటున్నారా? జవాబు చెప్పే అవకాశం మాకు వస్తుంది. మీరు చెప్పవలసింది మీరు చెప్పండి. చాలా సావధానంగా మీకున్న అనుమానాలను తొలగించే

ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. సమాధానం వినేదాకా మీరు ఆగాలి. ఎవరికీ ఎట్రిబ్యూట్ చేసే ప్రయత్నం మీరు చేయవద్దు. ఈ కేసులో మమ్మల్ని ఎట్రిబ్యూట్ చేస్తే ఇంతకుముందు యిచ్చిన జడ్జిమెంట్‌లో మీకు వర్తిస్తుందనేది ఆలోచించాలి. ఈ జడ్జిమెంట్ ప్రభుత్వం యిచ్చింది కాదు. జడ్జిమెంట్ ముఖ్యమంత్రి తీసుకున్నది కాదు. రెవిన్యూ మినిష్టర్ తీసుకున్నది కాదు. జ్యుడిషియల్ పవర్‌తో ఛీఫ్ సెటిల్‌మెంట్ కమిషనర్ తీసుకున్న నిర్ణయం యిది. తరువాత సమాధానం ఎలాగూ చెబుతాము.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: మీరు సమాధానం ఏవిధంగా చెబుతారో నాకు తెలియదు. ఏవిధంగా నీళ్లు నమిలారో ప్రజానీకానికి బాగా తెలుసు. మీరు నీళ్లు నమిలి ' నాకు తెలిసింది చెబుతాను' అనే పరిస్థితికి వచ్చారు. అవన్నీ దాటి వుండవచ్చు కానీ మీరు మీ కాన్షస్‌తో ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి నవ్వులు )

ఇక్కడ అన్ని పార్టీల వారము యునానిమస్‌గా చెప్పాము. ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి అవకతవకలు జరిగాయని అందరూ సాక్ష్యాధారాలతో చెప్పారు. మేము బయట ఆందోళన చేస్తున్నాము. ముఖ్యమంత్రికి, యిక్కడున్న కొంతమందికి చీమ కుట్టినట్లు కూడా లేదు. దాన్నిబట్టే ఎంత యిన్‌సెన్సిటివ్‌గా అయినారో తెలుస్తోంది. మీరు నవ్వవచ్చు, మమ్మల్ని ఎగతాళి చేయవచ్చు, గేలి చేయవచ్చు, కానీ మీరు బయట ప్రజలకు సమాధానం చెప్పవలసి వుంటుంది. మీరు సమాధానం చెప్పగలుగుతే చాలా సంతోషపడతాను. చాలా స్పష్టంగా రైతుల దగ్గర ఎగ్రిమెంట్ చేసుకున్నారు. లక్షలలో డబ్బు పే చేశారు. అదే మాదిరిగా చెక్ పేమెంట్ చేశారు. మలానీ దగ్గర ఎగ్రిమెంట్ చేసుకున్నారు. ప్రభుత్వం నుండి దీనిపైన కోర్టుకు పోయారు. మీరు కోర్టుకు పోయే మునుపు అర్జునరావు తప్పు చేశారు అన్నప్పుడు ఎసిబి ఎంక్వయిరీ, విజిలెన్స్ చేసే పొజిషన్ నుండి తప్పించాము.

మ2.40

(గౌ.సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఈ ఇష్యూ వస్తూనే మేమందరం కూడా రియాక్ట్ అయ్యాము. రియాక్ట్ అయిన తరువాత ఇప్పుడు ఈ ప్రాపర్టీస్‌ను కాపాడవలసిన బాధ్యత మీ పైన ఉంది. యాక్ట్‌లో చాలా స్పష్టంగా ఉంది. ఎప్పుడైనా ఈ ల్యాండ్స్ ఇవ్వవలసిన అవసరం లేదు. అవసరమైతే కొంత కాంపన్‌సేషన్ ఇవ్వవచ్చు. అది కూడా అప్పుడు ఇవ్వకపోతే. ఎన్ని సంవత్సరాలైంది అధ్యక్షా? మనకు స్వాతంత్ర్యం వచ్చి దగ్గర దగ్గర 60 సంవత్సరాలైంది. చనిపోయిన రెఫ్యూజీస్ విషయమైతే, వెంటనే ఆయన చనిపోక ముందే అప్లికేషన్ పెట్టుక్కోవాలి. చనిపోక ముందు 120 రోజుల ముందు పెట్టుకోవాలి. 80లోనే యాక్ట్ పోయింది. 80 నుండి ఇప్పుడు 2006 అంటే 26 సంవత్సరాలు తరువాత ఈ రోజు ధైర్యం చేసి ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ రోజున 200 ఎకరాలు. అంటే ఎకరం పది కోట్ల రూ.లు వేసుకున్నా దగ్గర దగ్గర మూడు వేల కోట్ల రూ.ల విలువ చేసే ప్రాపర్టీ అది. అంత విలువెన ప్రాపర్టీని మీరు కాపాడే విధానం చూస్తే చాలా దారుణంగా ఉంది. అది మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఇది చేసిన తరువాత ఆయన మాట్లాడుతున్నాడు --ధర్మాన్ని రక్షించాను అని మాట్లాడుతున్నాడు. మీరు ధర్మాన్ని రక్షించినా, మీరు మాత్రం ఏమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. కళ్లు చెదిరే కార్యదక్షత. ఎంత డిటర్‌మైన్డ్‌గా చేశారంటే ఎక్కడికక్కడ పకడ్బందీగా ఇదంతా చేశారు. ముఖ్యమంత్రిగారి పేషీ నుండి ఎన్నికల రిజల్ట్సు ముందు ఇది వీరికే తెలిసినట్లుగా, ఇమ్మిడియేట్‌గా రియాక్ట్ అయినట్లుగా కూడా ఇచ్చారు. తరువాత అదే రోజు డి.సి. రోశయ్యగారు నా మీద ఒక స్టేట్‌మెంట్ ఇస్తూ, ఈ ముఖ్యమంత్రిగారి యొక్క అడ్వయిజర్ ఒకాయన అన్ని ప్రెస్సులకు ఫోన్లు చేసి ఆనందపడిపోతూ, అపోజిషన్ పార్టీ లీడర్‌పైన పెద్ద

మసాలా ఇస్తున్నారు చూడండని మీ ఆఫీసు కోఆర్డినేట్ చేసింది అంటే మీ ఆఫీసు, డి.సి. రోశయ్యగారు కలిసి చేశారని అనుకోకుండా ఇంకేమి అనుకోవాలి? అవన్నీ కూడా మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అందరూ కలిసి, అక్కడ ముఖ్యమంత్రిగారి పేషీ స్వయంగా మానిటర్ చేసింది.

మిస్టర్ స్పీకర్ : పూర్తి చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఒక విషయం మీకు చెప్పాలి. ఇక్కడ మూడు ఇష్యూస్ ఉన్నాయి. మొన్న ఎవాక్యూస్ ప్రాపర్టీస్ మీద ప్రశ్న వేస్తే, దీంట్లో కలుపుతామన్నారు. కలిపారు. పుప్పాలగూడ ఇష్యూ వస్తే, దానిని కూడా ఇందులో తీసుకోమన్నాము. అది కూడా తీసుకున్నారు. మూడవది, అవుటర్ రింగు రోడ్డు ఇష్యూ. ఈ మూడు ఇష్యూలు ఉన్నాయి కాబట్టి, దయచేసి కొంత టైమ్ ఇవ్వండి. నేను ఫ్యాక్ట్స్ చెపుతున్నాను. చెప్పనీయండి.

ఇదే మంత్రిగారు ప్రెస్ కాన్ఫరెన్స్ పెడితే, విలేఖరులు ప్రశ్నలు వేస్తే, సమధానం చెప్పలేక నాకు తెలిసిందే అడగండి అని నీళ్లు నమిలారు. మీరు సమాధానం చెప్పలేకుండా ఉన్నారు. మీరు ఏ విధంగా ప్రొటెక్టు చేశారో, మీ రెవిన్యూ డిపార్టుమెంట్ ఏ విధంగా పనిచేసిందో నేను సాక్ష్యాధారాలతో మీ ముందు పెడతాను. ప్రజలే డిసైడ్ చేస్తారు. మీరు, నేను కాదు. అదే మాదిరిగా ఈ రోజు చూస్తే, పుప్పాలగూడలో ఒక పార్ట్ 200 ఎకరాలు, మరో పార్ట్ 300 ఎకరాలు. ఈ 300 ఎకరాలకు సంబంధించి ఇంతవరకు అసలు విషయం బయటకు రాలేదు. అన్ని పార్టీల వారు వినాలి. ఎంత దారుణంగా ఉందో చూడండి. జి.ఓ.నంబరు 1092, 6-6-2005వ తేదీన ఇచ్చారు. ఆ జి.ఓ. ప్రకారం 9-11-99లో జి.ఓ. నంబరు 786 ఇచ్చి ఆ గవర్నమెంట్‌లో ఈ ల్యాండ్స్ అన్నింటిని ప్రొహిబిట్ చేశాము. ప్రొహిబిట్ చేసిన తరువాత వీళ్లు 560 జి.ఓ. ఇష్యూ చేసి, వీరు కూడా ఆగష్టు 1వ తేదీ, 2005వ తేదీన చాలా క్లియర్‌గా ప్రొహిబిట్ చేశారు. ఆ విధంగా ప్రొహిబిట్ చేసిన ల్యాండ్‌ను ఈ రోజు చూస్తే రంగారెడ్డి జిల్లా కలెక్టరుగారు 29-10-05లో ఒక లెటర్ వ్రాశారు. ఆ లెటర్ ప్రకారం జి.ఓ. నంబరు 1961 మీరు ఇష్యూ చేశారు. దానిని చూస్తే, ఒక పార్షియల్ మాడిఫికేషన్ ఇస్తూ, హుడా, ఎపిఐఐసి, ఎపిహెచ్‌బి, ఎక్స్ సర్వీస్‌మెన్, ఫ్రీడమ్ ఫైటర్స్ వీరందరూ కూడా అడుగుతున్నారు కాబట్టి అంతకు ముందు ఉన్న బ్యాన్‌ను డీనోటిఫై చేస్తూ ఒక ఆర్డర్ ఇష్యూ చేశారు. మీరు ఇక్కడ క్లియర్‌గా అర్థం చేసుకోవాలి. మీరు జి.ఓ. చూస్తే, 786 ను, అదే మాదిరిగా 1092 జి.ఓ. ఈ రెండింటి ప్రకారం కొన్ని డిపార్టుమెంట్స్‌కు మాత్రమే ఎంగ్జంప్షన్ ఇవ్వాలని కలెక్టరు ఒక లెటర్ వ్రాశారని వీళ్లు ఇది చేశారు. దాని ప్రకారం నేను చెప్పిన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఎపిఐఐసిలు అని ఇందులో కొన్ని రిఫరెన్స్‌లు ఇచ్చారు. ఆ రెఫరెన్సులు ఏమిటంటే, 44,47,16,16 ఎ, 53,56,53 ఏ సిఎల్ ఆర్ ఆర్డర్స్ అని ఇచ్చారు. సిఎల్‌ఆర్ ఆర్డర్స్ అని ఇస్తే, మా జనార్ధనరెడ్డిగారు ఒక లెటర్ వ్రాశారు. లెటర్ వ్రాస్తే, సిఎల్‌ఆర్‌గారు అన్నారు నేను ఎప్పుడూ గవర్నమెంట్‌కు లెటర్ వ్రాయలేదు, ఇది నా లెటర్ కాదు అని ఆయన కలెక్టరుకు లెటర్ వ్రాశారు. కలెక్టరుగారు నేరుగా గవర్నమెంట్‌కు పంపిస్తూ, ఈ ఆరు రిఫరెన్సులను కోట్ చేస్తూ పంపించారు. దాంట్లో ఏముందుంటే ఇవన్నీ కూడా పెట్టారు. అయితే ఈ రోజు చూస్తే, 807 గెజిట్ ఇచ్చారు. జి.ఓ. 1961 ఇచ్చారు. ఇందులో చూస్తే చాలా స్పష్టంగా ఉంది మీరు డీనోటిఫై చేశారు. డీనోటిఫై చేసినపుడు కొన్ని డిపార్టుమెంట్లు పెట్టారు. కొన్ని ఇండివిడ్యుయల్ డిపార్టుమెంట్లు పెట్టారు. ఆ విధంగా ఇండివిడ్యుయల్ డిపార్టుమెంట్స్ పెట్టినపుడు నా దగ్గర డాక్యుమెంట్స్ ఉన్నాయి. ఆ డాక్యుమెంట్స్‌లో ఏదయితే ఈ 300 ఎకరాలు ఉందో, దానిని ఎవరు అడిగారు అనే చెప్పలేదు. రీజన్స్ లేవు. రీజన్స్ లేకుండా 300 ఎకరాలు మీరు డీనోటిఫై చేశారు. అంతకు

మునుపు ఏదయితే రిజిస్ట్రేషన్ బ్యాన్ చేశారో, దానిని లిఫ్ట్ చేశారు. ఎందుకు లిప్టు చేశారని అడుగుతున్నాను. అదే మాదిరిగా అధ్యక్షా, సిసిఎల్ఏకు జనార్ధనరెడ్డిగారు లెటర్ ఇచ్చిన తరువాత, ఆ లెటర్ చూసిన తరువాత కమీషనర్ కలెక్టరుకు ఒక లెటర్ వ్రాస్తూ అడిగారు ఎందుకు ఇది జరిగిందని. అడిగితే, వారు ఇచ్చిన రిప్లయ్ చూస్తే చాలా తమాషాగా రిప్లయ్ ఇచ్చారు. రిప్లయ్‌లో వారు చెప్పిన విషయం చాలా ముఖ్యమయింది. గవర్నమెంట్ ఎట్లా పనిచేస్తున్నదో తెలుస్తుంది. జనార్ధనరెడ్డిగారు వ్రాసిన లెటర్‌లో ఏమని ఉందంటే the Collector Ranga Reddy district in the reference 3rd cited has clarified that in the de-notification proposal submitted by the Government, vide reference 2nd cited, the allotment Orders of Regional Settlement Commissioner Bombay were erroneously written as CLR Orders No.-------- (so on so) and that the name may be read as Regional Settlement Commissioner Order No. (so on so). ఏమిటంటే అధ్యక్షా, వీళ్లు పెట్టింది సిఎల్ఆర్ ఆర్డర్ అని పెట్టారు. ఎప్పుడైతే సిఎల్ఆర్ లెటర్ వ్రాశారో దానిని తప్పుగానో ఏదో చేశామనే పద్ధతిలో వ్రాసుకుని వచ్చారు. లెటర్‌లో erroneously అని వ్రాశారు. దానికి డిక్షనరీలో ఇచ్చిన అర్థాలు 'wrongly', 'mistakenly', 'inaccurately'. ఆ విధంగా మీరు ఇచ్చిన ఆర్డర్ చూస్తే చాలా దారుణంగా ఇచ్చారు. ఇందులో కూడా కలెక్టరుగారు ఆరు జి.ఓ.ల రిఫరెన్సులు ఇచ్చారు. హైదరాబాద్ 16 ఏ, హైదరాబాద్ 53, హైదరాబాద్ 53 ఏ, 16 ఏ, 44,47. ఇందులో మూడు జి.ఓ.లు మాత్రమే ఉన్నాయి. మూడు జి.ఓ.ల రిఫరెన్సులు లేవు. మీ జాయింట్ కలెక్టర్ కన్‌ఫర్మ్ చేశారు. కన్‌ఫర్మ్ చేసినపుడు చాలా స్పష్టంగా ఉంది. Kind attention is invited to the reference cited. It is submitted that the proposals for de-notification were sent to the Government vide reference dt.29-10-2005 for issue of notification, de-notifying the prohibition imposed on Registration of certain evacuated property land situated at Puppalaguda in Rajendranagar Mandal of Ranga Reddy district based on the proposals of the Mandal Revenue Officer, Ranga Reddy. Accordingly, the Government have issued orders vide G.O. 1961 dt. 19-11-2005 lifting the prohibition for Registration under 20(A) of the Registration Act as opposed to public policy, also a copy of the same thing.... అని వ్రాస్తూ, వారు ఫైనల్‌గా చెప్పింది మూడు కాపీలు లేవు అని చాలా స్పష్టంగా it is submitted that the following references are made in the Reference E5........(so on so) dt.29-10-2005 in support of de-notification. Finally "Others" లేవు అని చాలా స్పష్టంగా చెప్పారు. నేను ఏమంటున్నాను అంటే ఏదయితే కలెక్టరు వ్రాసిన లెటర్‌లో ఆరు రెఫరెన్సులు ఇచ్చి, కలెక్టరు ఆఫీసులో, ఎం.ఆర్.ఓ. ఆఫీసులో ఎక్కడా లేకుండా మీరు ఫైలు డీల్ చేశారంటే, ఎంత దారుణమో ఆలోచించండి.

అధ్యక్షా, ఇక్కడ చూడండి. ఒక ఆర్డర్ ఇచ్చారు. గజిట్‌లో నోటిఫికేషన్ చేశారు. ఈ ఆర్డర్ చూస్తే, 1092, 6-6-2005. ఇందులో మొత్తం నేను చెప్పిన నంబర్లో ఉన్న భూములన్నీ గవర్నమెంట్ ల్యాండ్స్ అని చూపించారు. రెండవది 560 గజిట్, ఆగస్టు, 1వ తేది, 2005. ఇందులో కూడా నేను చెప్పిన నంబర్లన్నీ గవర్నమెంట్ ల్యాండ్స్‌గా చూపించారు. ఇది ఎప్పుడు అధ్యక్షా? ఆగస్టు 1వ తేది, 2005 అంటే తెలుగుదేశం ప్రభుత్వం కాదు. మీ గవర్నమెంట్‌లోనే.

మ .2.50

అదే మాదిరిగా నోట్ ఫైల్ . ఈ నోట్ ఫైల్ చూస్తే ఈ సబ్జెక్టు మీద రికమెండు చేసినవి మీ ఆఫీసర్సు తేది. 6-6-05 న రిఫర్ చేశారు. ఇందులో రీజన్సు ఏమీ పెట్టలేదు. మిగిలిన ల్యాండ్సు ఎపిఐఐసికి, హుడాకూ కావాలని పెట్టారే తప్ప నేను చెప్పిన ఈ 300 ఎకరాల గురించి ఎక్కడా మెన్షన్ చేయలేదు. నోటిఫికేషన్ మళ్లీ ఇష్యూ చేశారు. నవంబరు 26, 2005 న నెం. 807లో చాలా స్పష్టంగా సిఎల్ఆర్ ఆర్డరు సో అండ్ సో

అన్నారు. సిఎల్ఆర్ ఆర్డరు కరెస్పాడెన్సు లేదు. నేను ఎందుకు చెబుతున్నానంటే, ఇది ఏ విధంగా మ్యానిప్యులేట్ చేశారో, ఏ విధంగా ఫోర్జరీ చేసారో చెప్పడానికి. ఆర్డరు కాపీ లేకుండా మీరు సృష్టించారు. ఆ విధంగా సృష్టించి సిఎల్ఆర్ ఆర్డరు అని నోటిఫికేషన్ ఇస్తారు. ఆ విధంగా చేస్తూ ఏ రీజన్సులో చేశారో చెప్పరు. ఆ విధంగా 300 ఎకరాలు చాలా స్పష్టంగా వాటి సర్వే నెంబర్సు కూడా ఉన్నాయి. మొత్తం 593 సర్వే నంబరులో హుడాకు 293 ఎకరాలు ఇచ్చారు. 300 ఎకరాలు మీరు తీసుకున్నది చూస్తే రిఫరెన్సు లేకుండా చేశారు. నేనడుగుతున్నాను ఈ రోజు.

SRI GADE VENKATA REDDY (Baptla): Sir, Point of clarification.

MR. SPEAKER: He is completing. Gade Venkata Reddy garu, what is your clarification?

SRI GADE VENKATA REDDY: Mr. Speaker, Sir, he is referring to certain G.Os. పాత ముఖ్యమంత్రి గారు జిఓలు రిఫర్ చేస్తూ, నోటిఫికేషన్ ఇవ్వడానికి గల కారణాలు లేకుండా కలెక్టరు, ఎమ్ఆర్ఓ లు ఇచ్చారని అంటున్నారు. దీనిలో క్లియర్‌గా రాయడం జరిగింది. డీనోటిఫై చేయాలని ఆర్డరు స్పెసిఫిక్‌గా మెన్షన్ చేస్తూ without any justification ఆ నోటిఫికేషన్ ఇచ్చారని, He is misleading the House. That is the whole point. He mentioned the references made in issuing the G.Os. What is wrong in it? He is suppressing all the G.Os that he mentioned and the references made by the Board also. అది చెప్పకుండా ఊరికే మిస్‌లీడ్ చేశారని, బై పాస్ చేశారని చెప్పడం చాలా తప్పు సమాచారం . దానిని సరిదిద్దుకోవలసిన ఏ రిఫరెన్సు ఎప్పుడు ఆర్డర్సు ఇచ్చారో చెప్పమనండి. 1925 లో ఏమిచ్చారు? డీ నోటిఫై చేస్తూ ఆర్డర్సు ఇచ్చారు. He did not reveal those facts. He clearly mentioned 1925 Board orders. 1925 బోర్డు ఆర్డర్సు ప్రకారం డీ నోటిఫై చేయడానికి కండిషన్సు ఉన్నాయి. That they mentioned in the orders given by the Collector. What is wrong in it

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వెంకట రెడ్డి గారు లాయరు. నేను చెప్పినవి నా ఓన్ జిఓలు. గవర్నమెంటు జీవోలు చూపించాను. ఆ జీఓల కాపీల కథే చెబుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఏ జీవో ఇష్యూ చేసినా దానికి రిఫరెన్సులు ఉంటాయి. He must read the reference. On what basis the orders were issued? The G.O is issued on the basis of certain references. బోర్డు డిసైడ్ చేసిన కండిషన్సును దృష్టిలో ఉంచుకుని , డెసిషన్సు మెన్షన్ చేస్తూ కలెక్టరు రిపోర్టు రాశారు. దీనిలో తప్పు లేదు. రిఫరెన్సు కూడా చదువుకోవాలి. Vide reference so and so అని జీవోలో ఉంటుంది. జీవో క్లియర్‌గా ఉంది. 1925 బోర్డు ఆర్డర్సు ప్రకారం డీ నోటిఫై చేశారని ఉంటుంది. That he is not revealing out.

SRI N. CHANDRABABU NAIDU: Sir, I am coming to that. వెంకట రెడ్డి గారు ఒకటే అర్థం చేసుకోవాలి. ఆ రిఫరెన్సు కూడా నేను కోట్ చేస్తున్నాను. మా జనార్థన రెడ్డి గారు ఇన్ఫర్మేషన్ యాక్టు కింద సిఎల్ఆర్ కి లెటర్ పెట్టారు. సిఎల్ఆర్ ఇచ్చిన రిప్లై CLR. Reference of Nagam Janardhan Reddy, MLA, Nagarkurnool Constituency, Mahabubnagar District dated 15.7.2006 1999 లో ఈ ల్యాండ్సు అన్నీ ప్రొహిబిటరీ ఆర్డరులో పెట్టాం. మీరు కూడా రీయిన్ఫోర్స్ చేస్తూ మళ్లీ ప్రొహిబిటర్ ఆర్డర్సులో గవర్నమెంటు ల్యాండ్సు అని మీరు నోటిఫై చేశారు. తర్వాత మీరే గవర్నమెంటు

ల్యాండు కాదని డీ నోటిఫై చేశారు. 300 ఎకరాలు ఏమి అవసరం వచ్చింది? మీ వద్ద రిఫరెన్సులు కొన్ని లేవు. లేకపోయినా కావాలని సిఎల్ఆర్ ఆర్డరు కింద నోటిఫై చేశారు. సిఎల్ఆర్ కరెక్టు చేయమన్నారు. ఎరోనియస్లీ చేశామని మీ వాళ్లే ఒప్పుకునే పరిస్థితి ఉంది. దీని వెనుక పెద్ద గూడుపుఠాణీ జరిగింది. ఈ రోజు 300 ఎకరాలు ఎకరం రూ. 15 కోట్లు చూసుకున్నా రూ. 4,500 కోట్లు విలువ చేసే ఆస్తి. హైదరాబాదులో ఎందుకిలా వచ్చింది? ఈ రోజు హైదరాబాదులో పెద్ద ఎత్తున భూ కుంభకోణాలు జరుగుతున్నాయి. ఒక విషయం గుర్తుంచుకోవాలి. బోఫోర్సు రూ. 65-66 కోట్లు అయితే, తాజ్ కారిడార్ అంతకంటే తక్కువ. వాటితో కంపేరిజన్ లేదు. ఈ రోజు నేను చెప్పిన రెండు విషయాలు మాత్రం రూ. 7,500 కోట్లు విలువ చేసే ఆస్తులు. ఆ విధంగా ఇచ్చారు. ప్రభుత్వానికి ఒక విషయం మనవి చేస్తున్నాను. మీరు తప్పు చేశారు. మీరు గవర్నమెంటు భూమిని ప్రొటెక్టు చేయాలి. ఈ ఆస్తిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎవాక్యుయేటెడ్ ప్రాపర్టీ కింద మనకు ట్రాన్స్ఫర్ చేశారు. ఆ ఆస్తిని కాపాడకుండా రాత్రికి రాత్రే ఈ ఆస్తులను కొట్టేయాలని కావాలనే ఆర్డర్సు ఇచ్చారు. నేనడుగుతున్నాను. పేద వాళ్ల బ్రతుకులు అలాగే ఉంటే వీళ్లకు ఆనందం . ఈ జీవోలు ఎందుకు ఇష్యూ చేశారో సమాధానం చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారికి ఉంది. మంత్రి గారికీ ఉంది. గవర్నమెంటుకు ఉంది. తప్పకుండా చెప్పండి. మిమ్మల్ని ఈజీగా వదలి పెట్టము. తర్వాత మాట్లాడతాము.

ఇంకో ప్రక్క చూస్తే ఔటర్ రింగు రోడ్డు. దీనిలో మొత్తం అన్ని గ్రామాలూ తిరిగాను. ప్రజలతో మాట్లాడాను. నేనే కాదు అన్ని పార్టీల వారూ ఉన్నారు. మేమందరమూ వెళ్లాము. ధర్నాలు చేశాము. అన్ని పార్టీలూ ధర్నాలు చేసి కొన్ని వందల మంది అరెస్టయ్యారు. ప్రజల సమస్య సీరియస్గా ఉంటే ఇక్కడ ప్రభుత్వం మాత్రం చాలా ఈజీగా తీసుకుంటోంది. ఇప్పుడే చెప్పారు. ఈ రోజు ఔటర్ రింగ్ రోడ్డు కన్సీవ్ చేసింది మేమేనని అన్నారు. అది వాస్తవం కాదు. హైదరాబాదులో ఇన్ఫ్రాస్ట్రక్చర్లో భాగంగా ఔటర్ రింగు రోడ్డు కావాలని అనుకున్నాము. ఈరోజు ఔటర్ రింగు రోడ్డు కాదు అది వంకర టింకరగా అయిపోయింది. వాళ్ల ఇష్టం వచ్చినట్లు మార్చారు. చాలా దారుణం .

కోకాపేట ల్యాండు మీద ఒక ఆర్టికల్ వచ్చింది. వీళ్లే గోల్డు మైన్స్ ఆక్షన్ వేస్తామని అన్నారు. ఎకరం రూ. 15 కోట్లకు పోయింది. హైదరాబాదు భూములు గోల్డు మైన్సుగా వాళ్లకు తయారైంది. ఇంకా ఎక్కువగా తయారయ్యే పరిస్థితి ఉంది. ఈ గోల్డు మైన్సు తవ్వడంలో పోటీ పడుతున్నారు. నేను సాక్ష్యాధారాలతో మీ ముందు పెడుతున్నాను. ఔటర్ రింగు రోడ్డులో 3-4 రకాల అవకతవకలు జరిగాయి. ఒక రకం చూస్తే నోటిఫికేషను ఇష్యూ చేయడం. ఎపిఐఐసితో ఒక ప్రక్క, ఇంకో ప్రక్క అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ. ఇద్దరూ నోటిఫికేషన్సు ఇష్యూ చేస్తారు. చేయగానే కాంగ్రెసు నాయకులు అక్కడకు వెడతారు. ఇప్పుడు నేను పేర్లు చెప్పడం లేదు. అప్రొప్రియేట్ టైంలో పేర్లు బయటకు వస్తాయి. అంత ఈజీగా వదలి పెట్టే ప్రసక్తి లేదు. అవి కూడా వస్తాయి. ఈ నాయకులు అక్కడకు పోవడం, వాళ్లను బెదిరించడం, నోటిఫికేషనులో ఎట్లాపోయింది, అట్లా రాదు, కాబట్టి ఆ ల్యాండు మాకు ఇచ్చేయండని కారు చౌకగా ల్యాండు కొనేయడం . ఒకసారి ల్యాండు కొన్నాక ఆ నోటిఫికేషను మార్చేయడం. చాలా దారుణం .

( సభ్యులు శ్రీ గాదె వెంకట రెడ్డి నుంచి అభ్యంతరాలు )

అధ్యక్షా, అందరూ ఇన్వాల్వ్ అయ్యారని నేను చెప్పడం లేదు. కొంతమంది ఇన్వాల్వ్ అయ్యారు. ఇన్వాల్వ్ అయిన వారు షేక్ అయితే, మీరు కూడా ఆ మాదిరిగా ఇన్వాల్వ్ అయితే నాకు తెలియదు. ఒకటే గుర్తు పెట్టుకోవాలి. సాక్ష్యాధారాలు డాక్యుమెంటరీ ఎవిడెన్సుతో మాట్లాడుతున్నాను.

మ . 3 .00

మీరు సాక్ష్యాధారాలు ఉంటే చెప్పి చేయండి . నిజం నిప్పులాంటిది . అది ఉన్నపుడు ఎవరూ తప్పించుకోలేరు . అది గుర్తుపెట్టుకోవాలి . ఈ రోజు రంగారెడ్డి జిల్లా మొత్తం పేద రైతాంగం ఎంతో ఆర్తితో ఎదురుచూస్తున్నారు . మా భూమి వాళ్లు కొట్టివేశారు . నేను ఒకటే విషయం చెబుతున్నాను . మీరు చెప్పండి . ఎక్కడయినా అభివృద్ధి జరిగితే, ఆ అభివృద్ధి ఫలాలు ఎవరికి వెళ్లాలి . , స్థానికంగా ఉండే ప్రజలకు వెళ్లాలి . అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే, ఆ ఏరియాలో భూమి విలువ పెరుగుతుంది . ఉపాధి అవకాశాలు వస్తాయి . భూమి అమ్ముకునే అవకాశం అక్కడ ఉండే ప్రజలకు రావాలి తప్ప బయట నుండి వెళ్లి గద్దలలాగా తన్నుకుని పోతుంటే ఆ ప్రజలకు ఎంత బాధ ఉంటుందో ఒకసారి ఆలోచించాలి . ఇక్కడ ఒక నోటీసు ఇవ్వడంలో కోకాపేటకు చెందిన చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను . సర్వే నెం . 108, 17 . 3 . 2005 లో అంతకు ముందు నోటిఫికేషన్ ఇచ్చారు . అక్కడకు వెళ్లి జంగయ్య అనే అతనిని అడిగారు . జంగయ్య అనే అతను స్వయంగా మాకు చెప్పారు . అందరికీ చెప్పారు . అతను భయపడి భూమి అమ్మివేశారు . ఎకరానికి రు 4 లక్షలు ఇచ్చారు . ఇచ్చిన తరువాత నోటిఫికేషన్ పక్కకు పోయింది . ఆ ల్యాండ్ ఆక్షన్ చేస్తే రు . 15 కోట్లకు పోయింది . మరి రు . 4 లక్షలు ఆయనకు ఇచ్చి కొనుక్కున్నారు . రు 15 కోట్లకు ఆక్షన్ పోయింది . ఆ రైతుకు ఎంత మనో వేదన ఉంటుందో ఆలోచించండి . ఆయన ఎక్స్ సర్వీస్‌మ్యాన్ . ఇంకొకవైపు చూస్తే రెండవ రకం . ఆ డీటెయిల్స్ మొత్తం నా దగ్గర ఉన్నాయి . ముఖ్యమైన నాయకులు ఇన్‌వాల్వ్ అయ్యారు కాంట్రాక్టుకు ఇచ్చారు . మొబిలైజేషన్ ఆఫ్ ఎడ్వాన్స్ ఇచ్చారు . ఆ డబ్బులు తెచ్చి ఇక్కడ ఇన్వెస్ట్ చేసి ప్రాసెస్ చేశారు . బ్రహ్మాండమైన లాభం . మొబిలైజేషన్ ఆఫ్ ఎడ్వాన్స్ వూరికే వచ్చింది . రు 10 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే రు 10 కోట్లు రాత్రికి రాత్రి ఒక్కసారే కోటీశ్వరులు ఐపోవాలనే డబ్బుల పిచ్చి తప్ప ఇంకొకటి కనిపించడంలేదు . అంత దారుణం జరుగుతున్నది . రెండవ రకం ఒక రింగ్‌రోడ్‌కు నోటిఫికేషన్ ఇస్తారు . అక్కడ ఆటోమ్యాటిక్‌గా పెద్ద పెద్ద నాయకులు వస్తారు, వాళ్ల భూమి పోతుంది . భూమి పోతూనే ఏ విధంగా కాపాడుకోవాలో ఇమీడియట్‌గా నోటిఫికేషన్ మారిపోతుంది . ఆ విధంగా మీరు రింగ్‌రోడ్ నోటిఫికేషన్ నెం 371/74/2005, తేదీ 13 . 4 . 2005 న , రెండవ నోటిఫికేషన్ నెం. 373/74/2005, తేదీ 8 . 7 . 2005న ఇచ్చారు . మూడవ నోటిఫికేషన్ నెం 1106/2005, తేదీ 13 . 2 . 2005 రీ మిరిడియన్ ప్రాపర్టీ ఉంటే దానిని కాపాడడానికి , సెలబ్రిటీ క్లబ్ ఉంటే దానిని కాపాడుకోవాలని, డబ్బులు ఉండేవారి ఆస్థులు కాపాడడానికి, పేదవారిని దగాచేశారో ఇది ఒక ఉదాహరణ మాత్రమే . ఆ వ్యక్తులు ఎవరో ముఖ్యమంత్రిగారికి తెలుసు . రహస్యం కాదు . ఇవన్నీ వాస్తవాలు . ఇంకొపకవైపు మూడవ రకం రింగ్‌రోడ్ వస్తుందని గ్రామాలలో ఎలైన్‌మెంట్ మార్కింగ్ అవుతున్నపుడు అధికారపార్టీ నాయకులు ముందుకు వచ్చి దానిని మార్చాలని అనుకుంటారు . వాళ్లభూమి పోకూడదు, వాళ్ల భూమికి దగ్గరగా రావాలి . ఇవన్నీ కన్సిడరేషన్‌లో పెట్టుకుని రింగ్‌రోడ్ పోతుంది . అందువలన వంకర టింకరగా తయారయే పరిస్థితి వచ్చింది . కొల్లూ రు దగ్గర రామచంద్రాపురంలో 21 . 4 . 2005 లో నోటిఫికేషన్ చేశారు . ఆ గ్రామంలో 64 ఎకరాల భూమి పోతుంది . ఎంత దారుణమంటే ఒకావిడ భూమి పోతుందని వచ్చి బాధపడితే ఈ నాయకులు భూమి ఎలాగూ పోతుందని, గవర్నమెంట్ ఇస్తే రు . 2

లక్షలు ఇస్తుంది, నేను రు 4, 5 లక్షలు ఇస్తాను అంటే ఆమె అమాయకంగా భూమి అమ్మివేసింది . మెన్న తరువాత ఆ నోటిఫికేషన్ అవతలకు వెళ్లింది . ఇటువైపు 1 ఎకరం, అటువైపు 4 ఎకరాలు పోయింది . 64 ఎకరాలు ఒరిజినల్ ఎలైన్‌మెంట్‌లో పోతే ఇప్పుడు 135 ఎకరాలు పోతున్నది . ఇంత దారుణంగా ఒక మనిషిని దగాచేసి మనుషులను లూటీచేసే పరిస్థితి ఉంటే పేదప్రజలు ఎంత బాధ పడతారో మానవత్వం ఉన్న మనందరం ఆలోచించాలి . ఈ ఔటర్ రింగ్‌రోడ్ గురించి మరికొన్ని విషయాలు మీ దృష్టికి తేవాలి . 18 . 99 కిలోమీటర్లతో ఇది గచ్చిబౌలిలో ప్రారంభం కాబడి నేషనల్ హైవే శంషాబాద్ వద్ద కలుస్తుంది . మార్చింది ఎవరి భూములు ఉన్నాయో ఇక్కడ వున్న అందరికీ తెలుసు, నేను చెప్పక్కరలేదు . రేపయినా ఎస్టాబ్లిష్ అవుతుంది . దానిని 19 . 44 కు తెచ్చారు . వాళ్లు యాజిటేషన్ చేశారు, దానిపై విజిలెన్స్ కమీషన్ ఒక రిపోర్టు వస్తే వీళ్లంతా కలిపి టెక్నికల్ కమిటీ క్రింద హుడా డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టెక్నికల్ మేనేజరు జాతీరు రహదారుల సంస్థ వీళ్లంతా వెళ్లి ఎంక్వయిరీ చేశారు . అక్కడ వాస్తవంగా 18 . 99కు బదులు 19 . 44గా మారిందని నేషనల్ హైవే అథారిటీ ఒక ఫైడింగ్ ఇచ్చిందంటే ఎంత దారుణంగా మార్చారో ఒకసారి అర్థం చేసుకోవాలి . మీకు ఈ ఆస్థులు గొలుసు పెట్టి కొలిచే వాడయినా ఒక్క గొలుసు పక్కకు తిప్పితే కోట్ల రూపాయలు తారుమారు అవుతాయి, అంత టెంప్టేషన్ ఉండే ప్రాపర్టీస్ అవి .

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ , కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను రంగారెడ్డి జిల్లాలో ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని గ్రామాలు తిరిగాను . మొట్టమొదట కోకాపేట వెళితే అక్కడ దళితుల భూమి, కొంత టౌన్‌షిప్ కోసం నోటిఫికేషన్ ఇచ్చారు . కొంత ఆక్షన్ చేశారు . చాలా దారుణం . అక్కడ ఆ భూమి పోయింది, ఈ భూమి పోయింది, ఆ విధంగా చాలా అన్యాయం జరిగింది . రెండవది, ఇంకొకవైపు చూస్తే కోకాపేట అవుటర్ రింగ్‌రోడ్ జరిపారు, దానివలన ఎవరికయితే ఈ ఆస్థులు ఉండాలో వాళ్లకు లేకుండా పోగొట్టుకునే పరిస్థితి వచ్చి, మిగిలిన వారికి పెద్దఎత్తున లాభం వచ్చే పరిస్థితి ఉంది . అక్కడ వారు 100 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటున్నారు . సర్వే నెం . 100, 109, 116, 140, 147, 177 మొత్తం 140 ఎకరాల భూమి . కూలి పని చేసుకుంటూ ఏదో కొంత ఆదాయం వస్తుంది అనుకుంటే మొత్తం ఆక్షన్ ద్వారా ప్రాపర్టీ లాక్కుంటే దళితులు ఏ రకంగా ఫీల్ అవుతారో ఒక రోజయినా మీరు ఆలోచించారా ? అదేవిధంగా పుప్పాల గూడలో పెద్దల కోసం నాలుగు పర్యాయాలు మార్చారు . వట్టి నాగుల పల్లిలో కూడా అదే రకంగా మార్చి, రు 2 కోట్లు 1 ఎకరా ఉంటే, రు . 10 లక్షలు, రు . 15 లక్షలు ఇస్తామని అంటే ఏ విధంగా ఉంటుందో మీరే ఆలోచించాలి . మంచిరేవులలో కూడా ఇదొక పెద్ద వ్యాపారంగా మారింది . ఇదే విధంగా కొంత మంది వెళ్లడం, నోటిఫికేషన్ వస్తున్నది , నువ్వు అమ్మితే, మేము కాపాడుకుంటాము, లేకపోతే నీ పొలం పోతుంది, మీకేమీ రాదని చెబితే మొత్తం అమ్ముకున్నారు . కిషన్ గూడలో గవర్నమెంట్ ఇచ్చేది రు 200 లు గజం వచ్చి రు . 10 వేలు ఉంది . రైతుల మాట్లాడినప్పుడు ఒక మాట చెప్పారు . రెండు ఎకరాలు నాకుంది, మీరు ఇచ్చేది రు 6 లక్షలు లేకపోతే రు . 7 లక్షలు ఇస్తే, ఈ గ్రామంలో ఇండ్ల జాగా కొనాలంటే రు . 30, 40 లక్షలు అవుతుంది . ఇంటిస్థలం కొనలేని పరిస్థితిలో , నిన్నటి వరకు రెండు ఎకరాలు వ్యవసాయం చేశాము, ఈ రోజు అనాథను అవుతున్నాను, ఏమిచేయాలో అర్థం కావడంలేదనే పరిస్థితి వచ్చారు . ఇంకా ప్యాథటిక్ కండిషన్ ఒక గ్రామంలో ఇండ్లు పోతున్నాయి అంటే ఎంతన్నా పోనీ 250 గజాలు ఇస్తామని

అంటున్నారు . లేకపోతే అది కూడా లేదని అంటున్నారు . కొంత మంది బాధపడుతున్నారు మా ఇల్లుపోతుంది, మీరు ఇచ్చే డబ్బులతో ఏమీ రాదు, నేను ఎక్కడకు పోవాలి, ఇన్ని సంవత్సరాలు ఈ వూర్లో ఉండి ఉన్న ఇల్లు పోగొట్టుకుని ల్యాండ్‌లెస్ పూర్ లాగా ఇల్లు కూడా లేని పేదవాడిగా ఏ విధంగా బ్రతకాలి అన్నప్పుడు ఎంత హార్ట్ బర్నింగ్ ఉంటుందో ఆలోచించాలి . తాళ్లగూడ లో ఆ విధంగా చేశారు . కొత్వాలలో కూడా రింగ్‌రోడ్ కోసం తీసుకుని మొత్తం పోయింది . మంకాల గ్రామానికి వెళ్లాము, ఆ గ్రామంలో అందరూ వెనుకబడిన వారు వంద సంవత్సరాల నుండి ఉన్నారు . నాలుగుసార్లు రింగ్‌రోడ్ మార్చారు .

మ.3.10

ఇక్కడ నేను ఎవరి పేర్లూ చెప్పడం లేదు. అప్రాప్రియేట్ టైమ్‌లో అన్ని పేర్లూ బయటకు వస్తాయి. ఇదంతా రాజకీయ నాయకులు, శాసన సభ్యులు, ఎం.పి.లు, మినిస్టర్లు, కేంద్ర మంత్రులూ, సలహాదార్లూ, వీరందరూ కలసి వారి వారి ల్యాండ్స్ కాపాడుకోవడం కోసం ఈ రకమైన పరిస్థితికి వచ్చారు.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : దేవేందర్ గౌడ్ గారు మాట్లాడేటపుడు ఔటర్ రింగ్ రోడ్ ఎలైన్‌మెంట్‌ను 115 సార్లు మార్చారని అన్నారు, ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ 4 సార్లు మార్చారని అంటున్నారు. ఏది కరెక్టో చెప్పమనండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, చాలా తెలివిగా మాట్లాడుతున్నారు. ఊర్లో 4 సార్లు మార్చారు, ఔటర్ రింగ్ రోడ్ ఎలైన్‌మెంట్‌ను 115 సార్లు మార్చారు. అందువల్ల రెండూ కరెక్టే. ఆ మాత్రం సబ్జక్ట్ కూడా వారికి తెలియకపోతే వారిని ఎవరూ ఏమీ చేయలేరు. ఒకాయన తన భూమికి దగ్గరగా రావాలనుకుంటాడు, ఇంకొకాయనకు తన భూమి పోకుండా వుండాలి. మీకేమీ అవసరం లేదు, పేదవారి భూమి పోతే మీకు బాధ లేదు. మీ భూమి మాత్రం పోగొట్టుకోకూడదు. మీకు త్రో అవే ప్రైస్‌లో భూమి వచ్చెయ్యాలి. మీరు మాత్రం రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావాలి. కాని పేద వారిని మాత్రం నిలువు దోపిడీ చేయాలనే ఆలోచనకు పోతున్నారు.

ఈ భూముల వ్యవహారం అధికారులకు, కాంగ్రెస్ పార్టీ వారికీ ఒక కాసుల పంటగా, బంగారు గనిగా ఏ విధంగా పనిచేస్తోందంటే అర్బన్ డెవలప్‌మెంట్‌లో పని చేసే ఒక సెక్రటరీ గారిని చూస్తే, ఎన్ని కోట్లో, ఎన్ని ఎకరాలో దిక్కు తెలియకుండా వుంది. ఆయన బాగోతాలు కూడా చాలా వున్నాయి. ఒక్కొక్కరి బాగోతాలు అప్రాప్రియేట్ టైమ్‌లో మీ ముందర పెడతాను. ఆదిబట్ల గ్రామంలో 1996-97 సంవత్సరంలో, 650 మంది బి.సి., ఎస్.సి., ఎస్‌టి వర్గాల వారికి 350 ఎకరాల భూమి ఇచ్చారు. వారు డి.కె.టి. పట్టా క్రింద వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ రోజు వారు ఆ భూమిని తీసేసుకుని, డి.కె.టి. పట్టాకు ఒక్క పైసా కూడా ఇవ్వవలసిన అవసరం లేదు కాబట్టి మేము ఇవ్వము అని చెప్పారంటే అది ఎంత దారుణమో ఆలోచించమని కోరుతున్నాను.

గతంలో శంషాబాదు ఎయిర్‌పోర్ట్ వద్ద డి.కె.టి. పట్టా భూములు కలిగి వున్న వారికి, వారి భూములను తీసుకున్నపుడు కంపెన్సేషన్ ఇచ్చాము. పట్టా లేకపోయినా, వారి పొసెషన్‌లో భూములు వుంటే వాటిని తీసుకుని

డబ్బులు ఇవ్వడం జరిగింది. సుమారు 5000 ఎకరాలు శంషాబాద్‌లో మేము అక్వైర్ చేసినపుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసాము. రామన్నగూడ గ్రామంలో 900 ఎకరాలు హార్డ్‌వేర్ పార్క్ కోసం కావాలని అన్నారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

మీకు పేదవారు ఎందుకు కనిపిస్తారు, మీకు తమాషా అయిపోయింది. హౌజ్‌లో మెజారిటీ వుందని మీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. ఈ రోజు రామన్నగూడాలో హార్డ్‌వేర్ పార్క్ కోసం 900 ఎకరాలు కావాలని పేదవారికి చెందిన 300 ఎకరాలు తీసుకున్నారు. ఆ ప్రక్కనే 18 ఎకరాల భూమి వుంది. నోటిఫికేషన్ ఇచ్చి, మీ వాళ్లు వున్నారని మళ్లీ ఆ నోటిఫికేషన్‌ను డిలీట్ చేసి, పేదవారి ఆస్థులను మాత్రం అక్వైర్ చేయాలనుకుంటున్నారు. ఎంత బాధాకరమైన పరిస్థితి అంటే, అదే ఊర్లో 300 ఎకరాల ప్రభుత్వ భూమి వుంది. అది తీసుకోకుండా పేద వారి భూమినే తీసుకోవడానికి ముందుకు వచ్చారు అంటే ఇంత కంటే దారుణం మరొకటి వుండదు. మా ప్రక్కనే గవర్నమెంట్ ల్యాండ్ వుంది. నేను రోడ్డు కోసం ల్యాండ్ ఇస్తాను, నాకు గవర్నమెంట్ ల్యాండ్ ఇవ్వండని అంటే ఇవ్వరు. నా భూమి పోతోంది కాబట్టి భూమికి భూమి ఇవ్వండని అంటే, మేము ఇవ్వము అనే పరిస్థితి వుంటే అది ఎంత బాధాకరమో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

బియ్యం గురించి వారు మాట్లాడుతున్నారు అధ్యక్షా, ఈ రోజు పేపర్లలో కూడా మీరు చూసారు. 24 వేగన్ల బియ్యాన్ని స్మగ్లింగ్‌లో అమ్ముకునే పరిస్థితికి వెళుతున్నారంటే ఎక్కడికి పోతున్నారో చూడండి. ముఖ్యమంత్రిగారు ఒక కొత్త థియరీ గురించి చెప్పారు. అదే ' సాట్యురేషన్ థియరీ ' కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి డబ్బులు సంపాదించుకోవడంలో సాట్యురేషన్‌కు చేరిపోయారు. భారత దేశం మొత్తం మీద ఇంత పెద్దఎత్తున జరిగిన కుంభకోణం ఎక్కడా జరగలేదు. పేద రైతుల భూముల గురించి చెప్పారు. నేను ఆ విషయం గురించి చెబుతున్నాను.

అధ్యక్షా, రామన్నగూడా గ్రామంలో భూదానం క్రింద 1970 లో 300 ఎకరాల భూమిని సర్వే నెం.282, 653, 655 లలో ఇస్తే, వాటిని కొంతమందికి పంపిణీ చేసి పట్టాలు ఇస్తే, ఆ పట్టాలను ఇప్పుడు వీరు క్యాన్సిల్ చేసి, ఆ భూమిని ఆక్యుపై చేసుకున్నారు. పేద వారికిచ్చిన పట్టా భూమిని మళ్లీ వెనక్కి తీసుకోవడమంత దారుణం ఎక్కడా వుండదు. గోపన్నపల్లిలో ట్రైబల్ ల్యాండ్ వుంది. అక్కడ హార్డ్‌వేర్ పార్క్ వస్తుందని మొత్తం 350 ఎంకరాల విలువ చేసే భూమిని గిరిజనుల నుంచి ల్యాండ్ అక్విజిషన్‌కు తీసుకుంటున్నారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధంగా కొన్ని హక్కులు వున్నాయి. ఆ హక్కులను కూడా హరించే పరిస్థితికి మన నాయకులు వస్తున్నారు.

మీకు ఆ భూమి తీసుకోవడం తప్పనిసరి అయినపుడు భూమికి భూమి ఇవ్వండి. ప్రజలు, తాము కోల్పోతున్న భూమికి సమానంగా వేరేచోట భూమిని అడుగుతున్నపుడు మీరు ఎందుకు ముందుకు రారు ? మీ దగ్గర భూములు వున్నాయి. భూమికి భూమి కావాలంటే మీకెందుకు బాధ ? పేపర్లలో కూడా వచ్చాయి. '' రైతుల భూమి ఎందుకు '' రాష్ట్రంలో అందరి భూములు అమ్మితే, ఆ డబ్బుతో అమెరికా కంటే ఎక్కువగా అభివృద్ధి చెందవచ్చు. '' '' పేదల భూములంటే ప్రభుత్వానికి చాలా చులకన అయిపోయింది. '' '' ఇక్కడ పంటలు పండించడానికి మేము చాలా కష్టపడ్డాము. ఆ నీటితోనే సాగు చేసాము. చూడండి, నా వేళ్ల మీద ఇప్పటికీ కొడవలి గాట్లు వున్నాయి. అటు మా ఆరోగ్యం దెబ్బ తింది, ఇటు ఆర్థికంగానూ నష్టపోయాము. మా

ఆస్థులు పోతే మేము ఎట్లా ఏ విధంగా బ్రతకాలి ? '' నరసింహా రెడ్డి అనే కాంగ్రెస్ పార్టీకి చెందిన రైతే బాధ పడే పరిస్థితికి వచ్చారంటే మనం అర్ధం చేసుకోవాలి, పరిస్థితి ఎంత దారుణంగా వుందో ?

మీరు మూసీ రివర్ బ్యూటిఫికేషన్ ప్రాజక్ట్ అన్నారు. దానికి మీ దగ్గర వుంటే గవర్నమెంట్ ల్యాండ్ ఇవ్వండి. అంతే కాని, ప్రైవేటు ల్యాండ్ అక్వైర్ చేసి అందులో బ్యూటిఫికేషన్చేస్తామంటే, ఆ బ్యూటిఫికేషన్ ఎవరికి కావాలని అడుగుతున్నాను. మీరు రాష్ట్రంలో వుండే అన్ని గవర్నమెంట్ భూములూ అమ్మండి, డవలప్ చేయండి. మీరు ఏ ప్రాజక్ట్కైనా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కైనా ప్రజల భూములు తీసుకున్నపుడు, వారికి సరియైన కంపెన్సేషన్ పే చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. ఒక ప్రాజక్ట్ కట్టినపుడు, ఆ ప్రాజక్ట్ వల్ల బెనిఫిట్ అయ్యేవారు ఎంత ఆనందంగా వుంటారో, దానివల్ల నష్టపోయేవారూ అంత ఆనందంగా వుంటేనే మన ప్రాజక్ట్ సక్సెస్ అవుతుంది తప్ప, పేదవారి భూములను మాత్రమే తీసేసుకుంటామంటే ఆ ప్రాజక్ట్ సక్సెస్ కాదని ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారూ గ్రహించాలి. ఆ విధంగా తీసుకోవడం కరెక్ట్ కూడా కాదు.

మ.3.20

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఈరోజు మూడు ఉదాహరణలు చెబుతాను. భయపెట్టి అమ్మించారు. భూసేకరణ జరుపుతామని హుడావారు మూడు సార్లు నోటీసులు ఇచ్చింది. అతి తక్కువ ధరకు లభిస్తుందని కొందరు నన్ను భయపెట్టించారు. దీనిలో నా భూమి ఎకరానికి రు.36 లక్షల చొప్పున అమ్మించాను. ఆ డబ్బుతో ఇల్లు కొనుక్కొని ఇప్పుడు రాళ్ల వ్యాపారం చేస్తున్నాని చెప్పడం జరిగింది.(పేపర్లో ఉన్నది చదివారు)

( అంతరాయం )

రు.20 లక్షలకు, రు.30 లక్షలకు భయపెట్టి ఈ రోజు దాదాపు రు.15 కోట్లకు అమ్ముకుంటున్నారంటే ఏ విధంగా ఉందో దీనినిబట్టి ఆలోచించాలి. అడ్మినిస్ట్రేషన్ అంటే ఒక పద్ధతి ఉండాలి. పద్ధతి లేకుండా విచ్చలవిడిగా రాష్ట్రంలో ఈ విధంగా జరుగుతోంది. ఈ రోజు అర్బన్ డెవలప్మెంట్ అథారిటి ఉంది. గుడ్డివానికి రాయి ఇచ్చినట్లుగా ఉంది ఏ ప్రక్కన వస్తారో తెలియదు. ఎవరిని కొడతారో తెలియదు. ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు అయింది. అర్బన్ డెవలప్మెంట్ అథారిటిని వేశారు. ఛైర్మన్ని వేశారు, కానీ సభ్యులను వేయకుండా వీరి మీద వదిలితే మొత్తం హైదరాబాద్ చుట్టూ ఎన్ని అవకతవకలు చేయాలో ఎంత దోపిడీ చేయాలో అంత దోపిడి చేస్తూ ఉంటే దానికి సంపూర్తి మద్ధతు ముఖ్యమంత్రి ఇచ్చే పరిస్థితి వస్తే ఎక్కడికి పోవాలి?

( అంతరాయం )

MR. SPEAKER : When a person cannot defend himself in the House, how can you make such allegations against him?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఈ రోజు కోర్ట్లో కూడా కేసులో ఏమీ తప్పు లేదని చెప్పినా ఎన్ని ఆరోపణలు చేయాలో చేయడం జరిగింది. ఈనాడు ఆరోపణలేకాకుండా సాక్షాత్తూ డాక్యుమెంటరీ ఎవిడెన్స్ చెబుతున్నది. నేను వ్యక్తుల పేర్లు చెప్పడం లేదు. కావాలని నా పేరు పదే పదే చెప్పినా రియాక్ట్ కాలేదు. ప్రభుత్వం వారి చేతుల్లో ఉంది. రెండున్నర సంవత్సరాలు అయింది. వారు ఏ చర్య అయినా తీసుకోవచ్చు. నేను ఎప్పుడూ అడ్డం రాలేదు. వారికి చేతనైనంత చర్య తీసుకోవచ్చు. ప్రభుత్వం స్థలాలను కాపాడుకుంటే

నేను ఎప్పుడూ అడ్డం వచ్చే పరిస్థితి లేదు. అదే నిపం పెట్టుకొని ఎదురుదాడులు చేసి ప్రతి రోజూ మా నోళ్లు మూయించాలని అనుకుంటే అది సాధ్యం కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు హైకోర్ట్ న్యాయమూర్తి వ్యక్తులు ఈ ల్యాండ్ గురించి అవుటర్ రింగ్‌రోడ్ గురించి చూసినప్పుడు అవుటర్ రింగ్‌రోడ్ మరికొన్ని మార్చడానికి గల సాంకేతిక కారణాలను ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేదు. అధికారాన్ని దుర్వినియోగం చేశారని అనిపిస్తోంది. అలైన్‌మెంట్‌ని సాంకేతిక అంశాలకు అనుగుణంగా మార్చినట్లు కనబడ డం లేదు. ఈమార్పులకు సంబ ంధించి అన్ని అంశాలను పరిగణనలో తీసుకొన్నట్లు లేదు. ఆరుగురు ఐఏఎస్ అధికారులు చెప్పారన్నది మాత్రం అది సరైన కారణం అనిపించడం లేదు. వారుంతా పెద్ద వారైనా వారంతా చెప్పేది సబబుగా భావించలేము. చాలా సబబుగా భావించలేమని చాలా స్పష్టంగా అప్పుడు హైకోర్ట్ చెప్పింది. ప్రాజెక్ట్ డైరెక్టర్ వేసిన కౌంటర్ సంతృప్తిగా లేదని కూడా కామెంట్ చేశారు. ఇది జరిగిన తరువాత ఈభూమి పోతుందని పెసరకాయల సత్తెమ్మఅనే ఆమె ముఖ్యమంత్రి దగ్గరకు వచ్చి, వేడుకున్నది, నిరాహారదీక్ష చేసింది, నిరాహారదీక్ష చేసి దిగులుతో చనిపోయింది. ఇక్కడ ఒక్క విషయం ఆలోచించాలి. ఒక బాధ ఉంది . హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా చుట్టుపక్కల చాలా తక్కువ ధర ఉంటే ఈ రోజు జరుగుతున్న అభివృద్ధి వల్ల ధరలు పెరిగాయి. తరువాత వారి జీవితాలు మారుతాయని ఆశించారు. ఒక ఊళ్లో రింగ్‌రోడ్ వస్తుందని అనుకొనే ఆ ఊళ్లో అన్నదమ్ములు ప్రక్కపక్కనే ఉన్నారు. ఈ లాటరీ ఎవరికి తగులుతుందోనని ఆశించారు. ఆ ఊళ్లో ఏమి జరుగుతుందో అనుకున్నారు. ఒకరికి భూమి పోతుంది, కనీసం హౌజ్ సైట్స్ కొందరు కొనలేకపోతున్నారు. ఇంకొకరికి భూమి ఉంది, ఆయనకు రు.50 లక్షలు, రు.1 కోటి వరకూ వస్తోంది. అదే గ్రామంలో అన్ని బాగుపడి, తమ్ముడు అనాథ అయ్యే పరిస్థితి ఈ విధంగా ఉంది. ఆ తమ్ముడు బికారి అయ్యే పరిస్థితి ఉంది చాలా దారుణంగా పరిస్థితి ఉంది.

( అంతరాయం )

అల్టిమేట్‌గా చాలా పెద్ద ఎత్తున ఈ కుంభకోణం జరిగింది. అలైన్‌మెంట్ మార్చాలంటే ప్రతీ మార్పుకు కారణం ఉంది. అది సాంకేతికంగా కాదు. ప్రభుత్వానికి డబ్బు కారణం కాదు. వయబిలిటి కాదు. ఎన్విరాన్‌మెంట్ కాదు. ముఖ్య కారణం రాజకీయ నాయకుల అత్యంత ఆశ. వారు మార్చుకోవాలని ఎక్కడికక్కడ ప్రజాధనాన్ని దోపిడి చేయాలన్న ఉద్దేశ్యంతో ఇది ఇలా చేశారు. అందుకు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజు అపోజిషన్ పార్టీస్ మాట్లాడడం లేదు. పేపర్లో వస్తున్నాయి. కోర్ట్‌లో మాట్లాడుతున్నాము. ప్రజలు స్పందిస్తున్నారు. మొత్తం రంగారెడ్డి జిల్లాలో ఉండే ప్రజానీకం ఎంతో బాధగా ఆవేదనతో వారంతా దిగులుపడ్డారు. ఎన్నో ఆర్టికల్స్ పత్రికలలో వచ్చాయి. ఇవన్నీ కూడా యువనేత సారధ్యంలో భూ గ్రహణం, శివార్లపై దండెత్తిన 10 ముఠాలు. మంత్రుల తెర వెనుక పాత్ర, మంత్రుల భూఫోర్స్, రాజధాని శివార్లలో స్థలాలు బడా బాబుల కోసం చౌక బేరం, సర్కారీ బ్రోకర్, ముందు స్వీకరణకు నోటిఫికేషన్, భయంతో రైతులు, అమ్మివేసిన అనంతరం ఉపసంహరణ ఉత్తర్వులు. ఐఐసి ఘనకార్యం. సర్కారీ వేలంవెర్రి, గండిపేటలో రూల్స్ అన్నీ వాయిలేట్ చేసి ఇష్టం వచ్చినట్లు చేయడం, బడాబాబుల భూములు, చట్టం పిల్లకూన, ఈ రైతు రాజ్యం త్వరలో పూజ్యం, బక్క రైతు నోటిముద్దపై వాలుతున్న సర్కారీ గద్దలు, రియల్ ఎస్టేటర్ల చేతికి హౌజింగ్ బోర్డ్ బడా బాబులు భూదాహం. ఇది ఏమిదాదాగిరి? గజం భూమి అంటే రు.9 , అమ్మితే రు.10,000. ఫైనల్‌గా తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మానవతా దృక్పధంతో ఆలోచించమంటున్నాము. పేదవారిని కాపాడమంటున్నాము. దళిత, బడుగువర్గాలకు న్యాయం చేయాలనీ, భూమికి భూమి ఇవ్వాలని అంటున్నాము. రింగ్‌రోడ్ కావాలి. దానిలో ఏ మాత్రం సందేహం లేదు. ఎలాంటి రింగ్‌రోడ్ కావాలో చెబుతాము. భూమికి భూమి, ఇంటికి ఇల్లు కావాలి. అది కూడా ఆ గ్రామంలోనే ఇప్పించాలి. హౌజ్ సైట్స్ డి.కె.టి పట్టాలకి కాంపెన్‌సేషన్ పే చేయాలి. వారు అనుభవిస్తూ ఉంటే వారికి ఇవ్వాలి. ఎండోమెంట్స్ భూముల్లో

ఉంటే వారికి కొంత ఆర్థిక సహాయం చేయాలి. ఏపిఐఐసి., హుడా నోటీలు ఇచ్చారు. ఎందుకు ఇచ్చారు? ఎందుకు నోటిఫికేషన్స్ విత్‌డ్రా చేశారు. వాస్తవాలను బయట పెట్టాలి. తమ వద్ద పెట్టమనండి, తమ వద్ద వాస్తవాలను చూద్దాము. నీతీ నిజాయితీతో చేసి ఉంటే పెట్టమనండి, మేము కూడా సాక్ష్యాలతో వస్తాము. డిసైడ్ చేద్దాము. కాకాపేటలో కొన్ని గ్రామాల్లో బెదిరించి ల్యాండ్ తీసుకున్నారు. బెదిరించి తీసుకున్నది తిరిగి వారికి ఇవ్వాలి. ఏ విధంగా ఇవ్వాలో చెబుతాము. అవసరమయితే చీటింగ్ కేస్‌లు పెడదాము. చీటింగ్ కేసులు పెట్టి ల్యాండ్ వారికి ఇవ్వవలసిన అవసరం ఉందరటే అది ఆలోచించాలి. ఈ రోజు అవుటర్ రింగ్‌రోడ్ ఏ విధంగా పోయింది, ఎన్ని సార్లు మార్చారు. ఏ కారణాలు వచ్చాయో, అక్కడ భూములు ఎవరికి పోయాయి? రెండవ, మూడవ అలైన్‌మెంట్ గురించి చెప్పమనండి. మొత్తం వివరాలు ఇవ్వాలి. ఈ రోజు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఎవరెవరు ఎక్కడ కొన్నారో, ఎవరి వల్ల మార్చారు, ఎవరు నీతిమంతులు, ఎవరు కావాలని అవినీతికి పాల్పడ్డారు, ఎవరు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు అన్నీ కూడా బయటకు రావాలి. ఈ రోజు పుప్పాలగూడలో 500 ఎకరాల భూమిని కాపాడాలి. వారు కోర్ట్‌కి వెళ్లామని అంటున్నారు. ఆ భూమిని కాపాడాలి.
మ.3.30

నేను చివరకు వచ్చాను. నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఆల్‌పార్టీ మీటింగ్‌ని మీరు కన్వీన్ చేయండి, ఫ్లోర్ లీడర్స్‌ని పిలిపించండి. ఆ భూములను ఏ విధంగా కాపాడుకొందామో, కాపాడు కొందాము. అది 500 ఎకరాల భూమి. రూ.7500కోట్ల ప్రాపర్టీ. అవసరమైతే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకు పోయి ఏ విధంగా ప్రొటెక్ట్ చేసుకొందామో, చేసుకొందాము. ప్రజలు అర్థం చేసుకొంటున్నారు. ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు పంతానికి పోవద్దు, ప్రిస్టేజీకి పోవద్దు. పేద వారు దగా పడ్డారు. వారికి అన్యాయం జరిగింది. మనం వారికి న్యాయం చేద్దాము. న్యాయం చేయాలంటే ఒకటే మార్గం. ఎవరైతే దౌర్జన్యం చేశారో, వారిని పనిష్ చేసి వారికి కాకుండా వీరికి వస్తే న్యాయం జరుగుతుంది. ఔటర్ రింగ్ రోడ్డు కావాలి. కానీ, ఈ రింగురోడ్డు వల్ల పేద ప్రజానీకం దగా పడడం మంచిది కాదు. మీరు అవినీతితో ముందుకు పోతే మంచిది కాదు. మేము అడిగిన డిమాండ్స్‌కి సమాధానం చెప్పండి. ఒక వేళ మీరు అలా రాకపోతే, ఈ రోజు శాసనసభ సమావేశాలు ముగిసిపోతున్నాయి, వెళ్లిపోతామని, మీరేం చేసుకొంటారో చేసుకోండని మీరు అనుకొంటే నేను ఒకటి చెపుతున్నాను. తెలుగుదేశం పార్టీ పేద వారి తరఫున ఉంటుంది. బడుగు, బలహీన వర్గాల వారి తరఫున ఉంటాము. వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాము. అవసరమైతే ప్రజా పోరాటం, రాజకీయ పోరాటం చేస్తాము. న్యాయపోరాటం చేసి న్యాయం జరిగే వరకు, ఎవరైతే దోషులు ఉన్నారో, దౌర్జన్యాలు చేశారో వారిని పనిష్ చేసే వరకు తెలుగుదేశం పార్టీ వారి తరఫున పోరాటం చేస్తుందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సభలో ఈ అంశంపై గౌరవ సభ్యులు ఎంతెంత సేపు మాట్లాడారో చెపుతాను. దేవేందర్ గౌడ్ గారు ఒక గంట 43 నిమిషాలు, కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఒక గంట 25 ని.లు, నోముల నర్సింహయ్య గారు 38 నిమిషాలు, చాడా వెంకటరెడ్డి గారు25 నిమిషాలు, జీవన్ రెడ్డి గారు 47 నిమిషాలు, కిషన్‌రెడ్డి గారు 25 నిమిషాలు అక్బరుద్దీన్ ఓవైసీ గారు 25నిమిషాలు, చంద్రబాబునాయుడు గారు ఒక గంట 5 నిమిషాల పాటు మాట్లాడారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు, కిరణ్‌కుమార్ రెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు, చాడా వెంకటరెడ్డి గారు, జీవన్ రెడ్డి గారు, కిషన్‌రెడ్డి గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, ప్రతిపక్షనాయకులు చంద్రబాబునాయుడు గారు అనేక సలహాలను, అభిప్రాయాలను చెప్పారు. ఈ చర్చంతా ప్రముఖంగా రింగురోడ్డు అనే అంశంపై మాట్లాడారు. క్రొత్తగా ఈ ప్రభుత్వం ప్రపోజ్ చేసింది ఈ రింగురోడ్డు మాత్రం కాదని మీకు మనవి చేస్తున్నాను. రింగురోడ్డుపై చర్చ జరిగినప్పుడు సబ్జక్ట్ చాలా పరిమితమై పోతోంది. ఈ ప్రభుత్వం ప్రపోజ్ చేసింది రింగురోడ్డు మాత్రమే కాదు. ఈ రాజధాని, ఈ పరిసరాల జిల్లాలను అభివృద్ధి పరచడానికి ఒక గ్రోత్ కారిడార్. ఆ పద్ధతిలో ఈ చర్చ జరగకపోవడం వల్ల చాలా విషయాలు మరుగునపడ్డాయి. దురదృష్టవశాత్తు ఇటువంటి మంచి ప్రాజెక్టు గురించి అందరికి తెలియజేసేట్లు చర్చ జరకపోవడం నాకు బాధ కలిగించింది. ఇంత మంచి ప్రాజెక్టుని, లక్షలాది మంది ప్రజలు ఒక రాష్ట్ర ప్రతిష్టని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేసే ఈ ప్రాజెక్టుని ఎదో ఒక ప్రమాదకరమైన అంశంగా చిత్రీకరించినందుకు నాకు ఆవేదన కలుగుతోంది. గతంలో పరిపాలన చేసిన పెద్దలు ఇక్కడ ఉన్నారు. వారి ఆలోచనలు వారు చెప్పారు. మేము ఉన్న ఎగ్జిస్టింగ్ రోడ్లు, స్టేట్ హై వేలు వాటిని కలుపుకొంటూ ఒక రింగు రోడ్డుని ప్రొవైడ్ చేయాలి హైదరాబాద్‌కి అన్న అభిప్రాయంతో మేము చేస్తున్నామని చెప్పారు. అందుచేత అది రింగురోడ్డు మాత్రమే, ఉన్న రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమే మీరు చేసింది. ఈ ప్రభుత్వం చేస్తున్న ఆలోచన, కేవలం రింగురోడు మాత్రమే కాదు. ఇది ఇప్పుడు ప్రపోజ్ చేసిన రోడ్డు పూర్తి అయితే, హైదరాబాద్ ఒక కొత్త కోణంలో చిత్రపటంలో కనిపిస్తుంది. మీరు పేదలకు అన్యాయం జరుగుతోందని అంటున్నారు. నేను ఈ మాటతో విభేధిస్తున్నాను. పేదలకు నష్టం కలుగుతున్న సంఖ్య చాలా చిన్నది. హైదరాబాద్‌కి ఆనుకొని ఉన్న జిల్లాలలో పరిస్థితి మొత్తం రూపురేఖలు మారుతున్నాయి. మూడువేల కోట్ల రూపాయల ఆస్థిగా ఉన్న పరిసరాల భూమి రేపు లక్షా 50వేల కోట్ల రూపాయల ఆస్థి అయి ఈ ప్రాంత ప్రజల ఆర్థికాభివృద్ధికి .........

(అంతరాయం)

ఈ ప్రాజెక్టు రాబోతోందనే విషయాన్ని మరుగున పెట్టేస్తారన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. పేద వారికి అన్యాయం చేసేట్లుగాను, రైతాంగానికి అన్యాయం చేసేట్లు గాను, ప్రాంతీయాభివృద్ధిని దాచిపెట్టేదిగాను, ఈ తెలంగాణా భూములను ఇంకొక ప్రయోజనాలకు ఇచ్చేస్తునారన్న భావన కలిగేట్లు సభ్యులు మాట్లాడడం నాకు బాధ కలిగించిందని మనవి చేస్తున్నాను. అనేక సందర్భాల్లో ఈ ప్రయోజనలా కోసం ఈ ప్రాజెక్టు కోసం మేం పోరాటం చేస్తామన్న వ్యక్తులు ఈ ప్రాజెక్టు నడవడానికి శాయశక్తులా ప్రయత్నం చేయాలి అప్పుడే చిత్తశుద్ధిగా ఈ ప్రాంతం అభివృద్ధికి పనిచేస్తున్నారన్న సిగ్నల్ వెళుతుందని తెలియజేస్తున్నాను. విశాఖ స్టీల్ ప్లాంటు కోసం దశాబ్దాల కాలంలో 25 వేల ఎకరాలు అక్వయిర్ చేయడం జరిగింది. స్టీల్ ప్లాంటు వచ్చిన తరువాత విశాఖపట్టణం పరిస్థితే మారిపోయిందని మనవి చేస్తున్నాను. అలాగే ఈ రింగురోడ్డువల్ల, రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ చుట్టుప్రక్కల పరిసరాలు పూర్తిగా మారిపోతాయని మనవి చేస్తున్నాను. మీరు ఆలోచించిన కోణాలు వినాలని కోరుతున్నాను. హైదరాబాద్‌లో ఉండే పౌరులు ఆఫీస్‌కి వెళ్లాలంటే, ఆఫీస్‌కి వెళ్లగలమో లేమో, ఆఫీస్‌కి సరైన సమయంలో చేరగల్గుతామో లేదో, సమయానికి అటెండెన్స్ వేయించుకోగల్గుతామో లేదో అని భయపడుతున్నారు.

(అంతరాయం)

హైదరాబాద్‌లో ఉన్న పౌరుల ఆలోచన గురించి చెపుతాను. హైదరాబాద్‌లో నేడు ఉన్న వెహిక్యులర్ పాపులేషన్ కానీ, రోడ్డు పరిస్థితిని గానీ చూస్తే మరో నాలుగైదు సంవత్సరాల్లో ఉద్యోగానికి బయటకు వచ్చి ఇంటికి చేరుతామా, ఆఫీసులకు సరైన సమయంలో చేరుతామా, రోడ్డుపై వెళుతుంటే ప్రమాదం జరుగుతుందా, ట్రాఫిక్ జామ్ నుండి బయట పడేదెలా అన్న ఆలోచనలు వస్తున్నాయి. ఆసుపత్రులకు వెళ్లే లోపు ప్రాణాలు ఉంటాయో పోతాయో నన్న సందేహం, ప్రసవ సమయంలో రోడ్డుపై ప్రసవించే పరిస్థితి వస్తుందేమో అన్న భయాలు ప్రజల్లో ఉన్నాయి. ఈ ట్రాఫిక్ సమస్యలు ఇవన్నీ అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. లక్షలాదిమంది పౌరుల ప్రయోజనం కోసం వారి ఆవేదన తీర్చడం కోసం ఈ రోడ్డుని ప్రపోజ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. 120 కి.మీ.ఒకతో ఒక రోడ్డు వేసేస్తున్నారు, హైదరాబాద్ పరిస్థితులకు దానికి సంబంధం లేదని అనుకొంటున్నారు. హైదరాబాద్‌లో ఉన్న thickly populated area ని distribute చేయడానికి ఈ రోజు ఇది ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను.

మ. 3.40

ఈ రోజు చుట్టూ ఉన్నటువంటి పరిసరాలలో సాటిలైట్ సౌండ్ రోడ్ రావడం ద్వారా హైదరాబాదు మీద ఒత్తిడి తగ్గిపోతుందని తెలియజేస్తున్నాను. హైదరాబాదు వస్తున్నటువంటి వెహికల్సుకి సుమారు 13 లేక 14 కనెక్టింగ్ రోడ్సు ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి, నేషనల్ హైవేకి కనెక్టు చేసే కార్యక్రమం అంతా హైదరాబాదుతో సంబంధం లేకుండా చేసే కార్యక్రమం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. మీరు ఈ విషయంలో ప్రాసెస్ చేశారు. మీరు ప్రాసెస్ చేసిన రోడ్డు కేవలం స్టేట్ హై వే కి , నేషనల్ హైవేలకు తీసుకుని చేయాలనే చిన్న కార్యక్రమాన్ని మీరు ప్రారంభించారు.

ఇప్పుడు కాన్సెప్ట్ అది కాదు. ఇది చాలా డిఫరెంట్ కా న్సెప్ట్. దీనిని మీరు పూర్తిగా స్టడీ చేయక పోవడం వల్ల మీకు అనుమానాలు వచ్చాయి. తప్పులేదు. మీరు ప్రశ్నించడం వల్ల మేము బాధపడటం లేదు. మీరు ప్రశ్నించి తెలుసుకో వలసిన అవసరం ఉంది. మాకు కూడా ఈ శాసన సభ ద్వారా ప్రజలకు చెప్ప వలసిన అవసరం ఉంది. ఇవి ఎక్కడ ఉన్నాయని అడిగారు. దాని గురించి తప్పకుండా చెప్పవలసిన అవసరం ఉంది. న్యూ ఢిల్లీ, అహమ్మదాబాద్, బెంగుళూర్, చెన్నై, జైపూర్ లలో ఇవి ఉన్నాయి. ఇప్పుడు ఒకసారి ఈ దేశంలో ఈ ప్రాంతంలో ఇలాంటి నిర్మాణం ఏదైనా జరిగితే తర్వాత ఏదైనా ప్రభుత్వం విశాలంగా ఆలోచించి దానికన్నా మెరుగైన నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం ఉంది. ఇదెక్కడా లేదు కాబట్టి, ఇక్కడ ఎందుకు చేస్తారంటే, అలాగే చేయలేనటువంటిది ఉండదు. ఇప్పుడీ ప్రభుత్వం దానిని చేయాలన్న ఆలోచన చేస్తున్నది.

రాగల 50 సంవత్సరాల ప్రజల అవసరాలను తీర్చగల పద్ధతిలో ఈనాడు నిర్మాణ రూపకల్పన చేయడం జరిగింది. ఇందులో అనేక అంశాలున్నాయి. వారు దీనిని స్టడీ చేశారా? అనేక అంశాల గురించి పట్టిం చుకోలేదన్నారు. అసలు ఎకనమిక్ సర్వే చేశారా అని అడిగేరు. ఇవన్నీ చేయడం జరిగింది. ఇవన్నీ చేసినట్లు స్పష్టంగా ఏ ఏ తేదీలలో ఎప్పుడెప్పుడు చేశామన్నది ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. ఈ రోజు హైదరాబాదు నగరం ఒక ప్రత్యేక కోణంలో అభివృద్ధి చేయబడింది. ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు వచ్చింది.

రేపు సౌత్‌కి, నార్త్‌కి , ప్రపంచం అంతటికీ వెళ్లడానికి అవసరమైన అవకాశం ఉండే విధంగా ఏర్‌పోర్టు ఫెసిలిటీ ఇక్కడికి వస్తుంది. అలాగే ఇక్కడ నుంచి ప్రపంచం అంతా ప్రయాణాలు చేయగలిగే అవకాశం ఉంది. హార్డువేర్ పార్కు వచ్చింది. ఫ్యాబ్‌సిటీ, హైటెక్, ఇన్‌ఫోసిస్, బయోటెక్ పార్కు, సెంట్రల్ యూనివర్సిటీ, ఐఎస్‌బి, ఐఐఐటి, వరల్డ్ క్లబ్, మెడికల్ ఫెసిలిటీస్ ఇలా హైదరాబాదులోని పరిస్థితులు గడచిన రెండు మూడు సంవత్సరాలలో పూర్తిగా మారిపోయాయి. ఈ రోజు పెద్ద ఎత్తున ఐటి ఇండస్ట్రీ అంతా హైదరాబాదు తరలి వచ్చే కార్యక్రమం ఉంది. దీని వెనక చాలా కృషి ఉంది. ఇది ఊరికే జరిగిపోలేదని మీకు మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అనుసరించిన పాలసీల వల్ల ఇప్పుడు ఉన్న రాజకీయ స్థిరత్వం వల్ల అది తీసుకుంటున్నటువంటి స్థిరమైన నిర్ణయాల వల్ల నేడు ఇక్కడ ఈ కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయని మీకు మనవి చేస్తున్నాను.

ఇలాంటి అవసరాలు తీర్చడానికే ఈనాడు ఇన్‌ఫ్రాస్ట్రక్చరు అవసరం ఉందన్న విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. కేవలం మీరు ఈ విషయాలను సరిగా చేపట్టకపోతే, ఈ శాసన సభ ద్వారా నేను చెబుతున్నాను, ఈ జిల్లాలో ఉండే ప్రజానీకానికి రేపు వేయబోతున్న గ్రోత్ కారిడార్ రత్నాల హారం అవుతుంది. ఆ ప్రజల తాలూకు స్థితిగతులు ఒక్కసారి పదింతలు మార్చేటటువంటి ప్రయత్నం దీని ద్వారా జరుగుతుందన్న విషయాన్ని శాసన సభ ద్వారా ఈ నాలుగైదు జిల్లాల ప్రజలకు, హైదరాబాదు ప్రజానీకానికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మీరు ఈ విషయంలో ఎలాంటి ట్రాఫిక్ స్టడీ చేస్తున్నారని అడిగేరు. మీరు ఒకసారి చూస్తే, హైదరాబాదులో ఉన్నటువంటి పరిస్థితులలో ట్రాఫిక్ ఎలా ఉందంటే, పటాన్‌చెరు నేషనల్ హైవే 9 తీసుకుంటే, 26,300 వాహనాలు కమర్షియల్‌వి రోజుకు పెడుతున్నాయి. నర్సాపూర్ రోడ్ తీసుకుంటే 28 వేల చిల్లర, అలాగే మేడ్చల్ నేషనల్ హైవే తీసుకుంటే 29 వేల వాహనాలు, కరీంనగరు రోడ్డు 18 వేలు, కీసరగుట్ట రోడ్డు 27 వేలు చిల్లర, ఘటకేసర్ 30 వేలు, పెద్దంబర్‌పేట 18 వేలు, నాగార్జునసాగరు 16 వేలు, శ్రీశైలం 16 వేలు, షంషాబాద్ 18 వేలు, వికారాబాద్ 18 వేలు, శంకర్‌పల్లి 18 వేలు – ఈ విధంగా కరెంటు ట్రాఫిక్ ఉంది. ఇదేదైతే పాసింజర్ కేర్ యూనిట్‌ను తీసుకుంటే 52 వేల ఎన్‌హెచ్ 9లో ఉంది. నర్సాపూర్‌లో 1 లక్షా 43 వేల వాహనాలున్నాయి. ఈ స్టాటిస్టిక్సు ఒకసారి 2029కి చూసుకుంటే, కమర్షియల్ వెహికిల్సు ఇప్పుడు 26 వేలు ఉన్నవి, 1 లక్షా 34 వేలకు పెరిగిపోతాయి. మీరు ఊహించండి. దీనిని ఇలా మనం వదలి వేస్తే, హైదరాబాదు నగరంలో మనం ఎవరైనా ఉండగలమా అని అడుగుతున్నాను. హైదరాబాదులో సాధారణ జీవితం కొనసాగుతుందా అని అడుగుతున్నాను.

మీరు దీనికి వ్యతిరేకంగా మాట్లాడితే మంచిది కాదని చెబుతున్నాను. మీరు ప్రాజెక్టు అవసరమని చెబుతూనే ప్రాజెక్టు జరగకుండా ఉండే మార్గాన్ని వెదుకుతున్నారు. మీ ఆంతర్యాన్ని ప్రజలు గ్రహించరనుకుంటున్నారా? ప్రాజెక్టు కావాలంటారు. భూమి ఇచ్చే కార్యక్రమం చేయండి అంటున్నారు. ఎప్పుడో కోకాపేటలో ఆక్షను జరిగితే, వేలంవెర్రితో ఎవరో భూమి కొనుక్కుంటే, ఆ భూమికి రూ.14 కోట్లు ఎకరానికి మీరు చెల్లించండి అంటున్నారు. ఈ మాటలలో ఆంతర్యం ప్రజలు గ్రహించరనుకుంటున్నారా అని సవాల్ చేస్తున్నాను. హైదరాబాదు, సికిందరాబాదు, అలాగే రంగారెడ్డి, మహబూబునగరు జిల్లాల పట్ల మీరందరూ చేస్తున్న కార్యక్రమం ఇన్‌డైరెక్టుగా ఈ ప్రాజెక్టు జరగకుండా ఉండే విధంగా ఎత్తుగడలు అని మనవి చేస్తున్నాను. ఒకవైపు కావాలి అంటూనే రెండవ వైపు జరగకుండా చేయాలనే ఆలోచనా కార్యక్రమం మీరు చేస్తున్నారని మనవి చేస్తున్నాను. కేసు వెనుకకు వెళ్లడంలో మీ హస్తం చాలా మందిది ఉందన్న సంగతి మాకు

తెలుసును. అయితే కోర్టు పట్ల ఈ ప్రభుత్వానికి నమ్మకం ఉంది. ఈ విశాలమైన ప్రయత్నాలను తప్పకుండా కోర్టు సమర్థిస్తుందన్న నమ్మకం గడచిన కొన్ని రోజులుగా కోర్టు ఇచ్చినటువంటి 22 జడ్జిమెంటులే దీనికి సాక్ష్యం. 22 కేసులు డెలివర్ చేస్తే, ఆ 22 జడ్జిమెంట్లను ఈ ప్రతిపాదనలను, ఈప్రభుత్వ ఆలోచనలను సమర్థిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పును మీరు కాదనగలరా అని ప్రశ్నిస్తున్నాను.

రెండు కేసులలో చిన్న చిన్న కారణాల వల్ల 114 సార్లు అలైన్‌మెంటు మార్చేరని మీరు అబద్ధం ఆడుతున్నారు. ఇంతకంటే ఘోరమైనటువంటి అబద్ధం ఇంకొకటి ఉందా అని నేను ప్రశ్నిస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారూ చెప్పండి. ఎలైన్‌మెంటును 114 సార్లు ఛేంజ్ చేసినట్లు మీరు మాట్లాడుతున్నారు. అలా 114 సార్లు ఛేంజ్ చేశారా? నేను అనుకుంటున్నాను, ఒకటి – మీరు తెలిసి మీరు అబద్ధమైనా ఆడి ఉండాలి, 2 – రాష్ట్రంలో దురదృష్టకరమైన పరిస్థితులు ఈ విషయాన్ని ప్రజలకు తెలియనీయకుండా ఉండే పరిస్థితులు అయినా నెలకొని ఉండాలి. ఒక వాస్తవాన్ని జనానికి చెప్పనీయకుండా ఉండే పరిస్థితులు ఇప్పుడున్నాయి. అలాగే చాలా విషయాలు మీరు మాట్లాడిన అంశాలు నాకు బాధ కలిగిస్తున్నాయి.

కోకాపేట భూమి గురించి మీరు అడుగుతున్నారు. ఆ భూమి మీరు అమ్మేశారు, పేదల నుంచి లాగేసుకున్నారు, ఆ హరిజనులను తొక్కేశారు, వాళ్ల భూమిని వారికి ఇచ్చేయండి అని మీరు అంటున్నారు. ఈ రాష్ట్రంలో మీరు పరిపాలన చేశారు. హైదరాబాదులో గాని, పరిసర జిల్లాలలో గాని భూములను ఎసైన్‌మెంటు చేసే కార్యక్రమం ఏ మాత్రం నిలుపుదల చేయబడిందో మీరు చెప్పాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో 1921వ సంవత్సరం నుంచి హైదరాబాదు పరిసర ప్రాంతాలలో ఉండే భూములను అసైన్‌మెంటు చేసే అవకాశం లేకుండా మనం బ్యాన్ విధించుకున్న విషయం మీకు తెలియదా? నేడు కోకాపేటలో ఉన్న భూమి కొంతమంది అనాథరైజుడుగా చేసే కార్యక్రమం సాగవచ్చు. ఈ రాష్ట్రంలో ఉండే వన్ ఆఫ్ 27 యాక్టు కింద ఎవరైనా భూమిని ఎసైన్ చేస్తే ఆ భూమిని అమ్ముకునే అవకాశం లేదు. ఒకవేళ ఆ భూమిని అమ్మితే వెనకకు తీసుకోవాలి.

( అంతరాయం)

వారు ఈ విషయం రెయిజ్ చేశారు. ఎక్కడైతే ఆ భూమి అమ్ముతారో చట్ట ప్రకారం వెనుకకు తీసుకునే అవకాశం ఉంది. నేను కోకాపేట ..

( అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మీరు ఇంటరప్ట్ చేసినా, ఈ విషయాలు మీ కోసం కాదు, ప్రజలకు మీరు తప్పుడు సమాచారాన్ని ఎక్కించారు. ప్రజలలో నిజాన్ని తెలియజేయడం కోసం మేము మాట్లాడవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో ఉండే చాలా మంది ప్రజలకు మీరు ఎలాంటి అభిప్రాయం కలిగించారంటే, కోకాపేటలో ఉన్నటువంటి భూమి అది హరిజనులది అయితే, దానిని ప్రభుత్వం లాక్కుని ఆక్షను వేసింది అనే మాట చెప్పడం జరిగింది. నిజం చెప్పండి. కోకాపేటలోని భూమి ఈ ఆక్షను జరిగినటువంటి భూమా? షెడ్యూల్డు కాస్టు ప్రజలు భూమా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ రాష్ట్రంలో హైదరాబాదు చుట్టూ ఉన్న ప్రాంతాలలో ఉన్న ఎసైన్‌మెంట్ చేసిన భూమి అమ్మకుండా బ్యాన్ విధించుకున్నాము. 1961 యాక్టు ప్రకారం మనం ఈ రోజు దానిని కంటిన్యూ చేస్తున్నాము.

( అంతరాయం)

హైదరాబాదు పరిసర ప్రాంతాలలోని భూమిని వాళ్లకు వ్యవసాయానికి ఇచ్చివేయండని మీరంటున్నారు. అలా ఇచ్చివేయడానికి మన నిబంధనలు అనుమతిస్తాయా అని అడుగుతున్నాను. ఒకవేళ ఆ భూమిని ఇస్తాము. వ్యవసాయం చేయలేని పరిస్థితులలో ఆ భూమిని ఏం చేయాలని అడుగుతున్నాను. అప్పుడు దానిని అమ్ముకునే అవకాశం ఉందా అని అడుగుతున్నాను. కేవలం హైదరాబాదు చుట్టూ ఉన్న రంగారెడ్డి జిల్లా చుట్టూ ఉన్న పరిసరాలలో గాని, భూమికి పట్టాలు ఇవ్వడం అనేది ఇళ్ల స్థలాల కోసమే ఇస్తారు. తప్పనిసరిగా వారికి ఇళ్లస్థలాలు ఇవ్వాలి అని మీరు చేసే డిమాండుతో మేము కూడా ఏకీభవిస్తున్నాము. మీరు డిమాండు చేయకముందే మా సబితా ఇంద్రారెడ్డి గారు గాని, మునిసిపల్ అడ్మినిస్ట్రేషను మినిస్టరు గాని, ముఖ్యమంత్రి గారి ఆమోదం తీసుకుని అక్కడ ప్రతి కుటుంబానికి 200 చదరపు గజాల భూమిని ఇళ్ల స్థలాలకు ఇవ్వడానికి నిర్ణయం చేశారని తెలియజేస్తున్నాను. మీరు ఇప్పుడు డిమాండు చేస్తున్నారు. ఈ నిర్ణయాన్ని మేము ఎప్పుడో చేశాము. 200 చదరపు గజాల భూమి వాళ్లకు ఇచ్చినపుడు మీరు చెప్పినట్లు ఎకరం భూమి 14 కోట్ల రూపాయలు ఉంటే, ఇప్పుడు ఈ 200 చదరపు గజాల భూమి విలువ రూ.60 లక్షలు అవుతుంది. ఇంత పెద్ద ఎత్తున గడచిన ఏ ప్రభుత్వమూ పేదవాడికి రూ.60 లక్షల ఆస్థిని ఇచ్చిన సందర్భం లేదు. రాష్ట్రప్రభుత్వం భూమిని ఆక్రమించినపుడు తప్పనిసరి పరిస్థితులలో దానిని స్వాధీనం చేసుకోవడమే గాని, వెనుకకు ఇవ్వడం జరగలేదని మనవి చేస్తున్నాను. మాకు ఈ విధంగా అయినప్పటికీ కూడా హరిజనులు గనక షెడ్యూల్డు కాస్టు పేద వాళ్లు అయినటువంటి వారికి హౌస్ సైట్సు ఇవ్వడం అవసరం కనుక వారికి ఇవ్వడం జరిగింది. వ్యవసాయ భూములుగా ఇవ్వడానికి వీలులేదు. వ్యవసాయం చేసుకోడానికి అక్కడ అవకాశం లేదు. ఒకవేళ అసైన్‌మెంటు ల్యాండ్ చేస్తే, పిఓటి యాక్టు ప్రకారం అమ్ముకోడానికి అవకాశం లేదు. అలాంటప్పుడు వారికి అసైన్‌మెంటు చేసి ఏమి ప్రయోజనం?

మ.3.50

ఇవాళ విషయాలు తెలిసే, వారికి ఇచ్చివేయాలి భూమి ఎసైన్‌మెంటు చేయాలి అంటే వారికి ప్రయోజనం కల్గించడానికా మీరు నష్టం చేయడానికి ఆలోచన చేస్తున్నారా చెప్పాలని నేను కోరుతున్నాను. ఔటర్ రింగ్‌రోడ్డుకు మేము తీసుకున్న ప్రాజెక్టు ఫిగర్సు ఎలా ఉన్నాయి అంటే, రాష్ట్రంలో రోడ్డు 2029 సంవత్సరం వచ్చేసరికి ప్యాసెంజర్ కారు యూనిట్సే రెండు లక్షల 22 వేల కార్లు ఒకే రోజు వేళ్లే అటువంటి పరిస్థితి ఒక సైంటిఫిక్ సర్వే చేయిస్తే వెల్లడి అయింది. మీరు ఆలోచించండి ఇంత పెద్ద ఎత్తున పెరిగిపోతున్నటువంటి వెహికల్ పాపులేషన్‌కు ఒక బాధ్యత కల్గిన ప్రభుత్వం సమర్ధవంతగా ఆలోచన చేసి కార్యక్రమం రూపకల్పన చేయడం తప్పా అని అడుగుతున్నాను. మనకు ఏదో పరిపాలన వచ్చిందని కాలక్షేపం చేసి భవిష్యత్తు ప్రజల అవసరాల కోసం ఆలోచన చేయకుండా పారిపోవడం ఈ ప్రభుత్వ లక్ష్యం కాదని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను. హైద్రాబాదు ప్రజలు దీనిని హర్షిస్తున్నారు, ఇంతమంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తెచ్చి రాబోవు 50 సంవత్సరాల కాలం కోసం పౌరుల ప్రయోజనాలు కాపాడే ప్రయత్నాన్ని హర్షిస్తువుంటే , మీరు మాత్రము దానిని వ్యతిరేకిస్తున్నారు. వాళ్లు చెడిపోయారు, వీళ్లు చెడిపోయారు అంటున్నారు. కొత్త అవుటర్ రింగ్‌రోడ్డు కొత్త ఎన్‌లైన్‌మెంటు ఎన్ని కుటుంబాలు దెబ్బతిన్నాయో మీరు చెప్పగలరా నాకు. కేవలం 60 ఇళ్లు మాత్రమే దెబ్బతినబోతున్నాయి అవి మీకు మనవిచేస్తున్నాను. మీరు చేసిన ఎలైన్‌మెంటు 22 కిలోమీటర్లు తప్పని పరిస్థితులలో మేము అది అప్రూవ్ చేస్తే అ ఒక్క దాంట్లోనే 900 స్ట్రక్చర్సు కూలుపోయేటటువంటి పరిస్థితులు మీరు చేసినారు. మేము చేసిన ఆలోచన ఏ కుటుంబాన్ని ఏ ఇల్లు కూల గొట్టని ప్రాధమిక ఆలోచనతో చేయలేదని విషయాన్ని సంఖ్య, ఎన్యూమరేషన్ బట్టి అర్దం అవుతుందని చెప్పి మీకు

మనవిచేస్తున్నాను. మీరు అనుకొనేటట్లు వేలాది ఇళ్లు దీంట్లో కూలిపోవడం లేదు. దీంట్లో కొత్త ఎలైన్‌మెంటు 3 ప్రాథమిక అంశాల మీద మేము పెట్టుకోవడం జరిగింది. 1. టెక్నికల్ యాస్పెక్ట్స్, 2. ఫైనాన్షియల్ యాస్‌పెక్ట్స్, 3, ఎన్‌వైరన్‌మెంటు యాస్పెక్ట్స్ అన్నీ తీసుకొని చాలా జాగ్రత్తగా మినిమైజ్ చేసుకుంటూ రావడం జరిగింది. ఎటు నుంచి ఎటు ప్రాజెక్టు వేసిన భూమి అయితే పోవడం తప్పదు. ఎక్కడ చేసిన ఎవరిదో ఒకరిది పోవడం అన్నది అది మీకు తెలుసు, మాకు కూడా తెలుసు. మీరు ఇష్టం వచ్చినట్లు పాము మెలికలు తిరిగినట్టు వుందని మీరు జనాన్ని నమ్మించారు. చాలామంది అలాగే అనుకుంటున్నారు. సభ్యులందరు ఒకసారి ఆలోచన చేయాలి 500 అడుగు రోడ్డు పాము మెలికలు లాగా తిరిగింది అంటే చాలా మంది అనుకున్నారు. నిజంగానే పాము లాగా తిప్పివేస్తున్నారేమో, ఒక అతను బ్రేక్ డ్యాన్సు చేస్తుందని ఆ రోజు చెపుతున్నారు. ఎంత అన్యాయం అండీ 500 అడుగుల రోడ్డు ఏక్కడైనా మార్పులు చేయాలంటే ఎన్ని కిలోమీటర్లు క్రింద నుంచి మార్పు చేసుకొని రావాలో మీకు తెలియదా? కేవలం 50 మీటర్లు రోడ్డు మార్చడానికే అనేకమైన సమస్యలు వస్తాయి. ఒక కర్వేచర్ తీసుకొనివెళ్లి సుమారు 750 మీటర్లు దాని నుంచి ఒక కర్వేచర్ ప్లాన్ చేసిన రోడ్డు. ఇన్ని బ్రేక్ డ్యాన్సులు చేస్తే అది సాధ్యమా అని అడుగుతున్నాను. పెద్ద వాళ్ల కోసం మార్చివేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం జనాన్ని నమ్మించే విధంగా మాట్లానారు. నిజమే అన్నటువంటి అనుమానంలో మీరు పెట్టినారు. ఇది సరికాదని మనవిచేస్తున్నాను. మీ కోసం ప్రత్యేకంగా ఒక పిక్చర్‌ను తయారు చేయించినాము. రేపు సబితా ఇంద్రారెడ్డిగారు పిక్చర్‌ను వేస్తున్నారు ఆల్ పార్టీ లీడర్సు రండి ఒక రోడ్డును మార్చడానికి ఏ మాత్రం అవకాశం వున్నా , చిన్న చిన్న మార్పులు చేయాలంటే ఎంత పెద్ద దూరం నుంచి తీసుకొని రావలసి వస్తుందో మీరు ఒకసారి ఆ పిక్చర్ చూడండి. నేను మీకు సమయం వుంటుందని మీకు చూపించాలని తీసుకురావడం జరిగింది. నాకు ఈ అనుమానాలు వచ్చాయి, రాఘవులు లాంటివ్యక్తి బ్రేక్ డ్యాన్సు చేస్తుంది అంటే, చంద్రబాబునాయుడుగారు లాంటి వ్యక్తి ఇది పాము మెలికలు తిరిగింది అంటే, నరసింహ్మయ్య లాంటి వాడు ఇది అన్యాయం అని అంటే ఏమి జరిగిందో అని ఏమో అని అధికారులను పిలిపించాను. నేను చూసిన తరువాత ఎక్కడ ఒక్క పొరపాటు కూడా చేయకుండా చాలా పర్ఫెక్టుగా అధికారులు ఈ ప్రాజెక్టుని చేశారని మీకు మనవిచేస్తున్నాను. మీరు సీనియర్ పెద్దలు దయచేసి పిక్చర్ చూడండి ఎక్కడ మీకు పొరపాటు అనిపిస్తే మీరు భావిస్తే దానిని మార్చడానికి నేను సిద్దంగా ఉన్నాను. దీనిని మీరు రాజకీయం చేసి ప్రజలలో అనుమానం పట్టించే ప్రయత్నం చేయవద్దు అని మీకు మనవిచేస్తున్నాను. దయచేసి నా తాలుకా సమాధానం అయ్యేదాకా నేను ఎక్కడ ఈల్డు అవదల్చుకోలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రెవెన్యూ మినిష్టర్‌గారు మీరు చెప్పే సమాధానం అంతా కూడా సెంట్‌పర్సంట్ స్టడీ చేసి చెబుతున్నారని మీరు భావిస్తున్నారా? నేను ఒకటి అడుగుతున్నాను. ఇందులో మీ వాళ్లు ఎవరు మిస్‌యూజ్ చేయలేదని మీరు ప్రూవ్ చేయగల్గుతారా? 2. నేను డాక్యుమెంటరీ ఎవిడెన్సు స్పీకర్‌గారి ముందర పెడతాను. మీ వాళ్లు కాని ఎలైన్‌మెంటు 1, ఎలైన్‌మెంటు 2, ఎలైన్‌మెంటు 3, మార్పులు చేర్పులు ఎందుకు చేశారో, ఎవరు దీనిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు సాక్షాధారాలతో సహా స్పీకర్‌గారి ముందు పెడతాను, మీరు పెడితే దానికి అవసరం అయితే ఏ ఛాలెంజ్‌కైనా మేము సిద్దంగా ఉన్నాము. మీరు దీనిని స్టడీ చేశారా? నేను చాలా స్పష్టంగా అడుగుతున్నాను మీరు చెప్పండి. అవుటర్ రింగ్ రోడ్డు ఇవాళ క్రియేట్ చేశారో మేము గ్రోత్ కారిడారుగా తయారు చేశాము. మేము అందరం వ్యతిరేకంగా ఉన్నామని చెప్పడం కరెక్టు కాదు. మేము అందరం కూడా ఔటర్ రింగ్ రోడ్డు కావాలనే చెప్పాము. కాని ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో ఎలైన్‌మెంటు 1,2,3, పేరుతో 114 ప్లేసెస్ మార్పులు చేర్పులు చేసి మీ వాళ్లు అందరు ఇన్‌వాల్వు అయ్యారు. మేము

అడుగుతున్నాము మీకు ధైర్యం వుంటే చెప్పండి, ఊరికే అనవరసరంగా ఏదో ఉపన్యాసం కాదు, మీకు ధైర్యం వుంటే వాస్తవాలు చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నాయుడుగారు సేమ్ ఆరోపణలు మళ్లీ చేస్తునారు. మీరు అంతా విన్నాక మీకు ఏమైనా క్లారిఫికేషన్స్ కావాలంటే అన్నీ ఇవ్వడం జరుగుతుంది. 2003 సంవత్సరంలో వారు అన్నట్టు ఫేజ్ 1, వాళ్లు రూపకల్పన చేసింది ఇది మియాపూర్ నుంచి షంషాబాదు వరకు 33 కిలోమీటర్లు అన్నారు, మెకాన్ సంస్థ నుంచి ఒక కన్సల్‌టెంట్‌ను అపాయింట్ చేసి ఫేజ్ 1 ఏర్పాటు చేసినారు. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఉన్నతాధికారులతో ఒక కమిటి ఇవేసినారు ఆ నాడు ముఖ్యమంత్రిగారు. ఆ కమిటిలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఇండస్ట్రీస్, ఐ.టి. కార్యదర్శులు, మేనేజింగ్ డైరక్టర్, ఎపిఐఐసి, వైస్ చైర్మన్, హుడా, సభ్యులను చేసి 2004, మేలో కమిటి వేసి స్టడీ చేయడం జరిగింది. ఫేజ్ 1 రాజధాని మధ్య నుండి సగటున 15 కిలోమీటర్ల వ్యాసార్ధంలో మొట్టమొదగా తీసుకుంటే అప్పటికే 4 లైన్సు రోడ్డు వేయాలని ఉన్న హైవేస్ అన్ని ఉపయోగించుకోవాలని అప్పటి ప్రభుత్వం ఆలోచన చేసింది. తరువాత ఏమైనది ఆ ఒక్క దాంట్లోనే 22 కిలోమీటర్లు ఫైనల్ చేస్తే ఎంత ఘోరంగా 900 స్ట్రక్చర్సు అంటే మామూలు ఇళ్లు కాదు పెద్ద పెద్ద స్ట్రక్చర్సు కూలగొట్టి పెద్ద ఎత్తున నష్టం జరిగి తీవ్రమైన ఆంధోళన జరిగేది. ఇప్పుడు చేసిన ప్రాజెక్టుకు నిజానికి ఆంధోళన రాదు. మీరు చేసిన దానికి ఆంధోళన ఎందుకు రాదు. 900 స్ట్రక్చర్సు కొట్టివేసి 4 లైన్లు రోడ్డు మీరు వేస్తున్నారు. ఒకవేళ 4 లైన్ల రోడ్డు వేస్తే మళ్లీ 5 సంవత్సరాల తరువాత మళ్లీ చే యాలంటే పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంది. మీరు సజావుగా అసలు ఆ నాడు కాంప్రహెన్సీవ్ ఆలోచన చేయలేదని మీకు మనవిచేస్తున్నాను. ఆ ఆలోచనకు దీనికి సంబంధం లేదు . అప్పుడు మరొక ఆలోచన చేసి మర్రిచెన్నారెడ్డి ఇన్‌స్టూట్యట్‌లో ఒక వర్క్‌షాపును దేశంలో ఉండె ఎక్స్‌పర్టును తీసుకొచ్చి ముఖ్యమంత్రిగారు ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించడానికి డిసిషన్ తీసుకుంటే దాంట్లో ఎక్స్‌పర్ట్సు పేర్లలో జాన్‌వైట్ అన్న అతను, వి.ఎస్.పి., ఇంట ర్నేషనల్ యు.కె. అలాగే డాక్టర్ పి.ఎస్.రెడ్డి, జవర్‌సర్కార్ పి.విశ్వనాధన్, సి.ఎస్.ఆర్.కె. ప్రసాదు, సి.ఆర్.భానుమూర్తి. దేశంలో దీనికి కనక్టడ్ ఫీల్డులో ఉన్నటువంటి పెద్దలను తీసుకొచ్చి డిటైల్డుగా ఒక వర్క్‌షాప్ నిర్వహించి వారి సజిషన్ మేరకు తరువాత ఎలైన్‌మెంటుకి ఒక నిర్ణయం జరిగింది. ఇది మీరు ఎవరు లభించుకుంటే డిసిషన్ మీరు అన్నారు. అసలు దీని గురించి ఏది లేకుండా ఫొటోగ్రాఫీకి తీసుకొని దాంట్లో మీరు గీసినారు అన్నారు. అది కరెక్టు కాదు. దాంట్లో అన్ని విషయాలను పెట్టుకొని అప్పుడు వచ్చిన సజెషన్సు ఏమైనా వుంటే కేవలం మీరు వెహికల్సు వెళ్లి తాత్కాలికంగా 3,4 సంవత్సరాలు ఉండే రోడ్డు ఉండకూడదు. హైద్రాబాదు పరిసర ప్రాంతాలకు గ్రోత్ కారిడార్‌గా ఉండాలని చెప్పి వారు ఇచ్చిన అటువంటి సూచనలు పరిగణలోకి తీసుకొని అప్పుడు పాతది విడ్చిపెట్టి 2వ ఎలైన్‌మెంటుకు వెళ్లడం జరిగింది. రెండవ దాంట్లో వాళ్లు చెప్పినప్పుడు చెప్పారు. సిటీ సబర్బన్సు మీరు ఏర్పాటు చేసుకోవాలి. ఓపెన్ గ్రీన్ ఫీల్డు పెట్టుకోవాలి, టౌన్‌షిప్సు పెట్టుకోవాలి, నోడల్ సెంటర్సు పెట్టుకోవాలి ఇవి అన్ని చేసుకోడానికి ప్లాన్ చేసుకొని దాంట్లో పద్ధతులు మీరు చేయమని చెబితే 25 సంవత్సరాలు ఎస్టిమేట్సు ఫిగర్సు అన్ని పెట్టుకొని ప్రాజెక్టు ఫిగర్సు పెట్టుకొని చేసినాము. దీంట్లో ఇతర ప్రాంతాల్లో ఉండేటటువంటి అన్ని ఐడింటిఫై చేసినాము. ఇది 75 నుంచి 150 మీటర్లు పెంచుకొనేటటువంటి కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. మీరు రైల్వే లైన్ గురించి పెద్ద ఆక్షేపణ చేశారు. ఒకసారి 75 మీటర్లు రైల్వే లైన్‌కి పెట్టినారు. దీనికోసం ఎందుకని మీరు అన్నట్టుగా గట్టిగా ప్రశ్నించారు.
సా.4.00

కేవలం మీ ఆలోచన తప్పు అని అన్నాను. రైల్వే లైను మీరు కూడా పెట్టారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా,.....................(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: గౌరవనీయులైన దేవేందర్‌గౌడ్‌గారు చెబుతున్నారు. సభ్యులకు భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయి. అల్టిమేట్‌గా తీసుకున్న డెసిషన్ ప్రభుత్వానికి వస్తుంది తప్ప వ్యక్తుల తాలూకు అభిప్రాయాలు కౌంట్ కావు. శాసనసభలో సభ్యులు మాట్లాడినప్పుడు పార్టీ తరపున మాట్లాడినట్లు పరిగణిస్తారు తప్ప దేవేందర్‌గౌడ్‌గారి అభిప్రాయాలని చెప్పము. గడచిన కాలంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం రైల్వే లైన్ ఉన్నది, తప్పుపట్టటంలేదు. దానిని మీరు అప్పుడు ఆక్షేపణ చేయకుండా ఇప్పుడు మేము చేస్తుంటే ఆక్షేపణ చేయటం తప్పు అని అంటున్నాము.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఇదేదో రాజశేఖరరెడ్డిగారికో, మాకో సంబంధించిన విషయం కాదు. ఇది ఓవరాల్‌గా స్టేట్‌కు సంబంధించినది. ఈరోజు చెబుతున్నాను, ఆరోజు కూడా క్లియర్‌కట్‌గా అబ్జక్ట్ చేశాము. ఆఫీసర్స్ ప్రపోజల్‌లో ఏదో అన్నారు, రైల్వే లైన్ ఉంటే ఎట్లా ఉంటుందన్నారు. సింపుల్‌గా దానికి వారు ఇంతవరకు ఆన్సర్ ఇవ్వలేదు. That was dropped. వీరిచ్చే ప్రపోజల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్స్‌లో రైల్వే ట్రాక్స్ కూడా ప్రపోజ్ చేశారు. మీరు ఒక్కసారి మీ ఆఫీసర్స్‌తో వెరిఫై చేయండి.

మిస్టర్ స్పీకర్: నిన్న చెప్పారు. Now, you have made your point. Again, I will come back to you in clarifications.

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: మెయిన్ రోడ్డుకు ఇరువైపులా 35 మీటర్ల సర్వీస్ రోడ్డు ప్రజల అవసరాలకోసం, రవాణాకోసం వేయాలని భావిస్తుంటే అదేదో వారి పాలిట శాపంగా పరిణమించబోతోందని, ఇదేదో చైనా వాల్‌లాగా కడుతున్నారని అంటున్నారు. అది కరెక్ట్ కాదు. ఇది ఎక్స్‌ప్రెస్ హైవే. 120 కిలోమీటర్ల రోడ్డులో వెళుతున్నప్పుడు దానికి అనుగుణంగా దానికి ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్డు ఆ పరిసరాల్లో ఉన్న ప్రజల అవసరాలు తీర్చటానికి ఉపయోగపడుతుంది. అందుకోసం 35 మీటర్లు ఇందులో ప్రొవైడ్ చేయటం జరిగింది.

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

అలాగే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ కోసం, పి.ఆర్.టి.ఎస్., ఎమ్.ఆర్.టి.ఎస్. అవసరాల కోసం ఇందులో 25 మీటర్లు పెట్టటం జరిగింది. డ్రైనేజ్, ఎలక్ట్రిసిటి తదితర అవసరాల కోసం 10 మీటర్లు పెట్టటం జరిగింది. వాయు కాలుష్యం నివారించటానికి చెట్లు పెంచటానికై 10 మీటర్లు పెట్టటం జరిగింది. ఎప్పుడైనా ఇటువంటి రోడ్లు వేసినప్పుడు ఒక 50 సంవత్సరాల ప్రయోజనాలు ఆశించి చేయాలి. రోడ్డు ప్రక్కన అనేక కట్టడాలు వస్తాయి. మరల నాలుగు సంవత్సరాలకే ఎక్స్‌టెన్షన్‌కుపోతే భారీయెత్తున ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. అనేక కట్టడాలని కూలగొట్టే కార్యక్రమం అవుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

కొన్ని జంక్షన్స్‌కు సంబంధించిన కొన్ని వివరాలను సభ్యులు అడిగారు.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ, ఒన్ మినిట్. ఇప్పుడు ఆల్‌మోస్ట్ 4, 5 గంటలు చర్చ జరిగింది. మినిస్టర్‌గారు రిప్లై ఇస్తున్నారు. He just started the reply. రిప్లై మధ్యలో you wanted an intervention. రిప్లై పూర్తి అయిన తరువాత if you have any objections, you have every right to

ask clarifications.  You can seek clarifications at that time. Devendargoud garu, you have made your point.  You wanted to clarify and you have clarified.  Please understand.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఇది స్టేట్‌కు సంబంధించినది. రూ.2,000 కోట్ల ప్రాజెక్ట్ ఇది.

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడేప్పుడు చెప్పారు. He is in the midst of his reply.  He is giving reply.  During the course of the reply, if you keep on interrupting like this, there will be no seriousness. మీరు నోట్ చేసుకోండి. I will give time for clarifications. మధ్యమధ్యలో ఈవిధంగా ఇంటరప్ట్‌చేస్తే then it will give a feeling that we are not serious about the subject. Please take your seat.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నా మనవి ఒకటే. నిన్న ప్రారంభమైన చర్చ కొనసాగుతోంది. తమరు జవాబు ప్రారంభించకముందు మొత్తం కలిపి ఎన్ని నిమిషాలు, ఎన్ని గంటలు, ఎవరెవరు మాట్లాడారో చెప్పారు. ఒక్క మాట మనవిచేస్తున్నాను. దేవేందర్‌గౌడ్, చంద్రబాబునాయుడులు సుమారు మూడు గంటలకంటే ఎక్కువే మాట్లాడినట్లు ఉన్నది. ఇంత మాట్లాడిన తరువాత, అనేకమైన అంశాలను లేవనెత్తిన తరువాత, అనేక ఆరోపణలు చేసిన తరువాత, వారు మాట్లాడినటువంటి మాటలకు ప్రభుత్వం తరఫున జవాబు చెప్పవలసిన అవసరం ఉన్నదా, లేదా? మా బాధ్యత మమ్మల్ని నిర్వర్తించనీయండి. మా సమాధానంతో సంతృప్తిచెందకపోతే, చంద్రబాబునాయుడు దీనికి సంబంధించి ఒక మాట అన్నారు, "మీరు ఇక్కడ చెప్పేది చెబుతారు, మేము వింటాము, మేము ఇంతటితో వదిలిపెట్టము, మేము బయటకు వెళ్లి, ప్రజలలోకి వెళ్లి ప్రజాఉద్యమాలు సృష్టిస్తాము" అని అన్నారు. మీ స్వేచ్ఛను కాదనే వారెవ్వరూ లేరు. మీకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉన్నది. కాని ఆ స్వేచ్ఛను బయటవాడండి, శాసనసభలో కాదు. శాసనసభలో మీరు మాట్లాడేప్పుడు ఎలా అయితే మేము విన్నామో, మేము జవాబు చెప్పేప్పుడు మీరు కూడా దయచేసి ఓపికతో వినండి. జవాబు అయిపోయిన తరువాత సహజంగా క్లారిఫికేషన్స్ కావలసి వస్తే అడగవచ్చు, క్లారిఫికేషన్స్ రాబట్టుకోవచ్చు. ఆవిధంగా చేయాలిగాని ఒకేసారి 10, 15 మంది లేచి సభా కార్యక్రమాలను అడ్డగించటం ఏమి పద్ధతి? ఇది మర్యాదా? మనం సభను నడుపుకునేది ఇందుకా? నిన్నటినుండి జరుగుతున్న చర్చ సారాంశం ఇదా? తమరు ప్రొటెక్ట్ చేయమని కోరుతున్నాను. ప్రభుత్వ జవాబు కూడా ప్రజలకు తెలియాలి. ఈ సమస్యపైన వారి ఆలోచన వినిపించారు. ప్రభుత్వ ఆలోచన కూడా తెలియపరచవలసిన బాధ్యత మాపై ఉన్నది. మంత్రిగారు సమాధానం చెబుతారు. ఇంకా ఏమైనా అంశాలు మిగిలి ఉంటే ముఖ్యమంత్రిగారు కూడా వారి ఆలోచనలు జోడించి మాట్లాడతారు. ఇంకేమైనా ఉంటే వారు మాట్లాడిన తరువాత అడగటానికి ప్రయత్నం చేయండి. దయచేసి ఈ సభలో ఒక మంచి వాతావరణం నెలకొల్పుదాము. ఈ చర్చ అర్థవంతమైన చర్చగా మారుద్దాము. మేము మాట్లాడేది మాట్లాడతాము, మా పని అయిపోయింది, ఇంకెవరూ జవాబు చెప్పవలసిన అవసరంలేదు అంటే అది పద్ధతి కాదు. దయచేసి కోఆపరేట్ చేయండి. ప్రభుత్వానికి ఉన్న అవకాశాన్ని పరిరక్షించుకోనీయండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అవుటర్ రింగ్ రోడ్డు కొన్ని ప్రాంతాల్లో 75 మీటర్లు ఉండటం ఏమిటి, ఇంకొన్ని ప్రాంతాలలో 150 మీటర్లు ఉండటం ఏమిటి అని అన్నారు. మొదటి దశలో హిమాయత్‌సాగర్ చెరువు, రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నది. సభ్యులు కూడా మాట్లాడేప్పుడు కొంత క్లారిఫై చేశారు. ఆ ప్రాంతంద్వారా రోడ్డు వెళ్లేప్పుడు, ఆ ప్రాంత ప్రగతిపై నియంత్రణలు ఉండటంవలన అక్కడ 125 మీటర్ల నిడివి మాత్రమే ప్రతిపాదించబడినది. అదికాకుండ మిగిలిన ప్రాంతమంతా 150 మీటర్లుగా ఏర్పాటుచేయటం జరిగింది.

ఇటువంటి విశాల ప్రయోజనాలకోసమే అక్కడక్కడా కొన్ని నిర్ణయాలు జరిగాయి తప్ప వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే ప్రయత్నం ఎక్కడా చేయలేదు. ఒక్కొక్క జంక్షన్‌కు 80, 100 ఎకరాలు ఎందుకు అని అడిగారు. అవుటర్ రింగ్‌రోడ్డు ప్రవేశ, నిష్క్రమణలమీద నియంత్రణ కలిగిన రోడ్డు. జాతీయ రహదార్లు, రాష్ట్ర రహదాలు అవుటర్ రింగ్‌రోడ్డు దాటే ప్రదేశాల్లో వాహనాలు నలువైపులా వేగానికి అవరోధంలేకుండా ప్రయాణించటాకి 300 నుండి 400 మీటర్ల క్లోవ్ రిలీఫ్ జంక్షన్ అవసరమని, అందుకు 80 నుండి 100 ఎకరాల భూమి అవసరమని టెక్నికల్ పీపుల్ సజెస్ట్‌చేస్తే ఆ మేరకు సేకరించటం జరిగింది. ఇదేదో ప్రభుత్వం తీసుకుని అక్కడేదో వ్యాపారం చేయాలని, ఇంకొక కార్యక్రమం ఏదో చేయాలని, నష్టపెట్టాలనే ఆలోచన ఏదీ లేదని మనవిచేస్తున్నాను. 150 కిలోమీటర్ల వేగం మనకు ఎందుకనే విషయం కూడా కొంతమంది సభ్యులు ప్రస్తావించారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం భారతదేశంలో 150 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించటానికి రోడ్లు అనుకూలంగా ఉండాలనే సజెషన్‌ను తీసుకుని ఆ స్టాండర్డ్స్ ప్రకారంగా రోడ్డు నిర్మాణం చేస్తున్నాము.
సా.4.10

ఔటర్‌ంగ్ రోడ్ నిర్మాణానికి కిలోమీటర్‌కు రు. 25 కోట్లు ఎందుకౌతుందన్నారు. సహజమే. అందరికీ అనుమానం కలుగుతుంది. కిషన్‌రెడ్డి గారు నేషనల్ హైవేకు కిలోమీటర్‌కు రు. 5 కోట్లలో అయిపోతుందన్నారు. నేషనల్ హైవేలో ఫోర్ లైన్స్ రోడ్ వుంటుంది. అప్పటికే వున్న రెండు లైన్ల రోడ్డుని కొద్దిగా వెడల్పు చేసి ఒక లేయర్ వేస్తే ఐదు కోట్లతో అయిపోతుందని సింపుల్‌గా ఎవరికైనా అర్థమైపోతుంది. ఇప్పుడు మనం వేస్తుంది ఎనిమిది లైన్ల రోడ్డు మాత్రమే కాకుండా రెండు వైపులా సర్వీస్ లైన్ల నిర్మాణం మరియు ఎన్నో రకాల స్ట్రక్చర్స్ వుంటాయి. అందుకొరకే మీరు పిక్చర్ చూడాలని మనవి చేస్తున్నాను. ఈ రోడ్డు నిడివి 160 కిలోమీటర్లు ఎక్కడా రెడ్ లైట్ పడే అవకాశం లేదు. ఎక్కడా ఆగకుండా పోవడానికి అనుగుణమైన రోడ్డు. అందు చేత రు. 25 కోట్లు అవుతుంది. అంటే దీనికి మామూలుగా పేపర్ల మీద సమాధానం చెప్పడం కష్టమౌతుంది. మీరు రండి పిక్చర్ చూడండి. చూసి సజెషన్స్ ఇవ్వండి. రెండు లైన్ల రోడ్డును కొద్దిగా వెడల్పు చేసి నాలుగులైన్ల రోడ్డుగా మార్చడానికే ఐదు కోట్లు అయితే ఎనిమిది లైన్ల రోడ్డును ఎనిమిది అడుగుల హైట్‌తో సర్వీస్ రోడ్స్‌తో, ఎన్నో స్ట్రక్చర్స్‌తో వస్తున్న ఈ రోడ్డు నిర్మాణానికి రు. 25 కోట్లు అవుతుందని సింపుల్‌గా ఎవరైనా కాలిక్యులేట్ చేయవచ్చు. మీరు భూమి ఖరీదులన్నీ కలిపి ఇది రు. 50 కోట్లు అవుతుందంటే అది కరెక్ట్ కాదు. ఇంతకుముందు జీవన్‌రెడ్డి గారు చెప్పారు. హైదరాబాదులో భూమి ఖరీదులు ఎందుకు పెరిగిపోతున్నాయన్నారు. హైదరాబాదులోనే పెరుగుతున్నాయి కాని శ్రీకాకుళంలో కాని, మహబూబ్‌నగర్‌లో కాని లేకపోతే గద్వాలలో కాని, ఇంకొకచోట కాని పెరగలేదే? హైదరాబాదు చుట్టుపక్కల వచ్చిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన పెరిగాయి. మరి హైవే ప్రక్కనున్న భూముల రేట్లు పెరిగాయంటేఅది పెద్ద అడ్వాంటేజే అని మేమంటున్నాము. ఈ రోడ్డు వలన రేపు ఐదు కిలోమీటర్ల పరిధి వరకు కూడా భూముల రేట్లు పెరుగుతాయి. దాని వల్ల అన్ని కుటుంబాల ఆర్థిక పరిస్థితి మారిపోతుందని మనవి చేస్తున్నాను. పెద్ద ఎకానమీ దీని వల్ల వస్తుందని మీకు తెలియజేస్తున్నాను. ఇవన్నీ మనం పక్కన పెట్టేసి చిన్న చిన్న విషయాల కోసం బురద చల్లడం, ఇది ఏదో ప్రభుత్వం తప్పు చేసినట్లు ప్రజల్లో అపోహలు కల్పించటానికి ప్రయత్నం చేయవద్దని సభ్యులకు మనవి చేస్తున్నాను. కొన్ని చిన్న చిన్న విషయాలు కూడా మీరు చెప్పారు. డి కె టి పట్టాలకు మీరు డబ్బులివ్వటం లేదని వారు చెప్పారు. ఇవ్వలేదని ఎవరు చెప్పారు? ఎప్పుడు చెప్పాము మేం ఇవ్వమని? ఏ ప్రాజెక్టులో ఎక్కడ అసైన్డ్ ల్యాండ్ తీసుకున్నప్పటికీ కాంపెన్జేషన్ ఇచ్చే సాంప్రదాయం ఈ రాష్ట్రంలో లేదు. ఎక్స్ గ్రేషియా ఇచ్చే కార్యక్రమం వుంది. ఎక్స్ గ్రేషియా అన్ని చోట్లా చెల్లించటం జరుగుతున్నది.ఇక్కడ కూడా బీద వారికి ఎక్స్ గ్రేషియా ఇచ్చే కార్యక్రమమే జరుగుతోంది. ఇవ్వడం లేదని మీరు ఎందుకు నిర్ధారణ చేస్తున్నారు?

ఇవ్వమన్నామన్న నిర్ణయ మీరు తీసుకున్నారా, మేం తీసుకున్నామా? మీరు కేవలం ఇలాంటి మాటలు చెప్పి అపోహలు సృష్టించాలనే ప్రయత్నం చేస్తున్నారు. అది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. పట్టాలు ఇచ్చిన చోట్ల రోడ్డు వెళితే అలాంటి వారికి పట్టాలివ్వాలంటున్నారు. పట్టాలివ్వడానికి మేం అప్పుడే ల్యాండ్ ఐడెంటిఫై చేశాం. ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నాం. ఖచ్చితంగా ఇచ్చితీరతాం. ఎవరికైనా పట్టా ఇస్తే ఆ బీదవారి పట్టా పక్కనే రోడ్డు వేస్తామా అధ్యక్షా? అంత కామన్‌సెన్స్ లేకుండా ఈ ప్రభుత్వం వుందా? దీనిని మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేయవద్దని మనవిచేస్తున్నాను. తప్పకుండా ఎక్కడైతే బీదవారికి స్థలం పోయిందో వాళ్లకు స్థలం ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం . ఇతర విషయాలు పరిశీలించడానికి, మీలాంటి అనేక పార్టీల వారు చెప్పిన అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని చేయడానికి ముఖ్యమంత్రి గారు కేబినెట్ సబ్ కమిటీ వేశారు. మీరు చెప్పారు. ఒక చోట ప్రభుత్వం నిర్ణయించిన ధరే ఇంత పెద్దయెత్తున వుంటే మీరు ఆ ప్రాంతంలోని రైతులకు ఇస్తున్న మొత్తం చాలా తక్కువగా వుందన్నారు. పెద్దయెత్తున ఆక్షన్ జరిగింది. మరి నష్టపరిహారం పెంచాలన్నారు. అలాగేఎవరి ఇళ్లయితే పోతున్నాయో అలాంటి వారిలో కొంతమంది తమ జీవిత కాలమంతావెచ్చించి ఎంతో కష్టపడి గడించుకున్నటువంటి సొమ్మంతాపోసి తమ ఇంటి మీద పెడితే, ఆ ఇల్లు పోతే ఎట్లా అన్నారు.

అలాగే కొద్ది భూమి వున్న రైతాంగం యొక్క భూమి పోయే సందర్భం వస్తే అది వారి పాలిట శాపం కాకూడదని మా కాంగ్రెస్ పార్టీ సభ్యులే అనేక మంది చెప్పారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకునే నిన్నటి వరకు ఈ రాష్ట్రంలో మీరుఅనుసరించిన పద్ధతుల ప్రకారమే ఆనాడున్న 1894 యాక్ట్ మీద మీరు చేసిన ప్రకారమే చేయడం జరుగుతున్నది. మీరు ఏనాడూ ప్రత్యేకమైన ప్యాకేజీలు ఇవ్వలేదు. అయితే ఈ నాడు దీనికి ఒక ప్రత్యేకమైన ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి గారు అప్పుడే కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఒక కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు నష్టపోతున్న రైతంగానికి కాని, కుటుంబాలకు కాని ఈ సభ ద్వారా ప్రభుత్వం చెప్పదలచుకుందేమంటే మీకు అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. మీరు ఎవరి మాటలు నమ్మవద్దని మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం ఆదుకున్నదానికంటే ఎక్కువగా ఇంకొక ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఎప్పుడూ ముందుకు రాలేదని మనవి చేస్తున్నాను. మేమా భూములు పంచుకుతిన్నది? రాష్ట్రంలో మూడు లక్షల 20 వేల ఎకరాల భూమి పేదలకు ఇచ్చాం. ఈ విషయం మిత్రులు నర్సింహయ్య గారు ఒకసారి చెప్పివుంటే మేం సంతోషించి వుండే వారం. ఇలాంటి కార్యక్రమం గడచిన ప్రభుత్వం పది సంవత్సరాల్లో చేయలేదు. నేను అంటున్నాను. ఆ భూమిని మేం కూడా ఆకాశం నుంచి తేలేదు. ఈ రాష్ట్రంలోనే అవైలబుల్‌గా వున్న భూమికి పట్టా ఇచ్చే ఉదారత కూడా మీకు ఆనాడు లేకపోయిందే? ఈ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంన్నర కాలంలోనే ఆ కార్యక్రమాన్ని చేసింది. మళ్లీ మూడవ విడత పంపిణీ చేయాలన్న ఆలోచన చేస్తున్నామని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో వుండే ఆర్ ఆర్ పాలసీ అత్యుత్తమమైన పాలసీ అని మనవి చేస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తరువాత పెద్దయెత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టాలంటే ప్రస్తుతమున్న ఆర్ ఆర్ పాలసీని రివైజ్ చేసి కొత్త పాలసీని ఆర్ అండ్ ఆర్(Resettlement & Rehabilitation) కి సంబంధించితెచ్చిన పాలసీ దేశంలోనే అత్యుత్తమమై నదని మనవి చేస్తున్నాను. మీరు ఆనాడు చేయలేకపోయారే? ఈ నాడు దీని ద్వారా అన్ని ప్రాంతాల ప్రాజెక్టులకు ఇబ్బంది లేకుండా కార్యక్రమాలు సాగుతున్నాయని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని మనవి చేస్తున్నాను. మేమా పేదలకు వ్యతిరేకంగా చేస్తున్నది? ఇళ్లు కూలుస్తున్నారు, పేదలకు ఇళ్లు లేకుండా చేస్తున్నారు అలాంటి వాళ్లకు పట్టాలివ్వాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పేద ప్రజలకు ఇళ్లపట్టాలివ్వడం కోసం రు. 500 కోట్లు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టుకోవడం జరిగింది. గత పది సంవత్సరాల కాలంలో మీరు కనీసం వంద కోట్లు అయినా పెట్టారా అని అడుగుతున్నాను. గ్రామాలలో ఈ రోజు ఇళ్లు

కట్టడానికి స్థలం లేదు, వున్నటువంటివి పేదలకు పంచడం జరిగింది, వున్న పెద్ద రైతులు కూడా చితికి భాగాలై చిన్న చిన్న రైతులయ్యారు. ఇంకా ప్రభుత్వ భూమి గ్రామాల్లో అందుబాటులో లేకపోతే క్రిక్కిరిసిన గ్రామాల్లో పేదవారికి ఇళ్లు కట్టడానికి కష్టమౌతుందని ఆనాడు అందరూ కలిసి ముఖ్యమంత్రి గారికి చెపితే వారు రు. 500 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఈ రోజు జిల్లాల్లో చూడండి. పెద్దయెత్తున పేదలకు ఇళ్లను నిర్మించే కార్యక్రమంలో, ల్యాండ్ అక్వైర్ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు నిమగ్నమై వున్నారు. సి పి ఐ, సిపి ఎం పార్టీల మిత్రులు పేద ప్రజల పట్టాల కోసం పని చేసే పార్టీలు కనుక వారు దీనికి హర్షించాలని కోరుతున్నాను. గత పది సంవత్సరాల కాలంలో మనం ఏ వర్గాల ప్రజల కోసం పని చేశామో, దెబ్బలు కాచామో, ఏ వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం మనం కలిసి పని చేయాలనుకున్నామో ఆ వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం ఈ ప్రభుత్వం వెళుతున్నదా లేదా అన్నది మీరు ఒకసారి గుండెల మీద చేయి వేసుకొని చెప్పాలని మనవి చేస్తున్నాను. నేడు 19 లక్షల ఇళ్లు కట్టే కార్యక్రమం చేస్తున్నామంటే గతంలోది ఇళ్ల కోసం బాధలు పడిన రోజులను మరచిపోయారా మిత్రులు నర్సింహయ్య గారు అని అడుగుతున్నాను. ఈ 19 లక్షల ఇళ్లను ఎవరు ఇళ్లు అడిగితే వాళ్లకు ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నది. ఇళ్ల పట్టాల కోసం గతంలో మీరు ఫైట్ చేసినా, మేం ఫైట్ చేసినా కలిసి చేసినా కాళ్లరిగేలా తిరిగిన పరిస్థితులన్నాయి.అలాంటిది ఈ ప్రభుత్వంలో మూడు లక్షల 20 వేల ఎకరాల భూమి పేదలకు ఇచ్చాం. వాళ్లింటికే అధికారులు వెళ్లి పట్టాలిచ్చే కార్యక్రమం చేస్తున్నాం. మీరు పేదలకు వ్యతిరేకమా మేం పేదలకు వ్యతిరేకమా? అందుచేత అది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఏ ప్రాజెక్ట్ చేపట్టినా చేతనైనంత వరకు అత్యంత వున్నత సేవ అందించడంలో ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందడుగు వేస్తుందని మనవి చేస్తున్నాను.

ఈ ప్రాజెక్టుకు నిధులు ఎక్కడివని అడిగారు. ఔటర్ రింగ్ రోడ్ మొదటి దశ గచ్చిబౌలి నుండి శంషాబాద్ వరకు అయ్యే మొత్తం రు. 515 కోట్లు బ్యాంకుల నుండి రుణం తీసుకోవడం జరుగుతున్నది. అలాగే బి ఒ టి, ఎమినిటి, జెబిఐసి నుండి రుణం, ఎన్ హెచ్ ఐ నుండి కొన్ని ప్రతిపాదనలు తీసుకున్నాము. ఎలాగో నిధులు సేకరించి ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. ఎక్కడా మీకు అనుమానం అక్కరలేదని మనవి చేస్తున్నాను. మేం ఇరిగేషన్ ప్రాజెక్టులు టేకప్ చేసినప్పుడు కూడా ఇలాగే అన్నారు. ఇది అసాధ్యమని అన్నారు. మీరు గతంలో అధికారంలో వున్నారు కాబట్టి అనుభవంతో ఆ మాట చెప్పారనుకున్నాం. అపోజిషన్‌లోకి వచ్చిన తరువాత కూడా ఎక్కడ ఈ ప్రాజెక్టులు పూర్తవుతాయేమోనన్న బాధతో ఈ ప్రాజెక్టులపై లొల్లి చేసే కార్యక్రమాలు చేస్తున్నారు ఏవేవో డాక్యుమెంట్స్ తెచ్చి చర్చ పెడుతున్నారు. అన్ని విషయాలూ కాన్ఫిడెంట్‌గా మాట్లాడుతున్నట్లు యాక్షన్ చేస్తున్నారు. ఫైనల్‌గా ఉత్తుత్తి డాక్యుమెంట్లు పెట్టాం , మమల్ని ఈ దఫా వదిలేయండన్నట్లు మాట్లాడుతున్నారు. ఇది ధర్మమా అని అడుగుతున్నాను. 1980లో సెంట్రల్ యాక్ట్ రద్దయినట్లు చెబుతున్నారు. మీరు రెవిన్యూ మినిస్టర్‌గా, ముఖ్యమంత్రిగా చేశారు. మీకు తెలియదా? అది 2005లో రద్దయింది. displaced persons compensation act 1980లో రద్దు కాలేదు. 1980 నాటికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఆ చట్టం ప్రకారం రెసడ్యువరీ కేసులేవైనా వుంటే ఆ కేసులను చీఫ్ సెటిల్‌మెంట్ కమీషనర్ హోదాలో రెవిన్యూ సెక్రటరీని, కమీషనర్ హోదాలో సి సి ఎల్ ఎ ని యాక్ట్ చేయమన్నారు తప్ప రద్దు చేయలేదని మనవి చేస్తున్నాను. దీనిలో మీరేమంటున్నారు? డి సి రోశయ్య ఛీఫ్ సెటిల్‌మెంట్ కమీషనర్ హోదాలో తీసుకున్న నిర్ణయాన్ని మాకు ఆపాదిస్తున్నారు. కేవలం ఈ ప్రభుత్వంలో అతను ఒక ఉన్నతాధికారిగా పని చేయడమే కారణంగా దానిని మాకు ఆపాదిస్తున్నారు. అలాగనే ఆనాడు అర్జున రావు సెటిల్‌మెంట్ కమీషనర్‌గా నిర్ణయం తీసుకున్నారు. మరి అనాటి మీ ప్రభుత్వంలో ఆ అధికారి ఆ నిర్ణయం తీసుకుంటే అది మీకు చెందదా అని అడుగుతున్నాను. ఆనాడు తీసుకున్న నిర్ణయం మీద మీరు స్టే

ఇచ్చారా? కాదు కదా? ఛీఫ్ సెటిల్‌మెంట్ కమీషనర్ హోదాలో రెవిన్యూ సెక్రటరీ కాదు సెటిల్‌మెంట్ కమీషనర్ ఇవ్వాలి. అందుచేత సెంట్రల్ యాక్ట్ క్రింద స్టే ఇచ్చే కార్యక్రమం జరిగింది.

సా.4.20

ఈనాడు అదే చీఫ్ సెటిల్‌మెంట్ కమిషనర్ ఒక జడ్జిమెంటు ఇస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వంలో చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ హోదా మీద ఇంకొక ప్రభుత్వాధికారి స్టే ఇవ్వడానికి వీలులేదు కాబట్టి , దానికి అప్పిలేట్ అథారిటీ హైకోర్టు గనుక హైకోర్టుకు ఈ ప్రభుత్వం వెళ్లింది. మీరు ఆనాడు చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ దగ్గర అప్పీల్ చేస్తే అదేమో గొప్ప కార్యక్రమం, ఈనాడు ప్రభుత్వం చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ ఆర్డర్ మీద హైకోర్టుకెళ్లి నిలుపుదల చేస్తే బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఇది సరైనది కాదని మనవి చేస్తున్నాను. చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ జడ్జిమెంటుతో ఈ ప్రభుత్వం ఏకీభవించలేదు. ఆ జడ్జిమెంటును ఈ ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. హైకోర్టులో ఫేవరబుల్‌గా ఆర్డర్ వస్తుంది, ఆ భూమిని కాపాడుకుంటామని మనవి చేస్తున్నాను. ఎవరి మీదో బురద జల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలో ఆ భూమి ప్రభుత్వానిదని, చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ ఆర్డర్‌తో ప్రభుత్వం సంతృప్తి చెందలేదని , రోశయ్య ఆరోజు ఇచ్చిన ఆర్డర్స్ మీద అన్ని విధాలా ప్రభుత్వం హైకోర్టులో వాదన చేసి ఆ భూమిని రక్షించుకుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, కేవలం కొంతమంది కోసమే ................

(ఈదశలో తెలుగు దేశం పార్టీకి చెందిన శ్రీ పి. కేశవ్ తదితర సభ్యులు వచ్చి పోడియంలో కూర్చున్నారు. తదనంతరం గౌరవ సభాపతి సూచన మేరకు తిరిగి వెళ్లి తమతమ సీట్లలో ఆశీనులయ్యారు. )

అధ్యక్షా, ఇదేదో కాంగ్రెస్ నాయకుల ప్రయోజనాల కోసమే అలైన్‌మెంటు ఛేంజ్ చేశారనే మాట చెప్పారు. ఇది కరెక్ట్ కాదు. రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్ల కొన్ని పేర్లను నా దృష్టికి తీసుకొచ్చారు, ఇప్పుడు వాటిని సభ దృష్టికి తీసుకొస్తాను. నిజానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి మోటివ్స్ వున్నా ఇలాంటి వారి తాలూకు ఆస్తులను రోడ్డు కోసం అక్వైర్ చేయడం జరుగుతుందా? వాళ్లెవరంటే ... గచ్చిబౌలిలో రామోజీరావుకు చెందిన 2.27 ఎకరాలు, హిమాయత్‌సాగర్‌లో అప్పా ల్యాండ్ 27 ఎకరాలు, అపారెల్ పార్కు ల్యాండ్ 19 ఎకరాలు, హిమాయత్‌సాగర్‌లో ఎస్.ఎస్.రే అనే ఐఏఎస్ అధికారికి చెందిన 3.23 ఎకరాలు, హిమాయత్‌సాగర్‌లో అన్వర్ సౌదాగర్‌కు చెందిన ఒక ఎకరం, వై. శ్రీలక్ష్మి, ఐఏఎస్‌కు చెందిన వెయ్యి గజాలు అక్వైర్ చేయడం జరిగింది. యశోదా హాస్పిటల్‌కు చెందిన నాలుగు ఎకరాలు, ఫిల్మ్ ప్రొడ్యూసర్ మురళీ మోహన్‌కు చెందిన 20 ఎకరాలు, ఎక్స్ ఎంఎల్‌ఏ నాగేందర్‌కు చెందిన 13 ఎకరాలు అక్వైర్ చేయడం జరిగింది. కృష్ణారెడ్డి, ఫిల్మ్ ప్రొడ్యూసర్‌కు చెందిన 8 ఎకరాలు అక్వైర్ చేశాం . సత్యం కంప్యూటర్స్‌కు చెందిన .............

(అంతరాయం )

పెద్దల కోసం ఈ ప్రభుత్వం ఎప్పుడైనా భయపడిందా? పెద్దలకు భయపడి, పెద్దల ప్రయోజనాలను కాపాడడానికి, మీ పార్టీకి చెందిన వ్యక్తుల ప్రయోజనాలను కాపాడడానికి, వారి అవసరాల కోసమే మీరు దీంట్లో ఈవిధంగా చేశారని అంటున్నారు. తప్పకుండా దృష్టి పెడతాం, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ మరియు డ్రాఫ్ట్ డిక్లరేషన్ అయిన తర్వాత తప్పకుండా ఎవరు నష్టపోయారు, ఎంతెంత ఏ ప్రాంతంలో నష్టపోయారనే వివరాలు, వారి జాబితా అన్ని రాజకీయ పార్టీల ముందు పెట్టడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. అందుకే ఈ

జాబితాను చదివాను. ఏ పెద్దలనేది నేను చూడలేదు. మూడు ప్రధానమైన మార్గదర్శకాల మధ్య అలైన్‌మెంటు ఫిక్స్ చేసినపుడు ఎంతో మంది పెద్దలు నలిగిపోయి వుండవచ్చు, దాన్ని మేము గుర్తుపెట్టుకోలేదు. మన సభలో వున్న కమాలపురం ఎంఎల్ఏ ఈటెల రాజేందర్‌గారిది ఏడు ఎకరాలు పోయింది. స్వామి సచ్చిదానందాశ్రమం వారిది మూడు ఎకరాలు పోయింది. ఎక్స్ ఎంఎల్ఏ ఉమ్మారెడ్డి తాలూకు స్నేహితులది రెండు ఎకరాలు పోయింది. ఆస్కార్ ఫెర్నాండెజ్ తాలూకు బంధువుల భూమి 29 ఎకరాలు పోయింది. అల్లూరి సీతారామరాజు, కాంగ్రెస్ ఎంఎల్ఏ కు చెందిన రెండు ఎకరాల భూమి పోయింది, మాతాలూకు శాప్ ఛైర్మన్ రాజ్ ఠాకూర్‌ది 13 ఎకరాలు ఇందులో పోయింది. ఎన్‌టిపిసి కాంపౌండుకు సంబంధించి రెండు ఎకరాలు, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వారిది రెండు ఎకరాలు, శ్రీనిధి కాలేజీ వారిది ఆరు ఎకరాలు, అలాగా మా కాంగ్రెస్ ఎంపి గిరీష్ సంఘీ కు చెందిన 50 ఎకరాల భూమి ఇందులో పోయింది. ఈ పేర్లను మీరెప్పుడు బయట పెట్టలేదే ? చిన్నచిన్న విషయాలు చెప్పి, వారి కోసం అటు తిరిగింది, ఇటు తిరిగింది, పాములా తిరిగింది రింగు రోడ్డు, 114 సార్లు మార్చేశారు అని మాట్లాడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇది కరెక్టు కాదు. ఈ విధంగా భూములు కోల్పోయిన వారిలో నాగేందర్, యశోదా హాస్పిటల్స్ వాళ్లు, అదే విధంగా ఐఏఎస్ ఆఫీసర్స్ చాలా మంది వున్నారు. ప్రస్తుతం పదవిలో వున్నవాళ్లున్నారు, రిటైర్ అయిన వాళ్లు కూడా వున్నారు. అందులో కొంతమంది కోర్టుకెళ్లారు. కోర్టు జడ్జిమెంటు గురించి ఒక సభ్యుడు మాట్లాడినపుడు కూడా చెప్పాను. కోర్టు తీర్పు తాలూకు సారాంశాన్ని చదివి వినిపిస్తాను. హైదరాబాదు మహానగరంలో చేపడుతున్న అతి ముఖ్యమైన ప్రాజెక్టులలో ఒకటి ఔటర్ రింగు రోడ్డు అని కోర్టు అభిప్రాయపడింది. ఈ నగరం దేశ విదేశాల నుంచి వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. పెట్టుబడిదారులను ఆకర్షించాలంటే పటిష్టమైన మౌలికసదుపాయాలు అవసరమనే సంగతి అందరికీ తెలుసని కోర్టు చెప్పింది. భారతదేశంలో అభివృద్ధి చెందిన బెంగుళూరు నగరంలో ట్రాఫిక్ సమస్య క్లిష్టతరం కావడం వల్ల కేంద్ర కేబినెట్ మెట్రో రైల్ మరియు బెంగుళూరు-మైసూరు హైవే ప్రాజెక్టును సత్వరమే చేపట్టాలని నిర్ణయించినది. ప్రజాబాహుళ్యానికి సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి చర్యలను అత్యవసరాలుగా భావించాలి. ఈ విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకునేటపుడు ఎంతో ఆలోచించవలసి వుంటుంది ఎందుకంటే సామాన్య ప్రజలకు సేవలందడంలో ఏ కొంత ఆలస్యమైనా ఎంతో నష్టం జరుగుతుంది. సహజంగానే పెద్ద ఎత్తున్న ఖర్చు అయ్యేటటువంటి ప్రాజెక్టులో ఒకరోజు ఆలస్యమైనా ఖరీదు పెరిగి కోట్ల రూపాయాల నష్టానికి కారణం కావచ్చు . సహజంగా ఈ నష్టాన్ని ప్రజలే భరించవలసి వుంటుంది. ఒక ముఖ్యమైన వ్యక్తి, రామోజీరావుగారు కోర్టుకెళితే ఈవిధంగా కోర్టు అభిప్రాయపడింది. దీంట్లో ప్రభుత్వానికి ఫేవర్‌గా తీర్పునివ్వడం జరిగింది. రెండు, మూడు కేసుల తీర్పులు చదవడానికి నాదగ్గర వున్నాయి. ఇంకొక కేసులో – వాది చూసిన మూడు అలైన్‌మెంట్లను కోర్టు పరిశీలించింది. వాదనలో ఒక ఆరోపణను పరిశీలిస్తే, ప్రతివాది ప్రతిపాదించిన అలైన్‌మెంటు ఎంతమాత్రం హేతుబద్ధం కాదని మరియు వాదనను ఉద్దేశ్యపూర్వకంగా నష్టపరచడానికై చేసిన చర్యని, ప్రజా ప్రయోజనం కోసం కాదని కోర్టు స్పష్టంగా చెప్పింది. అలైన్‌మెంటు మార్పు చేయడంలో గాని, తీసుకున్న చర్యలలో గాని ఎక్కడా కూడా వ్యక్తిగత ప్రయోజనాలు లేవని, ఎవ్వరికీ నష్టం చేసే చర్యలు కాదని కోర్టు అభిప్రాయపడింది. ప్రతివాదులు ఉద్దేశ్యపూర్వకంగా చేసిన ఆరోపణలకు ఎటువంటి ఆధారాలు లేవు. ఔటర్ రింగురోడుఎ వెడల్పు చేయడంలో భాగంగా అలైన్‌మెంటులో చేసిన మార్పులు అధికార పరిధిలోనివే . ఇది ఒక రకంగా పునఃపరిశీలన తర్వాత గుర్తించిన అవసరం . ప్రతివాదుల భూమిని సేకరించడం చట్టబద్ధమే . ఈ రెండు తీర్పులను సభ్యుల అవగాహనకోసం, ప్రజలు తెలుసుకోవాలని చదివాను. కోర్టులు తప్పుబట్టాయని కొంతమంది గౌరవ సభ్యులు చెప్పారు. కోర్టులు తప్పుబట్టలేదు. ఈ చర్య అత్యవసరమని చెప్పారు. మనం ఇంటర్‌ఫియర్ అయితే కోట్ల రూపాయల

ప్రజాధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం వుం దని చెప్పారు. దీంట్లో ప్రభుత్వానికి ఎటువంటి దురుద్దేశ్యాలేవని కూడా చెప్పారు. టెక్నికల్‌గా అలైన్‌మెంటు ఛేంజ్ చేయడమన్నది అవసరమని చెప్పారు. ఎవరినీ నష్టబెట్టే కార్యక్రమం కాదని కోర్టులు చెప్పాయి. మీకు కోర్టుల మీద నమ్మకం లేకపోతే నేనేమీ చేయలేను. మీకు నిజంగా కోర్టుల మీద నమ్మకం ఉంటే ఈవిషయాన్ని ఇక్కడితో వదలిపెట్టి మీరు చెప్పినటువంటి విషయాలను పరిశీలిద్దాం, అందుకు మేము సిద్దంగా వున్నాం . పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఇచ్చే కార్యక్రమం చేస్తాం . డికెటి పట్టా భూములకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఇంతకు ముందే నిర్ణయం చేశాం, ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం . కొంచెం విస్తీర్ణంలో వున్న రైతుల భూమి పోతే వాళ్లు ఇళ్లు ఖాళీ చేసి ఎక్కడికి వెళ్లాలని అడిగారు. అటువంటి వారికి సంబంధించిన విషయాలను పరిశీలించడానికి ముఖ్యమంత్రిగారు కేబినెట్ సబ్ కమిటీని వేశారు. ఆ కమిటీ విశాలంగా ఆలోచన చేసి సిఫారసులు చేస్తుంది, ఆమేరకు వారిని ఆదుకోవడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తారు. రాష్ట్రంలో ఇంతకు ముందెప్పుడూ కూడా ప్రత్యేకమైన ప్యాకేజీ ఇవ్వలేదు, 1890 నాటి చట్టానికి అనుగుణంగా వ్యవహరించిన పాపాన పోలేదు. మొట్టమొదటగా మేము చేస్తున్నాం, రాష్ట్రంలో అనేక గొప్ప కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను. అన్నీ మీకు హాస్యంగానే కనిపించవచ్చు, మీరు అన్నీ నవ్వుతూనే తీసేయవచ్చు . కానీ ఈరోజు ఒక్కొక్కటే రిజల్ట్స్ వస్తున్నాయి. మీరెందుకు దాన్ని హర్షించలేకపోతున్నారని అడుగుతున్నాను.

ఈరోజు ఐ.టి. ఎగుమతుల్లో దేశంలోనే మనం ప్రథమ స్థానంలో ఉన్నాం . నేషనల్ ఎక్స్‌పోర్ట్స్ కంటె 20 శాతం ఇంకాఅధికంగా వున్న విషయాన్ని మీరు మరచిపోవద్దని మనవి చేస్తున్నాను. నేషనల్ గ్రోత్ రేటుతో తీసుకుంటే 30 శాతం దాటిపోయిందనే విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి. ఈరోజు దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తూ హైదరాబాదు పరిసర ప్రాంతాలలో తమ పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి వస్తున్న విషయాన్ని కూడా మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇదంతా ఈ ప్రభుత్వ సమర్థతకు, ఈ ప్రభుత్వ స్టెబిలిటీకి, ఇక్కడ తీసుకున్న విధాన నిర్ణయాలకు సంకేతమని నేను మనవి చేస్తున్నాను. (కం)
సా.4.30

ఎపిఐఐసి కోకాపేటలో తెలియచేశాము. కోకాపేటలో పోయిన ఎస్‌సి పీపుల్‌కు 200 గజాల హౌస్ సైట్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వారికి ఈ విషయమై అర్థమయ్యేట్టు చెప్పడం జరిగింది. ఈ హైదరాబాదు పరిసర ప్రాంతాలలో అసైన్‌మెంట్ చేయడానికి భూమి ఇచ్చే అవకాశం 1961 నుండి లేదు. ఎవరైనా కొంతమంది అనాథరైజ్డ్ ఆక్యుపెంట్సు ఉంటే వారు నిజంగా పేదవారు అయితే వారికి అవసరమైన ఇళ్లు కట్టడానికి ప్రభుత్వం కన్సిడర్ చేస్తుంది. ఈ రోజు అక్కడ ఉన్న రేట్ల ప్రకారం బెనిఫిషియర్సుకు ఇచ్చేది ఆక్షన్ రేట్సు ప్రకారం దాని ఖరీదు రు.60 లక్ష అవుతుంది. అంతకంటే మరొక మార్గం చేయడానికి లేదు. అసైన్‌మెంట్ చేయడానికి వీలు లేదు. అసైన్‌మెంట్ చేసినా అతనికి ఆ భూమి అమ్మడానికి హక్కు లేదు. పిఒటి యాక్టు 9/70 ఉంది. ఇది ఒకటే ప్రయోజనకరమైనదని మనవి చేస్తున్నాను. మీరు రెచ్చగొడితే వారి కుటుంబాలకు నష్టం చేసినట్టు అవుతుంది. ఈ ప్రభుత్వ స్టాండ్ కరెక్ట్. 200 గజాల భూమి ఇవ్వడం ద్వారా వారికి ప్రభుత్వం మేలు చేసినట్టు అవుతుంది. ఇంతకంటే అవకాశం లేదని మనివి చేస్తున్నాను. కొన్ని ఎపిఐఐసి ల్యాండ్స్ విత్‌డ్రా చేశారని చెప్పారు. హుడాలో ఇప్పటివరకు ప్రజల భూమిని ప్రయివేటు వ్యక్తులు భూమిని అక్వైర్ చేసి ఆక్షన్ వేసిన సందర్భం లేదు. హుడా సేకరించిన భూమిలో ప్రయివేటు వ్యక్తుల భూమి కేవలం 19 ఎకరాలు మాత్రమే. కొన్ని సందర్భాలలో కొన్ని సర్వే నెంబర్ల మధ్య ఉన్న భూమి తీసుకోవడం జరిగింది. అది ప్రాజెక్టు అవసరాలకు తీసుకోవడం జరిగింది. డబ్బు కోసం ఆక్షన్ వేసిన సందర్భాలు హుడాలో లేవు. మొన్న

ప్రభుత్వ భూమి ఆక్షన్ వేయడం జరిగింది. పేదల భూమి తీసుకుంటున్నారని నా స్నేహితులు కూడా అడిగారు. దురదృష్టం ఈ రాష్ట్రంలో వాస్తవం ప్రజలకు తెలియకుండా నాటకం ఆడే పరిస్థితి సాగిపోతుంది. ప్రభుత్వ భూమి ఆక్షన్ వేస్తే అది ప్రయివేటు భూమి క్రింద ప్రొజెక్ట్ చేస్తున్నారు. హూడా ప్రయివేటు వ్యక్తుల భూమి తీసుకొని వ్యాపారం చేస్తుందని అన్నారు. హుడా ప్రయివేటు వ్యక్తుల భూమిని తీసుకునే అంశమే లేదని మనవి చేస్తున్నాను. ప్రయివేటు భూములను తీసుకొని వ్యాపారం చేసే ప్రక్రియ ఇప్పటివరకు చేపట్టలేదు. హుడా కాని హౌసింగ్ బోర్డు కాని నేడు ఎపిఐఐసి అనే మూడు సంస్థల ద్వారా నిర్మాణం చేపట్టాము. దీనిలో దాపరికము లేదు. ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రశ స్తమైన ప్రాజెక్టుల నిర్మాణం చేయడానికి నిధులు సమీక్షించడంలో ప్రభుత్వ భూములుంటే అవి అమ్ముతున్నాము. కొన్ని భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. కొన్ని భూములను అమ్మి నిధులను సేకరించాలనే విధాన నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించిందని మనవి చేస్తున్నాను. నిన్న కోకాపేటలో ఆక్షన్ వేయవచ్చు. దీని గురించి గడచిన శాసనసభలో ప్రకటించాము. మిమ్ములను కాని ప్రజలను కాని మభ్య పెట్టాలని చేసే చర్య కాదని , అటువంటిది ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు జరగలేదని ఈ ప్రభుత్వ కాలంలో లేదని గమనించాలి. ఈ రాష్ట్రంలో స్థిరత్వం కలిగిన ప్రభుత్వ ఉండడం వల్ల గణనీయమైన వృద్ధిని చూసి అట్రాక్ట్ అయి ఇతర రాష్ట్రాలలోని పారిశ్రామిక వేత్తలు వేలంవెర్రిగా భూమి కొంటే , కొన్నవారిది వేలం వెర్రా లేక రాష్ట్ర ప్రభుత్వానికి వేలంవెర్రా అని అడుగుతున్నాను. వారు కొనుక్కుంటే మేము ఏమి చేస్తాము? ఎందుకు కొన్నారో వారిని వెళ్లి అడగండి. విపరీతమైన రేట్సు వచ్చాయంటే రాష్ట్ర ప్రభుత్వానికి వేలంవెర్రా? ఎపిఐఐసి భూములను ఉపసంహరించడం చూశాను. ఇలా ఉపసంహరించే ప్రక్రియ ఆ అధికారులు ఇచ్చిన నివేదికల అభిప్రాయం మీద ఇప్పుడే జరిగింది. మీ కాలంలో ఇలాంటి సాంప్రధాయం ఉందా, లేదా? మీరు చెప్పాలి. ఇదేదో ఇప్పుడే జరిగినట్టు అంటున్నారు. క్రింద స్థాయిలో భూములు అక్వైర్ చేయడానికి చూస్తూ ఉంటారు. అక్కడ కొన్ని కారణాల వల్ల కొనిన సందర్భాలలో ఉపసంహరించే కార్యక్రమం మీరు కూడా చేశారే. కొన్ని సందర్భాలలో అధికారులు ఇచ్చిన నివేదికల మీద నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది . ప్రతి ఒక్కటి దోపిడీ చేసే కార్యక్రమం అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఒక సందర్భంలో లెటర్ వ్రాశారు. ఇది కౌంటర్ కాదు. అప్పటి సిఎమ్ ఆఫీసు (చంద్రబాబు గారి ఆఫీసు)న్తుండి ఒక లెటర్ వెళ్లింది. సుబ్రహ్మణ్యం ఐఎఎస్, వైస్‌ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్,APIIC LTD., హైదరాబాదు వారు దీనిలో "Please find with the representation submitted by Smt. Anuradha, Sridevi and others requesting for deleting their lands at Puppalguda from land acquisition. It is also represented that their lay out has already been approved by the HUDA. This may be processed and immediate necessary action may be taken and action taken in the matter may be intimated to this office for information. ఇటువంటిదే ఇంకొక లెటర్ మీరు వ్రాశారు. "Dear Subramanyam, it has been represented to the Chief Minister by Smt.Vijaya Nirmala W/o. GSR Krishna Murthy and Smt. Laxmamma W/o. Agaiah that the notices were issued to them to hand over their lands in Nanakramguda, Sherilingampally Mandal, Ranga Reddy District to the Government under the Land Acquisition Act for the development of new projects by the APIIC Ltd. They have request not to take action in the matter. The Chief Minister desires that the matter may please be examined. The Chief Minister also desires that no action is taken without the clearance from this Office. A detailed report in the matter may please be sent to this office for apprising the Chief Minister. తరువాత సబ్సీక్వెంట్‌గా ల్యాప్స్ అయిపోయింది. ఇది తప్పు అని నేను అనడం లేదు. అనేక విషయాలు రెప్రజంట్ చేస్తున్నప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినవి ఉన్నాయి. ఇలాంటి సందర్భాలలో ల్యాండ్ అక్విజిషన్ ప్రపోజ్ చేసినవి ల్యాప్స్ అవడమో విత్‌డ్రాయల్ చేయడమో జరుగుతుంది. ఇది మీ కాలంలో పెద్ద ఎక్స్‌టెంట్ జరిగిందని చెబుతున్నాను. ఇదేదో ఘోర

తప్పిదం చేసినట్టుగా మాట్లాడడం కరెక్ట్ కాదు. భూములు అక్వైర్ చేయడం గడచిన కొంత కాలంగా మీరు ఒక అభిప్రాయం చెప్పారు. ఇది పెద్దయెత్తున మీ కాలంలోనే నిర్ణయం తీసుకున్నారు. నిధులు సేకరించడానికి భూములను అమ్మాలన్నా రైతుల దగ్గర నుండి సేకరించడం కొత్త కాదు. వారి పార్టీ అధికారంలోకి రాలేదు (కమ్యూనిస్టు పార్టీని ఉద్దేశించి)కాబట్టి వారు అటువంటి నిర్ణయం చేయలేదు. తెలుగుదేశం పార్టీకి ఈ అవకాశం లేనే లేదు. ఈ ఆరోపణలు చేయడానికి మీకు అవకాశం లేనేలేదు. ఇటువంటి నిర్ణయాలన్నీ మీ సందర్భంలో మీరు చేసినవేనని మనవి చేస్తున్నాను.

సా. 4.40

ఇవ్వాళ చాలా మంది శాసనసభ్యులు అనేక విషయాలు చెప్పారు. ఎం.ఐ.ఎం వాళ్లు, వక్ఫ్ ల్యాండ్ ఆక్రమణకు గురైందని చెబుతున్నారు. తప్పకుండా ఆ ల్యాండ్‌ను కబ్జాదారుల చేతి నుండి తీసుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. దేవాదాయ ఆస్తులు, వక్ఫ్ ఆస్తులు, క్రిస్టియన్ ఆస్తులను కాపాడుతాము. గడచిన కాలంలో యాభై లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశాము. చాలా మొత్తం భూమి ఇవ్వాళ బీదల నుండి ఇతరుల చేతికి వెళ్లిపోయింది. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత కొంత ఎక్సరైజ్ బిగిన్ చేశాము, కొంత ఎవేర్‌నెస్ క్రియేట్ చేశాము. చాలా ప్రాంతాలలో పెద్దల దగ్గర నుండి తీసుకొని అందజేసే కార్యక్రమం చేస్తున్నాము. మీకు తెలుసు. ఇంత పెద్ద ఎత్తున నాటుకుపోయినటువంటి వాటిని ఒకేసారి చెయ్యలేము. ప్రభుత్వం ఆ దిశవైపు పరుగులు తీస్తుంది. తప్పనిసరిగా పేదలకు ఆ భూమి ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తాము. నర్సింహయ్య గారు మాట్లాడుతూ 90 ఎకరాలని అన్నారు. అది కరెక్ట్ కాదు. రిలయెన్స్‌కి , ఎస్.ఇ.జెడ్‌కి ల్యాండ్ ఇచ్చామన్నారు. ఎక్కడా ఇలాంటి నోటీసులు ఇచ్చే కార్యక్రమం జరగలేదు. దేవేందర్ గౌడ్ గారు చాలా విషయాలు లేవనెత్తారు. డి.యం ఇచ్చినటువంటి సర్వే నెంబర్ మొత్తం ఇచ్చారు. ఏ పార్ట్, ఎవరిదనే విషయం కూడా తెలియదన్నారు. ఇలాంటి పెద్ద ప్రాజెక్టులను టేకప్ చేసినప్పుడు ఒక ఇంటిమేషన్ లాంటిదే డ్రాఫ్ట్ నోటిఫికేషన్. డిక్లేరషేన్ ఇచ్చినప్పుడు తప్పనిసరిగా ఆ పార్ట్‌ని ఇంటిమేట్ చేస్తాము. ఇది ఒక ఇంటిమేషన్ లాగ ఇచ్చి ఇతర ప్రయోజనాల కోసం వె ళ్లొద్దని ఒక హెచ్చరిక చేసే కార్యక్రమం జరిగింది. ఇలాంటి పెద్ద ప్రాజెక్టులు చేసినప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఇవన్నీ సరిదిద్దే ప్రయత్నం చేస్తాము కాని ప్రజెక్ట్‌నే తప్పుపట్టే కార్యక్రమం చెయ్యవద్దని మనవిచేస్తున్నాను. దేవేందర్ గౌడ్ గారు లేవనెత్తిన అంశాలు టెక్నికల్ యాస్పెక్ట్స్‌లో ఉన్నాయి.

అధ్యక్షా, గత ప్రభుత్వం కన్సల్‌టెంట్‌ను నియమించి అవుటర్ రింగ్ రోడ్‌కు అలైన్‌మెంట్ చెయ్యడం జరిగింది. దీని మీద ఎటువంటి అభ్యంతరం రాలేదు, ఇప్పుడు ఎందుకు మార్చారు అన్నారు. అధ్యక్షా, అలైన్‌మెంట్‌లో కొన్ని సమస్యలను గమనించడం జరిగింది. 725 ఇళ్ల నిర్మాణాలు అక్కడ ప్రభావితం అయితే, వివిధ ప్రార్థనా స్థలాలు అలాగే జాతీయ పార్క్స్ ప్రభావితం అవుతుంటే దాంట్లో కొన్ని తగ్గించి చెయ్యవలసిన అవసరం వచ్చింది. అవుటర్ రింగ్ రోడ్‌కు 25 మీటర్ల కారిడార్ ఎందుకు, నిపుణులను సంప్రదించారా అన్నారు. దానికి మేము చెప్పడం జరిగింది. భారతదేశంలో మూడు వందల అడుగులకు మించి లేదు, అయిదు వందల అడుగులు ఎందుకని అన్నారు. అది కరెక్ట్ కాదు. 150 కిలో మీటర్లను ఏ ఏ ప్రయోజనాల కోసం వెయ్యడం జరిగిందో స్పష్టం చెయ్యడం జరిగింది. ప్రతి దానికి చాలా డీటెయిల్డ్‌గా అధికారులు ఇన్‌ఫర్మేషన్ ఇస్తారు. ఈ ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాల కోసం, కొన్ని వర్గాల ప్రయోజనాల కోసం ఎక్కడా తప్పు చేసిన సందర్భాలు లేవని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఇతర అంశాలున్నాయి. బీదలకు సంబంధించి అన్ని పార్టీలు చెప్పిన అంశాలు ఉన్నాయి. కొద్ది భూమి కలిగి నష్టపోయినటువంటి వారికి, ఫేజ్.2లో, ఫేజ్.3లో అరవై నిర్మాణాలు పోతున్నటువంటి వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వాలనేది క్యాబినెట్

సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటుంది, క్యాబినెట్ సబ్ కమిటీ నివేదికను ఇస్తుంది. కేవలం 1894 చట్టం ప్రకారం కాంపెన్సేషన్ కాకుండా వారికి అన్ని విధాలా ప్రయోజనం కలిగేటట్లు రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తుందని, క్లారిఫికేషన్స్ వచ్చినప్పుడు డీటెయిల్డ్‌గా చెబుతాను. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతారు. ఏమైనా ఆన్సర్ కానివి ఉంటే క్లారిఫికేషన్స్‌లో వస్తాయి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి కొన్ని జి.ఒలు పంపిస్తాను. ఒకటి జి.ఒ.నెం. 1092, తేది 6.6.2002, అన్ని సర్వే నెంబర్లలో సుమారు మూడు వందల ఎకరాలు, ఇవన్నీ గవర్నమెంట్ ల్యాండ్స్ అని ఆ జి.ఒ డిక్లేర్ చేసింది. అదే మాదిరిగా గెజెట్ నెం.500, 450, తేది 1.8.2006 , అది కూడా గవర్నమెంట్ ల్యాండ్స్ అని చెప్పిన గెజెట్. అదే మాదిరిగా 1961, తేది 19.11.2005, సుమారు మూడు వందల ఎకరాలు ఏ రీజన్ లేకుండా ఎలాంటి ఎక్స్‌ప్లనేషన్ లేకుండా డీనోటిఫై చేసింది. గెజిట్ 807, తేది. 25.11.05, తరువాత మళ్లీ సి.ఎల్.ఆర్ నెంబర్ అని పెట్టారు. సి.ఎల్.ఆర్ కరెస్పాండెన్స్ లేదు. అది ఎరోనియెస్‌లీ చేసామని డిపార్ట్‌మెంట్ ఒప్పుకున్నారు. జనార్ధన రెడ్డి గారు సి.ఎల్.ఆర్ గురించి అడిగారు. ఏ విధంగా ఇచ్చారు, ఎట్లా ఇచ్చారు, ఎవరు ఇచ్చారు? ఎవరైతే ఇలాంటి జి.ఒలు ఇచ్చారో వారిని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి ఛైర్మన్‌గా చేశారు. ఇలాంటి పనులు చేసిన వారికి ప్రమోషన్ ఇచ్చి, రిటైర్‌మెంట్ అయిన తరువాత ఆయన దగ్గరకు వెళ్లి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి ఛైర్మన్‌గా చేశారు. ఆయనే హరిహరన్. తెలిసే చేశారా? ఏ విధంగా చేశారని అడుగుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఆ జి.ఒలను నాకు పంపిస్తే I will get it examined and come back.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఎవాక్యూ ప్రాపర్టీస్‌కి సంబంధించి జి.ఒలు ఇష్యూ అయ్యాయి. కోర్టులో వేసాము. ఆ ప్రాపర్టీలను కాపాడుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: డీనోటిఫై అయినంత మాత్రాన ప్రాపర్టీ ఎవరికైనా వెళ్లిపోతుందా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: డీనోటిఫై ఎందుకు చేశారు? Why you have done?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: లేటెస్ట్ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం నోటిఫై అసలు చెల్లదు. సభను తప్పుదారి పట్టిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, 7500 కోట్ల రూపాయల ప్రాపర్టీ అది. అందుకోసం నేను అడుగుతున్నాను. తప్పు చేసేది మీరు. ఏదో విధంగా కోర్టులో విన్ అవ్వాలని అనుకుంటున్నారు. వాళ్లకు సిన్సియారిటీ ఉంటే ఎవరు చేశారు ఇది, ఎందుకు జరిగిందో చెప్పాలి. విజిలెన్స్ రిపోర్ట్స్ ఉన్నాయి. ఎంక్వయిరీ చెయ్యలేదు వాళ్లు. ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటీ వెయ్యండి. అందరం కూర్చొని ఆలోచిద్దాము. 500 ఎకరాలు, 7500 కోట్లరూపాయలు విలువ చేసే ఆస్తి. దీనిని ప్రొటెక్ట్ చెయ్యడం కోసం అవసరమైతే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకు వెళ్దాము. దాని మీద ఈరోజు చర్చ కూడా ఉంది. నేను కొత్తగా చెప్పడం లేదు. ఎవాక్యూ ప్రాపర్టీస్ మీద ఈరోజు షార్ట్ డిస్కషన్ ఉంది. మంత్రి గారు ఎవాయిడ్ చెయ్యడం, కావాలని ఏదో జి.ఒ ఇచ్చారని తప్పించుకోవడం మంచిది కాదు. వారికి ఏదో మోటీవ్ ఉంది. ఆ ఉద్దేశ్యంతో చేశారు. ఫ్లోర్ లీడర్స్ కమిటీ వెయ్యమనండి.

సా. 4-50

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, రెండు సంవత్సరాల మూడు మాసాల క్రితం మా ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత చాలా మందికి అసలు ఈ ప్రభుత్వం అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో తగు శ్రద్ధ వహించదేమో అనే భావన, కేవలం రైతాంగం, లేకపోతే రూరల్ ఎకానమీ, రైతుల ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, సంక్షోభంలో ఉన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు కాబట్టి నగరాల పెరుగుదల, ఎదుగుదలలో మా ప్రభుత్వం శ్రద్ధ చూపించదేమోననే భావం ఉండేది. ఐ.టి. రంగంలో అంతకు ముందున్న పెరుగుదల కూడా ఉండదేమోననే అనుమానాలు చాలా మందికి ఉన్నాయి. ఇంతకు ముందు మా మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. ఆయన చాలా డీటైల్డ్‌గా చెప్పిన తరువాత నేను చెప్పవలసినది పెద్దగా ఏమీ లేదు. కానీ, కొన్ని ముఖ్యమైన విషయాలు మీ దృష్టికి తీసుకురావాలనుకొంటున్నాను. అన్ని రంగాలలో సమతుల్యత పాటించాలని మా ప్రభుత్వం మొట్టమొదటి నిర్ణయం . ఒకవైపు గ్రామాలకు సంబంధించి, గ్రామాలలో ఉన్నటువంటి రైతులు, రైతు కూలీలయొక్క ఆర్థికస్థితిగతులను గురించి ప్రత్యేకంగా గమనిస్తూ వారికి కావలసిన మేలు ప్రధానంగా చేస్తూనే, పట్టణాలలో పెరుగుదల, పట్టణాలకు సంబంధించిన ఆర్థిక స్థితి మరీ ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి తప్పనిసరిగా చేయాలనే నిర్ణయానికి వచ్చాం . మనం ఒకసారి గమనిస్తే గ్రామాలనుంచి పట్టణాలకు వస్తున్న వలసలు అలాగే కొనసాగుతున్నాయి, అలాగే పెరుగుతున్నాయి కూడా. గ్రామాలలోని, వ్యవసాయ, వ్యవసాయ సంబంధమైన పరిస్థితులు, వాటివలన వచ్చే పెరుగుదల ఎప్పుడు కూడా నాలుగు శాతానికి మించడంలేదు. పట్టణాలలో ఇండస్ట్రియల్‌గా గానీ, సర్వీసెస్‌గానీ పెరుగుదల బాగా ఎక్కువగా ఉంటోంది. కాబట్టి గ్రామాలనుంచి పట్టణాలకు వలసలు పెరుగుతూనే ఉన్నాయి. కాబట్టి పట్టణాల మీద మరింత ఎక్కువగా భారము పడుతోంది. డెన్సిటీ ఆఫ్ పాపులేషన్ మరింత ఎక్కువగా పెరుగుతోంది. ఆ విధంగా పెరుగుతున్న సందర్భాలలో పట్టణాలకు సంబందించి మాలిక సదుపాయాలు బాగా పెంచాలని చాలా చాలా నిర్ణయాలు తీసుకున్నాం . ఆ విధంగా నిర్ణయాలు తీసుకోగలిగాము కాబట్టే, దానితోబాటే మంచి ఇండస్ట్రియల్ పాలసీ, ఇన్‌ఫర్మేషన్ పాలసీ, టూరిజం పాలసీలాంటి విధానాలు ఏర్పాటుచేశాం కాబట్టే ఒకవైపు రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇస్తూనే, సేద్యపు రంగానికి కావలసిన ప్రాజెక్టులు కానివ్వండి, రైతాంగానికి అలా మేలు చేస్తూనే మరోవైపు సంక్షేమ కార్యకలాపాలు చేస్తూనే మంచి ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీ, ఐ.టి. పాలసీ ఇవ్వగలిగాము కాబట్టే సింగిల్ విండో ద్వారా వచ్చిన ఇన్వెస్ట్‌మెంట్స్ 2003-04 సంవత్సరంలో 7500 కోట్లు అయితే, మేం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం 2004-05లో 9753 కోట్ల రూపాయలు అయ్యాయి. గత సంవత్సరం అనగా 2005-06లో 22,312 కోట్ల రూపాయలు అయ్యాయి. చాలా బాగా పెరుగుదల ఉంది. నిన్న సాయంత్రం మా వాణిజ్య శాఖామంత్రిగారు మాట్లాడుతూ అమ్మకం పన్ను విషయంలో ఈ సంవత్సరం గడచిన మూడు నెలలలో పెరుగుదల రేటు 35 శాతం ఉందని చెప్పడం జరిగింది. ఈ రోజు భారతదేశమే కాదు ప్రపంచంలోని చాలా దేశాలు ఆంధ్రప్రదేశ్ పట్ల అనగా హైదరాబాదు వైపు చూస్తున్నాయి. హైదరాబాదు, హైదరాబాదు చుట్టుప్రక్కల పెరుగుదల ఎంత అవసరమో, ఎంత పెరుగుతోందో, అదే విధంగా కాకినాడ నుంచి విశాఖపట్నంవరకు పెద్ద ఇండస్ట్రియల్ గ్రోత్ కారిడార్ అవుతుంది. ఇవన్నీ మనం సక్రమంగా వాడుకోగలిగినట్లయితే మౌలిక వసతులు, పదుపాయాలు ఎంత పెంచుకోగలిగితే అంత ఎక్కువగా ఇతర ప్రాంతాలనుంచి పెట్టుబడులు రావడానికి అవకాశం ఉంటుంది. మొన్న జరిగిన కోకాపేట భూముల వేలం గురించి మాట్లాడుతూ "వేలంవెర్రి పట్టింది ప్రభుత్వానికి' అన్నారు. చాలా సమర్థవంతంగా మా మంత్రిగారు సమాధానమిచ్చారు. అలా హుడాకు వేలంలో వచ్చిన 700 కోట్ల రూపాయల్లో సుమారు 570 కోట్ల రూపాయలు విదేశాల నుంచి లేదా వారి కన్సార్టియాల నుంచి అనగా రాష్ట్రం వెలుపలినుంచే వచ్చాయి. మన

రాష్ట్రానికి సంబంధించిన సంస్థల నుంచి వచ్చింది కేవలం నూట ఇరవై కోట్ల రూపాయలు మాత్రమే. ఇతర దేశాలనుంచి, ఇతర రాష్ట్రాల నుంచి మన దగ్గరకు వస్తున్న పెట్టుబడులే అంత బాగా పెరగడానికి మామీద ఉన్న నమ్మకం మాత్రమే and the levels of confidence in us and in our administration. The stability which we are giving, the best of the law and order situation which is prevailing in the State.

ఇక ఔటర్ రింగ్ రోడ్డు గురించి కూడా చాలా డీటైల్డ్‌గా మా మంత్రిగారు ప్రెజెంటేషన్ చేయడం జరిగింది. మరల రేపు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిగారు ప్రజెంటేషన్ ఒకటి పెడతారు. ప్రెస్‌వారిని, ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు ఆసక్తి ఉన్నవారు వెళ్లవచ్చు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు సబితా ఇంద్రారెడ్డిగారు వ్యక్తిగతంగా ఫోన్‌ద్వారా పిలుస్తారు. దయచేసి అందరూ వెళ్లండి. It is a very innovative thing. శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ ఏ ఏ రాష్ట్రాలలో ఏఏ ఔటర్ రింగ్ రోడ్లు ఎట్లా ఉన్నాయని వెళ్లి చూసి 2004లో it is a very big exercise. It took more than 6 months. ఇతర దేశాల నుంచి, రాష్ట్రాల నుంచి నిష్ణాతులను, టెక్నీషియన్స్‌ను, ఫీల్డ్‌లో ఎక్స్‌పర్ట్స్‌ను పిలిపించి ఈ ఔటర్ రింగ్ రోడ్డును 8 లేన్లతో ఎక్స్‌ప్రెస్ హైవ్‌గా ప్రతిపాదించడం జరిగింది. మిత్రుడు దేవేందర్‌గౌడ్‌గారు చెప్పినట్లు, కిరణ్‌కుమార్ రెడ్డిగారు చెప్పినట్లు మొత్తం పద్నాలుగు లేన్లు ఉంటాయి. ఇందులో ఎక్స్‌ప్రెస్ హైవ్‌లో భాగంగా 8 లేన్లు ఉంటాయి. సర్వీస్ రోడ్లు, రైల్ కనెక్టివిటీ కలిపి మొత్తం పద్నాలుగు లేన్లుంటాయి. ఇటువంటి రోడ్డు భారతదేశంలో మరొకటి లేదు. We are proud to present this. ప్రధానమంత్రిగారు ఇక్కడకు వచ్చి ఈ రోడ్డుకు పునాదిరాయి వేశారు. వారు మమ్మల్ని అభినందించారు. They congratulated us. Andhra Pradesh is paving the way for the rest of the country. ఇరిగేషన్ ప్రాజక్టులలో ఆంధ్రప్రదేశ్‌ను చూసి అందరూ నేర్చుకోవాలని అంతకు ముందు చెప్పారు. ఈ వేళ ఇరిగేషన్ ప్రాజెక్టులతోబాటు పట్టణ మౌలిక సదుపాయాలకు కూడా అంత పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్నామనే విషయాన్ని ప్రధాన మంత్రిగారు గమనించి మిగిలిన రాష్ట్రాల ముఖ్యమంత్రులకు చెబుతున్న పరిస్థితి ఉంది. అలాగే చిన్న చిన్న ఇనీషియేటివ్స్ గురించి అనగా పట్టణాలలో చెత్త తొలగింపు గురించి ఇనీషియేషన్ తీసుకోవడం జరుగుతుంది.

సా. 500

రోడ్స్ మీద డస్ట్ బిన్స్ లేకుండా చేసి ఇంటికి రెండు డస్ట్ బిన్స్ యిచ్చి ప్రతి రోజు ఉదయం ఆ డస్ట్ బిన్స్ నుండి కలెక్టర్స్ కలెక్ట్ చేసుకొని ప్రాపర్‌గా డిస్పోజ్ చేయడం జరుగుతోంది. అంతే కాకుండా వర్మి కంపోస్ట్ కూడా తయారుచేసే పరిస్థితికి తెచ్చారు. ( సియం నవ్వుతూ) ఇది కూడా చంద్రబాబు నాయుడు చేశారని చెప్పి మా కిరణ్‌కుమార్ అనవసరంగా నవ్విస్తున్నాడు.

( గొప్ప విషయాలు చేస్తున్నారని ఆనందపడిపోతున్నారు పాపం అంటూ శ్రీ యన్. చంద్రబాబు నాయుడు నుండి కామెంట్స్ )

ఔటర్ రింగ్ రోడ్ ఫస్ట్ ఆఫ్ యిట్స్ కైండ్ యిన్ ది కంట్రీ. ఇతర దేశాల్లో చాలా చోట్ల వున్నాయి. మనది 8 లైన్స్ రోడ్. 16 లైన్స్ రోడ్స్ కూడా చాలా చోట్ల వున్నాయి. హైదరాబాదుకు సంబంధించి ఔటర్ రింగ్ రోడ్ 40, 50 సంవత్సరాల వరకు సర్వీస్ చేయగలదని నా నమ్మకం . This is the first of its kind in the country. City has to be spread. కేవలం ఒకే చోట వుంటే పొల్యూషన్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి కాబట్టి city has to spread. 160 కిలోమీటర్లలో కూడా ఎక్స్‌ప్రెస్ హైవేలో ఏవిధమైన అడ్డంకి, యిబ్బంది లేకుండా కనీస స్పీడ్

లిమిట్‌తో పోవడానికి అవకాశం వుంటుంది. ఒక్క సింగిల్ రెడ్ లైట్ వుండదు. rail corridorకారు కూడా It will go on a level. క్రింద అక్కడ, యిక్కడ రోడ్స్ పోవడానికి అవకాశం వుండాలి. డ్రైనేజ్ వాటర్ పోవాలి, వర్ష ప్రవాహం పోవాలి, యివన్నీ పోవలసి వుంటుంది. వీటన్నింటిని కవర్ చేస్తూ పోయేదే ఔటర్ రింగ్ రోడ్. ఇది కాస్ట్లీ ఎఫయిర్. ఇంత పెద్ద ఎత్తున యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి బడ్జెట్‌లో నిధులు వుండవు. బడ్జెట్‌లోనే మేము చూపించాము. రు. 30 వేల కోట్లు బై వే ఆఫ్ డిజ్‌యిన్వెస్ట్‌మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే కార్యక్రమం చేస్తున్నాము. నిన్న నర్సింహయ్య గారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ రు. 66 వేల కోట్లు అన్నారు. కౌంటర్ ఎంట్రీస్ అన్నీ కలిపి రు. 66 వేల కోట్లు. అవన్నీ తీసివేస్తే రు. 50, 60 వేల కోట్ల మధ్య వుంటుంది. ఈ బడ్జెట్‌లో ఈమేరకు డబ్బు రావాలంటే కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి పన్నులు మటుకే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే డివొల్యూషన్స్ కాకుండా Some sort of additional revenues is a must. కొంత డిజ్‌యిన్వెస్ట్‌మెంట్ చూపిస్తున్నాము. కొంతమటుకు ల్యాండ్ సేల్స్ చూపించాము బడ్జెట్‌లో. That has been presented to the Assembly and has been accepted by the House. We are not doing anything in a surruptious way. This is the policy of the Government. ఒక్కటి దయచేసి గమనించాలి. ఎక్కడైనా ప్రభుత్వం ఏదయినా ఒక కార్యక్రమం చేసినప్పుడు అందులో సంపూర్ణమైన పారదర్శకత వుందా, లేదా అనేది చూడాలి. ప్రభుత్వానికి సంబంధించిన భూములు అమ్మే కార్యక్రమం చేస్తే విపరీతమైన నెగిటివ్ ప్రాపగాండా చేసే పరిస్థితి జరిగింది. రైతుల దగ్గర రు. 4 లక్షలకో, రు. 5 లక్షలకో కొని మేము ఆక్షన్ పెట్టి రు. 14 కోట్లకో, రు.15 కోట్లకో అమ్ముతున్నామని ప్రాపగాండా చేస్తున్నారు. ఇది పూర్తిగా అబద్ధం అధ్యక్షా, శుద్ధ అబద్ధం . ఇంతవరకు హుడా చరిత్రలో ఒక్క గజం కూడా ఏ ఒక్క చోట కూడా యాక్వయిర్ చేసిన భూమి అమ్మలేదు. పూర్తిగా ప్రభుత్వ భూమి మటుకే యిప్పటివరకు అమ్మింది. హుడా ల్యాండ్ యాక్వయిర్ చేసింది అంటే ప్రజల అవసరాల కోసం యాక్వయిర్ చేస్తోంది. రైతుల దగ్గర తక్కువ రేటుకు తీసుకొని ఎక్కువ రేటుకు అమ్మే కార్యక్రమం ఎప్పుడు చేయలేదు. This is immoral. మరొక విషయం చెప్పాలి. ఏ వొక్క చోట అయినా ప్రాజెక్టు రావాలంటే భూమి అవసరం వుంటుంది. Projects will not come in the air. గాలిలో ప్రాజెక్టులు రావు. ఔటర్ రింగ్ రోడ్ ప్రోగ్రామ్, యస్ఇజడ్ ( స్పెషల్ ఎకనమిక్ జోన్) కల్చర్ వచ్చింది. 25,000, 50,000 ఎకరాలు యస్ఇజడ్ మాట్లాడుతున్నారు. హర్యానాలో 25 వేల ఎకరాలు యస్ఇజడ్ మాకు కావాలంటూ, హర్యానా, పంజాబ్ పోటీపడ్డాయి. రిలయన్స్ యస్ఇజడ్ యిస్తామంటే , మా దగ్గర తీసుకోండి, మా దగ్గర తీసుకోండి అంటూ పోటీపడుతున్నారు. చైనా 10, 15 సంవత్సరాల క్రితం విపరీతమైన అభివృద్ధిపథంలోకి పోయింది. అదే విధంగా మన రాష్ట్రం, మన దేశం అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాయి. 8 శాతం పైగా పెరుగుదల పోయిన సంవత్సరం వచ్చింది. ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువ పెరుగుదల రేటు వచ్చేటట్లు కనబడుతున్నది. మరొక రెండు సంవత్సరాల్లో డబుల్ డిజిట్ పెరుగుదల దేశంలో, అంతకంటే ఎక్కువగా రాష్ట్రంలో వస్తుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

10, 15 సంవత్సరాల క్రితం చైనాలో వచ్చిన మార్పులు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో రాబోతున్నాయి. దేశంలోనే ఈ రాష్ట్రం అగ్రగామిగా నిలబడుతుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ప్రతి విషయంలో ఈ రాష్ట్రం చాలా రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలబడుతుంది. అంత పెద్ద ఎత్తున పెరుగుదల వస్తూ వుంటే , ప్రతిపక్ష నాయకులు – మిగిలిన ప్రతిపక్ష నాయకులు మాట్లాడారంటే అర్థం వుంది, వారికి

అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పీరియెన్స్ లేదు – చంద్రబాబునాయుడు గారు, ఈ రాష్ట్రానికి 8 సంవత్సరాల 8 మాసాల 13 రోజులు ముఖ్యమంత్రిగా వున్నవారు .......

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి: వారు ఆ విధంగా సర్‌కాస్టిక్‌గా మాట్లాడడం మంచిది కాదు.

( ఇంటరప్షన్స్ )

( మళ్లా ఆవు కథ రిపీట్ చేయొద్దండీ అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

సభను కంట్రోల్ చేయవలసిన వారే ఆవిధంగా మాట్లాడడం మంచిది కాదు.

DR. Y.S. RAJASEKHARA REDDY : No Balram, that is not my intention at all. Please sit down, I will tell you. 8 సంవత్సరాల, 8 మాసాల 13 రోజులు అంటే , ఆ వాక్యం వల్ల వారేమయినా హర్ట్ అయి వుంటే I am sorry about it.

( ఇంటరప్షన్స్ )

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అన్నటువంటి మాటలో అపధ్వని ఏదయినా వుంటే ' I am sorry, నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను అని అన్నారు. పాలిటిక్స్‌లో అటువంటి హుందాతనం వుండాలి. ఏమయినా తేడా వుందా? ఎక్కువ కాలం వున్నారా, తక్కువ కాలం వున్నారా అనలేదు. మామూలుగా ఒక మాట అన్నారు. అదేవిధంగా బాధ అనిపిస్తే ' ఐ యాం సారీ ' అన్నారు.

సా.5.10

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇంత సుదీర్ఘకాలంపాటు మన రాష్ట్రముఖ్య మంత్రిగా కొనసాగిన అతన్ని నిజంగా I congratulate the former Chief Minister. I congratulate the present opposition leader. He had the good fortune of serving as the longest Chief Minister of the State. It is a fact which even I cannot deny or anyone else can deny. అధ్యక్షా, అందుకే చెపుతున్నాను. మిగిలిన వాళ్లు అటువంటి అడ్మినిస్ట్రేషన్ ఎక్స్‌పీరియన్స్ లేని వాళ్లు నర్సింహాయ్యగారో, లేకపోతే కిషన్‌రెడ్డిగారో ఏమైనా వీటి గురించి మరో విధంగా మాట్లాడినా అర్థం చేసుకోగలను. కాని చంద్రబాబునాయుడుగారు దీని గురించి మరో విధంగా అనుకోకుండా ఉంటారని విశ్వసిస్తున్నాను. పాలిటిక్స్ గురించి పాలిటిక్స్ చేసుకుందాము. అలవాట్లే అవి మనకు. విమర్శలు కోసం విమర్శలు చేసుకుందాము. కాని మనం చేసే విమర్శలు కూడా ఒక లెవల్ దాటిపోతే ఎలా? కన్‌స్ట్రక్టివ్‌గా అడగండి. ఇంతకు ముందు మీరు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు వేల ఎకరాల భూమి హైదరాబాద్ చుట్టూ అక్వయిర్ చేశారు. ఒక్క ఏపిఐఐసి నే అయిదు వేల ఎకరాల పైన అక్వయిర్ చేసింది. మిగిలిన సంస్థలు కూడా కొన్ని వేల ఎకరాలు అక్వయిర్ చేశాయి. ఆ రోజు కూడా ల్యాండ్ అక్విజిషన్ ప్రకారమే కాంపన్‌సేషన్లు ఇచ్చారు. గవర్నమెంట్ ల్యాండ్స్‌కు అయితే కాంపన్‌సేషన్ లేదు. ఎక్స్‌గ్రేషియానో, సొలేషియమో ఇచ్చారు. కాని ఆ రోజున మేము ఎప్పుడు ఇటువంటి విషయాల్లో పెద్దగా ఇష్యూ చేయలేదు. మీరు ఈ రోజు ల్యాండ్ టు ల్యాండ్ అంటున్నారే. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ ఒక్క ల్యాండ్ అక్విజిషన్‌లో అయినా ల్యాండ్ టు ల్యాండ్ ఇచ్చారా అని అడుగుతున్నాను. ఉంటే ఎన్ని ఎకరాలిచ్చారు? హైదరాబాద్ చుట్టు ప్రక్కల వేల ఎకరాలు అక్వయిర్ చేశారు కదా ! హైదరాబాద్ చుట్టూ ల్యాండ్ టు ల్యాండ్ ఇచ్చారా? ల్యాండ్ టు ల్యాండ్ అంటే ఏమిటి అధ్యక్షా? ల్యాండ్

టు ల్యాండ్ ఇచ్చే వీలు ఉంటే, తప్పకుండా ఇవ్వవలసిందే. కాని ఎక్కడ ఎట్లా ఇస్తామో అది కూడా ఆలోచన చేయండి. ఇప్పుడు వట్టినాగుల పల్లి గాని, గోపనపల్లి గాని ఆ ప్రాంతాల్లో వంద, రెండు వందల ఎకరాలు అక్వయిర్ చేస్తాము, చేస్తే వారికి ల్యాండ్ టు ల్యాండ్ ఇవ్వాలంటే ఉదాహరణకు ఒకరి దగ్గర నుండి రెండు ఎకరాలు అక్వయిర్ చేస్తాము అనుకోండి, అటువంటి అతనికి మరో దగ్గర ఆ చుట్టు ప్రక్కల ఎక్కడో ప్రత్యామ్నాయంగా మరో రెడు ఎకరాలు ఇవ్వాలి. ఆ రెండు ఎకరాలు ఇవ్వాలంటే అక్కడ ఉన్న మరో అతని దగ్గర నుండి అక్వయిర్ చేసి ఇవ్వాలి. అప్పుడు అతని పరిస్థితి ఏమిటి? వారికి ఎక్కడ ఇవ్వాలి? We really appreciate ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇంత గ్రోత్ రేటు లేదు. ధరలు ఇంత విపరీతంగా పెరగలేదు. ఇంత పెరగడానికి కారణం కూడా మిగిలిన ప్రాంతాలకు సంబంధించి వాళ్లకు మన పైన వచ్చిన విపరీతమైన కాన్ఫిడెన్స్ లెవల్స్ రావడమే. కాబట్టే ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ విధమైన పరిస్థితుల్లో మేమ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ల్యాండ్ అక్విజిషన్స్ మరి ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ స్థలాలకు విపరీతమైన డిమాండ్ వచ్చింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత లక్షల ఎకరాల భూముల్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు అక్విజిషన్ చేయవలసి వస్తోంది కాబట్టి, I will not go into the details of R&R package which we have given for the Irrigation Projects. There was no R&R policy in the State of A.P. till we came . We have brought in R&R policy after looking at the R&R packages and polices of the entire country. మిగిలిన అన్ని రాష్ట్రాలకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆర్ అండ్ ఆర్ పాలసీలు చూసి, వాటన్నింటి కంటే మెరుగైన పాలసీ ఇచ్చాము. మా పాలసీలో అధ్యక్షా, గిరిజనులకు మటుకు ల్యాండ్ టు ల్యాండ్ ఇచ్చే పాలసీని అనౌన్స్ చేశాము. అందరికీ కాదు. ఎస్సీలకు కూడా చేయడానికి కష్టంగా ఉంది. కాని గిరిజనులకు వారికి ఉన్న ప్రత్యేకమైన పరిస్థితుల్లో గిరిజనులకు మాత్రమే ల్యాండ్ టు ల్యాండ్ ఇచ్చే పాలసీ తీసుకుని వచ్చాము. ఇవ్వాళ నోముల నర్సింహయ్యగారు పోలవరం నిర్వాసితుల గురిచి విపరీతమైన ఉద్యమాలు చేశారు. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో పోలవరం ముంపుకు గురయ్యే వాళ్లు మాకు ఎంత త్వరగా ఆర్ అండ్ ఆర్ ఏర్పాటు చేస్తే అంత త్వరగా మేము పోతామని చెపుతున్నారు. కాదంటారా? చెప్పండి. మా పాలసీ బాగుంది. ఈ పాలసీ తీసుకోవడానికి వారు సిద్ధపడేలోగా వరదలు వచ్చాయి. ...

(శ్రీ సున్నం రాజయ్య లేచి ఏదో మాట్లాడబోయారు)

మా సున్నం రాజయ్యగారు నాతో పూర్తిగా ఒప్పుకుంటారనుకుంటా ! సో బేసిక్‌గా ఎంత త్వరగా ఆర్ అండ్ ఆర్ పాలసీ ఇస్తే అంత త్వరగా పోతామంటున్నారు. ఇంతకు ముందు కోర్టు ప్రాబ్లమ్స్ ఉండటం వల్ల కొంత ఆపి ఉన్నాము. దానిని కూడా మేము సర్కమ్‌మెంట్ చేసి, పోలవరం అక్విజిషనే కాకుండా, ఫ్లడ్స్ వచ్చిన దాని మీద కూడా ఆర్ అండ్ ఆర్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. బేసిక్‌గా ఎక్కడా కూడా ప్రజలకు సంబంధించి ఏ విధమైన మేళ్లు చేయడానికి అయినా మేము సిద్ధంగా ఉన్నాము. ఇంతకు ముందు హైదరాబాద్ చుట్టూ ల్యాండ్ అక్విజిషన్‌లో ఎవరు ఏ విధమైన ప్యాకేజీలు ఇవ్వకపోయినా కాని ఈ రోజు పెరుగుతున్న పరిస్థితులను బట్టి మేము అధికారంలోకి వచ్చినపుడు కేవలం ఎకరానికి నాలుగైదు లక్షల రూపాయల లోపే గవర్నమెంట్ కాంపన్‌సేషన్ ఇచ్చేది. మేము వచ్చిన తరువాత మేము అధికారులకు చెప్పడం జరిగింది --- రేట్లు పెరిగిపోన్నాయి ఎంతో కొంత పెంచే కార్యక్రమం చేయండి, వితిన్ ది రూల్స్ చేయమని గట్టిగా చెప్పడం జరిగింది. At the most they came to the level of around 15 lakhs average . అయితే వారు కూడా అన్నీ చూసి చేయవలసి వస్తుంది. వారికి ఉన్న చట్ట పరిధిలో చేయవలసి వస్తుంది. You must have seen how this 1894 L.I. Act works. అంతకు మూడు సంవత్సరాల రిజిస్ట్రేషన్ వాల్యూస్ చూడాలి, మార్కెట్ వాల్యూస్ చూడాలి. రకరకాల క్యాలిక్యులేషన్స్ చూడవలసి ఉంటుంది. అధికారుల లెవల్‌లో

అంతకంటే ఎక్కువ చేయడానికి వీల్లేదు. అటువంటి పరిస్థితుల్లో, నేను నా భూమి ఇద్దామనుకున్నాను అనుకోండి మూడు మాసాల క్రితం ఎకరానికి అయిదు లక్షల రూ.లు కాంపన్‌సేషన్ వస్తే, మూడు మాసాల తర్వాత 15 లక్షలో ఎంతో వస్తుందనుకుని ఆపుకున్నాను అనుకోండి. కాని మూడు మాసాల తర్వాత మన కళ్ల ముందే ఎకరం స్థలం మూడు కోట్ల రూపాయలయితే, 15 లక్షల రూ.లు తీసుకున్నా నాకు చాలా బాధగానే ఉంటుంది. ఇంతకు ముందు చంద్రబాబునాయుడుగారు చెప్పారు. అవుటర్ రింగు రోడ్డు వచ్చినపుడు, ఇద్దరు అన్నదమ్ములుంటారు, అందులో ఒకరికి సంబంధించి భూమి పోతుంది రోడ్డులో, అతనికి ఏదో 10,15 లక్షల రూ.ల నష్టపరిహారం వస్తుంది. ఆ పది, పదిహేను లక్షల రూ.లతో ఇంటి స్థలం కూడా కొనుక్కోల్లేని పరిస్థితి . కాని అదే కుంటుంబంలో జన్మించిన మరో సోదరుడి భుమి ప్రక్కనే అవుటర్ రింగు రోడ్డు ఉండటం వల్ల పది, పదిహేను లక్షల రూ.ల విలువ చేసే భూమి నాలుగైదు కోట్ల రూ.లకు చేరుకుంటుంది. అతనేమో కోటీశ్వరుడు అవుతాడు, భూమిని కోల్పోయిన వాడు కనీసం ఇంటి స్థలం కూడా లేని పరిస్థితి వస్తుందని. ఇటువంటి హార్ట్ బర్న్స్ వస్తున్నాయని చెప్పే, నాలుగైదు నెలల కిందట I have made my officers to go around the country. వివిధ రాష్ట్రాలకు పంపించడం జరిగింది. ఎక్కడెక్కడ ఎటువంటి నష్టపరిహారాలు ఇస్తున్నారు, ల్యాండ్ లూజర్స్‌కు, అక్కడ ఉండే రైతులను ల్యాండ్ డెవలప్‌మెంట్‌లో పార్టనర్స్‌గా చేసే విధానం ఎక్కడెక్కడ ఉందో చూడమని చెప్పడం జరిగింది. కొన్ని సిస్టమ్స్‌ను వర్కవుట్ చేసుకుని వచ్చారు. కొన్ని రాష్ట్రాల్లో కాంపన్‌సేషన్ ఇవ్వకుండా, రైతులతో అక్కడ ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ అగ్రిమెంట్లు చేసుకుని డెవలప్‌మెంట్ చేయబడ్డ దాంట్లో కూడా నెట్‌గా ఒక ఇరవై శాతం ల్యాండ్ వారికి ఇచ్చేటట్లుగా చేస్తున్నారు. అదే సిస్టమ్‌ను ఉప్పల్‌లో కూడా ఫాలో చేయాలనుకుంటున్నాము. By and large it is being agreed by the farmers.

సా. 5.20

అట్లాగే కొన్ని చోట్ల ప్రాక్టీసెస్ ఎట్లా ఉన్నాయంటే ఎక్కడైతే ల్యాండు లూజర్‌కి ఒక ఎకరం పోతే అక్కడ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో డెవలప్ అయిన దానిలో ఎంతో కొంత పర్సంటేజ్ ల్యాండు కాంపెన్సేషను ఇస్తేనే over and above హౌస్ గాని , ప్లాట్ గానీ 200-400 గజాలు whatever it is పాలసీగా ఎంత వీలుంటే అంత ఇచ్చేటట్లు గానే ఉన్నాయి. అవన్నీ చూసి, best of the policy in the given situation and circumstances ల్యాండు లూజర్సుకి ఎంత ఎక్కువగా మేలు చేయగలమో రెవెన్యూ మినిస్టరు, ఫైనాన్సు మినిస్టరు, మైన్సు మినిస్టరులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఫారం చేశాము. చాలా త్వరలో వారు చేస్తారు.

I am quite sure that in the next one week or so they will come out with a policy. We are a very humane Government. ప్రతి విషయాన్ని మానవతా దృక్పథంతో చూస్తున్నాము. ఏ ఒక్క మనిషికి ఏ ఒక్క ఇబ్బంది జరిగినా మాకు సంతోషం ఉండనే ఉండదు. ప్రతి చోట ఏ విషయంలో ఇబ్బంది ఉన్నప్పటికీ whether u call it Irrigation Project, whether you call it outer Ring Road, ఈ ప్రాజెక్టు వల్ల బాగుపడే వాళ్లు చాలా మంది ఉంటే ఇంతకు ముందు రెవెన్యూ మినిస్టరు చెప్పినట్లు, రూ.2 లక్షలకు ఆ చుట్టు ప్రక్కల ఉన్న భూములకు సంబంధించి వాల్యూ యాడ్ అవుతుంది గాని, భూములు పోయిన వాళ్లకు హార్ట్ బర్న్ ఉంటుంది. భూములు పోయిన వాళ్లకు హార్ట్‌బర్న్ లేకుండా ఉండేట్లు ఏదో ఒక విధంగా డెవలప్‌మెంటులో పార్టనర్సుగా చేసి, డెవలప్డ్ ఏరియాలో ఎంతో కొంత ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. we are serious at it. గవర్నమెంటు ఏం చేయాలన్నా ఆఫీసర్సుతో మీటింగు పెట్టాలి, వివిధ రాష్ట్రాలు చూడాలి. చూసి వచ్చేక బెస్ట్ ఆఫ్ ద ప్రాక్టిస్ చూడాలి.

( సభ్యులు శ్రీ ఇ. దయాకర రావు నుంచి అంతరాయం)

MR. SPEAKER : Mr. Dayakar Rao, that is not good.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : దయాకర రావు మనిషి కనబడటం లేదు. గొంతు వినిపిస్తోంది.

MR. SPEAKER : He is getting closer to the exit.

( సభలో నవ్వులు)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, we are very serious about it. Very soon we will come out with more of compensation by some sort of a consent award. కన్సెంట్ అవార్డుతో ఈ విధంగా అడిషనల్‌గా ఇచ్చి, మళ్లీ వాళ్లు కోర్టుకు పోయే అవకాశం లేకుండా మరింత ఎక్కువగా సంతృప్తి పరచే విధంగా వీలున్నంత వరకూ ప్రయత్నిస్తున్నాము. ఆ ప్రయత్నంలో విఫలం అయితే they are very much at liberty to go to the Court and redress their grievance.

అధ్యక్షా, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి, దాదాపు 5 వేల ఎకరాలు ఎక్విజిషనులో వివిధ గ్రామాలకు సంబంధించి సభ్యులు చాలా విషయాలు గేదర్ చేసి చెప్పారు. ఔటర్ రింగు రోడ్డు అష్ట వంకరలు తిరిగిందని, వంకర టింకర అని కొందరంటే, రాఘవులు గారు బ్రేక్ డాన్సు అంటే ఔటర్ రింగు రోడ్డు మ్యాప్‌లో వంకరలు కనిపిస్తాయి గాని, 160 కిలోమీటర్లులో ఫిజికల్‌గా చూస్తే, చాలా చోట్ల చెప్పారు ప్రసాదరావు గారు, ఒక స్మాలెస్ట్ టర్న్ తీసుకోవాలన్నా కొన్ని కిలోమీటర్లు పోవాలి అని. చాలా ఆబ్జెక్టివ్‌గా తీసుకోవడం జరిగింది. ఆబ్జెక్టివ్‌గా జరగలేదని, మాలఫైడ్ ఇంటెన్షన్స్‌తో అని ఎఫెక్టు అయినవారు 61 మంది కోర్టులకు వెళ్లారు. కేసులు వేశారు. అందులో 22 కేసులు డిస్‌పోజ్ అయితే, ఇంకా మిగిలిన 39 కేసులు ప్రాసెస్‌లో ఉన్నాయి. ఈ 22 కేసులలో ప్రభుత్వం చేసిన పని, కరెక్టు అని కోర్టు చెప్పింది. what more proof you want. ఎవరి నోటికి వచ్చినట్లు వాళ్లు రాజకీయాల కోసం మాట్లాడవచ్చు nothing new about it. People are also totally aware of it. కాని వీటికి సంబంధించి అన్యాయాలు జరిగిపోయాయి అని గడచిన 2 మాసాలుగా 61 రిట్ పిటిషన్సు కోర్టులలో పెడితే అందులో 22 డిస్‌పోజ్ అయితే, ఆ 22 కూడా గవర్నమెంటుకు అనుకూలంగా వస్తే, ఇంతకంటే, more of a proof ఏమి కావాలి?

అధ్యక్షా, సుధాకర రాయుడు గారి గురించి దేవేందర్ గౌడ్ గారు మాట్లాడినపుడు కళ్లకు కట్టినట్లు చెప్పారు. హుడాకు సంబంధించిన అధికారులు ఆయన ఇంటికి వెళ్లారట.

( ' టీవీలో వచ్చింది ' అంటూ తెలుగుదేశం పక్షం నుంచి ఒక గౌరవ సభ్యుడు గట్టిగా అన్నారు. )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : I have seen in TV.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : వచ్చి ఉండవచ్చు. ఫైన్. నేను కాదనడం లేదు దేవేందర్ గౌడ్ గారూ. హుడా అధికారులు వారి ఇంటికి వెళ్లారట. ఈ విధంగా ఒప్పుకుంటే, మీరు ఇంత డబ్బు ఇస్తే ఈ సర్వే నెంబర్ల లోకి తీసుకువెడతాము, లేకపోతే మీ సర్వే నెంబర్లు పోతాయి అని అంటే, ఆయన డబ్బు ఇవ్వలేదు కాబట్టి

ఆయన ఉన్న సర్వే నెంబర్ల నుంచి రోడ్డు పోయిందని దేవేందర్ గౌడ్ గారు ఆయన చెప్పినట్లు సభకు చెప్పారు. అదే రాయుడు గారు కోర్టుకు వెళితే the Writ Petition No. 30987/2006 is filed alleging that the Respondents action is malafide. As a consequence of the Respondents frequent change of alignment, the vested interest purchased land in February, 2006 ఫ్రీక్వెంట్‌గా అలైన్‌మెంట్ అటూ ఇటూ మార్చి వెస్టెడ్ ఇంట్రస్ట్‌తో భూములను కొనేసారని మాలఫైడ్ ఇంటెన్షన్స్ అని ఆయన ఎలిగేషన్ చేశారు. At the instance of such purchaser, the Respondents have changed the alignment affecting the petitioner's land అటువంటి పర్చేజ్ కోసం నా భూములలోకి ఎందుకు వచ్చారని ఆయన ఎలిగేషన్. దాని మీద కోర్టు అబ్జర్వేషన్ ఏమిటంటే the 3 alignments culminating in the current alignment has been seen by this Court. మొత్తం 3 ఎలైన్‌మెంట్సు కోర్టు చూసింది. The Court observed that it is not apparent to this Court that the current alignment is per se irrational or constitute a deviation on the basis of which it could be compellingly presumed that the alignment has been altered for the purpose of harming the petitioner and without a just public cause. ఇది ఏ విధంగానూ పిటిషనర్‌ను ఇబ్బంది పెట్టడం కోసమో లేకపోతే పబ్లిక్ కాజ్ లేకుండా చేసినట్లు అనిపించడం లేదని అన్నారు. The allegation of 'malafide' asserted in the Writ Petition has not been established. Change of alignment in respect and in the process of widening the Outer Ring Raod is not a per-se prohibited executive action. అన్ని రకాలుగా ఏమన్నారంటే, 2-3 ఎలైన్‌మెంట్సు మార్చడానికి కారణం it could well be a product of a refined appreciation of the requirement. మీ రిక్వైర్‌మెంటు ఇలా ఉందని అనుకున్నారు. ఆ రిక్వైర్‌మెంటుకు ఇంకా ఎక్కువగా అడిషనాలిటీస్ వచ్చేసరికి they said it could well be a product of a refined appreciation of the requirement and the action of the Respondents in acquiring the petitioner's property is under the provisions of the Act.

సా 5 . 30

It is a writ appeal. ఇంతకంటే ఏమి కావాలి అధ్యక్షా, రామోజీ రావుగారి కుమారులు కిరణ్, సుమన్‌లకు సంబంధించిన భూములు గురించి మా కిరణ్‌కుమార్ రెడ్డిగారు చెప్పారు . ఇది సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్ కాదు . రిట్ అపీల్ నెం . 466 /40006, ఎవరయితే డివిజన్ బెంచ్ ఆఫ్ ............ వాళ్లిద్దరూ అబ్జర్వ్ చేశారు . We deem it necessary to emphasize the imperative need of vigilance on the part of the public authorities who have been entrusted with the task of implementing what is considered one of the most important projects of the City of Hyderabad. The City has been inviting many thousand crores of rupees of investment from all over the country and abroad. Needless to say that availability of sound infrastructure is sin qua non for attracting investment. తప్పనిసరిగా కావాలి . ఆంధ్రప్రదేశ్‌లోను, హైదరాబాద్‌లోను మనకు విపరీతంగా ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తున్నాయి . వీటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తప్పకుండా కావాలి, అంతకుముందు బెంగుళూరు గురించి కూడా కిరణ్‌కుమార్ రెడ్డిగారు మెన్షన్ చేశారు . These projects are of immense public importance and any impediment by the executive apparatus of the State in implementation of these projects must be viewed with grave adversity. The Courts cannot lose sight of the fact that delay in implementation of public oriented projects adds to the huge cost in execution. Even a single day's delay enhances the cost by a few crores of rupees , which has, naturally, to be borne by the public at large. అధ్యక్షా, ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి . కోర్టు ఇందులో చేసిన అబ్జర్వేషన్స్ నూటికి నూరు పాళ్లు యదార్థం . ఎంత త్వరగా ఇవి మొదలుపెట్టి పూర్తి చేసుకుంటే అంత ఎడ్వాంటేజ్ ఉంది . ఏ ఒక్క రోజు లేట్ అయినా ఇన్వెస్టర్స్ కాన్ఫిడెన్స్ లెవెల్స్ పోతాయి . ప్రతిదానికి

ఏదో ఒక విధంగా ఇట్లా మాట్లాడుతుంటే మరీ ముఖ్యంగా ఎవరయితే, కొంత ఇబ్బంది పడ్డవాళ్లను చాలా క్లియర్‌గా మా సబితా ఇంద్రారెడ్డిగారు చెబుతున్నారు . ఆమె కానిస్టిట్యుయెన్సీకి సంబంధించిన ఏరియాలలో ల్యాండ్ ఎక్విజిషన్ జరిగింది . వారు అందరితో మాట్లాడారు . మాట్లాడిన తరువాత they are not eligible for compensation. They are eligible for ex-gratia or solatium. 12 మందికి వాళ్ల గ్రామాలలో ఇండ్లస్థలాలు ఇప్పించే ఏర్పాటు చేస్తామని చెప్పింది, ఈ 12 మందితో మాట్లాడి సెటిల్ చేసిన తరువాత మళ్లీ కొంతమంది రాజకీయ నాయకులు వెళ్లి తీసుకోవద్దు, ఇంకా ఎక్కువ ఇప్పిస్తామని అంటారు . ఎక్కువ ఇప్పిస్తామని అంటే ఎవరికయినా ఇష్టం ఉంటుంది . రు 1 లక్షకు బదులు రు . 1 కోటి ఇప్పిస్తామని అంటే I will go for one crore rupees. నా భూమి పోతున్నపుడు బాధగా ఉంటుంది . What is justified compensation or otherwise? The Government, as such, is already doing its best. డిఫరెంట్ పారామీటర్స్ ఉంటాయి . హైదరాబాద్ చుటట్టుప్రక్కల ఉన్న గ్రామాలలో ఒక్కచోట కూడా కనీసం ఇంటిస్థలానికి కూడా భూములు ఇచ్చే కార్యక్రమం లేకపోతే, ఏ ఏ గ్రామాలలో అయితే గవర్నమెంట్ ల్యాండ్ ఎవైలబుల్‌గా ఉంటుందో ఆ గ్రామాలలో ప్రతిచోట కనీసం 10 ఎకరాలు రిజర్వ్ చేయండి . ఆ గ్రామాలలో ఉన్న బీదవారికి , ఇండ్లస్థలాలు లేనివారికి స్థలాలు ఇప్పించండి, మిగిలింది ఉంటే గవర్నమెంట్‌కు రీటెయిన్ చేయండని చెప్పాము . లోకల్ ప్రాబ్లమ్స్ తెలిసి సబితా ఇంద్రారెడ్డిగారు గట్టిగా చెప్పారు కాబట్టి ఇంతకుముందు లేని పద్ధతిలో మేము వచ్చిన తరువాత This order came six months back. ఒక 6 నెలల ముందు నుండీ ఈ పద్ధతి తెచ్చాము . Do you mean to say that? గవర్నమెంట్ ల్యాండ్ ఉంది, 10 ఎకరాలు అమ్మితే రు 140 కోట్లు వస్తుంది అనుకోవచ్చు కదా ? We are not for it. వీలయినంతవరకు పేదవారికి ఎంత ఎక్కువ న్యాయం చేయగలిగితే అంత ఎక్కువగా న్యాయం చేయాలి . At the same time the overall requirements. ఓవరాల్ రిక్వైర్‌మెంట్ చూసుకోవాలి . స్టేట్ గ్రోత్ రేటు పెరగాలి . It is not that it is not there. పపంచదేశాలు ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ప్రత్యేకంగా పాయింటాఫ్ డెస్టినేషన్ అనేవిధంగా ప్రయత్నం చేయాలి . మనం చేసే మౌలిక సదుపాయాల వలన వారు రావడానికి అవకాశం ఉంటుందనే విషయం తప్పకుండా గమనించాలి . మేము వచ్చిన తరువాతనే ఇవన్నీ జరుగుతున్నాయి అనడంలేదు . చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కూడా రోడ్ వైడెనింగ్ కార్యక్రమాలు ప్రారంభించారు . రాష్ట్రంలో దాదాపు అన్ని పట్టణాలలో రోడ్ వైడెనింగ్ కార్యక్రమాలు చేశారు, అప్పుడు లోకల్ రెసిస్టెన్స్ ఉంటుంది . But, in the overall interest of the State by and large it went off. ఎవరన్నా మా దగ్గరకు వచ్చినా గాలరీస్ వాటికి కొంత చేద్దామని వీలయినంత ఎక్కువ పెంచుతామని చెప్పాము . వీలయినంత ఎక్కువ కాంపెన్సేషన్ పెంచే ప్రయత్నం ఉంటే ఆ విధంగా చేశాము . ఆన్ ది హోల్ అడ్డంపడడం ఏ మాత్రం మంచిది కాదనే విషయంలో, కాంపెన్సేషన్ లేకపోతే, మరీ ముఖ్యంగా హైదరాబాద్ సిటీలో కాంపెన్సేషన్ ఇవ్వనే ఇవ్వరు . In whatever way మొత్తం మీద In the best interest of the traffic. Otherwise, it will become chaotic. It is always a continuous Government. వాళ్లు చేసిన కార్యక్రమాలు చేశారు . వాటిని ఇంకా ముందుకు తీసుకుని పోయే ప్రయత్నం మేము చేస్తున్నాము . డిలేషన్స్ గురించి మాట్లాడారు . ఐఎస్‌సి గానీ, హుడా గానీ ఎప్పటికప్పుడు ల్యాండ్ ఎక్వయిర్ చేస్తుంది, ఎక్విజిషన్ నోటీసు చేస్తుంది, డి అండ్ డిడి పబ్లికేషన్ చేస్తుంది, ల్యాప్సెస్ కావడానికి అవకాశం వస్తుంది . డిలేట్ చేస్తుంది . In the meantime ఎవరో ఒకరు వెళ్లి అక్కడున్న ఫార్మర్స్‌ను బెదిరించి ఎక్విజిషన్ పోతుంది, ఇంతకంటే ఎక్కువ రాదు, రు 4 లక్షలు వస్తుంది, నేను రు . 8 లక్షలు ఇస్తాను అని చెప్పి ఎక్కువ రేటు ఇచ్చి కొని, మళ్లీ అల్టిమేట్‌గా అందులో

డిలేట్ చేయించుకుని, ల్యాప్స్ అయేట్టు చేసి విపరీతంగా సంపాదించుకుంటున్నారు అని అన్నారు . For various reasons this sort of deletions are going on for quite some. మేము వచ్చిన తరువాత కొత్తగా అయింది కాదు, ఒక్కొక్కచోట భూములకు సంబంధించిన విలువలు పెరిగాయి కాబట్టి అంత డబ్బు లేదని డిలేషన్ చేసినట్లు ఉన్నారు . ఇంకొకచోట ఒక కారిడార్ డెవలప్ చేయాలి అనుకుని, గవర్నమెంట్ ల్యాండ్ ఒక చోట 500 ఎకరాలు ఉంటే అది డెవలప్ అవుతుందని మరొక 500 ఎకరాలు మరొక చోట ఉన్నపుడు, ఈ రెంటి మధ్య కారిడార్ చేయడానికి మధ్యలో ఉన్న 200 ఎకరాలను తీసుకుని, ఇందులో ఈ 500 ఎకరాలు హుడా కాకుండా, గవర్నమెంట్ ఐ ఎ సి కి ఇస్తే ఇక మాకు ప్రయోజనం లేదనుకుని ఆ 200 ఎకరాలు డిలేట్ చేశామని చెబుతారు . అంతకుముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు దాని పక్కనే ఉన్న మరొక 250 ఎకరాలు డిలేట్ చేశామని అంటారు . కోపరేటివ్ సొసైటీ ఉంది, దానికి సంబంధించి వచ్చి రిప్రజెంటేషన్ చేశారు కాబట్టి డిలేట్ చేశామని అంటారు . కాస్ట్ పెరిగింది కాబట్టి డిలేట్ చేశామని అంటారు . దానికి సంబంధించి డీటెయిల్డ్‌గా ఆలోచన చేశాను . మా ఆఫీసులో ప్రిన్సిపల్ సెక్రటరీ జన్నత్ హుస్సేన్‌గారు ఉన్నారు . మేము ఒకసారి దీనిని గురించి డిస్కస్ చేసుకునేప్పుడు ఆయన చెప్పారు . మేము కలక్టర్స్‌గా ఉన్నపుడు ఒక ఎకరం గానీ 4 ఎకరాలు గానీ భూములు జిల్లాలో ఎవరికైనా ఇవ్వాలని అనుకుంటే ఇచ్చే అధికారాలు మాకు ఉన్నాయి . ఈ రోజు 4 గజాలు ఇవ్వాలని అనుకున్నా, క్యాబినెట్‌కు రావాలి . మేము ఇంటర్నల్‌గా డిస్కస్ చేసుకున్నపు అనుకున్నాము, ఎక్విజిషన్ ఎక్కడ చేయాలని అనుకున్నా other than irrigation projects lapses or deletions ఐఎస్‌సి గానీ, టూరిజం కార్పొరేషన్ కు గానీ, హుడాకు గానీ ఎటువంటి ఎక్విజిషన్ చేయాలని అనుకున్నా, ల్యాప్సెస్, డిలేషన్ కావాలని అనుకున్నా గవర్నమెంట్‌కు వచ్చేట్లుగా, క్యాబినెట్‌కు వచ్చేట్లుగా చేసుకుంటే ఎటువంటి ఎలిగేషన్ రావడానికి అవకాశం లేకుండా పోతుందనే ఆలోచన ఉంది We are looking at that also.

సా.5.40

ఏది ఏమైనా గ్రోత్ విపరీతంగా పెరుగుతున్నపుడు, దాని వల్ల చాలా సమస్యలు కూడా వస్తున్నాయి. సమస్యలు వచ్చినపుడు how can we overcome these problems అనేది ఆలోచిస్తున్నాము. We are not averse to this. అంతకు ముందు మేము గవర్నమెంట్‌లోకి రాక ముందు కూడా ఎ.పి.ఐ.ఐ.సి. కాని, హుడా కాని కొన్ని వందల ఎకరాల ల్యాండ్ ఈ విధంగా డిలీట్ చేసారు. మేము వచ్చిన తరువాత కూడా కొన్ని వందల ఎకరాలు డిలీట్ చేసారు. అక్కడక్కడ వేరియస్ రీజన్స్ వల్ల అయ్యాయి. ఆ చేసేది గవర్నమెంట్‌కు, క్యాబినెట్‌కూ తెలిపి చేయడం బాగుంటుందనే ఉద్దేశ్యం కూడా వుంది. We are looking at that also.

ఇక ఎవాక్యువేటెడ్ ప్రాపర్టీ గురించి మాట్లాడారు. మా రెవిన్యూ మంత్రి గారు చాలా డిటెయిల్డ్‌గా దాని గురించి మాట్లాడారు. I can only assure one thing. The Government will leave no stone unturned in protecting that property. ఎట్టి పరిస్థితులలోనూ చట్టపరంగా ఏమేమి చేయగలుగుతామో, న్యాయ పరంగా ఏమేమి చేయగలుగుతామో, ఆ నిబంధనల పరిధిలో నష్టపోతున్న వారిని పూర్తిగా ప్రొటెక్ట్ చేయడానికి మా శాయశక్తులా కృషి చేస్తాము. Any sort of doubts or apprehensions are not there. నేనైతే ఐ.ఎన్.జి. భూములు, మొదలైన వాటి గురించి మాట్లాడదలచుకోలేదు.

నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఎక్కడైనా చిన్న చిన్న ప్రాబ్లమ్స్ వుంటే వాటిని మా దృష్టికి వెంటనే తీసుకురండి. ఫలానా ప్రాబ్లమ్ వుంది అంటే, I give very patient hearing. ఒక చోట ఇర్రెగ్యులారిటీ జరిగిందంటే, నాకు చెప్పండి. ఒక పర్టిక్యులర్ విలేజ్‌లో ల్యాండ్ అక్విజిషన్‌లో కంపెన్సేషన్ తక్కువగా వుంది, ఎక్కువ చేయమని చెప్పండి, as a responsible opposition party you have to play your role and as a responsible and responsive Government we have to play our role. We know our duties. We know our limitations. We know. మేము ఎంత పారదర్శకంగా వుంటే అంత మంచి పేరు మాకు వస్తుందని తెలుసు. I am quite sure that. ఇరిగేషన్ ప్రాజక్టులు మొదలు పెడితే అందులో విపరీతమైన అలిగేషన్లు వచ్చాయి. వాటిని రెండు సంవత్సరాలు అనుభవించాము. ఈ రోజు ఔటర్ రింగ్ రోడ్ మొదలు పెడితే ఇటువంటి ఎలిగేషన్స్ వస్తున్నాయి. మాకు చిత్తశుద్ధి వుంది కాబట్టి, మేము చేసే పనులు మంచి పనులని ప్రజలు గమనించారు కాబట్టే గడచిన 2 సంవత్సరాలలో జరిగ్తిన అన్ని ఎలక్షన్లలో, మునిసిపల్, కోపరేటివ్, పంచాయతీ ఎలక్షన్లు – మొత్తం –– అన్ని ఎలక్షన్లలో ప్రజల యొక్క విశ్వాసం ఏ మాత్రమూ తగ్గకుండా మేము పొందగలిగాము.

ఇంకా రెండు మంచి పనులు చేసుకుని ఆ విశ్వాసాన్ని ఇంకా పెంచుకునే ప్రయత్నం చేస్తాము కాని, ప్రజలు ఇచ్చిన ఆ విశ్వాసాన్ని ఏ ఒక్క రోజూ కూడా దుర్వినియోగం చేయమని ఈ రాష్ట్ర ప్రజలకు మీ ద్వారా మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

Re: Placing of statements by the Ministers on the Table of the House.

MR. SPEAKER: I am to inform the House that the Minister for Health and Medical, Minister for Agriculture, Minister for Sports on behalf of the Chief Minister, Minister for Information and Public Relations on behalf of Minister for Minority Welfare and Minister for Major Irrigation sought permission to make statements on the subjects Chickun Gunya, Triennial Conference of IAAE at Australia, Hike of Prices of Essential Commodities, Implementation of G.O. Ms. No. 610 and Minority Welfare and Krishna Water Disputes and copies of which are placed on the Table of the House and they form part of the Proceedings.

## లఘుచర్చ

## జంటనగరాలు, పరిసర ప్రాంతాలలో భూసేకరణ మరియు కాందిశీకుల భూముల గురించి

(కొనసాగింపు)

Now, the debate is concluded. The Government has replied. Only clarifications. I request the Members to kindly keep this in mind.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు చాలా మంది వారి వారి నియోజక వర్గాలకు వెళ్లేందుకు రిజర్వేషన్లు చేయించుకుని వున్నారు. కాబట్టి బ్రీఫ్‌గా వారి క్వశ్చన్స్‌ను లిమిట్ చేసుకుని ఒక్కొక్క పార్టీకి ఒకటి రెండు అవకాశాలు ఇచ్చి లిమిట్ చేసుకోవలసిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

MR. SPEAKER: Only clarifications. Chandrababu Naidu garu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మా పొలిటికల్ పార్టీల వారందరమూ బయట ఆందోళన చేసాము, ఇక్కడా చేసాము. ముఖ్యమంత్రి గారు అన్యాయాలను అరికట్టి, ఒక ప్యాకేజ్‌ను అనౌన్స్ చేస్తారని ఆశించాము. ముఖ్యమంత్రి గారు చెప్పింది చూస్తే, ఏదో ఒక రకంగా హుషప్ చేసుకోవాలని చూస్తున్నట్లుగా అనిపిస్తోం ది కాని, సీరియస్‌గా తీసుకున్నట్లుగా అనిపించడం లేదు. పుప్పాలగూడాలోని రు.7,500 కోట్ల విలువైన ఆస్థిని గురించి జి.ఒ. నెంబర్లతో సహా చెప్పాను. దాని గురించి అసలు మాట్లాడే లేదు. వారు ఎంత సీరియస్‌గా వున్నారో దీనిని బట్టే తెలుస్తోంది. సర్, హౌజ్ ఆర్డర్‌లో లేదు, ఎవరికీ ఏ మాత్రమూ ఇంటరెస్ట్ కనిపించడం లేదు. ఎవాక్యుపేటెడ్ ప్రాపర్టీస్ గురించి ముఖ్యమంత్రి గారు కాని, మంత్రులు కాని ఎవరూ మాట్లాడ లేదు., ఎక్కడా రిఫర్ చేసే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం పూర్తిగా భూ కుంభకోణంలో ఇన్‌వాల్వ్ అయి వుంది. వారికి సంబంధించిన పెద్ద మనుషులు పూర్తిగా ఇందులో ఇన్‌వాల్వ్ అయి వున్నారు. వారిని షీల్డ్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకే దోషులపై చర్యలు తీసుకోవడం లేదు. టెక్నికల్‌గా ఏమీ చేయలేము అనే నెపంతో భూములను వారికి ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారు. మేము ఎవిడెన్స్ కోసం డాక్యుమెంట్లు ఇచ్చినా కూడా అందుకే సమాధానం చెప్పకుండా తప్పించుకుపోయారు.

MR. SPEAKER: I want to clarify one thing. You are not on protest. You are on clarification. You please seek clarification.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : సర్, నేను అందుకనే అడిగాను, కనీసం ఆ ఆస్థినైనా కాపాడుకోవాలంటే, ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటి వేయమని సజెషన్ ఇచ్చాను. అవసరమైతే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి చెబుదాము, మేము కూడా ఇంప్లీడ్ అవుతాము, ఎట్టి పరిస్థితులలోనూ ఆ ఆస్థిని కాపాడుకోవలసిన అవసరం వుంది. మీరు ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటీని వేస్తే, అన్ని వ్యవహారాలనూ ఎప్పటికప్పుడు రెవ్యూ చేసుకోవచ్చు. ముఖ్యమంత్రి గారు చెప్పింది చూస్తే, ఏ విధంగానైనా ఎవాయిడ్ చేయాలని చూస్తున్నారు. ఏదైనా ప్రాపర్టీ పోతే బాధ వుంటుందని అంటున్నారు. నేను కాదని అనను. ప్రాపర్టీ పోతే వుండే బాధ కన్నా, మోసగించబడితే ఎక్కువ బాధ వుంటుంది. ఈ రోజున వారి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మోసం చేసి పేద ప్రజలకు చెందిన ఆస్థులను తీసుకున్నారు. కాబట్టి వారికి ఎక్కువ బాధ వుంటుంది. తరువాత, ఎ.పి.ఐ.ఐ.సి. కాని, హుడా కాని ఎందుకు నోటిఫై చేసారు ? నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఎందుకు దానిని రివైజ్ చేసారు, ఎందుకు దానిని విత్‌డ్రా చేసుకున్నారు ? ఆ వాస్తవాలకు సంబంధించిన ఫైల్స్ మొత్తం స్పీకర్ గారి దగ్గర పెట్టమని అన్నాను. దానికి సమాధానం చెప్పలేదు.

ఇంకొక ప్రక్క భూమికి భూమి ఇవ్వమని అన్నాము. అదే ప్లేస్‌లో వున్న గవర్నమెంట్ ల్యాండ్‌ను భూమిని కోల్పోయిన వారికి ఇవ్వమని అడుగుతున్నాము. భూమి వున్న చోట భూమి ఇచ్చి, భూమి లేని చోట రీజనబుల్‌గా మార్కెట్ వాల్యూ ఎంత వుందో అది ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వుంది. అదే మాదిరిగా ఇంటికి ఇల్లు ఇవ్వాలి. ఇంటి స్థలం పోతే దానికి ఇంటి స్థలం ఇవ్వాలి. డి.కె.టి. పట్టాలు వున్న భూములు కోల్పోయినా, పట్టాలు లేకుండా వారి స్వాధీనంలో వుండి అనుభవిస్తున్న భూములు కోల్పోయినా, దానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వుంది. మేము ఔటర్ రింగ్ రోడ్ గురించి మాట్లాడుతుంటే, ఏదో కొత్తగా వచ్చే కారిడార్ గురించి వారు మాట్లాడుతున్నారు. అది వాస్తవం కాదు. ఇది ఇంతకు ముందు కూడా వుంది.

మీరు ఎందుకు 2, 3 సార్లు మార్చవలసి వచ్చిందో జస్టిఫై చేసుకుంటున్నారు. మీరు ఒక మాట అన్నారు. ఎ.పి.ఐ.ఐ.సి. కాని, హుడా కాని వారి ఇష్ట ప్రకారంగా చేసారు, కొన్ని తప్పులు జరిగాయని అన్నారు. రాబోయే రోజులలో క్యాబినెట్‌కు తెప్పించుకుంటామని అంటున్నారు. మీకు ఏ మాత్రం ఇంటరెస్ట్ వున్నా, అవినీతిని కంట్రోల్ చేయాలనుకున్నా, ల్యాప్సెస్ ఎవరెవరు చేసారు, ఆ విధంగా ల్యాప్సెస్ చేసిన వారి మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు, ఔటర్ రింగ్ రోడ్‌లో ఎవరెవరి ఆస్థులు వున్నాయి, ఎవరెవరి ఆస్థులు పోయాయి, ఎవరెవరి ఆస్తులు దగ్గరగా వచ్చాయి, ఎవరెవరు మానిప్యులేట్ చేసారు, ఇవన్నీ బయటకు రావలసిన అవసరం వుంది. ఏమైనా ఒక అభివృద్ధి కార్యక్రమం జరిగినపుడు, ఆ లాభం స్థానికంగా వుండే రైతులు పొందాలి.

( మైక్ కట్ చేయబడింది )

( తెలుగుదేశం సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

సా.5.50

( అంతరాయం )

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: ఈ ఎవాక్యూయేషన్ ప్రాపర్టీకి సంబంధించి కోర్ట్‌కి పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. The case is already before the High Court. I sincerely request the Leader of the Opposition to implead himself in the case and fight it out.

మాతోబాటు వారిని కూడా ఫైట్ చేయమనండి. ఆల్‌రెడి కోర్ట్‌లో ఉంది. ఆల్ పార్టీ మీటింగ్ ఎందుకు? Let the court decide. మేము ఏమయినా తప్పులు చేసి ఉంటే చెప్పమనండి. కోర్ట్ డిసీషన్ ఏదైనా రానివ్వండి. రెండవ విషయం, అవుటర్ రింగ్‌రోడ్‌కి సంబంధించి రేపు సబితా ఇంద్రారెడ్డిగారు పిక్చర్ ప్రెజంటేషన్ చూపిస్తారు, దానిని చూడమనండి. అది చూసిన తరువాత కూడా ఏదైనా దానికి సంబంధించి అనుమానాలు ఉంటే చెప్పమనండి. మేము తప్పకుండా పాజిటివ్‌గా స్పందిస్తాము.

మిస్టర్ స్పీకర్: రేపు మంత్రిగారి దగ్గర మీటింగ్ పెడతామన్నారు. The Government has agreed for the meeting.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: రెవెన్యూ సెక్రటరీలకు ల్యాండ్ ఎంత ఎవాల్యుయేషన్ ప్రాపర్టీ ఇచ్చారో, రోశయ్యగారు ఇచ్చిన దానిలో చెప్పారు. 300 ఎకరాలకి సంబంధించి ప్రొహిబిటరి భూములు పెట్టారు. దానిని డీ నోటిఫై చేశారు. ఉత్తర్వు జారీ చేశారు. ఆ రెండు ప్రాపర్టీస్‌ని కాపాడవలసిన అవసరం ఉంది. డెఫినెట్‌గా మేము ఇంప్లీడ్ అవ్వాలంటే అవుతాము. కానీ ఫ్లోర్‌లీడర్స్ మీటింగ్ పెట్టమనండి, మేము కొన్ని సూచనలు ఇస్తాము. మానిటరి చేస్తాము. ఆ ఆస్తిని కాపాడుకుందాము. మంత్రిగారి వద్దకు వెళ్లి ఆ పిక్చర్ ప్రజెంటేషన్‌లో చూసే రోడ్లు లేవు. భూమికి భూమి ఇవ్వాలి. పేదవారిని ఆదుకోవాలి.-ఈ సమావేశం తరువాత విషయాల గురించి రంగారెడ్డి జిల్లాలో పేదవారందరూ ఆశతో ఎదురుచూస్తున్నారు.వారు కావాలని తప్పించుకోవాలనుకుంటున్నారు. పేదవారికి అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం వారి ల్యాండ్‌ని కొట్టేసింది. వారిని మోసం చేయడం జరిగింది. అవన్నీ కూడా బయటకు రావాలంటే అలైన్‌మెంట్ దానికి సంబంధించిన ఫైల్స్ అన్నీ కూడా పెట్టమనండి. ఆ వివరాలు పెట్టమనండి, వాస్తవాలు తెలుస్తాయి.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను క్యాటగ్యారికల్‌గా రెవెన్యూ మినిస్టర్‌గారికి ప్రభుత్వానికి చెప్పాను. సాంఘిక, ఆర్థిక పరమైన సర్వే నిర్వహించామన్నారు. దానికి సంబంధించిన వివరాలు పెట్టమన్నాము. ఆ వివరాలు ఏమయినాసరే ఎంతో మంది భూములు కోల్పోయిన దురదృష్టవంతులున్నారు. ఎస్.సి.,ఎస్.టి, ఇతరులు ఉన్నారు. వాటికి సంబంధించిన పూర్తి వివరాల జాబితా తమ ముందు ఉంచమన్నాను. దానితోబాటు 160 కి.మీ.పైచిలుకు ఉన్న రింగ్‌రోడ్ అక్కడ, ఇక్కడ వివరాలు పెట్టమన్నాము. దానికి సంబంధించిన జాబితా పెట్టమన్నాము. నోటీస్‌లు ఇచ్చారు. ఉపసంహరించారు. ఉపసంహరించకముందే రిజిస్ట్రేషన్స్ అయ్యాయి. వాటికి సంబంధించిన వివరాలు పెట్టమన్నాను. రింగ్‌రోడ్‌కి సంబంధించి మంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ( మ్యాప్ చూపించారు ) ఇందులో మూడు లైన్లు ఉన్నాయి. బ్రేక్ డాన్స్‌లా ఉంది. మేము ప్రెజెంటేషన్ కోసం లేము. ఫిజికల్‌గా క్షేత్రస్థాయిలో చూసాము. దీనికి సంబంధించి ఇది బ్రేక్ డాన్స్‌లా ఉందని అనడం కాదు. మూడవ అలైన్‌మెంట్‌కి సంబంధించి ముందు 75 కి.మీ., 150 కి.మీ., 162 కి.మీ. పెరిగింది. దానినిబట్టి బ్రేక్‌డాన్స్‌లా ఉందని చెప్పాము. కోకాపేట దళితులకు సంబంధించి 37 కుటుంబాలకు సంబంధించి ఇతర దళితులకు సంబంధించి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వీన్ అయిన తరువాత అందరూ ఎంతో కొంత మంత్రివర్గ ఉపసంఘానికి ఊపు వచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు దయార్ధ హృదయంతో ప్రకటిస్తారని అనుకున్నాము. అది కనిపించలేదు. పారిశ్రామికవేత్తలు అమ్మవచ్చు. పేదవారు, దళితులకు ఇచ్చిన భూములకు సంబంధించి ఈ విధంగా చేయడం ఏమిటి? 93,000 ఎకరాలు అన్నాము. దానిలో రిలయన్స్, ఇతరులతోబాటు మిగిలిన సగానికి పైన ఆల్‌రెడి ప్రాసెస్ అయ్యాయి. మిగిలినది ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము

ఒక్కటే చెప్పదలచాము. ఈ లిస్ట్‌ని బయట పెట్టడానికి ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. పోలవరం గురించి చెప్పారు. నాలుగు మండలాల్లోఅని చెప్పారు. నూటికి నూరు శాతం వ్యతిరేకంగా వచ్చింది. వారు ఒప్పుకోవడానికి సిద్ధంగా లేరు. దానిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పిన ఈ పూర్తి చర్చకి సారాంశం ఏ రకంగానూ ఉపయోగంలో లేదు. వారి భూమిలో రోడ్డు పోయిన వారుబాధలో ఉన్నా, రోడ్డు పక్కన ఉన్న వారికి సంతోషం ఉన్నా ఏదైనా కంక్లూషన్ వస్తుందని ఎంతగానో పట్టుపట్టాము. కోకాపేట దళితులకు రాలేదు. మంత్రిగారు చేసే పిక్చర్ ప్రజంటేషన్ అవసరం లేదు. ఇంతకన్నా నిరాశగా ఉన్న చర్చ మరొకటి లేదు. ఇది ఏ రకంగానూ లాభం లేదు. బాధితులకు లాభం చేకూరుస్తారాఅంటే లేదు. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది. ఈ క్లారిఫికేషన్‌కి సంబంధించి సమాధానం రావాలి, అది రావడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ జి. దేముడుః రైతు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతాడు. వారికి అది తప్ప మరొకటి లేదు. రాదు. అలాంటప్పుడు భూమి తీసుకొని డబ్బులు వారికి ఇస్తారు. ఆ డబ్బు వారు ఖర్చుపెట్టుకుంటారు. తరువాత రోడ్డు మీదకు వచ్చి అడుక్కునే పరిస్థితి ఉంది . తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, రైతు నుండి భూమిని తీసుకుంటే, అంతే భూమి మరొక చోట ఇస్తారా? రెండవది ప్రజెంట్ మార్కెట్ రేట్ ఆ భూమికి ఇవ్వాలి. అంతో ఇంతో ప్రజంట్ మార్కెట్ రేట్‌తో ఇస్తారా?
సా. 6.00

SRI AKBARUDDIN OWAISI : Mr. Speaker Sir, the entire discussion is revolving round four inter-related issues namely, 1) land acquisition, 2) land auctions, 3) land allotment and 4) evacuee properties. However, the Revenue Minister's reply revolves round a single point namely, the Outer Ring Road and land acquisition with regard to this project.

Sir, I am placing three or four points before the Minister. Firstly, during the discussion, I had pointed out that the Government took over Wakf Lands illegally and unauthorizedly and allotted them to various industries, IT companies and for infrastructure purposes in and around Hyderabad and Rangareddy Districts. I would like the Hon'ble Chief Minister to please clarify the issue of Wakf lands being allotted to private companies. I also wants a specific assurance from him with regard to the measures going to initiated to take back these lands or the compensation to be given to Wakf Board in connection with the same. Sir, if the compensation is to be given, it should be given on similar lines as extended in the case Uppal lands and as stated by the Hon'ble Chief Minister.

Sir, with regard to Evacuee property, out of the total extent of 13,556 acres, the extent allotted was 8006 acres and still an extent of 5549 acres is remaining with the Government. Sir, in this connection, through you, I would like to demand the Government to place on the Table of this House the names of the beneficiaries and status of the balance evacuee lands vailable with them.

Sir, earlier, I had referred to the allotment of 1800 acres of prime land worth 4000 crores situated at Hafeezpet, to a person by the then Chief Commissioner of land administration. Through you, I would like to request the Revenue Minister to clarify this issue.

Sir, with regard to the recent auction at Kokapet by HUDA, the Leader of the Opposition had stated that the lands of small and marginal farmer were taken away by the Government. But Sir, these lands actually belong to Nawabs and the land case is still pending in the High Court. Sir, in a phased manner, these lands are being auctioned by HUDA to mobilise Rs.10,000 crores . Through you, I would like to request the Revenue Minister to provide more details on the auction of the said properties by HUDA. Sir, I also refer to the allotment of land of 850 acres to IMG, at Shamshabad, which in fact is a Wakf Land. Sir, these lands have been sold at a rate of Rs.50,000 per acre. Sir, I want to know the efforts put in by the Government to take back this lands?

Sir, Telugu Desam Party says that Congress Government had allotted 92,468 acres of land to 54 firms. My question is, will the Revenue Minister furnish to this House the details of allotment of lands being made to different firms, in an around the twin cities?

Sir, on the issue of land acquisition for Outer Ring Road, all the opposition parties have expressed their concern that most of these lands were acquired from small, marginal farmers and other small land owners by paying them compensation at very cheap rates. My question is, will the Government enhance the compensation to them?

Lastly, on behalf of my party, I am making two major demands. One, will the Government submit a White Paper on the Acquisition, Allotment of lands and Auctions being carried out by the Government and other agencies under its control, both during Congress and Telugu Desam Party regimes.

Secondly, our party's demand is that a House Committee should be constituted to go into this Land Acquisition cases and Evacue Properties.

Sir, I thank you for giving me this opportunity.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అనేక విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాము. ముఖ్యమంత్రి గారు, రెవెన్యూ మంత్రి గారు 'మేము చెపుతున్నది అంతా అబద్ధం అని, అంతా సవ్యంగానే ఉందని, ఎక్కడా పొరపాటు జరగలేదని' అన్నారు. మేము జి.ఓ. నెంబర్లు, నోటిఫికేషన్ తేదీలు, గెజిట్ నోటిఫికేషన్ వంటి వాటిని ప్రభుత్వానికి ఇచ్చినా 80 మంది రైతులు, 142 ఎకరాలు....

మిస్టర్ స్పీకర్ :- మీరు ఆ కాపీలను పంపించండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- ఇస్తాను. ముఖ్యమంత్రి గారు జి.ఓ. నెం.912 గురించి చెప్పారు. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ఒక్క అంగుళం భూమి కూడా పేద రైతులది మేము తీసుకొని అమ్మలేదని చెప్పారు. మరి వ్యాపారస్థుల కోసం ఇది అక్వయిర్ చేసి, తక్కువ ధరకు వ్యాపారస్థుల దగ్గర తీసుకొని, ఎక్కువ ధరకు వ్యాపారస్థులకు అప్పగించిన జి.ఓ. ఉంది. అది కూడా పంపిస్తున్నాను. ఔటర్ రింగ్ రోడ్డు, అలైన్‌మెంట్ కానీ, బోగస్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం కానీ, ఇవన్నీ మేము ట్యాలీ చేసి చూసినప్పుడు, అమ్మకాల విషయంలో ఒక హై కోర్టు సిటింగ్ జడ్జీతో న్యాయ విచారణ చేయిస్తే ప్రభుత్వం యొక్క నిజ స్వరూపం బయట పడుతుందని తెలియజేస్తున్నాను. న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, నర్సింహయ్య గారు సోషియో ఎకనామిక్ సర్వే జరిపారా అని అడిగారు. అలాగే అక్విజేషన్‌లో పోయిన రైతుల జాబితా వివరాలన్నీ కూడా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అయిన తరువాత వారికి అందించడం జరుగుతుంది. ఏ పొలిటికల్ పార్టీ కావాలన్నా ఇస్తాను. కోకాపేట్‌లో ఉన్న అనాథరైజ్డ్ ఆక్యుపెంట్స్ విషయంలో వారికి ఏమి చేస్తారని అడిగారు. వారికి హౌస్ సైట్స్ ఇవ్వడానికి నిర్ణయం చేశాము. మా క్యాబినెట్ కొలీగ్ ఇప్పటికే వారితో నెగోషియేట్ చేశారు. 200స్క్వేర్ యార్డ్‌ల ఖరీదైన భూమి ఇవ్వాలని నిర్ణయం చేశాము. వారు అన్ని విధాల సంతృప్తిగా ఉన్నారు. వారికి అది అందజేయడం జరుగుతుంది. ఎవాక్యూ ప్రాపర్టీ, మిగిలి ఉన్న భూములకు సంబంధించిన వివరాలు అడిగారు. తప్పకుండా ఓవైసీ కి ఆ లిస్ట్‌ని అందజేయడం జరుగుతుంది. వారి ప్రాపర్టీస్ ఎక్కడెక్కడైతే అన్యాక్రాంతం కాబడ్డాయో వాటి గురించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మైనారిటీస్ మినిస్టర్ ఉన్నారు. తగిన వివరాలు తెప్పించుకొని తగిన

విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బి.జె.పి. సభ్యులు మాట్లాడుతూ, పబ్లిక్ భూములను హుడా అక్వయిర్ చేసిందని అన్నారు. భూమి అక్వయిర్ చేసే కార్యక్రమం, హుడా ఆక్షనే వేసే సందర్భంలో ఎప్పుడూ అలా జరగలేదు. అది ఉత్పన్నం కాదు. మును ముందు కూడా అది కాదని తెలియజేస్తున్నాను. డౌనింగ్ ప్లాన్‌లో మాత్రం అక్షన్ వేసే కార్య క్రమంచేసి నిధులు సమకూర్చి ప్రాజెక్టులు కట్టాలనే కార్యక్రమం చేశారు. భూమికి భూమి అన్న డిమాండ్ ని నిర్ద్వందంగా తోసి పుచ్చుతున్నాము. అది చేయలేమని ముఖ్యమంత్రి గారు కూడా చాలా వివరంగా చెప్పారు. దానికి బదులుగా వారికి కొంత కాంపెన్సేషన్ చేయడానికి, రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కొంత ఆదుకోడానికి ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటిని కాన్స్టిట్యూట్ చేసింది. ఆ అంశాలన్నింటిని పరిశీలించి క్యాబినెట్‌కి రికమండేషన్స్ ఇస్తుంది. ఈ సందర్భంలో వారి అభిప్రాయలను క్యాబినెట్ సబ్ కమిటికి అందిస్తే వాటిని కూడా పరిశీలించడం జరుగుతుంది. ఈ సభలో ఈ అంశంపై పూర్తిగా చర్చ జరిగిందని భావిస్తున్నాను. ఇప్పటికి కూడా వారికి ఆప్షన్స్ ఉన్నాయి. వారి తాలుకా అభిప్రాయలను తీసుకోడానికి, దీన్ని మెరుగైన పద్ధతిలో పూర్తి చేయడానికి వారి సహకారం తీసుకొంటామని తెలియజేస్తున్నాను. రేపు శాసనసభ కమిటి హాలు ఒకటిలో ఉ.12.00 గంటలకు ఈ టోటల్ చిత్రాన్ని వెయిస్తున్నాము. అధికారులు కూడా అన్ని వివరాలను ఎక్స్‌ప్లేన్ చేస్తారు. ప్రెస్ వారిని కూడా పిలుస్తున్నాము. గౌరవ సభ్యులు వారి ప్రార్టీలకు సంబంధించిన రిప్రజంటేటీవ్‌లను పంపించండి. ఈ చిత్రాన్ని వీక్షించి మరిన్ని సూచనలు చేయాలని కోరుతున్నాను.

(Repeated Interruptions from Opposition Benches)

## పన్నెండవ శాసనసభ ఏడవ సమావేశపు గణాంక వివరములు

MR. SPEKAER : Now, I will read out the statistics.

| | | |
|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | 11 |
| 2. | No. of Hours for which the Assembly worked | 49 Hrs. 22 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | 80 |
| 4. | No. of answers to un-starred questions included in the lists and circulated to Members (Printed List( | 55 |
| 5. | No. of Short Notice Questions answered | 4 |
| 6. | No. of supplementaries answered | 91 |
| 7. | No. of Notices under Rule 304 admitted and statements made by the Minister | Nil |
| 8. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 31.08.2006 | 17 |
| 9. | No. of answers to Starred Questions placed on the table of the House on 31.08.2006 | 136 |
| 10. | No. of answers to SNQs placed on the Table of the House on 31.08.2006 | 12 |
| 11. | No. of Speeches made by the Members | 103 |
| 12. | No. of Statements made by the Ministers | 29 |
| 13. | No. of Bills introduced | 15 |
| 14. | No. of Bills passed | 15 |
| 15. | No. of Short Discussions discussed | 3 |
| 16. | No. of Reports presented by the Committee | 7 |
| 17. | No. of Adjournment Motions received and disallowed | 65 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 31.08.2006**

| | | |
|---|---|---|
| 1. | Indian National Congress | 186 |
| 2. | Telugu Desam Party | 45 |
| 3. | Telangana Rashtra Samithi | 26 |
| 4. | Communist Party of India (Marxists) | 9 |
| 5. | Communist Party of India | 6 |
| 6. | All India Majlis Ittehad-Ul-Muslimeen | 5 |
| 7. | Bharatiya Janata Party | 2 |
| 8. | Janata Party | 2 |
| 9. | Bahujan Samaj Party | 1 |
| 10. | Samajwadi Party | 1 |

| | | |
|---|---|---|
| 11. | Independents | 11 |
| 12. | Nominated | 1 |
| | | ----- |
| | Total | 295 |
| | | ----- |

With the consent of the House, I am adjourning the House Sine Die.

**(The House then adjourned Sine Die at 6-08 PM on Thursday, the 31st of August, 2006)**